UNIVERSAL
LIBRARY
OU_206034
LIBRARY
UNIVERSAL

OUP—556—13-7-71—4,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 R16U Accession No. PG 1749

Author రామలింగకవి, తెనాలి.

Title ఉద్భటారాధ్య చరిత్రము. 1925

This book should be returned on or before the date last marked below.

శ్రీరస్తు.

ఉద్భటారాధ్యచరిత్రము.

తెనాలి రామలింగకవి ప్రణీతము.

మాహిష్మతీముద్రణశాలయందు

ముద్రితము.

ముక్త్యాల.

1925

All rights reserved.

వెల రు 1-0-0.

ప్రధాన రాజపోషకులు.



సీ. శ్రీవిలసిల్లు సర్వవల్లభులలోన దగునంచు వాసిశబ్దంబె దెలుపు
అఖిలరాజాధిరాజాగ్రగణ్యుండని ప్రబలిన రెడ్డిశబ్దంబునుడువు
నఖిలలోకంబులకు నాహ్లాదకరుడని పరగెడి చంద్రిశబ్దంబె పలుకు.
ధరణీధవులకెల్ల తలమానికంబని తనరెడు మౌళిశబ్దంబె చాటు

గీ. పరిజనరయునని యీశ్వరపదమె తెలుపు, దయగలదని ప్రసాదశబ్దంబె తెలుపు
అట్టి రాజచంద్రునకు దీర్ఘాయువొసగి, ఎపుడు రక్షించుగాక ముక్తీశ్వరుండు.

పీఠిక.

[శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు.]

సరస్వతీపత్త్రిక యపూర్వములగు సత్ప్రబంధములను వెల్లడించుట సంతోషవిషయము. ఇప్పుడు ప్రకటితమయిన యుద్భటారాధ్య చరిత్ర మట్టియపూర్వసత్ప్రబంధములలో నొక్కటి. దీనికి

కర్త తెనాలి రామలింగకవి.

అనఁగా నే దీనిసత్ప్రబంధత్వము గొంత సమర్థిత మగునుగదా! తెనాలి రామలింగకవియని, తెనాలి రామకృష్ణకవియని యొక్కనినే యటునిటుఁగూడఁ లోకము పేర్కొనుట గలదు. తొలుత నాతఁడు శైవుఁడనియు, నప్పుడు రామలింగఁడని పేరయ్యెననియుఁ, దర్వాత వైష్ణవము పుచ్చుకొనెననియు, నప్పుడు రామకృష్ణుఁడని మాఱుపేరయ్యె ననియుఁ బ్రతీతి. దీనిని వీరేశలింగము పంతులుగారు మొదలగువారు గొందఱు నమ్మిరి. మఱికొందఱు నమ్మరయిరి. * ఆరెండుపేళ్లు నొక్కనివేయని నేనును విశ్వసించుచున్నాఁడను. అట్లు విశ్వసించుట కిది వఱకున్న యా నైతిహ్యము మాత్రమేకాక యపూర్వముగాఁ గొన్ని యాధారములు నాకగపడినవి. తెలుపుచున్నాఁడను:—

[రామలింగఁడే రామకృష్ణుఁడు.]

రామకృష్ణకవికృతములుగా నిదివఱకు దొరకి ప్రకటితములయి యున్న గ్రంథములు రెండు. అవి పాండురంగమాహాత్మ్యమును ఘటికాచలమాహాత్మ్యమును. రామలింగకవికృతిగా నిప్పుడు క్రొత్తగా దొరకి ప్రకటితమయినది యుద్భటారాధ్యచరిత్రము. తొల్త నాతఁడు శైవుఁడుగానుండి తర్వాత వైష్ణవుఁడుగా మాఱెననియే నే నిందు

---

* విశ్వకర్మవంశ్యుఁడు ధీరజనమనోరంజనకర్త తెనాలి రామలింగకవి యొకఁ డున్నాఁడు. అతఁడు వేఱు.

ముందు నిరూపింపనున్నాఁడనుగాన యుద్భటారాధ్యచరిత్రము మను పటి గ్రంథముగాను తక్కిన రెంటిని దర్వాతివానిఁగాను దెలుపుచున్నాఁడను.

ఉద్భటారాధ్యచరిత్రమున రామలింగకవి స్వవిషయ మిట్లు తెల్పుకొన్నాఁడు:—

సీ. కౌండిన్యమునిరాజమండలేశ్వరవంశ, పాథోధివసుధాభానుమూర్తిఁ
బాలగుమేశపదపయోజద్వయీ, ధ్యానధారణసముదాత్తచిత్తు
మానితాయాతయామానామధావిశ, విపులమహాయజుర్వేదవేది
రామేశ్వరస్వామిరమణీయకరుణావి, శేషపోషితవిలసితసమగ్ర

గీ. సహజసాహిత్యమాధురీసంయుతాత్ము, లక్కమాంబకు ఘనయశోలక్ష్మివెలయు
రామధీమణికిని బుత్త్రు రామలింగ, నామవిఖ్యాతుఁ గావ్యనిర్ణయధురీణు.

గద్యమునందును,—"ఏలేశ్వర గురువరేణ్యచరణారవిందషట్చరణ సకలకలాధర రామనార్య సుపుత్త్ర సుకవిజనమిత్త్ర కుమారభారతీబిరుదాభిరామ రామలింగయ ప్రణీత" మనియున్నది.

పాండురంగమాహాత్మ్యమున రామకృష్ణకవి యిట్లు చెప్పుకొన్నాఁడు.

సీ....శైవవైష్ణవపురాణావళీసానార్థ, ములు నీకుఁ గరతలామలకనిభము

గీ. లంధ్రభూమికుచాగ్రహారాభమైన, శ్రీతెనాల్యగ్రహారవిస్తీర్ణ వగ
శాఖికాకోకిలమ వీవు సరసకవివి, రమ్యగుణకృష్ణ! రామయరామకృష్ణ!

క. కౌండిన్యసగోత్రుఁడ వా, ఖండలగురునిభుఁడ వఖిలకావ్యరససుధా
మండనకుండలుఁడవు భూ, మండలవినుతుఁడవు లక్కమాసరసనయా!.

"శా,రద నీరూపము రామకృష్ణకవిచంద్రా సాంద్రకీర్తీశ్వరా!"

క. వాక్కాంతాశ్రయ భట్టరు, చిక్కాచార్యుల మహాత్మ శ్రీగురుమూర్తిన్
నిక్కపుభక్తి భజించెద, నిక్కావ్యకళాకలాప మీడేఱుటకున్.

గద్యమున:— ఇది శ్రీమత్పరమపదనాథనిరవధికకృపాపరిపాకపరిచితసరస కవితాసనాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబైన—అనియున్నది.

III.

రామలింగకవి.

కౌండిన్యగోత్రుఁడు
శుక్లయజుర్వేది
తండ్రి, రామయ
తల్లి, లక్ష్మమ
కుమారభారతీబిరుదాభి
రాముఁడు

రామకృష్ణకవి.

కౌండిన్యగోత్రుఁడు
శుక్లయజుర్వేది
తండ్రి, రామయ
తల్లి, లక్ష్మమ
శారదనీరూపము రా
మకృష్ణకవిచంద్రా!

ఉద్భటచరిత్రము బాల్యమున రచించినదిగాన 'కుమారభారతి' యని బిరుదు చెప్పుకొన్నాఁడు. పాండురంగమాహాత్మ్యము ముదిమివయసున రచించినదిగాన 'శారద నీరూపము' అని కృతిపతి తన్ను సంబోధించినట్లు చెప్పుకొన్నాఁడు. కాన యీభేదము సంగతమే. ఇన్ని సరిపడియున్నను నుద్భటచరిత్రమున రామలింగయ యని గ్రంథకర్త పేరును పాలగుమ్మియేకేశ్వరుఁడని గురునిపేరును, పాండురంగమాహాత్మ్యమున రామకృష్ణుఁడని గ్రంథకర్తపేరును, భట్టరుచిక్కాచార్యులని గురునిపేరును గానవచ్చుట, గద్యములరీతులు భిన్నములుగానుండుట రెండు నొక్కనివే యను సిద్ధాంతమునకుఁ గొంత బాధకముగాఁ గానవచ్చును. ఈభేదములు మతము మారుటచే నేర్పడినవేయని నేననెదను.

అందుకు సాధకములు.

ఇందుకు శివపరిణయ మని తెనాలిరామభద్రకవికృతి యొకటి కలదు. * అం దిట్లున్నది:—

*ఇది తంజాపురపు సరస్వతీపుస్తకభాండాగారమునఁ గలదు. శ్రీ మానవల్లి రామకృష్ణకవి, యం. ఏ. గారు దీనివిషయము 1914 సంవత్సరాదిపంచికలో "తెనాలికవులు" అనువ్యాసమునఁ దెలిపినారు. వారే దీనిప్రతిని చెన్నపురి గవర్నమెంటు లైబ్రరికిని ఒసఁగినారు.

IV.

............కవితాఘనతామహు మత్పితామహుల్
రామయరామకృష్ణ కవిరాజుఁ దలంచి నుతించి మ్రొక్కెదన్.

గీ. తదనుసంభవ మణిని సుదక్షిణాపరిణయ ముఖకావ్యరచనాధురీణు సాంధ్ర
కవికదంబములోనఁ బ్రఖ్యాతిఁగన్న, యన్నయకవీంద్రు ధీసాంద్రు నభినుతింతు

*　　　*　　　*　　　*　　　*

సీ. ప్రౌఢి మాపెదతాత పాండురంగాది సత్కృతులు చేసెను రామకృష్ణసుకవి
అనుజుఁడన్నప్ప మాపినతాత రచియించెఁ, బరగ సుదక్షిణాపరిణయంబు
మాతాత శ్రీగిరి చాటుకవిఖ్యాతి, శ్రీశైలమాహాత్మ్యకృతి యొనర్చె
కడిమిమాతండ్రి యున్నాడి రామకృష్ణాఖ్యుఁడనఁ గీర్తిఁగనె సంస్కృతాంధ్రములను
గీ. ఔర యనిపించె మాయన్న వీరరాఘ, వాఖ్యకవి సత్కవితామహత్త్వమున న
ని న్ననూచాన సంతాన సెన్నఁదరమె?, ప్రాజ్ఞహృదయాబ్జరవి రామభద్రసుకవి.

దీనింబట్టి చూడఁగాఁ బాండురంగమాహాత్మ్యాదులను రచించిన తెనాలి రామకృష్ణకవియును సుదక్షిణాపరిణయము రచించిన తెనాలి యన్నయకవియును నన్నదమ్ములని యేర్పడుచున్నది. దీనికి సరిగానే సుదక్షిణాపరిణయమున:

గీ. సవ్యసుగుణాభిరామ తెనాలిరామ, పండితాగ్రణి సత్పుత్త్రు భవ్యమిత్రు
హరపదాంభోజ సౌముఖ్యు నన్నపాఖ్యు, నన్నుఁ బిలిపించి యాదరోన్నతి వహించి.

*　　　*　　　*　　　*　　　*

గద్యము. 'ఇది శ్రీమత్తెనాలిరామేశ్వర శాశ్వతకృపాకటాక్ష లక్షిత కవితాభిరామ రామయపండిత కుమార సహజశైవాచారసంపన్న ధీమదన్నయ నామధేయ ప్రణీతంబైన సుదక్షిణాపరిణయమందు'– అనియున్నది.

ఈ సుదక్షిణాపరిణయ పద్యములవలనఁగూడఁ దెనాలి రామకృష్ణుఁడు, తెనాలి యన్నయ యన్నదమ్ములగుట యితరప్రమాణ నిరపేక్షముగానే యేర్పడుచున్నది. ఇద్దరును రామయపండితుని కొడుకులే; తెనాలివారే;

ఒకకాలమువారే (అది ముందు తెలియఁగలదు) అంతేకాక రామలింగఁడే రామకృష్ణుఁడయ్యె ననుటకుఁగూడ నీసుదక్షిణాపరిణయమే స్వతంత్రముగా సాధించుచున్నది. ఉదాహృత గద్యపద్యములవలన నన్నయు సహజశైవాచారుఁడనియు, తెనాలిలో వెలసిన రామేశ్వరస్వామి యనుగ్రహమునఁ గవిత నేర్చినవాఁడనియు, మఱియు-

గీ. కాళిదాసాది సంస్కృతకవులఁ దలఁచి, యంధ్రభాషావిశేష భాషాధిపతుల
నన్నపార్యాదులను బుద్ధిసంస్మరించి, పాలగుమి భీమగురుని సద్భక్తిఁ గొలుతు.

అనుపద్యమువలనఁ బాలగుమి భీమయశిష్యుఁడనియు నెఱుకపడుచున్నది. దీనినిఁబట్టి యన్నయకుటుంబమువారును సహజముగా శైవాచారసంపత్తికలవారనియు, తెనాలిరామలింగస్వామి భక్తులనియుఁ, బాలగుమివారి శిష్యులనియుఁ దలఁపఁగూడును. * మఱి ప్రస్తుత గ్రంథమగు నుద్భటచరిత్రమును రచించిన రామలింగకవి యిట్టిలక్షణములు గలవాఁడు. ఆతని శైవాచారనిరతి యుద్భటచరిత్రమున స్పష్టముగాఁగన్పట్టుచున్నది. మఱియు నాతఁడు 'రామేశ్వరస్వామి రమణీయకరుణావిశేషపోషితవిలసితసమగ్ర, సహజసాహిత్యమాధురీసంయుతాత్ముఁ'డనియు 'పాలగుమేలేశపదపయోజద్వయీధ్యానధారణసముదాత్తచిత్తుఁ'డ ననియుఁ జెప్పుకొన్నాఁడు. పాలగుమి యేలేశ్వరుఁడును బాలగుమిభీమేశ్వరుఁడును నన్నదమ్ములో తండ్రికొడుకులో అయియుందురు.

---

* పాలగుమివారారాధ్యులుగాఁ బోలును. రామలింగకవి కింకను నూఱేండ్లకు ముందొకఁడా యింటిపేరివాఁడు శైవాచార్యుఁడు కొండవీటి రెడ్డిరాజ్యమున నున్నట్లు శాసనమున్నది. శ్లో. పాల్గుమి శ్రీకంఠగురో। పంచాక్షరమంత్రపారదృక్కస్య । శిష్యాణుశిష్యపరిష్కృతదాక్షిణ్యపక్వటాత్మస్య. శక 1886 నాఁటిది, పెదకోమటి మాచారెడ్డిశాసనము శృంగారశ్రీనాథము ననుబంధము చూచునది.

మఱి యన్నయ తన యన్నయని రామలింగని (లేక రామకృష్ణుని) బ్రస్తుతింపకున్నంతమాత్రాన వారి సోదర్యవిషయము సందేహింపఁ దగినదేమో యనరాదు. తెనాలి రామభద్రకవి తన తాతలన్నదమ్ములు ముగ్గురనియు, మొదటివాఁడు పాండురంగమాహాత్మ్యకర్త రామకృష్ణుఁడనియు, రెండవవాఁడు తనతండ్రి గఁడి శ్రీగిరియనియు, మూఁడవవాఁడు సుదక్షిణాపరిణయకర్త యన్నయ యనియు స్పష్టముగాఁ జెప్పినాఁడు గాన యిట్టిసందేహమునకు సందు లేదు.

అన్నయకవి మతము మార్చుకొన్నాఁ డన్నయనాదరముచే నన్నగారిని బ్రస్తుతింపక పోయెనేమో! 'సహజశైవాచార' యన్నపద మాయన్న నముఁదెచ్చుకొన్న వైష్ణవాచారమునందుఁది వైమనస్యముచేఁ జేర్చుకొన్నదేమో! రామకృష్ణకవి తనమతముమార్పును దెలుపుకొనకున్నను, పాండురంగమాహాత్మ్యమున 'శైవవైష్ణవపురాణావళీ నానార్థరచనా పటిష్ఠైకరమ్యామతివి' † అని తనశైవప్రబంధరచనమును దెలుపుకొన్నాఁడు.

తెనాలిలో నుండుటచేత నేతర్వాత తెనాలివారని యింటిపేరేర్పడినదిగాని యంతకుముందు వారియింటిపేరు గార్లపాటివారని ప్రాఁతవ్రాఁతలలో నున్నది. గురుజాడ శ్రీరామమూర్తి పంతులుగారు వీరేశలింగము పంతులుగారును దీనిని జెప్పిరి. తెనాలిలోనున్న రామ[illegible]పండితుఁడు శైవాచారపరుఁడుగాన యక్కడ వెలసియున్న రామలింగస్వామిపేరే తనప్రథమ పుత్త్రునికిఁ బెట్టుకొనెనని నేను దలఁచుచున్నాఁడను. అన్నయ చెప్పుటచేతనే కాక యీక్రింది సాధనము చేతఁ గూడ నాతఁడు శైవాచారపరుఁడని రామలింగేశ్వరస్వామి భక్తుఁడని యేర్పడుచున్నది.

---

† "శైవవైష్ణవ పురాణావళీ నానార్థములు నీకుఁ గరతలామలకనిభము' లని పాఠాంతరము కలదు. పాండురంగమాహాత్మ్యమున నీపద్యము పాఠభేదములతో నున్నది.

తెనాలిలో రామలింగేశ్వరస్వామి యాలయమున నొక యుత్సవవిగ్రహముపీఠముమీఁద నీశ్లోక మున్నది-

శ్లో. శ్రీతెనాలి నగరే వ్యరాజత
ద్గార్లపాటి పురరామచండికః
శుక్లమాఘసిత పంచమీగురౌ
రామలింగ సుమయోక్తవాక్పతిమ్.*

రామలింగని యింటిపేరు గార్లపాటివారని యిదివఱకు వ్రాసినవా రెవ్వరుగాని యీశ్లోకము నునికి నెఱిఁగినట్లు తెలియరాలేదు. రామలింగని యింటిపేరు తొల్లి గార్లపాటివా రనుట నీశాసనశ్లోకము స్థిరపఱుచుచున్నది. ఉద్భటారాధ్యచరిత్రలో రామలింగఁడు తన యింటిపేరేదో పేర్కొనలేదు రామకృష్ణుఁడై పాండురంగమాహాత్మ్యమునను పేర్కొనలేదు 'శ్రీతెనాల్యగ్రహారనిర్ణేత' ననిమాత్రము చెప్పుకొన్నాఁడు అప్పటికి తెనాలివారని యింటిపేరు స్థిరపడకుండ వచ్చును. అన్నయ సుదక్షిణాపరిణయమునఁ 'దెనాలి' యింటిపేరు చెప్పుకొన్నాఁడు.

మనుమఁడగు రామభద్రకవి చెప్పుటచేతను, ఇంటిపేరు మొదలగునవి సరిపోవుటచేతను రామకృష్ణుఁడును, నన్నయయును నన్నదమ్ములని స్పష్టపడినది. ఉద్భట చరిత్రమందుఁ గానవచ్చు రామలింగేశ్వరస్వామి యనుగ్రహము, పాలగుమ్మివారి శిష్యత్వము, శైవాచారము మొదలగునవి సరిపోవుటచేతను, లోకమందుఁ బారంపర్యముగా వచ్చుచున్న ప్రతీతికూడ నిర్వాహ మేర్పడుటచేతను, నుద్భటారాధ్యచరిత్ర కర్తయగు రామలింగఁడయే వైష్ణవమతము పుచ్చుకొని రామకృష్ణుఁడై పాండురంగమాహాత్మ్యము రచియించినాఁడని, వారు వేఱుపురుషులు గారని, నిర్ణయించుట ప్రమాణదూరము కాదు.

---

* పదియేండ్లకుముందీశ్లోకమునుగూర్చి గుంటూరిలో శ్రీ మల్లాది సోమయాజులుగారు నాకుఁ జెప్పిరి. మూఁడేండ్లకుముందు నేను జూచితిని. ఇప్పుడొకమిత్రుఁడుచూచి వ్రాసి పంపెను. శుక్ల సం॥ మాఘ శుద్ధ పంచమీగురువారము స్వామికణ్ణుపిళ్లగారి పుస్తకమును బట్టిచూడఁగా సరిపడకున్నది.

VIII

పోలికలు.

రామలింగకవియే రామకృష్ణుఁ డయ్యెననుట కింకను మఱి యొక బలవత్ప్రమాణము చూపెదను. పాండురంగమాహాత్మ్యమున 'శైవవైష్ణవపురాణావళీ నానార్థరచనా పటిష్ఠైక రమ్యమతి' యని చెప్పఁబడుటచే నాతఁడు శైవపురాణకథల రచియించి యుండవలె ననియు నీయుద్భటారాధ్యచరితము వానిలోనిది యగునవియు నను కొంటిమి. తొలుతఁ దాను శైవుఁడై యున్నప్పుడు రచియించిన యుద్భటారాధ్యచరితములోని పద్యములతే మార్చి మార్చుకొండఁ దర్వాత వైష్ణవుఁడై రచించిన ఘటికాచలమాహాత్మ్యమున నాతఁడు చేసికొన్నాఁడు ఇదిగో చూడుఁడు:—

సీ. అచలనాథున కర్పించి మఱికాని, మృగములు లేఁ బూరి మేయ వచట
అసమలోచనునకు నర్పించి మఱికాని, యతులు కాల్చివ్వరు లేనె లావ వచట
అంధకధ్వంసికి నర్పించి మఱికాని, కోయిల చిగురాకు గొఱుక వచట
అంగజారాతికి నర్పించి మఱికాని, చిలుకలు పండ్లు భుజింప వచట

గీ. తక్కుఁగల జంతువులు శంభుఁ దలఁచికాని
యుచితకర్మములఁ గోరి యుండ వచట
వదనములు వేయుఁగల యాదివానికైన
నా యరణ్యంబుఁ గొనియాడ నలవి యగునె?

మ. హరిణంబుల్ పులిఁ బొంచు, సింగములు గిరిపర్యాటంబు లాడున్ గరిన్
మురిసీడన్ ఫణిడింభజాలముల నిల్పుం గేకి, చిట్టెల్కలన్
గరుణన్ బిల్లుల జాలముల్ బెనుచుఁ గాకంబుల్ నిశావేళ ధీ
కరఘూకంబుల పొంతఁ గన్ను మొఱఁచున్ గాంక్షించి తద్భూములన్.

గీ. తబిసి మొత్తంబు లేపాడి తానమాడి
డిగ్గియలఁ జేరువలను బూదియు నలందు
కాలమునఁ బల్కు నవ త్రియంబకం యజామ
హే' యటంచును జలపక్షు లెల్లయెడల.

ఉ. పామరులెల్లఁ గ్రోల్చుఁ దికశారికపంక్తులు శైవధర్మముల్
పేర్మి నుపన్యసించు శుకబృందము లీశ్వరయోగశాస్త్రముల్

కోమలకీర్తి కాంతలు గూడి పఠించు కవోదలీలన్
గామవిరోధిఁ బాడు నధికంబుగ నచ్చట శృంగశైలమున్.

సీ. అభ్రగంగాప్రవాహమ్ము లెన్నియొ కాని, తల ధరియింతు రందఱును నదులు
పదినూఱువడగల పాము లెన్నియొ కాని, యందఱు సురగేంద్రహారయుతులు
డాలొందుచంద్రఖండంబు లెన్నియొ కాని, యందఱు ధరియింతు రమృతకరుని
విషరాశిఁ బుట్టిన విషము లెన్నియొ కాని, యందఱు హాలాహలాంకగళులు
గీ, గంధగజదైత్యు లెందఱో కాని యంద, ఱతులగజచర్మపటధారు లైనవారు
కర్మబంధంబు..............., కాలికొనకుండ విదిలింపఁ జాలు ఘనులు.

[ఉద్భటచరిత్ర]

సీ. మొకరిలేఁటులు మూతి ముట్టవు లేనియన్, శివమధుకాని కర్పించి కాని
కోకిలమ్మలు చిగురాకులు గొఱుకవు, శ్రీవనమాలి కర్పించి కాని
లేఁబచ్చికల్ గబళింపవు హరిణముల్, శ్రీనీలమూర్తి కర్పించి కాని
ఫలభుజకీరముల కుఁ జిలుకలు దలఁపవు, శ్రీమాధవునకు నర్పించి కాని
గీ, యితరజంతువులును హరి మదిఁ దలంచి, కాని యేవర్తనమునకుఁ బూనవనిన
నారసోవనమాహాత్మ్య మభినుతింప, నలవియే వేయిమొగంబులంచిలువకైన.

మ. పులు లేదున్ మృగశాబకంబుల హరుల్ పోషించు వాత్సల్యవృత్తిన్
గలభానీకముఁ గాకముల్ మెలఁగు ఘూకశ్రేణితోఁ బిల్లు లె
ల్కలఁ గాచున్ శిఖికోటి లేఁజిలువలన్ లాలించు మత్స్యాళ్ళు బ
కలవచ్ఛాయలనుంచి యొప్పెటి యరణ్యానీప్రదేశంబులన్.

క. ఒకచిత్ర మచటి జటిపాళికి దున్ సంజలను గ్రుంకి లేచి సమాధిన్
సకలశకుంతంబులు తా,రకమంత్రోచ్చారణాభిరతి మదిఁ బొదలున్.

మ. శుకముల్ ప్రేమినుతుల్ గుణించు గణియించున్ ధర్మ మర్మ్యాతిహా
సకథల్ శారిక లీరికల్గొను మనీషన్ శేషభాషావిశే
షకశాస్త్రం బుపన్యసించు బకముల్ సాత్రిజితిప్రీతిగా
యకనామాళి నలుక్ పఠించు నశతోద్యద్దీరిశాచాతురిన్.

సీ. ననుగాలి దూడిపానుపు లెన్నియో కాని, యందఱు శయనీకృతాహివరులు
సురలోకవాహినీఝరము లెన్నియొ కాని, యందఱు దివ్యతీర్థాంబుపదులు
నీట జనించుమానికము లెన్నియొ కాని, యందఱు కౌస్తుభహారయుతులు
చలికేఁడివెలుఁగులసాము లెందఱో కాని, యందఱు నిందుకంజాతదృశులు

గీ. ఖగకులాధీశు లెందఱు గలరొ కాని, యంతమును బిల్వ రా టెక్కెయములవారు
నారువోసినరీతి నున్నారు ధీరు, లన్నగరియందుఁ గాపురం బున్నవారు.
[ఘటికాచలమాహాత్మ్యము.] *

ఉద్భటారాధ్య చరిత్రపద్యముల ఛాయగల పద్యములు పాండురంగ మాహాత్మ్యమునఁగూడ లేకపోలేదు. కాని ప్రౌఢతరమయిన రచన మగుటచేఁ బాండురంగ మాహాత్మ్యమున నీవిధముగాఁ బోడిమిగా టతో నుండఁదగు పద్యములు గానరావు. ఈసాధనములన్నియు రామలింగఁడే రామకృష్ణుఁ డయ్యెనను సిద్ధాంతమును నిర్వివాదముగా నెలకొల్పఁగలవని నానమ్మకము.

ఇంకొక సాధకము.

ఇన్ని సరిపడినను నుద్భటారాధ్యచరిత్ర రచనాకాలమును, పాండురంగ మాహాత్మ్యరచనాకాలమును నొక్కపురుషుని జీవితపరిమాణమునందుఁ బొందనివిగా నుండినచో నింక వివాదములెల్ల వమ్మయి పోవలసినదే యగును. ఆచిక్కు లేకుండ నదియుఁ గుదురుచున్నది. ఒక్కనికే రెండుపేళ్లను సిద్ధాంతము నిర్వివాదముగా నిల్పుచున్నది.

ఉద్భటచరిత్ర రచనాకాలము.

కొండవీడు దుర్గాధ్యక్షుఁడుగా నున్న నాదిండ్ల గోపమంత్రికిన ముఖ్యోద్యోగియైన యారెగేచమంత్రి యుద్భటారాధ్యచరితము కృతి గొన్నాఁడు. అదియెల్లఁ గృత్యవతరణికలోఁ జూపఁదగును. శ్రీకృష్ణదేవరాయఁడు క్రీ. 1515 సం॥ కొండవీడు జయించెను. అదిమొదలుగాఁ గృష్ణరాయల యేలుబడిలోనుండినది. నాయకులమంత్రియగు సాళ్వ తిమ్మరసు కొండవీటిపాలనమును దన మేనల్లుఁడగు నాదిండ్ల గోపమం

---

* ఘటికాచలమాహాత్మ్యము తెనాలిరామకృష్ణునిరచితమయినను నది యాతని మనుమనికాలమున (ఆమనుమని పేరులేదు) ఖండోజీరాయఁడను మహారాష్ట్రునకు గృతియీయఁబడినది. కాన యందుఁ గృత్యవతరణిక రామకృష్ణుని రచనము గాదు. రామకృష్ణుని విషయ మందేమియును లేదు. అది కళావతీ ముద్రాక్షరశాలలో 1902 సం. ముద్రితమయ్యెను.

త్రి కల్పించెను. నాదిండ్ల గోపమంత్రి సుప్రఖ్యాతుఁడు. గోపమంత్రి క్రీ. 15 17 న దేచమంత్రి కొకయగ్రహారము నొసఁగెను.

దేచమంత్రి శైవాచార పరాయణుఁడు. ప్రోలనారాధ్యుని వంశమువాఁడగు చంద్రశేఖర వాచంయమి కిని శిష్యుఁడు. మఱియు మహావిద్వాంసుఁడగు లొల్ల లక్ష్మీధరపండితునకు శిష్యుఁడు. ఆలక్ష్మీధరుఁడు కటాక్షింపఁగా శివపంచస్తవి కితఁడు వ్యాఖ్యానము రచించెను. అందు:—

శ్లో. నాదిండ్ల గోపనృపతే ర్మారకేచ విధానతా
క్వచిస్థః క్వచిన్నేత్రీ క్వచిద్భర్తః క్వచిద్యశః॥

* * * * * * *

………యస్యాస్త్యదస్త్రీశ మాద్యా, దఖిలమనుపతిం దేచయామాత్యవర్య
స్సోఽయం శ్రీచంద్రమౌళి స్తయతి గురువరః, ప్రోలనారాధ్య వంశ్యః॥

(ఈ గురుని గూర్చి ఉద్భటారాధ్యచరిత్రము పఠతరణికను గ్రంథావసానమును గూడఁ జూచునది.)

“నచాయం దేచయామాత్యమహిమ స్తావకంచికమ్
లక్ష్మీధర కటాక్షేణ కురుతే గురుతేజసా॥”

దేచమంత్రి గోపమంత్రిచే నగ్రహారాది సమ్మానముఁ బడసి ప్రఖ్యాతుఁడయినపిదపనే యుద్భటచరిత్రము కృతినందియుండును. ఆ కాల మించుమించుగా క్రీ 1535 అని తలఁపవచ్చును. దీనిచేఁ దెనాలి రామలింగకవి కృష్ణదేవరాయలసభలో నున్నాఁడన్న లోకప్రతీతి సదాధారమయి సంరక్షితమగుచున్నది.

‡ పాండురంగమాహాత్మ్య రచనాకాలము.

పాండురంగమాహాత్మ్యము విరూరి వేదాద్రిమంత్రి కంకితము యినది. ఆ వేదాద్రిమంత్రి కందాళ యప్పలాచార్యుల శిష్యుఁడు.

---

‡ శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు “తెనాలి కవులు” అనుపేరు 1914 ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో వ్రాసిన వ్యాసమున పాండురంగమాహాత్మ్య రచనాకాలమును చక్కఁగా నిర్ణయించినారు, దానిసారమే ఇక్కడ చూపఁబడినది.

మంగయగురువరాజు కుమారుఁడగు పెదవెంగళభూపాలునొద్ద వ్రాయసకాఁడు. చిత్రభారత కృతిపతితండ్రి పెద్దతండ్రులును, వైజయంతీ విలాసకర్తయగు సారంగతమ్మయ్యయు, నీ కందాళ యప్పలాచార్యులకు శిష్యులు. క్రీ 1543 పరాభవ వత్సరమున గండికోట వద్ద భుక్త కందాళ అప్పలాచార్యులకు భూదాన మొసగిన శాసనము గలదట. దీనిఁబట్టి పాండురంగ మాహాత్మ్యరచనాకాల మించుమించుగా క్రీ 1550, 1560 అగునని తలంపవచ్చును. మఱియు పాండురంగ మాహాత్మ్యమున రామకృష్ణునిచే

భట్టరు చిక్కాచార్యుఁడు.

తన గురుఁడుగా స్తుతింపఁబడినాఁడు. ఈచిక్కాచార్యునికిఁ బలువు రాంధ్రకవులు శిష్యులయి యుండిరి. చాటుర్వాటికామాహాత్మ్యము, ఆనందకాననమాహాత్మ్యము మొదలగు ప్రబంధములను రచియించిన లింగముకుంట రామకవి (ఈతఁడు తెనాలి రామకృష్ణకవి యల్లుఁడు) యు నాతని తమ్ముఁ డగు లింగముకుంట తిమ్మకవియు నీ చిక్కాచార్యులకు శిష్యులు.

క. గురురాయ పట్టభద్రుని, వరిమాగ శ్రీరంగనాయకాంశభవుఁ భ
ట్టరు చిక్కాచార్యుల ప్రస్తుతులఁ దలఁచి యడుగులకు నతుల్ గావింతున్.

[లింగముకుంట రామకవి.]

సీ. శ్రీవైష్ణవహితుఁడఁ జిక్కయభట్టుగ, శిష్యుఁడ— [లింగముకుంట తిమ్మకవి.]*

మఱియు రామకృష్ణకవులచేఁ గామందకము కృతి గొన్న వాఁడు కొండవీటి తిమ్మరాజుకొడుకగు వేంకటాద్రియు నీయాచార్యుని శిష్యుఁడే.

క. శ్రీరంగభట్టరుచిక్కాచార్య వర్య శిష్య యతులిత శౌర్య
ప్రాచుర్యవర్య గుణాగ్ర, త్త్వాచల జయలలిత ధైర్యవదాత త్త్వనిధీ!

[కామందకము కృతిపతిసంబోధనము.]

---

* సులక్షణసారకర్త (లింగముకుంట తిమ్మకవి) అప్పకవికంటెఁ దర్వాతి వాఁడని కం. వీ. గారు వ్రాయుట ప్రామాదికము.

మఱియు సీతాపుంకశకృతిపతి, పాండురంగ మాహాత్మ్యకృతిపతి యగు విరూరి వేదాద్రిమంత్రిసేవిన ప్రభువైన పెదసంగభూపాలునకుఁ జెల్లెలి కొడుకు. శా. 1506, క్రీ 1584 వృషభానువత్సరమున వేంకటరామకృష్ణకవులచే నాకొండ్రాజు తిమ్మరాజు కొడుకగు వేంకటాద్రి కామందకకృతి నందుకొన్నాఁడు.

మ. రమణీయంబుగ గాలిదాసాశకతర్కంబుల్ గరంచై సహ
స్రిమాతేయాఖ్యాను వాఖ్యనై వెలయఁగాఁ బ్రోధిం దనింగించి రా
ర మహిం దిమ్మయ వేంకటాద్రివిభు పేరఁ జెప్పఁగాఁ గామందకీ
యము శ్రీవేంకటరామకృష్ణులు వ్యాఖ్యానబద్ధంబుగన్ రూఢిగాన్.

దీనిఁబట్టి చూడఁగాఁ బాండురంగ మాహాత్మ్యరచనాకాలము క్రీ 1565 ఇంచుమించుగా నగునని తోఁచుచున్నది. అటఁగాఁ దెనాలి రామలింగకవి యించుమించుగా క్రీ 1525 ఉద్భటచరిత్రమును, మఱి ముప్పదియేండ్లకుఁ బాండురంగమాహాత్మ్యమును రచించి యుండునని చెప్పవచ్చుచున్నది. మనకవి తమ్ముఁడగు నన్నయకవి సుదక్షిణాపరిణయరచనాకాలము కూడ నిందుకు సరివచ్చుచున్నది. మఱి పెక్కుమార్గములచేఁ గూడ మన కవివర్యుని కాలమును నిర్ణయింప వచ్చునుగాని యామార్గములు కొంత దీర్ఘతరములుగానుండుటచేతను, ఇప్పుడు చెప్పిన కాలమునకే చేరువగానుండుటచేతను విడనాడినాఁడను.

కవిస్తుతులు.

నేఁ జూచినంతవఱకుఁ గవిస్తుతులలో 'రామలింగకవి'యన్న పేరే కానవచ్చినది. నడుమఁ దెచ్చిపెట్టుకొన్న రామకృష్ణనామము ప్రాచీనకాలమునఁ బ్రఖ్యాతము కాలేదు కాఁబోలును! పాండురంగ మాహాత్మ్యప్రౌఢిమ విఖ్యాతమైనతర్వాత రామకృష్ణనామముగూడ రహికెక్కినది.

ఉ. రంగుగఁ బాండురంగని తెఱంగలరంగ రచించి పెద్దవిూ
అంగభలోక్తులఁ దృప్తిఁ గొంగ వొసఁగు హోరంగు నింగి ము

ట్టంగ మెలఁగుచేరుపఁ గడంగి చెలంగు నభంగసద్యశో
లింగుని రామలింగ శశిలింగకళానిధినిన్ గణించెదన్.

[నాగ్నజితీపరిణయము—ఎల్లూరి నరసింహకవి.]

క. శృంగార రసాలింగిత, రంగత్కవితా నదీతరంగము హృద్యము
త్వంగన్మహిజంగ మాంగద,లింగయ్య తెనాలిరామలింగనుఁ దలఁతున్.

[పృథుచరిత్రము-సరస్వతీసోమయాజి]

పై పద్య మాత్రము లింగధారియనియూహింపఁ జేయుచున్నది.

„రంగనాథుని రామలింగకవిని" [కూర్మపురాణము, రామలింగకవి.]

„రామ, లింగకవి రామభద్రుల లీలఁ దలఁతు"

[అధ్యాత్మరామాయణము, శరభకవి.]

„భీమకవి రామలింగని" [చంద్రరేఖావిలాసము, జగ్గన.]

ప్రబంధరత్నావళిలో తెనాలి రామలింగకవి కృతులు కందర్ప కేతువిలాసము, హరిలీలావిలాసము నను వానినుండి కొన్నిపద్యము లుద్ధరింపబడినవి. వానింగూర్చి ముందుఁ దెలుపుదుము. అందును రామలింగనామమే యున్నది. మఱియు నీచాటుపద్య మున్నది–

ఉ. లింగనిషిద్ధుఁ గల్వల చెలింగని మేచకకంధరుం డిరీ
లింగనిఁ సంగతాలి లవలింగని కర్దమమూషిత స్పృహా
లింగనిఁ గృష్ణచేలుని పాలింగని నీలకచన్ విధాతృనా
లింగని రామలింగకవి లింగనికీర్తి పాసింప దిక్కులన్.

అప్పకవి మొదలగువారు మఱియుఁ బెక్కురు రామలింగకవినియే పేర్కొనిరి అయినను అతని యల్లుఁడగు లింగమకుంట రామకవియు, మనుమఁడగు రామభద్రకవియు రామకృష్ణనామమును బేర్కొనిరి.

చతుర్వాటికామాహాత్మ్యము, ఆనందకానన మాహాత్మ్యము నను కృతులలో:---

సీ. శ్రీరామసేవాప్రసిద్ధుఁ గాశ్యపగోత్రు, శుభదకాత్యాయనసూత్రపాత్రు
లలితచారిత్రుఁ గాళియమంత్రికవి గోవ,మకును దౌహిత్రు సత్కవిపాత్రు
తిరుమలాంబాగర్భవరవార్ధి పూర్ణేందు, ధన్యాత్ము లక్ష్మవిధానపుత్రు
నిజపాలకజనకనిష్ఠాగరిష్ఠ రామసచివలబ్ధ రామజపధుర్య

గీ. రామకృష్ణాఖ్యజామాతఁ బ్రకటవిభవు, శుక్లయజురధ్యయనుఁ జేర సూరిమాచ
యానుజానిఁ దిమ్మధీనిధి కగ్రజాతు, ననఘు లింగమకుంట రామార్యు నన్ను. *

ఇట్లు అల్లుఁడగు రామకవియుఁ బూర్వోదాహృతపద్యమున మనుమఁడగు రామభద్రకవియు, రామకృష్ణనామము పేర్కొనుటను వారు వైష్ణవమతమం దెక్కువగా నభినివేశము గలవారగుట కారణము గానవచ్చును. వారి వైష్ణవమతాభినివేశ మాయాగ్రంథములఁ జూడవచ్చును.

మఱికొన్నికృతులు.

తెనాలి రామలింగనికృతులు మఱిరెండు తెలియవచ్చుచున్నవి. వానిపేళ్లు కందర్పకేతువిలాసము, హరిలీలావిలాసము. ఆప్రబంధము లిప్పుడు గానరావుగాని, వానినుండి కొన్నిపద్యములు ప్రబంధరత్నావళిలో నుద్ధృతములయినవి. వానిని గ్రంథమునఁ జూడఁదగును. ఇవిగాక పాండురంగవిజయమని మఱియేమో అని యీకవికృతు లున్నట్లు కొందఱు పేర్కొందురుగాని వానివిషయము నమ్మఁదగినది కాదు.

కథలు.

తెనాలి రామలింగని కథలని దక్షిణ హిందూదేశమెల్లఁ బ్రఖ్యాతికెక్కిన పెక్కుకథలున్నవి. వానిఁగూర్చి మనమేమియుఁ జెప్పఁజాలము. అతఁడు హాస్యచతురుఁడై యుండవచ్చును నిజముగాఁ గొన్నికథ లాతనికి సంబంధించినవే కావచ్చును. లోకులు మఱియు ననేకాద్భుతకథ లాతనితలకుఁ దగిలించియు నుందురు. పెక్కుకథలు కొకృ

* ఆనందకానన మాహాత్మ్యములో 'నిజపాలకజనక' అనుచోట "నిజజనకాగ్రజ" అనియున్నది. దీనిచే నాతఁడు తనపెద్దతండ్రికి దత్తుఁ డయ్యెనని తెలియనగును. లింగమకుంట రామకవి తెనాలి రామకృష్ణకవిమనుమఁడని లింగమకుంటవారలెల్లరు నేఁటికిని జెప్పుచున్నారు. నేఁడు లింగమకుంటవారి యల్లురగు శ్రీ కొండ వెంకటకృష్ణయ్య పంతులుగారివల్ల తొల్త నిది విని తర్వాత లింగమకుంటలో విచారించి రామకవికృతుల సంపాదించి యుండుటంజూచి నేనిది తథ్యమని నమ్మితిని.

ష్ణదేవరాయల గోష్ఠిలో జరిగినవిగా వినవచ్చును. రామలింగఁడు రాయల సమకాలమువాఁడే. కావున నవి సంభావ్యములు గావచ్చును. చాటుపద్యమణిమంజరిలో నేనాతని కథలను సంబంధించిన చాటుధారలఁ గొన్నిటిని చేర్చినాఁడను. క్రొత్తదొకటి యిక్కడ చూపుచున్నాఁడను.

క. ఓ యమ్మలార! మందులు, వేయేల మకారకొమ్ము విషకవిగానిన్
వా యెత్తకుండఁ జేసిన, వా యెత్తదు రామరాయవసుధేశునకున్.

అళియరామరాయనికి వాయురోగము వచ్చెనట! అంతఃపురస్త్రీలాతనికి మందులనిప్పింపఁ దంటాలు పడుచుండఁగా రామలింగఁడీపద్యమును జెప్పినాఁడట. మకారకొమ్ము విషకవిగాఁ దనఁగా మూర్తికవి. అతని వాయి=నోరు, ఎత్తకుండఁ జేసినచో రామరాయలకు వాయి=వాయురోగము, తలమూపదని పద్యార్థము. మూర్తికవి విషకవిత్వప్రయోగముచే రాయలకు రోగము వచ్చెనని స్త్రీలను నమ్మించి యాతని యుద్యోగవైభవము నూడగొట్టించుట కెత్తిన యెత్తు గాఁబోలునిది!

ఇఁకఁ గవివిషయమును విడిచి ప్రస్తుతగ్రంథమును గైకొందుము. శైవారాధ్యులలో నొక్కఁడయిన యుద్భటారాధ్యుల చరిత్ర మిందు వర్ణితమయినది.

ఉద్భటుఁడు.

పాల్కురికి సోమనాథకవి రచియించిన బసవపురాణములో సప్తమాశ్వాసమున నీయుద్భటుని చరిత్రము వర్ణితమైనది. ఆకథనే మానకవి ప్రపంచించి ప్రబంధముచేసినాఁడు తెలుఁగున మల్లికార్జున పండితారాధ్యుఁడును, నన్నిచోడుఁడును నుద్భటుని స్తుతించిరి.

క హాలీలాస్తవరచనా, స్థిరనియమమతిం దనరు దేహముతోడన్
సురుచిరవిమానమున నీ, పురమున కుద్భటుఁడు ప్రీతిఁ బోఁడే రుద్రా!

[శివతత్త్వసారము.]

క. క్రమమున నుద్భటుఁడు గవి, త్వము మెఱయఁ గుమారసంభవము, సాలం
కారము, గూఢవస్తుమయ కా,వ్యము గాహార (ర?)లీల, చెప్పి హరు మెప్పించెక
(కుమారసంభవము.)

పయిపద్యములఁబట్టి యుద్భటుఁడు హారలీల, కుమారసంభవము, అలంకారగ్రంథము (కావ్యాలంకారసంగ్రహము) రచించినాఁడని తెలియనగుచున్నది. ఇందు గావ్యాలంకారసంగ్రహమొకటితక్కఁ దక్కిన విప్పుడు కానరాకున్నవి. అతనికుమారసంభవమునుండికొంద ఱాలంకారికులు కొన్నిశ్లోకముల నుద్ధరించిరి. *ఉద్భటుఁడు కాశ్మీర రాజగు జయాదునిసభలో విద్యాపతిగా నుండెనని (క్రీ. 779 నుండి 813 వఱకు) రాజతరంగిణిలోనున్నది.

ఆంధ్రకవు లీతనిఁశివకవులలోఁ జేర్కొనుట మనకథానాయకుఁడీతఁడే యనుటకు సాధకముగాని యీకథలో నాగ్రంథముల స్మరణము లేకపోవుటయుఁగాలముసరిపడకపోవుటయుఁగొంత బాధకమగుచున్నది. ఈప్రబంధమున నుద్భటుఁడు ముంజభోజునికి శైవదీక్ష నొసఁగిన గురువుగా జెప్పఁబడినాఁడు. ముంజభోజుఁడు దశమశతాబ్దివాఁడు. ఉద్భటుని గ్రంథము లీభోజుని కింతను బూర్వకాలముననే పుట్టినవి. ఈయుద్భటారాధ్య చరిత్రలో ముంజభోజుని పేరున్నను దీనికాకరమయిన బసవపురాణమున భోజుఁడనిమాత్రమే యున్నది. పలువురు భోజులున్నారుగాన యీతఁ డాకాలమువాఁ డయినను గావచ్చును. ముంజభోజు డనుట రామలింగకవి స్వకల్పితముగాన యది యప్రమాణమని త్రోసివేయ వచ్చును. ముదిగొండవారని యిప్పు డాంధ్రదేశమునఁ బ్రఖ్యాతులుగా నున్న యారాధ్యబ్రాహ్మణుల కీయుద్భటారాధ్యుఁడు మూలపురుషు

* నన్నిచోడని కుమారసంభవము పీఠికచూడుము.

డని యీప్రబంధమందుఁ గలదు. ఆయుద్భటునిదగ్గఱనుండి ముదిగొండవారివంశక్రమముగూడఁ గొంతగ్రంథాంతమున గానవచ్చుచున్నది. ఈవంశక్రమము పాల్కురికి సోమనాథుని గ్రంథమునఁ గానరాదు * కర్ణాటభాషలోఁగూడ నుద్భట చరిత్రములు గలవు. సోమరాజకవి బసవాంకకవి యనువారిర్వురు వానిని రచించిరి. పాల్కురికి సోమనాథుడు కుమారపాలఘూర్జరునిదిగాఁ జెప్పినకథనే కర్ణాటకవులుద్భటునికథగాఁ జెప్పిరి. ఆకర్ణాటకకవులకంటె మనసోమనాథుఁడు ...ర్వుఁడు. కుమారపాలున కుద్భటదేవుఁడని నామాంతరముగా నాయుద్భటదేవచరిత్రపీఠికలో శ్రీశ్యామాచార్యులుగారు వ్రాసిరి. అది యెట్లో? మల్లికార్జున పండితారాధ్యుఁడు సోమనాథుడు, వారి నిర్వురను వేర్వేఱుగాఁ బేర్కొనిరి. కుమారపాలుని చరిత్రమున నాతని కా నామాంతర మున్నట్లు చెప్పరయిరి. పాల్కురికి సోమనకథ చొప్పున రచియింపఁబడినయీయుద్భటారాధ్యచరిత్రమునకును నాకర్ణాటప్రబంధములకును నేమియు సంబంధమును గానరాదు.

---

* చంద్రశేఖరగురునివరకు నావంశక్రమమున్నది. ఈచంద్రశేఖరుఁడే దేచయమంత్రి గురుఁడగునని నేననుకొనుచున్నాను.

విజ్ఞప్తి.

శ్రీమదుద్భటారాధ్యచరిత్ర మనెడి యీ పవిత్రగ్రంథము తెనాలి రామలింగ మహాకవి రచించెనని మాతండ్రి మున్నగువారివలన విని యుండి యీచరిత్రము మామూలపురుషుని దివ్యచారిత్రక మగుట నే నీగ్రంథ సంపాదనమునకై భగీరథ ప్రయత్నము లొనర్చితిని గాని "కష్టః ఫలే నహి పునర్నవతాం విధత్తే" అను కాళిదాసోక్తి ననుసరించి గ్రంథ సంపాదనాయాసము నిందు వివరింపక గ్రంథమును సంపాదించి ప్రకటింపఁగల భాగ్యము కలిగినందులకుఁ గలిగిన నాసంతోషము నింతుక వినిపింపఁదలఁచి మనవిఁజేసికొనుచున్నవాఁడను.

ప్రప్రథమమున నీచరిత్రము నైజాం మండలమునుండి సంపాదించి నాకొసంగినవారు మన్మిత్రులును వేములపల్లి అగ్రహారవాస్తవ్యులును అగు ములుగు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. వీరొసంగిన తాళపత్రగ్రంథము శిథిలావస్థనంది మఱియొకప్రతి యుండినఁగాని వ్రాయుటకు వలనుపడని స్థితిలోఁ బ్రత్యంతర మొసంగినవారు అస్మద్వంశమౌక్తికాయమానులును విద్వద్వరేణ్యులును తాడికొండవాస్తవ్యులునగు బ్ర॥ ముదిగొండ నాగలింగశాస్త్రిగారు. ఈరెండవ ప్రతియందు 1, 3 ఆశ్వాసములొకింత శిథిలమైయున్నవి. ద్వితీయాశ్వాస మసలే లేదు. ఈ 1, 2 ప్రతులసంప్రదింపుతోఁ గొఱతపడిన పద్యభాగము లట్లనేయుంచి లభించినంతవఱకున్నదున్నట్టుల నొకప్రతి నెత్తివ్రాసితిని. తదుపరి నే నిద్దానిసంస్కరణ మెట్లు సమకూరెడునని విచారించుచున్నెడ నుభయశాస్త్రజ్ఞులును భోగేశ్వర సత్యవత్యుపాఖ్యానాదిగ్రంథ రచయితలును పెదనవాస్తవ్యులునగు బ్ర॥ మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రి గారు లేఖక ప్రమాదముల సవరించి లుప్తభాగములఁ జాలవరకుఁ బూరించి దయచేసిరి. అనంతరము దీనిముద్రింపించు ప్రయత్నములో నేనున్నసంగతిని విని సరస్వతీ పత్రికాధిపతులైన మహారాజరాజశ్రీ రాజా వాసిరెడ్డి శ్రీదుర్గా సదాశివేశ్వరప్రసాద్ బహదర్ జయంతిపురం రాజాగారు గురువంశమునకు మూలకందమైన నీయుద్భటారాధ్యచరిత్రము నత్యంతగౌరవ భావముతోఁ దమపత్రికయందుఁ ప్రకటింప నుద్యుక్తులైయుండ నింతలో భాగ్యవశమున మాముక్త్యాల సంస్థానమును దర్శింపవచ్చిన సుప్రసిద్ధవిద్యత్కవివరేణ్యులును మన్మిత్రులునగు బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు ఈయుద్భటచరిత్రమును జూచి తెనాలి రామలింగని కవిత్వమాటఁ గడుంగడు సంతసించి పురాతనగ్రంథములనిన సహజోత్సాహపరులగుశాస్త్రిగారు మాప్రార్థనముపై గ్రంథపరిష్కారమున కియ్యకొని చక్కఁగఁ బరిశోధించి కవిహృదయ మెఱింగినంతమట్టు పూరణముల సంస్కరించి మఱింత మెఱుగుపెట్టుటయకాక పాండురంగమాహాత్మ్యాదికృతులు రచించిన రామకృష్ణుఁడే రామలింగకవి యని సిద్ధాంతీకరించు విపులమైన పీఠిక వ్రాసియొసంగిరి. నా కీగ్రంథసంపాదనమునకుఁ

తోడ్పాటు గావించిన బ్ర|| ములుగు సుబ్రహ్మణ్యశాస్త్రిగారికిని బ్ర|| ముదిగొండ నాగలింగశాస్త్రులవారికిని సంస్కరించి ప్రకటనానుకూల్య మొనర్చిన బ్ర|| మల్లంపల్లి మల్లికార్జున శాస్త్రిగారికిని బ్ర|| వేటూరి ప్రభాకరశాస్త్రిగారికిని కృతజ్ఞతాభి వందన శతంబు లర్పించుచున్నవాఁడను.

ఈచరిత్రమును తమసరస్వతీ పత్రికయందుఁ బ్రకటింపించి నాకీగ్రంథమును ముద్రింపించి యొసంగిన మ|| రా|| రా|| శ్రీ రాజా వాసిరెడ్డి శ్రీదుర్గాసదాశివేశ్వరప్రసాద్ బహదర్ గారు ఇతోధికసర్వైశ్వర్యవిరాజమానులై వంశాభివృద్ధి నొంది యల్లరుటకు నస్మదుపాస్యదైవమగు నాయుమామహేశ్వరతత్త్వమును బ్రార్థించుచున్నవాఁడను.

ఏమహానుభావులకడనైన నీయుద్భటారాధ్యచరిత్ర యుండి దయచేసిరేని తక్కుంగలలోపముల ద్వితీయముద్రణమున సవరించి వారికి ముద్రితప్రతుల నొసఁగి కృతార్థుఁడ నయ్యెదను.

బుధజనవిధేయుఁడు,

ముక్త్యాల. ముదిగొండ బసవయ్యశాస్త్రి.

శ్రీ

ఉద్భటారాధ్యచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శా. ... ...
... ... పాదాంభోజుఁ డధ్యాత్మవి
ద్యావిశ్రాంతుడు చంద్రశేఖరుఁడు నిత్యశ్రీయుతుం జేయు భ
ద్రావాసుం డగునూరదేవప్రభు (నిత్యశ్రీయుతుం జేయుతన్.) 1

మ. ... ...
ణమసద్భుక్షణరత్నదీప్తిలహరీసంక్రాంతగండస్థలే
ఖి మృగాక్ష్యంతరదత్తనూతనసఖాంకం బంచు నంకించునా
హిమశైలాత్మజ 2

ఉ. ... ... చూడామణికాంతి పర్వ ని
త్యాకరరత్నగైరికమహాద్యుతిఁ బోల్పగునీలశైలముం
డీకొనుమేను మేటిజగతీధరధారి మరా ...
... ... 3

ఉ. అంచితపక్షపాతగతి నారయఁ గూరుట గల్గి శారదా
చంచలనేత్రి హంసికియఁ జారునిజాననపద్మమందుఁ గ్రీ
డించ సుఖించుపోల్కి ... ...
... ... కంబుగ. నన్నయమంత్రి దేచనిన్.

సీ. సజలసలాహకశ్యామమోహనమూర్తి, భద్రకాళికి నేత్రపర్వ మొసఁగ
వీరరసాం ... ...
... ... లంబులు, నెలపూవు నమృతంపుఁగలిమిఁ బోల్పఁ
దరళదంష్ట్రాధాళగళ్యంబులుగు భూమ్రణపరిభాంకురము లున్నతిఁ దలిర్పఁ

గీ. గొండపీటి ... ...
... శ్రీవీరశరభమూర్తి, పోషిమ నూరన్నధీమణి దేచమంత్రి. 5

చ. అమృతకరావతంసుతలసుందలిదేటిజలంబుఁ గ్రోలి తుం
డము గొ ... ...
... ... యుగ్మవి
భ్రమము వహించుహస్తిముఖుఁ బ్రార్థన చేసెద నిష్టసిద్ధికిన్. 6

ఉ. అధ్వరకర్మకౌశలసమంచితు మానసపద్మకేళితో
డుధ్వజ ... ...
... ... ణిన్
సాధ్వనుభావు మద్గురుఁ బ్రసన్న భజించెద శైలనాహ్వయున్. 7

మ. కలశాంభోనిధియాడుబిడ్డ శశికిం గారాబుతోఁబుట్టు ..
... ...
... ... నిరర్థైశ్వర్యం బవార్యంబుగా
నలఘుప్రాభవు నూరయన్నవిభు దేచామాత్యు నిత్యోన్నతున్. 8

సీ. సింహా ... ...
... ... భోజ, సైంధవీకృత మదస్వాంతహంస
ప్రియసఖీకృతమాన ప్రియదపాండురకీర, సరసీకృతాంభోజజాతసదన)
... ...

గీ, ... రణిత మణిమయవీణాప్రతరఝంకృ (?]
యా సమాశ్రితసత్ప్రహృష్టాంతరంగ, శారదాదేవి మతిఁ గృతిశ్వరున కొసఁగు.

శా. సంసా(రాహ్వయసింధు)పోతము జగత్సంబోధదీపాంకురున్
కంసారాతిపదాబ్జబంధురము సాక్షాత్పద్మగర్భున్ బుధ
స్తోంసంబున్ శ్రుతిసంకరోద్ధళనపాషాణక్షీరభేదక్రియా
హంసంబున్ బరిశీలితస్మృతిరసున్ వ్యాసున్ బ్రశంసించెదన్. 10

క. శ్రీరామాయణదుగ్ధాంభోరాశిసుధామయూఖు బుధవినుతగుణో(దా)
దా(ధా)రు నఘమత్తవారణ, వారణసింహుఁ బ్రస్తుతింతు వాల్మీకిమునిన్. 11

ఉ. గ్రాంథికసన్నుతప్రతిభఁ గాంచి రసజ్ఞత మించి యామిమ
గ్రంథము లుగ్గడించి ఫణిరాట్పరికల్పితశాస్త్రవీధికిన్
బంధువు లైనసత్కవులఁ బ్రార్థన చేసెద దుష్ప్రబంధసం
బంధమహాంధకారభరభానుగభీరవచోమచర్చికన్, 12

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును, విశిష్టసత్కవికీర్తనంబును బరిఢవించి యుక్కు
ప్రసిద్ధప్రబంధరచనాకౌతూహలంబు మనంబునం బెనంగొని యుండునవస
రంబున. 13

సీ. మహితమూలస్థాన◆మల్లికార్జునశిర, స్థ్సలచంద్రచంద్రికా◆ధవళిమంబు
చెదలువాడీపుర◆శ్రీరఘూద్వహభుజా, స్తంభరక్షణవిధా◆సంభృతంబు
వేదండముఖతటా◆కోదితపద్మసౌ, గంధికగంధపా◆ణింధమంబు
రాజబింబాననా◆రాజితగాంధర్వ, మాధురీసాధురీ◆తీధరంబు

గీ. కరటికటనిర్గళద్దాన◆నిగనశీక, మగ్రిమాతనవృష్టిజం◆బాలితాఖి
లాపనీపాలమందిర◆ప్రాంగణంబు, గురుసమృద్ధులసయిదోడు◆కొండవీడు. 14

మ. పరగన్ వారిధివేష్టితాఖిలమహీ◆భాగంబునన్ రెడ్డిభూ
వరసింహాసనమై శుభాయతనమై◆వర్ధిల్లుతత్పట్టణం
బురుబాహాబలసంపదం బెనుచు భద్రో◆ద్యోగి నాదెండ్లగో
పరసాధీశుఁ డశేషబంధుకుముద◆ప్రాలేయధామాకృతిన్. 15

సీ. భూధురంధరభావ◆మున భోగిపతి యయ్యు, విప్రనరాసక్తి◆వృద్ధిఁ బొంది
పరవిక్రమప్రౌఢి◆నరసింహుఁ డయ్యు నె, ప్పుడు హిరణ్యకశిపు◆స్ఫురణ గాంచి
దివ్యభోగవ్యాప్తి◆దేవతావిభుఁ డయ్యు, బలపోషణఖ్యాతిఁ◆బరిఢవిల్లి
పరమకారుణ్యసం◆పద రాఘవుం డయ్యు, శివధర్మపాలన◆స్థితి వహించి

గీ. బాణబాణాసనస్ఫూర్తి◆ద్రోణుఁ డయ్యు
నవ్యపాంచాలలక్షణో◆న్నతి వహించి
జలధివలయిత వసుమతీ◆స్థలమునందుఁ
గొమరు దీపించు నాదెండ్ల◆గోపవిభుఁడు. 16

సీ. దరహాసచంద్రికా◆ధాళధళ్యంబులు, భుజగేంద్రకాంతాక◆పోలములకు
తారహారచ్ఛటా◆ధాగధగ్యంబులు, చారణకామినీ◆స్తనములకును
సంఫుల్లమల్లికా◆చాకచక్యంబులు, గంధర్వమదవతీ◆కబరికలకు
నవచందనాలేప◆నైగనిగ్యంబులు, దివిషన్నితంబినీ◆దేహములకు

గీ. ధవళధామసుధాకార◆దాపటీర
దరసుధావారినిధిసుధాం◆ధఃకరీంద్ర
సాంద్రతరకాంతివిభ్రమ◆సంగతములు
తిమ్మవిభుగోపమంత్రిస◆త్కీర్తిరుచులు. 17

సీ. కరవాలకాఠారి ♦ కరివధూనయనకజ్జలము హాలాహలభో♦జనము గాఁగ
పరిచురదానాంబుధా♦రాపద్మ కల్పహస్తంబులు వరనీర♦జములు గాఁగ
అకలంకమతిమరా♦ళికిఁ జతుశ్శ్రుతివీధి, సాంద్రపయఃపూర్ణ♦సరసి గాఁగ
గుణమూర్తికములకుఁ ♦ గోవిదశ్రుతిసీమ, లకుటిలగుప్తిశ్రే♦ణికలు గాఁగ

గీ, భూమి సప్తార్ణవీనప్త♦కీమనోజ్ఞ. సర్వసర్వంసహాపూర్ణ♦చంద్రవదన
రాణివాసంబు గా ఖ్యాతి ♦ రాసి కెక్కె, గురుయశోహారి నాదెండ్ల♦గోపశౌరి.

సీ. అరిపురజయలక్ష్మి ♦ హరునిఁ బోలెనె కాని, తగులండు విషధర♦త్వంబు వింత
సంపూర్ణతరకాంతిఁ ♦ జంద్రుఁ బోలెనెకాని, దోషాకరోన్నతి♦దొరలఁ డెందు
నిజభుజాబలరేఖ ♦ విజయుఁ బోలెనె కాని, భీమోన్నతస్ఫూర్తిఁ ♦ బెరుఁగనీఁడు
గాంభీర్యమునఁ బాల♦కడలిఁ బోలెనె కాని, భంగసాంగత్యంబుఁ ♦ బట్టఁ డెందు

గీ, నఖిలదుర్మంత్రివచనము♦ద్రావదారుఁ
డాత్మపంకజపీఠీవి♦హారిశౌరి
కీర్తి గంగాపవిత్రిత♦క్షితితలుండు
గుణమరున్మంత్రి నాదెండ్ల ♦ గోపమంత్రి. 19

ఉ. ఆహవకాలపరిహాసి♦తార్జునతన్ సముదీర్ణధైర్యరే
ఖాహృతమేరుసారత మ♦హాద్భుతుఁడై గుణనిర్జితేభర
క్షోహరుఁడై చెలంగువల♦గోపనమంత్రికి రాజకార్యని
ర్వాహకుఁ డూరదేచసచి♦వప్రవరుండు దలిర్చు నుర్వరన్. 20

సీ. తనదానవిభవంబు ♦ ధనదానవద్యవి,శ్రాణనపరిక్రియఁ ♦ జౌక పలుప
తనవచశ్శుద్ధి శాం♦తనవపౌత్రాదులం,తటివారలకు నద్భు♦తం బొనర్ప
తనమూర్తి చూచినం♦తన మూర్ధములు వంచి, దర్పితారాతిబృం♦దములు దలఁక
తనమనస్థితి పురా♦తనమహామునిమృగ్య, మగుశంభుతత్త్వంబుఁ ♦ దగిలి పరిబల

గీ, పరిబలుఁడై యొప్పు నాదెండ్ల♦భవ్యవంశ,దీపతిమ్మప్రధానేంద్ర♦గోపసచివ
రాజ్యసంరక్షణక్రియా♦రూఢబుద్ధి,గోచరుం డూరయన్నయ♦దేచమంత్రి. 21

వ. ఇట్లు మహనీయమనీషిమనఃకమలదివాకరుండును, వివిధవిరోధిహృదయభీకరుండును, రసనాగ్రజాగ్రదశేష విద్యాసందర్భుండును, నభంగురప్రతిభాపద్మగర్భుండును, విశ్రుతవిశ్రాణనవిజితసముద్రుండును, విశుద్ధస్వాంతవిశ్రాంతవీరభద్రుండును, వనీపకవనోల్లాసనవచైత్రుండును, కౌండిన్యగోత్రుండును, సమున్నతసమస్తమహాభోగసంక్రందనుండును, నిబిడభుజాబలవిడంబితకుమారుండును, గృష్ణ

కాంబికాకుమారుండును, శాశ్వతైశ్వర్యపురశాసనుండును నగునా ప్రధానపర
మేశ్వరుం డొక్కఁడు. 22

మ. కవులున్ బాఠకులున్ బ్రధానులు సుధీ,గాయక్ పురాణజ్ఞులున్
వివిధార్థుల్ సఖులున్ బురోహితులు సు◆శ్రీనాథులున్ జోస్యులున్
భవదాప్తు ల్గొలువంగ నిండుకొలువై ◆ దైవారుహర్మ్యంబుతో
నసధానంబున నుండి శంకరకథా◆వ్యాసక్తి భాసిల్లుచున్. 23

సీ. కౌండిన్యమునిరాజ◆మండలేశ్వరవంశ,పాథోధినసుధా◆భానుమూర్తి
బాలగుమ్మలేశ◆పదపయోజద్వయీ,ధ్యానధారణసము◆దాత్తచిత్తు
మానితాయాతయా◆మా(నామ)భావిత, విపులమహాయజ్ఞ◆శ్వేదవేది
రామేశ్వరస్వామి◆రమణీయకరుణావి, శేషపోషితవిల◆సితసమగ్ర

గీ. సహజసాహిత్యమాధురీ◆సంయుతాత్మ
లక్కమాంబకు ఘనయశో◆లక్ష్మి నెలయు
రామధీమణికిని బుత్రి◆ రామలింగ
నామవిఖ్యాతుఁ గావ్యవి◆జ్ఞయధురీణు. 24

వ. నన్ను సబహుమానంబుగా రావించి సమున్నతాసనంబునఁ గూర్చుండ నియమించి కర్పూరతాంబూలంబు జాంబూనదపాత్రంబున నొసంగి తారహారాంగుళీయకకంకణకర్ణభూషణపట్టమాంజిష్ఠాదివిశిష్టవిస్తారవస్త్రప్రదానపురస్సరంబుగా నిట్లనియె. 25

చ. విలసదయాతయామబహు◆వేదవివేకపవిత్రభావసం
కలితము లైనవాక్యములఁ ◆ గావ్యముఁ జెప్పఁగ నేర్తు వాదికా
వ్యులకవితానిగుంభనస◆మున్నతిఁ గాంచినవాఁడ వౌదు నీ
వలఘువచోవిలాసనుగు◆ణాకర రామయలింగసత్కవీ. 26

మ. భవపాశత్రుటనక్షమంబు లగునా◆ఫాలాక్షుగాథావలుల్
చెవులారన్ వినుచుండు నెవ్వఁ డతఁ డీ◆క్షింపన్ మహాభాగుఁ డ
ట్లవుటన్ మామకబుద్ధి యెల్లపుడు దీ◆వ్యచ్ఛైవశాస్త్రార్థసం
భవసాంద్రామృతసేవఁ దృప్తిఁ గనుచున్ ◆ భాసిల్లు నిస్తంద్రమై. 27

గీ. హరునికంటెను దద్భక్తు ◆ లధికు లనుచు,వేదవేదులు వివరింతు ◆ విందు మెపుడుఁ
గాన తద్భక్తసత్కథా◆ఖ్యాత మైన, భవ్యచరితంబు వినువారు ◆ ప్రాజ్ఞతములు.

క. హరభక్తులందు నుద్భట,గురుఁ డధికుఁడు తత్ప్రసిద్ధ◆గుణమణిగణవి
స్ఫురణాభిరామమును నీ,వ రచింపుము కావ్య మొకటి ◆ వర్ణన కెక్కన్. 29

మ. అని ప్రార్థించినదేచధీమణికి ని♦ష్టావాప్తియుం గీర్తిశా
లనయున్ భాగ్యసమృద్ధియున్ జయముఁ దు♦ల్యానూనస్ఫూర్తి వర్తిల్ల స
జ్జనతావర్ణితరీతి నాంధ్ర మగునా♦ప్రాపద్ధతిన్ బల్కితిన్
వినుతశ్రీధరితోద్భటస్ఫుటకథా♦విఖ్యాతసత్కావ్యమున్. 30

వ. ఇమ్మహాప్రారంభమునకు మంగళాచరణంబుగాఁ గృతీశ్వరువంశావతారం బభి
వర్ణించెద. 31

కృతిపతివంశావతారవర్ణనము.

ఉ. ధన్యవివేకశాలి ప్రమ♦థప్రభుపాదపయోజయుగ్మమూ
ర్ధన్యమనోద్విరేఫపతి ♦ ప్రౌఢవచఃపరిభూతపండితం
మన్యుఁడు మాన్యకీర్తినిధి ♦ మన్యువిదూరుఁడు నైనయట్టి కాం
డిన్యమహామునీంద్రుఁడు మ♦నీషికులాగ్రణి యొప్పు నెప్పుడున్. 32

శా. ఆవిర్భావము నొందెఁ దత్కులమునం ♦ దత్పుత్రకీర్త్యావృత
ద్యావాపృథ్వ్యవకాశుఁ డీశపదప♦ద్మధ్యానసంధానవి
ద్యావిశ్రాంతుఁడు సత్ప్రభాభరితశాం♦తస్వాంతుఁ డూరాగ్రహా
రావాసుండు పెదన్నమంత్రిమణి కొ♦మ్మాంబామనోభర్తయై. 33

క. ఆజంపతులకుఁ గలిగిరి, భూజనకల్పద్రుమములు ♦ పురహరపూజా
భ్రాజిష్ణు లెల్లమంత్రియుఁ, దేజోనిధి తిప్పవిభుఁడు ♦ దేచప్రభుఁడున్. 34

క. వారలలోఁ గవిజనమం,దారుఁ డుదారుండు కీర్తి♦ధగధగితదిశా
వారణదంతాచలుఁ డగ,ధీరుఁడు ధీరుచిరమూర్తి ♦ తిప్పన వెలయున్. 35

గీ. చెప్పఁ జిత్రంబు శ్రీయూర♦తిప్పమంత్రి,యర్థులకు ధారవోయుట♦కఖిలనదులు
వెచ్చపెట్టంగ నీక్షించి♦వృషభకేతుఁ,డభ్రనది నాఁచికొనియుండు♦నాత్మమౌళి.

చ. బిసరుహపత్రనేత్ర యగు♦పేరమకున్ బ్రతివాసరార్చిత
ప్రసవశిలీముఖారిపద♦పద్మయుగుం డగుతిప్పమంత్రికిన్
ఘుసృణయశోవిభూషితస,మస్తదిశావదనుండు నిర్జరేం
ద్రసముఁడు సంభవించె జిత♦తామసుఁ డన్నవిభుండు సొంపునన్. 37

సీ. సింహికాసుతుదంష్ట్రఁ ♦ జిక్కి నొవ్వనినాఁటి,సంపూర్ణపూర్ణిమా♦చంద్రకాంతి
వెలుచఁ గవ్వపుఁగొండ ♦ గలఁచి యాడనినాఁటి,క్షీరవారాశిగం♦భీరగుణము
దారుణతరవజ్ర♦ధార యంటనినాఁటి,దైవతాహార్యంబు♦ధైర్యమహిమ
వితతభైరవకరా♦హతిఁ దలంకనినాఁటి,పద్మగర్భునిప్రతి♦భాభరంబు

గీ. సత్యభామాధిపతి చేతఁ జెలఁగ నొంది, బలిమి దీపవినాటి కల్పద్రుమంబు
వితరణంబున దనయుండు వెలయ నెలయు, నూరయన్నప్రధానకంఠీరవుండు. 38

చ. హిమగిరిధైర్యుఁ డన్నవిభుఁ డీశ్వరపెద్దడమల్లనార్యుఁ గా
రమకుఁ గుమారియై రమకు నద్భుతసంపద సాటియై మనో
రమకులయుగ్మహారమయి ప్రౌఢి వహించినకృష్ణమాంబ నె
య్యమున వరించి మించె శివుఁ డద్రిసుతన్ వరియించుకైవడిన్. 39

సీ. సర్వసర్వంసహా దుర్వారతరభార, నిర్వాహకభుజుండు సర్వతయ్య
నీలకంధరహిమ నాళీకరిపుహార, కైలాసవిభకీర్తి యైలమంత్రి
శ్రీచంద్రశేఖర వాచంయమేంద్రసే, వాచారుతరబుద్ధి దేచమంత్రి
కుంపలిమండలా ఖండదోర్దండాసి, మండలావృతవైరి కొండశౌరి

గీ. యనఁగఁ గలిగిరి సత్పుత్రు లన్ననార్యు, భార్యకృష్ణాంబకును నిత్య భాగ్యనిధికిఁ
బ్రబలభూపాలకోటీర మణిమయూఖ, రాజినీరాజితాంఘ్రిని రాజ లగుచు. 40

క. భూభాగజంభభేదను, నాభాగదిలీపతుల్య నరవరమాన్య
శ్రీభరితు నూరవర్యతుఁ, బ్రాభవనిధిఁ బ్రస్తుతింతుఁ బటురసఫణితిన్. 41

సీ. నిటలలోచనజటా పటలాంతరమునకు, భాగీరథీపయో భాగధార
జంభభంజనపురీ కుంభివల్లభకర్ణ, సీమకు నభిరామ చామరంబు
జలజాతభవసతీ స్తనకుంభపాళికి, నవపద్మతరహృద్య హారయష్టి
సంపూర్ణపూర్ణిమా చంద్రబింబమునకు, విస్ఫురచ్చంద్రికా విలసనంబు

గీ. నగుచు జగముల విహరించు నహరహంబు, నిర్నిరోధవిహారమా నితవిభూతి
మూర్తియూరయ్యసుప్రధా నోత్తమప్ర, వృద్ధసుస్నిగ్ధసపయశో విశదకాంతి. 42

ఉ. యాచనకామదుగ్రము మదగ్రతరాంతరరాతిపక్రియా
మోచనకారణం బఖిల భూజనసంతతసత్కృపాలస
ల్లోచనపద్మపత్రుఁ డతి లోకగుణాఢ్యుఁడు నైవసుంధరన్
దేచనమంత్రి యొప్పు జగ తీధరకార్ముకదత్తచిత్తుఁడై. 43

క. ఖండపరశుపదసేవా, ఖండలనందనుఁడు కీర్తి గర్భీకృతది
గ్మండలుఁ డూరన్నయవిభు, కొండన ధైర్యమునఁ బసిఁడి కొండన వెలయున్.

వ. వారిలోన. 45

మ. ప్రణుతప్రాభవుఁ డూరదేచవిభుఁ డభ్యర్చించు హస్తాగ్రకం
కణఝుంకారము లంకురింప విరులన్ గంధంబునన్ బత్తిరిన్
మణిహారంబులఁ గాంచనాక్షతల కుంభద్వర్ణవంచాత్మన్
బ్రణవాత్మున్ బరమప్రకాశు గిరిజా ప్రాణేశు నశ్రాంతమున్. 46

షష్ఠ్యంతములు.

క. ఏతాదృశకులమణికిని, మాతాపితృభక్తియుక్తిమహిమాఢ్యునకున్
కాతరజనసురశాఖికి, వాతాశనసార్వభౌమువాగ్వైఖరికిన్.
క. శ్రీకరనిజగుణమాణిక్యాకీర్ణపయోజసంభవాండకరండా
స్తోకాచ్ఛాదనసితవస్త్రీకృతసత్కీర్తినిధికి ధీసన్నిధికిన్.
క. గీష్పతినిభమతికిని వ్యాస్తోష్పతివిభవునకు నాత్మదోఃఖడ్గలతా
ర్చిష్పతివిపులజ్వాలానిష్ప్లుష్టితనిఖిలవిమతనృపసచివునకున్. 49
క. అలఘుతరహరిద్దంతావళకర్ణోద్ధూతగంధవాహాధరప్ర
జ్వలితచటులప్రతాపానలునకు సమాన (స్థైర్య)నయధుర్యునకున్. 50
క. శ్రీచంద్రశేఖరాహ్వయవాచంయమచంద్రపాదవనరుహసేవా
శ్రీచతురాత్మునకన్నయ, దేచామాత్యునకు సత్యధీనిత్యునకున్. 51
వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనినయీమహాప్రబంధంబునకుం
గథాక్రమం బెట్టిదనిన. 52

కథాప్రారంభము.

ఉ. గణ్యము దండకప్రముఖకాననకోటులయందు సర్వవై
గుణ్యనివారణక్షమము కుంఠితవైభవశోభితంబు స
త్పుణ్యఫలాదికారణము భూనుతిపాత్రము నైననైమిశా
రణ్యము (తేజరిల్లు) మునిరాజనికేతనభాసమానమై. 53
సీ. అచలసుతాభర్త కర్పించి మఱికాని, మృగములు లేఁబూరి మేయవచట
అసమలోచనునకు నర్పించి మఱికాని, యళులు క్రొవ్విరితేనె లానవచట
అంధకధ్వంసికి నర్పించి మఱికాని, కోయిల లిగురాకుఁ గొఱుకవచట
అంగజారాతికి నర్పించి మఱికాని, చిలుకలు పండ్లు భుజింపవచట
గీ. తక్కుఁగల జంతువులు శంభుఁ దలఁచికాని
యుచితవర్తనములఁ గోరియుండవచట
వదనములు వేయుఁ గలయంత వానికైన
నాయరణ్యంబుఁ గొనియాడ నలవి యగునె. 54
మ. హరిణంబుల్ పులి పెంచు సింగ మొగి సత్యాటంబు లాడున్ గిరిన్
బురినీడన్ ఫణిడింభజాలముల నిల్పుం గేకి చిట్టెల్కలం
గరుణన్ బిల్లులజాలముల్ పెనుచుఁ గాకంబుల్ నిశావేళ ఘూ
కరఘూకంబులపొంతఁ గన్మొగుచుఁ గాక్షించి తద్భూములన్. 55

గీ. తఱిసి మొత్తంబు లేపాడి తానమాడి
దిగ్గియలచేరువలను బ్రూదియ లలందు
కాలమునఁ బల్కుచును ద్విదియంబకం యజామ
హే, యటంచును జలపక్షు లెల్లయెడల. 56

ఉ. సామగుణంబుఁ గొల్చుఁ బికశాబకపంక్తులు శైవధర్మముల్
ప్రేమ నుపన్యసించు శుకబృందము లీశ్వరయోగశాస్త్రముల్
కోమలరీతి శారికలు గూడి పఠించు వినోదలీలలన్
గామవిరోధిఁ బాడు నధికంబుగ ముచ్చట భృంగపోతముల్. 57

ఉ. పూచినకొమ్మపులుం దొరఁగుపుష్పాడిఁ జెల్వగుమావులుం దగన్
గాచినమోవులున్ శుకనికాయసమప్రభ మించుజావులున్
వాచవియైనఁ బంచజనవాంఛలు తీర్చునవంట్లపొన్నలున్
జూచి ముదంబునన్ నిలువఁజాతురు తద్వనవీథి దేవతల్. 58

ఉ. నాలుగువేదముల్ గడచనంగఁ బఠించి సమస్తశాస్త్రముల్
మూలము ముట్టఁగాఁ దెలిసి మోహముఖాహితులం జయించి స
చ్ఛీలితశైవధర్మగతిచేఁ దనరారుచు నద్భుతస్థితిన్
గాలముఁ ద్రోచియుండుదు రశర్వతపోనిధు లవ్వనంబునన్. 59

క. ద్వాదశవార్షిక మగుక్రతు, వాదరమునఁ జేయుచున్నయవమానులసం
పాదితపుణ్యఫలము దా, నై దైవికఘటన సూతుఁ డట కేతెంచెన్. 60

క. ఏతెంచినసూతుం గని, యాతాపసముఖ్యు లెల్ల నతనికి వినయా
పేతమతి నుక్తవిధిచే, నాతిథ్యముచేసి రప్పు డధికప్రీతిన్. 61

సీ. అంతట నర్హాసనాసీనుఁ డైయున్న, సూతు సద్వినయసమేతుఁ జూచి
యప్పుణ్యకుశలంబు నడిగి యాయన దమ్ము, నడిగినఁ దమనేమ మర్థిఁ జెప్పి
యుచితభాషణముల నొక్కింతవడి కాల, యాపనం బొనరించి యనఘచరిత
యఖిలపురాణరహస్యంబు గరతలా, మలకమై యుండు నీమదికి నెపుడు

గీ, శైవధర్మసదాచారసరణి మిగుల, వినఁ బ్రియం బగుఁ జెప్పవే విశదఫణితి
ననుచుఁ దన్నట్లు ప్రార్థించి యడుగుశౌన, కాదిమౌనుల కిట్లను నతఁడు ప్రీతి. 62

చ. అనఘవిచారులార! వినుఁ డాగమతత్త్వమునందు మీరెఱుం
గనియది లేదు నన్నుఁ ద్రిజగద్వినుతోదయుఁ జేయఁగాఁ దలం
చినపని కాదె యే నొకటి చెప్పఁగ నిందు మటంచు నిట్లు మీ
యనికి భవత్కృపాగరిమ నొందితిఁ జెందితి భాగ్యసంపదన్. 63

ఉ. వాలుక లెన్నవచ్చు నుడువర్గము లెన్నఁగవచ్చు భూరజో
జాలము లెన్నవచ్చు నతిచంచలవార్ధివికీర్ణవీచికా
మాలిక లెన్నవచ్చు బుధమండలకర్ణపుటామృతంబు తా
బాలశశాంకశేఖరునిభవ్యచరిత్రము లెన్నవచ్చునే? 64

ఉ. అంగద యోగసిద్ధికిఁ బ్రియాసముఁ బొందఁగ నేల సంశయా
బ్ధిం గడు ముంపుచున్నబహుభిన్నపథంబులఁ బోవ నేల భ
క్తిం గనఁజాల ను బ్రస్తుతి సేయుచుండినన్
దంగటిజున్ను గాదె హిమధామకిరీటుఁడు భక్తకోటికిన్. 65

ఉ. ఆకులఁ గందమూలముల నంబుఫలంబులఁ గూరగాయలం
జేకొని ప్రాణరక్షణముఁ జేసి మహాటవిలోనఁ దీవ్రని
ష్ఠాకలనన్ శరీరము కృశంబుగ నుండిన ముక్తి గల్గునే
ప్రాకటమైనభక్తిఁ బురభంజనుఁ బూజ యొనర్పకుండినన్. 66

సీ. మ్రొక్కు నెవ్వాఁడు పట్టమూర్తికి నలవోక, బల నాలుఁ దమరుల ప్రణతి యందుఁ
జల్లు నెవ్వాఁడు ధూర్జటిమీఁదఁ బుడిసెడు, జలము లాతఁడు సుధాజలధిఁ దేలు
నుతియించు నెవ్వాఁడు శితికంఠు నేకవారం బాతఁ డలవచోరమణి నేలు
నిలుపు నెవ్వాఁ డీశు నిమిషమాత్రము మనం, బున నాతఁడామీఁదిపొడవుఁ దెలియుఁ
గీ. గాన మ్రొక్కఁగ నభిషిక్తుఁగా నొనర్ప, వినుతి సేయంగఁ దవిలి భావింప నెందుఁ
దగినదేవాదిదేవుఁ డాతండు సూవె, భుక్తిముక్తు లపేక్షించుభక్తులకును. 67

ఉ. వాసన లేనిపూవు రసవర్ణన లేనికవిత్వరేఖ య
భ్యాసము లేనివిద్య జలజాప్తుఁడు లేనిదినంబు చంద్రికో
ల్లాసము లేనిరాత్రి కమలస్థితి లేనికొలంకు చూవె కై
లాసనివాసు నాత్మలఁ దలంపనిమూఢులజన్మ మారయన్. 68

గీ. చూడఁదగదే వివేకించి సుజనులకును, జంద్రరేఖావతంసునిచరణయుగళి
యొంతచక్కనిదో రమాకాంతుఁ డంత, వాఁడు నందును దనకన్ను పైచె మున్ను.

గీ. శైవు లగువారు చెప్పినజాడయందు, నడవనేరరు మూఢులగడుసుబుద్ధి
పానపై వానగురిసిన వాననొక్కొ, సహజకాఠిన్య ముడిగి పాషాణకులము. 70

సీ. శివపదాంభోరుహప్రవిమలోదకపాన, సిద్ధి నాలుక చవిఁ జెలఁగదేని
శంభుదాసాంగైకసంస్పర్శనంబున, నెమ్మేను పులకల నిలువదేని
త్రిపురదానవవైరిదివ్యలింగస్ఫూర్తి, కన్నులారఁగఁ జూడఁ గలుగదేని
దర్పకధ్వంసియాదలనిర్గ్ధపూవుల, తావిపై నాసిక తవులదేని

గీ. కాలకంధరసత్కథాకర్ణనంబు, కర్ణపుటవీథి నందంద కదియ దేని
వానిజన్మంబు జన్మమే వాని బ్రతుకు బ్రతుకె హరదూరుఁడగు వాఁడు పశువు దెలియ.
క. శివలింగదర్శనంబును, శివపూజావైభవంబు శివసద్గుణసం
శ్రవణంబును మానవులకు, భవనీరదపటలచటులపవమానంబుల్. 72
సీ. ఏవేల్పు పదముల కింగిరావల్లభుం, డలకన్న పూజనావారిజాత
మేవేల్పు కటిసీమ కిభదైత్యనాయకు, బలితంపుఁ జర్మంబు పట్టుచేల
మేవేల్పు తనువున కిక్షుబాణాసను, గరువంపు నెమ్మేను కమ్మబూది
యేవేల్పు పెంజాయ నేపారు జడలకు, విధికపాలశ్రేణి విరులదండ
గీ. యట్టి భువనాధినాథున కాగి దేవు, నకును మానసపుత్త్రుఁడై ప్రకటమహిమ
నెలయు నుప్పటగురుమూర్తి గలఁ డొకండు, సకలభవపాశలుంఠకచతురబుద్ధి.
గీ. అతులదుష్కర్మకరటిపంచాననుండు, నిఖిలశైవాగమజ్ఞానసఖిమనీషుఁ
డాశ్రితేప్సితదానదివ్యద్రుమంబు, నెసయుద్భటుచరిత నెయ్యమున వినుఁడు. 74
వ. మహాత్ములారా! ఇది మీరడిగినప్రశ్నంబునకు సదుత్తరంబై యుండు నీచరిత్రంబు భవలతాలవిత్రంబు, నిశ్శ్రేయసక్షేత్రంబును నై వెలయు నని యక్కథకుండు కథాకథనోన్ముఖుండై మహర్షుల కిట్లనియె. 75

చ. విలసదుదారనాగకులవిశ్రుత మాశ్రితసర్వమంగళం
బలఘుగణేశ్వరంబు హరిదంబరసంకలితంబునై మహో
జ్జ్వలము మృగాంకశేఖరము సాంద్రసితద్యుతిభాసురంబునై
పొలుపు వహించు తారగిరి భూతపతిం దనభర్తఁ బోలుచున్. 76

ఉ. వాలికకన్నులన్ బలుదప్రుడువన్నులఁ దియ్యమోవులన్
నీలపురంగులం జిగడ నేర్చినకొప్పులు నిండుచందురుం
బోలినముద్దుమోములును బుత్తడిబొమ్మల గెల్చుపూనికిం
జాలినమేనులన్ గలుగుసాధ్యసుముగ్ధలు పొల్తు రగ్గిరిన్. 77

చ. సమములు గానిపాదములజాడలు వామపదంబు చొప్పునం
దమరినక్రొత్తలత్తుకలయంకములుం గల తన్నగేంద్రకూ
టములు ప్రియంబునం గని కడుంక నుతింతురు సిద్ధదంపతుల్
ప్రమథవిభుండు శాంకరియుఁ బాయక యొక్కట నున్నచందముల్. 78

ఉ. కిన్నరకామినుల్ పసిఁడికిన్నర లంది యభిన్నరీతులన్
దిన్నని పాటఁ గూర్చి జగతీధరకార్ముకపాణిఁ బాడఁగా

మిన్నక యాలకింపుచు నమేయగతిం బులకించియున్న రే
ఖ నన్నగ మొప్పు వజ్రకలికాకలితాఖిలసానుభాగ మై. 79

సీ. చిగురుజొంపంబుల నిగుడినకెంజాయ, రుచిరజటాచ్ఛటారోచి గాఁగ
కలయంగఁ గప్పినకమ్రపుష్పాడిదుమ్ము, పొలుపొందుభసితంపుఁబూఁత గాఁగ
సోలుచుఁ బూఁదేనెఁ గ్రోలురోలంబబాలిక లంచితాక్షమాలికలు గాఁగ
తఱచుకొమ్మలవెంటఁ దగిలి ప్రాఁకినవన్యలత లహిభూషణతతులు గాఁగ

గీ, ఇనుక చల్లిన రాలక పసరుడాలు, నాకు దళసరిహస్తిచర్మాంబరముగ
నలరి సాక్షాత్కరించినహరునిఁ బోలి, పాదుకొనియుండునక్కొండఁ బాదపములు.

సీ. పరయోగశక్తి శంకరు మనఃపద్మంబుపై జేర్చి మోదించుపాశుపతులు
హరసమారాధనాయత్తులై సందడిగా విహారము సల్పుదేశముఖ్యు
లఖిలదర్శనములయందు నిందుధరుండె, పరతత్త్వ మని చూచువరమునులు
నిటలలోచనునితొల్లిటివిజయాంకంబు, లమరఁ బాడుచు నాడుప్రమథవరులు

గీ, పావడంబులు గల్పి పాత్రభసము దాల్చి, భవునిసారూప్యమున నుండుభక్తజనులు
గలిగి జగదేకకల్యాణకరవిభూతి, లక్షణంబుల మించుఁ గైలాసశిఖరి. 81

చ. గుహగణమాతృకావలులు కుంజరవక్త్రుఁడు భృంగియున్ మహా
మహిమయుతుండు నందియు సమంచితభక్తిసమృద్ధిఁ గొల్వ న
య్యహివలయుండు శంభుఁడు హిమాద్రిసుతారమణుండు తద్గిరిన్
రహి వహియించియుండు సురరాజముఖామరపూజితాంఘ్రియై. 82

క. చిగురులఁ గ్రొవ్విరిగుత్తుల, నగజాధిపుఁ బూజసేయ నరుదెంచె ననన్
దగి యొక్కకాలమున నా, జగతీధరవనములన్ వసంతము దోఁచెన్. 83

సీ. భవుఁ గొల్చువారలపాతకంబులరీతి, రమణఁ గారాకులు రాలెఁ దరులఁ
బార్వతీపతిమీఁదఁ బ్రాజ్ఞుల కనురాగ, మును బోలె నిగురెత్తె భూరుహములు
నీశానభక్తులయిండ్ల సంపదలీలఁ, గలయంగ ననుచుట గలిగెఁ జెట్ల
శశిమౌళిదానులసంకల్పములభంగి, ఫలియించె నందంద పాదపములు

గీ, సకలపాదపవికసితస్వచ్ఛగుచ్ఛ, సాంద్రమకరందరససమాస్వాదముదిత
మత్తమధుకరజేగీయమాన మగుచు, మించి మధుమాస మావిర్భవించె నపుడు. 84

క. కుసుమితరక్తాశోక, ప్రసక్తిచేఁ బొలుపుమిగులుబంభరగణముల్
కుసుమాయుధ [పేర్మిస రా?], గ్నిసముత్థితధూమవితతికిని బోలిక యై. 85

గీ. బాలచంద్రకళాకలాపమునఁ బోల్చి, గమియుఁ గరితోలు నెమ్మెనఁ గప్పుకొన్న
హరుని నడకించె మొగ్గల నతిశయిల్లి, నీలరుచి మోదుగునిగారుణీరుహములు. 86

క. కురువిందకమ్మఁదీఁగెలు, సరవిం దమ వనఁగి పెనఁగ సహకారంబుల్
గిరివరతనయాలింగిత,హరమూర్తిం దలఁపఁజేసె నామనివేళన్. 87

వ. ఇవ్విధంబునఁ జిగురులకుం జిగియును, గ్రొన్ననలకుం జెన్నును, విరులకు మురి
పెమ్మును, పిందెలకు నందమ్మును, కాయలకు సోయగంబును, దోరలకు గౌరవం
బును, పండులకు మెండును గలిగించి పలాయితహేమంతంబుగ వసంతం బయ్యె
నయ్యెడ. 88

ఉ. చల్లనిగాడ్పులన్ సొబగు చల్లెడువెన్నెలఁబువ్వుఁదావులన్
బల్లవవిభ్రమస్ఫురణఁ బ్రౌఢపికాళిశుకాళివల్కులన్
బల్లిదుఁడైనయట్టిగణభర్త భవానియుఁ దాను వేడ్క న
గ్గల్లఁగ వెల్లచోట విహరింపఁగ నొప్పె సఖీపరీతుఁడై. 89

సీ. కలకంఠకులకుహూకారాంతరము లైన,మావిమోకలజాడ మరలి మరలి
సొలయునెత్తావులు చోడుముట్టెడు పువ్వుఁ,బొదరిండ్లనెలవులఁ బొదలి పొదలి
అలిబాలికామనోహరఝంక్రియలఁ బొల్చు,దీర్ఘికాతటములఁ దిరిగి తిరిగి
మకరందపంకిలమంజుమార్గంబుల,నీడల నీడల నేఁగి యేఁగి

గీ. చంద్రికాధౌతనిర్మలచంద్రకాంత,నిచితనవపుష్పశయ్యల నిలిచి నిలిచి
కలికిబాగునఁ బొదలలోఁ గలసి తిరిగి, రతుల దంపతు లావనాభ్యంతరమున. 90

క. విరులం బుప్పొడి రేఁపుచుఁ, దరఁగలు గదలించి కొలఁకు తండంబులలోఁ
దిరుగుచు మందసమీరణ, మరయుచు మురిపెమునఁ దిరిగె నభవునిమ్రోలన్. 91

సీ. కమలకర్ణికలు బంగారంపుదుద్దుల,మురువు సూపఁగఁ గర్ణముల ఘటించి
పొగడఁ జోటగుకమ్మపొగడపూవులచీరఁ, గమనీయముగఁ గూర్చి కటి నమర్చి
సిందువారశ్రేణి సీమంతవీథికి, సొబగుముత్యాలచేర్చుక్కఁ జేసి
పాలుపొందుపూఁదేనెఁ బోసి మేదించిన,పొన్నక్రొవ్విరులపుప్పొడి యలంది

గీ. కలయ నవకంపుమెఱుఁగులు దొలుకరించు,చంపకావలి పతకంబుసరణిఁ జూపి
శంకరుఁడు పార్వతికి నిట్లు సలిపి వేడ్క, శంబరారాతిమదిలోనిశంక యుడిపె.

ఉ. అల్లన మావిక్రొమ్మిచిగురాకు నిజాంచితచంచుధారచేఁ
జిల్లులు పుచ్చి తద్రసవిశేషము నాలుక సోఁకఁ జొక్కుచున్
దుర్ల్లపికంబుఁ జూడు మని ధూర్జటి చూపినఁ జూచి పార్వతీ
హల్లకగంధి వంచె పదనాబ్జము కన్నుల నవ్వు దేరఁగాన్. 93

సీ. తరుణశశాంకశేఖరమరాళమునకు, సారగంభీరకాసార మగుచు
కైలాసగిరినాథకలకంఠభర్తకుఁ, గొమరారులేమావికొమ్మ యగుచు
సురలోకవాహినీధరషట్పదమునకుఁ, బ్రాతరుద్బుద్ధకంజాత మగుచు
రాజరాజప్రియరాజకీరమునకు, మానితపంజరస్థాన మగుచు
గీ. సురగవల్లభహారమయూరమునకుఁ, జెన్నుమీఱినభూధరశిఖర మగుచు
లలితసౌభాగ్యలక్షణలక్షితాంగి, యద్రినందన వొల్చె విహారవేళ. 94
క. అలకాంతకలితముఖి యగు,కులకాంతయుఁ దానుఁ గూడి గోపతిగమనుం
డలకాంతకకలధౌతా,చలకాంతస్థలులఁ గ్రీడ సలుపుచునుండెన్. 95
వ. ఇట్లు సాక్షాత్కరించినపంచశరసామ్రాజ్యలక్ష్మియుంబోలెఁ బ్రేక్షణీయ యగు
దాక్షాయణిం గూడి క్రీడాపరాయణుండై నారాయణసఖుం డఖండితానంద
కందళితహృదయారవిందుండై యుండునవసరంబున. 96
సీ. తేటవెన్నెలమించుఁ దెలుచిరా జనిపించు,నకలంకహారవల్లికలతోడ
రేపఁ గాంతుల వెల్లుగా వసంతము చల్లు,కటకాంగదకిరీటకములతోడ
తివుట నెత్తావులదిక్కుగుశావుల, నలమి వాసించుమాల్యములతోడ
ప్రకటితంబుగఁ జూపులకు విస్మయముఁ జూపు,రమణీయచిత్రవస్త్రములతోడ
గీ. ప్రమదసల్లాపకోలాహలములతోడఁ,గాంతులొలుకంగఁ దొడసిరాఁ జెంత రాలు
పుష్పాదులతోడగంధర్వముఖ్యు లటకు,సురవిమానంబు లెక్కి వచ్చిరి ప్రియమున.
ఉ. పొచ్చెము గానిసేమమునఁ బోఁడిమికిం దమ మెచ్చి ధాత మ
న్నిచ్చినతద్వరస్ఫురణ నెచ్చటఁ గొంకొక యింత లేక క
న్నిచ్చకు వచ్చినట్టుల చరించెదువారలు గాన వారు వా
రచ్చటఁ గేళికై నిలిచి రాత్మవిమానము లోలి డిగ్గుచున్. 98
క. ఇది రజతాచల మిందున్, మదనారి వసించు విబుధమానిత మని పె
మ్మదిఁ దలఁపక గంధర్వులు, ఉదద్రిపై విడిసి రధికదర్పం బెసఁగన్. 99
క. గంధర్వులు మోహనమృదు,గాంధర్వము గలుగుపుష్పగంధులతో గ
ర్వాంధత నీప్సితమతికలి,బంధురులై తన్నగేంద్రపాదస్థలులన్. 100
సీ. కాంచీకలాపంబు కటిమండలముమీఁద,సొక్కంత సడలినఁ జక్కనిలిపి
పలుచపాలిండ్లకేవల జాజి వెలిగొన్న,యాణిముత్తెములపే రనువుపఱిచి
కలికిచెక్కులమీఁదఁ దొలకరించినఘర్మ,జలకణంబులఁ గాంతు లొలుకఁ దుడిచి
రాలుపుప్పొడిధూసరము లైనచూర్ణాల,కంబులు కొనగోళ్లఁ గలయ దువ్వి

గీ. అతులపుష్పోపచయఘనాయాస మడుగ, నంకపీఠిక శాంకరి నావరించు
త్రిపురమర్దనుపుష్పమంటపసమీప,వసుధ నిలిచిరి గంధర్వవర్యు లంత. 101

చ. చిలుకలకొల్కులైనవరసీరుహనేత్రలఁ గూడి వేడుకన్
గొలకొలమంచుఁ దత్త్వచరకోటులు వ్రాలుదు నందికేశ్వరుం
డలికవిలోచనానుచరుఁ డద్భుతమై దివి నిండఁ బర్వుత
త్కలికల మోర్వఁజాలక యఖండితకోపకషాయితాత్ముఁడై. 102

ఉ. భీకరరేఖతోఁ బసిఁడిబెత్తముఁ ద్రిప్పుచు ఘర్మబిందుజా
లాకరమౌ మొగంబు తరుణారుణతేజము లీనఁ గన్నులు
లాకళలన్ జ్వలింపఁ దమకంబున శంకరుపువ్వుటింటియ
వ్వాకిట నిల్చి యిట్లనియె వారలతోఁ ద్వరమాణవాణియై. 103

క. చీకులరె మీర? లీశుఁడు, లోకేశ్వరుఁ డీవనంబులో నీశ్వరితో
నేకాంతంబున నుండఁగ, నీకాంతలు మీరు వచ్చు టిది తగ దగునే. 104

క. అని తము నిరసించినసంగతిని వారికిఁ గొనకవారు దిగ్గన మహాగ్ర్యం
బునఁ బువ్వుఁజప్పరము డాసిన వప్పగ మాత్మ వెతిఁగి శివుఁడు కుపితుఁడై.

గీ. పులుఁ గరంబునఁ బూని మీరలు పిశాచ,రూపమున నుండుఁ డని నైవ రూపరేఖ
దప్పి వికటాంగులైరి గంధర్వనాథు,లెంతవారికిఁ దప్పునే యీశ్వరాజ్ఞ? 106

క. ఆయందము లాచందము, లాయద్భుతరూపరేఖ లామంజుసుధా
ప్రారౌక్తులు మిడిపోయెను, గాయజహరుకినుకకతన గంధర్వులకున్. 107

క. కోఱకును బోవం బడిక,ల్లుఱక పయిం బడినకరణి నొకపనికై రా
నుఱుమనిపిడుగై వారికిఁ, గఱకంఠునిచేత నీచగతి వాటిల్లెన్. 108

గీ. చంప నలిగియు నొక్కింత చలము మాని,విషమనయనుండు పులి నాకి విడిచినట్లు
చావుతోడుత జోడైనచటులఘోర,కష్టరూపంబు వారికి గలుగఁజేయ. 109

సీ. ఎఱసంజకెంజాయ నెక్కుసక్కింబాడు,చికిచికిపల్లెందుకలవారు
గమకంబులగు గచ్చకాయలఁ దలఁపించు,కూరంబు లగుమిట్టగుడ్లవారు
ముడిబొమ్మలును బెద్దమిడిగుడ్లు వెడఁ గోర,దౌడలు గల్గువక్త్రములవారు
పెనుబీఱనరములు పెనఁగి పైఁ బ్రాకుటఁ, గనుపట్టుపొట్టపొంకములవారు

గీ. కుఱుచలగు హస్తపాదముల్ గుదియఁ బొడిచి,నట్లు బలసినమెడలతో వరయమూచ
లైనయూరులతో వికటాంగులైన,వారు నైరిట్లు గంధర్వవరులు వెలుచ. 110

చ. పెదవుల నెత్తు రుండియును బేదులువారు బరళ్ల మేనునన్
గదిసి పిశంగరోమములు గ్రమ్మఁగ నన్ నిశితోగ్రదంష్ట్రలన్

జెదరినవిస్ఫులింగములు చిందఁబందఁ గాఁగరూపముల్
ఘనవిరోధిశాపమున మార్పడిరొక్క ఖచరేంద్రపంక్తికిన్. 111

మ. చటులోదగ్రకరాట్టహాసములఁ గేశచ్ఛన్నఘోరాస్యముల్
కుటిలక్రూరవిలోచనంబులు మెఱుంగుల్ గ్రొయ్యపూత్కారముల్
కటుభీకోద్భటదంతపీడనము లస్పష్టాంగసంధుల్ మహా
ఘటపీనోన్నతకుక్షిభ్రస్త్రికలు వేగం దాల్చి రాఖేచరుల్. 112

వ. మఱియు భల్లూకపల్లభుల నల్లసంబాడెడునల్లజుంజుఱుమీసలును, దప్తాంగారకూట
చ్ఛాయాదాయాదంబు లగుపిశంగాంగంబులును, మంకెనక్రొవ్విరులబింకంబు
హుంకరించుకెంపు సంపాదించుపాదవు గలయొడళ్లును, గిలికిలకలభాషణం
బులుం గహకహాట్టహాసంబులును, ధళధళద్దంష్ట్రాంకురంబులును, ధగద్ధగత్ప్రేక్ష
ణంబులుం గనుపట్టి యెక్కడ యస్పృశ్యపానం బెక్కడ మాంసభక్షణం బెక్కడ
మేదోలేపనం బెక్కడ కపాలధారణం బనుచుఁ గోరిక లీరికలెత్తఁ జిత్తంబులు
మత్తిల్లి పందడింపుచుఁ గ్రిందుకొనుపిశాచబృందంబులఁ జూచి డెందంబునం గొం
దలం బంది తదధినాథుం డగుచిత్రరథుండు. 113

సీ. కలికినీలపుకొంగుఁ దులకించుకచములు, వల్లవెండ్రుక లైన బ్రమసి బ్రమసి
నిండుజవ్వనముచే గండుమీఱినమేను, వికలభావం బైన వెఱచి వెఱచి
కమనీయమణిహారకటకకంఠిక లెల్ల, నాంత్రబంధము లైన నలికి యలికి
యెల్లదిక్కులఁ దావి చల్లుగంధపుఁబూఁత, మెదడుచందం బైన బెదరి బెదరి

గీ. కటికటము వచ్చితో లైన: గలఁగి కలఁగి
యవ్విధం బెల్ల హరుచేత యగుట దెలిసి
యభవునకు మ్రొక్కి లేచి యి ట్లనియె భక్తి
భయము లొనగూడ నూపిరి వట్టి యపుడు. 114

ఉ. ఓపరమప్రభావ! పురహూతముఖామరవంద్య! మేము నీ
పాపలవంటివారము కృపాపరతంత్రత దక్కి యక్కటా
మాపయి ని ట్లనుగ్రహము మానుటయే మఱి యింతమాత్రలోఁ
గోపము మానుమయ్య! యిఁక గోపతికేతన! దైత్యశాతనా! 115

సీ. తలఁప నై తివి కాలఁ దాఁచి పై నుమిసిన,యెఱుకమాలినయట్టియెఱుకువాని
ధృతిఁ జిత్తమున మానితివి తొలుగొనియుఖ్యా,సాంఖ్యతో డడఁదు సేయుసాహసంబు
చింతింపనై తివి సేవ దనుజను పెట్టొగొన్నకుంతీదేవికొడుకుఁగుజ్జ

ఊహింపవైతివె యుగ్రధాటీచల,చ్ఛరమతిఁ బతిచేతఁగాసి
గీ, అకట నీబంటుబంటుల మైనమమ్ము, నొక్కతప్పును సైరింప కుఱక ఘోర
శాపదావానలంబున సగముచావు, చఁపితివి చాలు నిఁకఁ బ్రోవు చంద్రజూట.
చ. తెలియఁగ లోకపూజ్యుఁ డగునీచెలికానిఁ గుబేరుఁ గొల్చి మే
ముఱక వికారభావమున నొందుట నీకుఁ గొఱంత గావొయి
తెలుఁగక మందెమేలమున నే మొనరించినతప్పు గాని యం
దలఁ గరుణారసాబ్ధిఁ బరితాపము మాన్పఁగఁ దేల్చు శంకరా. 117
గీ. మృత్యుదేవత యోర్వదు మిహిరతనయుఁ
డోర్వఁ డిభదైత్యనాయకుఁ డోర్వఁ డంధుఁ
డిత్రిపురదానవు లోర్వరు తీవ్రమయిన
నీదుకినుకకు నే నెంత నీలకంఠ! 118
క. కలుషించి తేల తృణకల్పుల మగుమా మీఁదఁ గరుణ వోనాడి కటా!
బలు దెగఁ గొని బ్రహ్మాస్త్రం, బిలఁ బిచ్చుకమీఁదఁ బూని యేయఁగఁ దగునే?
వ. అని యనేకప్రకారంబుల సకరుణంబుగాఁ బ్రార్థింపుచుఁ బ్రణతుండై నగంధ
ర్వాధ్యక్షుమీఁదం గృపాకటాక్షవీక్షణామృతంబు వొలయ దాక్షాయణీవల్లభుం
డిట్లనియె. 120
క. ఓహో వగ చూడుగుఁడు మీ,సాహసమున నింత పుట్టె శాపావధి నే
మూహించి తెరువుఁ జెప్పెద, మీపై న్యముఁ గొంత యోర్చ్యుఁడీ ధైర్యమునన్.
సీ. అసిన నార్యావర్త మనుదేశమున లోక,మానితవైభవస్థాన మగుచు
నమరుఠండవకాశి యై వల్లకీనామ,మునఁ గల్గి యొకమహాపురము దాని
నుత్తరభూమికిఁ జేర్వ రుద్ధార్కశిశిమండ,లం బగునొక్క వటంబు వొల్చు
నావృక్షమున నీవు సానుచరుండవై, నృతి నుండు మొకనూఱుదివ్యసమలు
గీ, అంత హాయనములు గొన్ని యరుగుపిదప
రాజకులరత్నమై ముంజభోజుఁ డనఁగ
రాజు జనియించు నుద్భటారాధ్యశిష్యుఁ
డై మదంశంబు గొని యందు నతులమహిమ. 122
క. నాయంశంబునఁ గలిగెడి,యాయవనీశతికిఁ గూర్మి నాచార్యకమున్
జేయు నృసామ్రవసనుతుఁ, డై యుద్భటగురువరేణ్యుఁ డధికప్రీతిన్. 123
ఉ. అగుమమూర్తి కాలగతి నంమడుఁ దత్తమధూమయూర్తిచే
తగ భవన్మహావికృతవేషము లన్నియు మాని పూర్వరే

ఖాగరిమంబుఁ జాల్పుటయు కాదు మదీయగణాధినాథతా
యోగము గల్గి నాకడన యుండెడ రేఁగుఁడు భూతధాత్రికిన్. 124

సీ. శివలింగధారణాంచితమూర్తు లగువార, లష్టాంగయోగజ్ఞు లైనవార
లరసి స న్నఖిలంబునందుఁ గన్గొనువార, లాత్తప్రపంచాతురు లైనవార
లెడసినమద్ధర్మ మీడేర్చి మనువార, లంతర్విరోధుల నడఁచువార
లసమతాపత్రయం బార్పఁ జాలినవార, లేన దైవం బని యెఱుఁగువార

గీ, లర్హావర్తనములఁ గూడి యలరువార, లెవ్వరిల గొండుమురు వార లెల్ల మీకు
దుర్లభులు గాన వారలతోఁ ద్రవఁ బోకుఁ, డన్యజనములఁ గారింపుఁ డరుగుఁ డీరు.

క. శవశోణితపానాదిక, మవుకుత్సితభోగమెల్ల నతుఁ సుధాపా
నవిశేషమునకు సవతుగ, భువి మత్కృపచేతఁ గలుగుఁ బొం డిఁక వేగన్. 126

వ. "ప్రారబ్ధకర్మణాంభోగాదేవక్షయ" యనువాక్యం బనుభవింపక తెగదు
కావున నిందునకుం గొండలం బఁద వలవదు కాలక్షేపంబు సేయక మదుపదిష్టం
బగుమార్గంబున శాపావధిం గాంచి మదీయసాలోక్యంబున నుండెదరు పొం డని
కుండలిమండలేశ్వరకుండలుండు కొండరాచూలితో నంతర్ధానంబు నొందెఁ
బిశాచబృందంబులు నమ్మహాదేవునానతిరంబునం గొంత సంతాపంబు వాసెఁ
దదనంతరంబ. 127

మ. భవకోపోద్ధతశాపఘోరపవనభ్రాంతంబులై ఖేచర
ప్రవరాంభోధరబృందముల్ కహకహప్రస్ఫీతగర్జామహా
రవముల్ దిక్కులఁ బిక్కటిల్ల నటఁ జేరన్వచ్చెఁ గాత్యాయనీ
ధవనిర్దిష్టవటావనీరుహనగోత్తాలాగ్రవాసార్థమై. 128

మత్త. ఆవనస్పతియాకుఁదండమునందు నూడలు మొత్తమై
జీవురంచు నభోగ్రవీధులఁ జిమ్మచీఁకటిఁ గప్పడన్
ద్రోవ గానక తత్తఱింపుచుఁ దోయజాప్తతురంగముల్
పోవు నవ్వలఁ ద్రోచి యంకియఁ బూని నూతుఁ డదల్చినన్. 129

క. ఆయుగము బహుళతరశాఖాయతచాలనముకలిమి నవని భరింపన్
జేయూఁదుదిశాకరులకుఁ, జే యిచ్చువిధంబుఁ దోఁపఁ జెలువు వహించున్. 130

గీ. ఇట్లు దిశ లెల్లఁ దానయై యొసక మెసఁగు
నమ్మహీరుహవరము డాయంగ వచ్చెఁ
దీఁగె తెంపుగ రజతాద్రిదిక్కునందు
నుండి ఖేచరమిథునంబు లొక్కమొగిని. 131

క. తొల్లిటిపుణ్యానుభవము, చెల్లిన దివినుండి మహికి జిరజిరమనుచున్
దెళ్లెడిపురుషులకై వడి, నుల్లాసం బేది శాఖిశౌరగిరి ఖచరుల్. 132

సీ. రా రక్తలోచన! రమ్ము ఘంటాకర్ణ!, రా వ్యాఘ్రనఖ! యిందు రమ్ము వికట
రా సరీసృపరోమ! రా స్థూలనాసిక, రమ్ము కుంభశిరస్క! రా వృకాస్య!
రమ్ము విద్యుజ్జిహ్వ రమ్మంత్రముఖిల, రా మహోదర! వేగ రా మృతాసి
రా వజ్రదంష్ట్ర రా రా విస్ఫులింగాక్ష, రా బాలఘాతుక! రా విరూప!

గీ, రమ్ము కుంభాండ! రమ్ము నిర్ఘాతఘోష, రమ్ము సుప్తఘ్న! రమ్ము కర్కశశిరోజ
యనుచు బహువిధనామంబు లమర నిలిచి, రావటంబున ఖేచరు లావటముగ.

మ. అలకాచైత్రరథాంతికస్థితమణివ్యాకీర్ణకేలీనగం
బులపైఁ బూవులచప్పరంబులకడన్ బుష్పాళితో నైనవే
దులఁ గూర్చుండి మిటారికత్తె లగునింతు ల్వాడ మోదించువా
రలకా యీదురవస్థ? దైవగతిఁ దీర్పన్ శక్యమే యేరికిన్? 134

సీ. వాసవద్రుమమున వడసినసురఁ గ్రోలు,కడఁక నెత్తురు లానుకతన మఱచి
పగఁగుసాంబ్రాణిధూపంబువాసన మెచ్చు,టలు శవధూమంబు వోలయ మఱచి
హరిచందనముఁ జాల నలఁది రేవఁ జరించు,పోడిమి మెదడు పైఁ బూసి మఱచి
వీణానినాదంబు వీనుల నాలించు,పని భూతకహకహధ్వనుల మఱచి

గీ, హరసఖోపవనాశోకతరులనురుప్రఁ, జూడఁగోరుట చితివహ్నిఁ జూచి మఱచి
వాలుపర్గము గాఁగ నవ్వటముఁ జేరి, ఖచరు లొకకొన్నిసమములు గడపి రందు.

మ. కడఁతుల్ దారు నదృశ్యులై నడికిరే ల్వారా(వా)డి గంధర్వులె
క్కడ రుద్రాక్షయు భూతియుం దొఱఁగుమూర్ఖవ్రాతముల్ గల్గ న
క్కడికిం బోయి తదీయబాలకుల జోక న్వారు వే పోయి పె
న్నడుముల్ గైకొని తృప్తిఁ జెందుదురు దౌర్భాగ్యంబె యోగ్యంబుగన్. 136

సీ. తలలపైఁ బచ్చపూసలు కఁడతిండియు, భీషణదగ్ధాస్థిభూషణములు
శూలాగ్రనరకంఠశోణితాస్వాదంబు, బిలసంస్థశిశుశిరఃఫలలసేవ
నవ్యకంకాళదండములు చేపట్టుట, యురక నగ్గడఁ జిచ్చు లుమియుటయును
బశితంపుఁజేప్రపులమొలనూళ్ళచేఁతయుఁ, గిలకిలనగుట బొబ్బనులివుతపణి

గీ, కొఱవిమసిబొట్టు పురియ యొకోఱలందు
నింగలం బిడి రాజించు టెట్టుగ్రిడ్డు
మిడుఁగుఱులు గ్రమ్మఁ ద్రిప్పుచుఁ బడమి మింట
భ్రమరివాఱుటయును పిశాచముల కొదవె. 137

గీ. చిత్రసౌభాగ్యశాలియై చిత్రరథుఁడు, మాన్య యలకాపురములోన సౌఖ్యలబ్ధిఁ
దనరుగంధర్వపతి వజ్రదంష్ట్రుఁ డనఁగ, వటముపై నుండె భూతభావము భజించి.

క. ఆమఱ్ఱియ యలకాపురి, గా మది నూహించి ఖచరగణము లొగి నిజ
స్వామి యగువజ్రదంష్ట్రుఁడుఁ, బాయ కు వర్తించు నివ్విధమున శివాజ్ఞన్. 139

క. చెల్లుబడి వజ్రదంష్ట్రుఁడు, పల్లదముః సకలభూతబలముల కెల్లన్
వల్లభుఁడై తనకిల్లా, కెల్లఁగఁ జెల్లింపుచుండె హేలాగతులన్. 140

గీ. ఓలి నెనిమిదిదిశల కొక్కొక్కదిశకు, నైవురను నల్వురను గాఁగ నలఘుబలులఁ
దళవరుల ముప్పదిరువురఁ దెలుపుకొలిపి, తఁ బిశాచాధిపత్య మతఁడు వహించె.

శా. క్రాట న్నీట విషంబునన్ శిఖి నిజప్రాణంబులన్ బాసి ప
ర్యాటన్ ఘోరపిశాచరూపమున హైన్యం బొందుత న్మర్త్యసం
ఘాటంబందు[బుంద]నఁ గొల్వు పట్టుటకునై కైకొల్వు నానాదిశా
పాటి(వాట)వ్యాప్తనిజాజ్ఞుఁడై చెడనిరేపన్ వజ్రదంష్ట్రుం డొగిన్. 142

వ. మఱియు నతం డాతపతాపంబున జీవితంబు వోవిడిచియు, నిర్ఘాతఘాతంబున మృతి వడసియు, సింహశార్దూలకుంభీనసవృశ్చికాదులచేత నీలిగియు, జిహ్వోత్పాటనంబున జీవితోత్పాటనంబు సేసియు, సానువ్రపం దేనియుఁ బ్రాణంబు లుజ్జగించియుఁ గాంతానిమిత్తంబున నంతంబుఁ గనియును, నిరశనత్వంబునఁ బంచత్వంబు నొందియు, శూలంబునం గూలి కాలవశతఁ బొందియు, వెండియు నానావిధదుర్మరణంబులను దుష్కర్మంబులను బట్టువడియు, పుట్టగతిలేక భూతప్రేతపిశాచరూపంబులం బ్రజాపలంబునం గ్రిమ్మరునమ్మనుజులం గలపికొని వర్తించి వర్తించి. 143

చ. కొలిచిన యప్పిశాచములఁ గూరిమి నిట్లను వజ్రదంష్ట్రుఁ డీ
రలు భయ మింక మానుఁడు ధరాస్థలిఁ బుట్టఁగలండు భూరివి
ర్మలయశుఁ డుద్భటుం డను గురుమండలకుండలకుండలుండుఁ ద
న్మలహరమూర్తి కారణమునన్ గతి మీకును మాకుఁ గల్గెడిన్. 144

... ... (ఇచట గ్రంథము లోపించి నట్లున్నది.)

సీ. వెలివరివారల వెలిపించి పనిగొని, కొలిచినవారిపైఁ గూర్మి చూపి
శివచిహ్నదూరుల చిత్తంబు లగలించి, కలహించువారిసీమలు హరించి
యధినాథునాజ్ఞ దిగంతరంబుల నించి, తగులునంతర్విరోధంబు లుడిపి
శరణమభావంబు లరసి జీవిత మిచ్చి, నిజమండలము పెంచు నేర్పుఁ గాంచి

ఆ. దానభేదసామదండంబు లనఁ గల్గు,చతురుపాయవిధులజాడఁ దెలిసి
సరిపిశాచలోకసామ్రాజ్య మొందవించి, వజ్రదంష్ట్రమంత్రి వజ్రముఖుఁడు. 145

సీ. కొలువుండు నొకవేళఁ గుణపశీర్షోపల,కీలితోన్నతకేలి శైలశిఖల
విహరించు నొకవేళఁ గహకవాద్యనులతో, దడము లొక్కటఁ గొల్వ నడికిరేల
వినుఁ జేరి నొకవేళ వీనుల కింపైన,కూశ్మాండగాయకకుముపాట
నండెత్తు నొకవేళ దర్పితబేతాళ,మండలంబులమీఁదఁ జండదాడిఁ

గీ, బనుచు నొకవేళఁ బనువులు తనకుఁదిరుగఁ,బడినవారలసంపద నొడిచికొనఁగ
భూనభోంతరసంచరద్భూతలోక,దండనోద్రగుఁ డగువజ్రదంష్ట్రుఁ డెలమి. 146

గీ, సకలభూతాధినాథుఁడై జగతి నేంచు,విజయమునఁ గాలుతిద్భూతవిభునిఁ జేరి
బ్రహ్మరాక్షసు లత్యంతభయముతోడ,రమణ దీవింతు రాద్దాంక్షతములు చల్లి.

క. ఈచందంబున ఖచరపిశాచనిశాచరము లిష్టసంచారములన్
నీచగతిఁ బైకొను వసు,ధాచక్రమునందుఁ గలయఁ దత్కాలమునన్. 147

సీ. శ్రీకంధరాచలోర్జితసముజ్జ్వలకూట,సంకాశవిధుకాంతసౌధకులము
శాతమన్యవశిలాశకలదామజధామ,కల్పితకారండ(గాడాంధ?)కారభరము
చంద్రకాలాశరచ్ఛంద్రబింబాననా,తాహారీభవత్తారకంబు
వితతగవాక్షనిర్గతనవాగరుధూప,సౌరభవాసితాశాముఖంబు

గీ, విమలపరిఘాజలాంతరవికచకుముద,కమలకల్హారకింజల్కకలితలలిత
గంధవహధూతరతిఖేద కాముకంబు,గోపురోపమ మగువల్లకీపురంబు. 149

సీ. శ్రీసముల్లాసంబు చెలఁగు నాయందునుఁ, దనయందె కల దనఁదగదు సుమ్ము
సంతతార్యాసక్తి సాగు నాయందును, దనయందె కల దనఁదగదు సుమ్ము
వృషలాలనఖ్యాతి వెలయు నాయందును, దనయందె కల దనఁదగదు సుమ్ము
రాజభూ(పో)షణకేళి ప్రబలు నాయందును, దనయందె కల దనఁదగదు సుమ్ము

గీ, తాను సేనానిగలవాఁడు గాని యేను, గా ననఁగఁబోల దమితసేనాని యేను
ననుచు నప్పురి హరుపై నహంకరించు, హర్మ్యకేతనకింకిణీకారవముల. 150

మ. వలదిందోప్రపలఖండదీధితులశేవల్లికగాఢహాలాహలం
బులు సున్నంబులు భూతి వెల్లపడగల్ మూర్ధస్థితస్వర్ధునీ
జలపూరంబులు లోనఁ గ్రుమ్మరుసతుల్ సాంబాలు హైఁగొన్నయా
యాలయంబోఁడులయొప్పునై తగుఁ బురిన్ హర్మ్యవ్రజశ్రేణికిన్. 151

ఉ. కేతువు నీట ముంచి తమకించి ధనుర్లత మళ్లఁ బెట్టి వి
ఖ్యాతబలంబుఁ జెట్టులను గట్టి గుణంబునఁ గల్గుపక్షముల్
వే తెఱలించి యంపగమి వేడుకమూలకుఁ దోఁచి యమ్మహో
జాతుఁడు తత్పురిం గలుగు శైవుల పైఁ జన లోఁగు నెంతయున్. 152

గీ. అతిమనోహరగుణవిశాలాక్షి యగుచు, నిత్యశివసంవిధానసంస్తుత్య యగుచు
సమరవాహినిగలదియు నై తలంప, నమ్మహాపురి శ్రీకాశి యనఁగ వెలయు. 153

సీ. కడఁగి దీవించి యక్షతలు పైఁ జల్లి, వట్టినమ్రాఁకు లిగురువట్టింతు రనఁగఁ
బ్రతిఘటించినబ్రహ్మపట్టంబుఁ దిగఁద్రోచి, యొకపూరి పైసృష్టి యొనుతు రనఁగఁ
బ్రౌఢవాదక్రీడ ఫణిలోకపతి నైనఁ, బోఁ[బ]త్రిఁ గన్నులు గప్పి పుత్తు రనఁగఁ
దిరిన యనుఁడే దైవ మని రహస్యస్థితి, నిగమంబులకుఁ దెల్ప నేర్తు రనఁగ

గీ. సఫల వాక్సిద్ధి బ్రహ్మవర్చససమృద్ధి
శబ్దపరిశుద్ధి శివదత్తశాంతబుద్ధి
తార తముఁ బోలఁదగుఁ గాక తత్పురంబు
బ్రాహ్మణులఁ బోల వ్యాససంభవునివశమె. 154

ఉ. ఆడినమాట బోఁకనిమహామహు లర్థికి సంగరార్థికిన్
మాడలు తెల్పువీటఁ గలమాడుగులుం గనిపించు నేర్పరుల్
క్రోడపకచ్ఛపేంద్రకులగోత్రవిభుల్ జయవెట్ట ధారుణిన్
గ్రిడలపోలెఁ దాల్చుకృతకృత్యులు రాజకుమారు లవ్వరిన్. 155

గీ. ధనసమృద్ధుల ధననాథుతాత లనఁగ, వర్తకంబునఁ గీర్తిప్రవర్తు లనఁగ
వనృతలాభంబు లోభంబు నపనయించి, వీటఁ బొగడొందఁగలరు కిరాటపతులు.

శా. చూడాభూషణరత్నమై వెలయుచున్ శ్రుత్యుత్తమాంగంబులన్
జాడంగాఁ దగువిష్ణుపాదమునకున్ నూనుల్ బలోద్భాసితుల్
తోడంబుట్టువు లభ్రగంగకు మఱందుల్ పాలమున్నీటికిన్
బ్రోడల్ కీర్తిధనార్జనంబునఁ బురిన్ బొల్పారుశూద్రోత్తముల్. 157

మ. పవిలీలన్ బహుధారలన్ మురియుచున్ బద్మాత్మజుచందంబునన్
భువనస్తుత్యనువర్ణనోదయముచేఁ బొల్పొందుచున్ వార్ధరే
ఖవలద్వాహినిచొచ్చు నేర్పుఁ గొనుచున్ స్వర్గంబుఁ గాంచున్ బురిన్
బవనాఖ్యేయజవంబు లైన హయముల్ భవ్యప్రచారంబులై. 158

ఉ. రాజగృహంబులట్లు బహురాజితకక్ష్యల మించి వాహినీ
రాజియుఁ బోలెఁ బద్మనికరంబులఁ బెంపు వహించి విశ్వధా

త్రిజనవంద్యవిప్రులఁ గలిన్ మహనీయపదక్రమంబులన్
దేజముఁ గాంచు నప్పురి సుదీర్ణబలాఢ్యకరిప్రకాండముల్. 159

గీ. చక్రిసంపత్తి వాహినీసమితిఁ బోలి
ప్రథిత యగుయుక్తిఁ గాఁ విభ్రమముఁ దాల్చి
యక్షమాలాసదాసక్తి యతుల మీఱి
నగరమునఁ జూడ నొప్పు నున్నతరథములు. 160

ఉ. మింతురు సత్త్వసంపద సమీరకుమారకుమారముఖ్యులన్
నింతురు కీర్తి నల్లడల నిల్కడఁ బొంది రణాగ్రవీథులన్
గాంతురు వీరధర్మ మతిగర్వితశాత్రవజప్రహాణులై
సంతతమానుషోదయవిచారులు శూరులు తత్పురంబునన్. 161

సీ. ఇవికావు నీలంబు లివికావు తుమ్మెద, లవియుఁగా వివి కుటిలాలకంబు
లిందునిబింబంబు లివి గావు నెత్తమ్ము, లవి యుఁ గా వివి మోహనాననంబు
లిభకుంభపాళిక లివికావు జక్కవ, లవియుఁగా వివి మెఱుఁగారుచన్ను
లించువిల్తునిదొన లివికావు కాహళ, లవియుఁగా వివి జంఘ లరసిచూడ
గీ. ననుచు జనములు సంశయం బధిగమింప, మహిమ కతమున విడిపడ్డమదనురాణి
ముద్దురాచిల్కబోదలమురువు చూపి, భామినులు మింతు రమ్మహాపట్టణమున. 162

చ. సిరులకుఁ బుట్టినిల్లు పరసీమ నిరంతరభోగసిద్ధికిన్
శరణము ధర్మనిర్వృతికి జాడ మహోత్సవవిహారలీలకున్
బరిసర మాగమంబులకుఁ బండితపంక్తికి నిల్వనీడ త
త్పురము తదీశ్వరుం డమరుఁ బుణ్యుఁడు శ్రీప్రమథేశ్వరుం డిలన్. 163

ఉ. ఆయతబాహువుల్ వెడఁదయై కనుపట్టుభుజాంతరంబునున్
గాయజుఁ గ్రేణిసేయునవకంబగుచక్కఁదనంబు గల్గుల
శ్రీయుతమూర్తియుం జనులచిత్తములం గరఁగింప నొప్పునా
గాయుతసత్త్వశాలి తుహినాంశుకులోద్భవుఁ డాతఁ డున్నతిన్. 164

చ. కువలయరక్షకుండు బుధకోటికిఁ బ్రాణపదంబు పార్వతీ
ధవునకుఁ బువ్వుదండ యమృతంబుల పెన్నిధి దుగ్ధవార్ధిసం
భవుఁ డిటువంటిరాజు కులభర్తగఁ దేజముగన్న యన్నృప
ప్రవరునిఁ బ్రస్తుతింప నహిరాజునకైనఁ దరంబె యుమ్మహిన్. 165

సీ. చపలతరేంద్రియాశ్వముల శంకరపాదకమలంబులను సాహిణములఁ గట్టి
తాపత్రయాఖిలదావానలస్ఫూర్తి, విలసితవిజ్ఞానవృష్టి నడఁచి

యకలంకకీర్తిచంద్రికల లోకాలోకశిఖరాలకుఁ దెలివి మాల్యానఁగఁ జేసి
చటులవరిత్రాషాంకుశము శత్రురాజన్యకరిశిరస్థలులపై నిరవుకొలిపి
గీ, పలికి బొంకక ఋణముల నెలితిగాక, నడక సడలక యడిగిన గడుసుపడక
యన్వయాచార మెడలక యాదిశైవలక్షణంబుల నాధరాధ్యుఁడు దమరు.
మ. తనజిహ్వాంచలరంగమధ్యమున విద్యావర్తకీరత్న మిం
పున నర్తింపఁ గరాంబుజంబున మరుద్భూజంబుచూపట్టఁ జా
పునఁ జింతామణి విశ్రమింప వినయంబుల్ విక్రమంబుల్ జగ
ద్వినుతౌదార్యము బాహువీర్యమును జెందెన్ రాజు రాజత్ప్రభన్ 167
ఉ. భరతభగీరథాంగగయభార్గవరామయయాతిముఖ్యభూ
వరచరితానుపాలన మవశ్యము తెల్లమిగాఁగ భూప్రజం
గురుభుజశక్తికల్మి ననుకూలముగా జనకుండువోలె ను
స్థిరముగ నేలు నైదుపదిసేయఁ దతండు రణాగ్రవీథులన్. 168
ఉ. కానుక రాజధర్మమని గైకొను లోభముపూని కాదు శి
క్షానియమంబునన్ రిపులఁ గాంచు విరోధముఁ దాల్చికాదు రా
జ్యానుపమానముద్రకు బలావలి నేలు భయంబుఁ బొంది కా
దానరనాథచంద్రుఁడు మహాద్భుత మాతనివర్తనం బిలన్. 169
సీ. కులిశాయుధుఁడు స్వాతిఁ గురియించు వానలు, పైరులు ముక్కారుపంటఁ బండు
పురుషాయుషమ్మును బూర్ణమై గరిపోదు, నడవడి చక్కనై నడచుఁ బ్రజకు
ధర్మంబు నాల్గుపాదంబుల వర్తించుఁ, గలుషంబునకు నెడ గలుగ దింత
ధరమీఁద గనులు రత్నంబులు వర్షించు(ఫలి)యించు. రవలి ధేనువులు చన్నవిసిపితుకు
గీ, నామమవ్యాప్తి యుక్తిఁ దవ్వైన లేమి. జిల్లుమని చీఁద రెవ్వారు చిత్రకలన
సోమవంశాబ్ధిపరిపూర్ణసోముఁ డయిన, యానృపాగ్రణి సేయు రాజ్యంబునందు.
గీ. చూచు శుద్ధాత్మవీథిలో సోమధరునిఁ
గాంచు శరణన్నమాత్రలోఁ గడఁదివగలఁ
ద్రోచుఁ గలిదోష మెచ్చట దొరలకుండఁ
బ్రోచు నారాజు జనువొప్ప భూమిప్రజల. 171
మ. అలకైలాసమునందు హేమమయకూటాగ్రంబులన్ రత్నని
ర్మలపీఠంబుల నిల్పి పార్శ్వములఁ బ్రేమన్ వల్లభుల్ తోడుగాఁ
గలరాగంబుగ మేళవించి కడువేడ్కన్ సిద్ధకాంతాముఖుల్
శిల లెల్లన్ గరఁగంగఁ బాడుదురు సంశీలించి తత్కీర్తులన్. 172

సీ. కట్టింపఁ డేలకో కటినిరింగులువాఱ, మెఱుఁగుటొల్లియ గాఁగ మెకముతోలు
సవరింపఁ డేలకో శంఖతుల్యగ్రీవ, వదనంబు నాలుగాఁ బాఁప తేని
నెలకొల్పఁ డేలకో నిటలభాగమునఁ గా,స్మీరబిందువు గాఁగఁ జిల్లుఁగన్ను
ఘటియింపఁ డేలకో కలికిచుక్కలరాజుఁ, దలమీఁద మల్లికాకళిక గాఁగ
గీ. నలఁదఁ డేలకో నెమ్మేన నంగరాగ,విలసనము చూచి వంఘులనెల్లపూఁత
యఖిలలక్షణశేఖుల పరసిచూడ, నాదిరుద్రుండు గాఁడె యీయవనివిభుఁడు. 173
క. రుద్రాక్షఖచితభూషా, ముద్రాంగుఁడు శివగుణోక్తిముఖరితముఖుఁడు
న్నిద్రభసితాంగరాగుఁడు, క్రమానుతకటకనిభుఁడు ఘనుఁ డతఁ డలరున్. 174
ఉ. పూర్వభవంబునన్ హరునిపూజకుఁ బత్తిరి దే హుటాహుటిన్
బర్వతకోటులం దిరుగఁ బ్రిస్తఘాతముచేత నెత్తురుల్
పర్యుటఁజేసి యన్నప్రతిపాదపరాజము లష్ట సర్వదృ
క్ప్రాప్యము లయ్యె నవ్రిననపాల కిరీటమణీమరీచులన్. 175
సీ. తిలయుతాక్షతల దూర్వలఁ గమ్మిపువ్వులఁ, బిల్వదళంబుల బిసరుహములఁ
గలువల బొండుమల్లెల నాగకేసరంబుల దవనంబునఁ దులసి మాచి
పత్తిరిఁ జేమంతి బంతి పారగ్వధంబులఁ గాంచనంబులఁ బొన్నవిరుల
మరువంపువనలఁ గన్నెరులఁ బలాశపత్రి,సుమముల జాజులఁ జంపకముల
గీ, సాంద్రఘనసారమయగంధసారచర్చ, ధూపముల దీపముల ఫలాపూపపాయ
సాదులను దుష్టి గావించు నతఁడు మంత్ర,పూతజలధారమూర్తికి భూతపతికి.
సీ. అంత్యజుండును విరూపాక్షుఁ గాఁడనువానిఁ,జూచును బోడపుర్వుఁ జూచినట్లు
పసిబాలకుఁడు వేడ్క బాపణమ్ములఁ గూడఁ,బెట్టు నీశ్వరుగుడి గట్ట ననుచు
నతిదరిద్రుండు శైవారాధనమునకు, బొదపెట్టు ప్రాణంబుఁ గుదువపెట్టి
అఖిలదూషకుఁడైన వాహర మొల్లఁడు, భసితంబు నొసలిపైఁ బ్రామికాని
గీ, గొల్లవాఁడును శివకథాగోష్ఠిఁ గొంత,ప్రొద్దుపుచ్చును గడుభక్తిఁ బొలములోన
సకలశివభక్తమకుటాగ్రజాతిరత్న,మతఁడు పాలించుధారుణియందు నెల్ల. 177
సీ. మార్గశీర్షంద్రికిరీటుమూర్తి వీక్షింపని,ఖలుని వీక్షింపఁడు కన్ను విచ్చి
వృషభేంద్రవాహనువిమలచారిత్రంబు, పలుకనిజడుతోడఁ బలుకఁ డర్థి
హరునర్చనావేళ నంటఁగాననినీచు, నంటండు కల గాం ననవసరమునఁ
బురవైరి మానసాంభోజకర్ణికఁ గూర్పఁ, దలఁపనికష్టాత్ముఁ దలఁపఁ డోరఁ .
గీ, దక్షికానాథునగరికి నరుగనట్టి,భాగ్యహీనులభవనంబు పజ్జ నరుగఁ
డఖిలశైవరహస్యసిద్ధాంతవేది, పరమనిర్మలగుణవార్ధి పార్థివుండు. 178

చ. జడలును మీఱగాఁ గలరసావలయంబు నిజాంసపీఠిపై
నిడి పరమేశ్వరుండు పరమేశ్వరతుల్యుఁడు వృద్ధిఁ బొందుచోఁ
బుడిసెఁడునీళ్లఁ బూన నొకపువ్వు నెఱుంగనిపాదుగుళ్లలోఁ
మృదులకుఁ గల్గెఁ గుంకుమవిమిశ్రితనీరము రత్నహారముల్. 179

సీ. క్రోధాదిరిపువర్గకంబు లోనఁ దలపోయుఁ, దలపోయుఁ బ్రభుశక్తిబలము వెలిని
అష్టాంగయోగవిద్యల లోనఁ దలపోయుఁ, దలపోయు సత్కీర్తిచెలువు వెలిని
మనను శంకరుఁ గూర్చి మన లోనఁ దలపోయుఁ, దలపోయు ధరఁ జేరు నిలుప వెలిని
చపలేంద్రియములశిక్షకు లోనఁ దలపోయుఁ, దలపోయు ఖలులఁ బోఁదఱుమ వెలిని
గీ. లోనఁ దలపోయు ధనములు మానుపూన్కి, వెలిని దలపోయు లోభంబు వీడనాడ
నార! సాక్షాత్కరించినయాదిరుద్రుఁ, డఖిలరాజర్షిమార్తాండుఁ డప్పిభుండు.

ఉ. కుండలిసార్వభౌమకృతకుండలకృత్యు ననామకశత్రుఁ బ్ర
హ్మాండములోన గల్గినచరాచరరాసులయందుఁ బూర్ణుఁడై
యుండెడ నెఱింగి యానృపతి యుత్తమశత్రులదుశ్చరిత్రులన్
గండడగించుచున్ గరుణ గైకొని దూఱును రాజధర్మమున్. 181

సీ. చివికినపాదుకరక్షణీఁ దాల్చుట మాని, జెడఁగైన విరిదండ ముడువఁ గోరి
తూలిపోయినపులితోలుఁ గట్టుట మాని, గట్టికెంబట్టును గట్టఁ గోరి
వేమఱుఁ బితృవనభూమి నుండుట మాని, నునుసౌధములలోన నుండఁ గోరి
జవముమాలినజరద్గవము నెక్కుట మాని, హయసమూహము నెక్కి యాడఁ గోరి
గీ. సగము మగరూపు మాని లక్షణసమగ్ర, పుంవపుస్ఫూర్తి నిరతంబుఁ బూనఁ గోరి
రాజమూర్తి వహించినరాజమౌళిఁ, బోలి పొలుపొందె నమ్మహీపాలవరుఁడు.

మ. జగదేకప్రవణీయుఁ డానృపతి యాచందంబునన్ ధాత్రి మె
ప్పుగఁ బాలింపుచు నున్నకాలమున నత్యుద్రానుకంపాన్వితుం
బగుచిత్తంబునఁ జిత్తజారి నిజశాపాయత్తు లౌ ఖేచరేం
ద్రగణాధ్యక్షులఁ బ్రోవఁగాఁ దలఁచె నంతం దత్ప్రసాదంబునన్. 183

ఉ. కోమలచంద్రరేఖ గలకొప్పును ఫాలవిలోచనంబుఁ బెన్
బాముసరంబుచే నమరుబంధురకంధరముం దలంపులన్
గామవికారముల్ నిలుపుగంధము గల్గి యొకండు పుట్టె జ్యో
త్స్నామహిమాస్పదంబు లగుసాంద్రతనప్రభ లుల్లసిల్లఁగాన్. 184

క. అద్భుతముగ నీకైవడి, నుద్భవముం బొంది యున్నయారుభుజాగ్రణి నో
యుద్భట! యిటు రా రమ్మని, సద్భణితులఁ జేరఁ బిలిచె శంభుఁడు గరుణన్.

చ. కొలిచిన నూర్ఛఁటుండు పురభేదనుపాదపయోజయుగ్మముం
దిలకవిభూతిచే మిగులఁ దీఁడ్రి వహింపఁగ మొక్కి పల్కి నం
జలిపుటుఁడై తదంతికరసాస్థలి నిల్చి ప దేమి దేవ! యీ
స్థలికిఁ బోఁగావలయు వారిక నన్నిపంపు నావుడున్. 187

గీ. జలధరధ్వాననిభ మైనయెలుఁగుసవలి, తారగిరిసానువునఁ బ్రతిధ్వనులు నూఁపఁ
బుణ్యచారిత్రమ నసపుత్త్రిఁ జూచి, యర్ధచంద్రకిరీటుఁ డిట్లనియెఁ బ్రీతి.

చ. విను మనఘాత్మ! మున్ ఖచరవీరులు కొందఱు కుంది నాకు నైఁ
పనిక్రియఁ దుల్లినం గినిసి పల్కితి వారిఁ బిశాచులార! పొం
డని యిట్టు లన్నమాత్రనె మహాశనిపాతముపోలె వారలం
గోనమునిఁగించి నాకలుష కుత్సితరూపులుగాఁగఁ జేయుచున్. 188

క. తలఁచనితలపై యాక్రోశ, నలమినపశ్చాత్తాపవాక్యహతిఁ బీడితులై
యాకులికిపడి ఖచరవీరులు, వల నొండొక టిందుఁ గననివా రకుకతనన్. 189

ఉ. కన్నుల బాష్పముల్ దొరఁగఁగా గుమిగూడుక వచ్చి మ్రొక్కి యో
పన్నగరాజభూషణ కృపాపరతంత్ర కటాక్ష! మమ్ము నా
పన్నుల ఖిన్నులన్ దలివివాసినవారలఁ గావు శాంతిసం
పన్నుఁడ వింతకెక్కు మదిఁ బర్వితి వంచును నన్ను దూఱుడున్. 190

క. ఏనును గరుణారసమున, మానినదెందంబుతోడ నోడకుఁ డని యా
దీనుల దైర్యాధీనులఁ, గా నూఱడఁ బల్కి శాపగతి మరలింపన్. 191

వ. ఒక్కయుపాయాంతరంబుఁ దలపోసి యిట్లంటి. 192

సీ. గంధర్వులార! యాకర్ణింపుఁడీ మత్ప్రశంబుఁ దప్పింపఁ దరంబె యేతి
కది యట్లు నుండె మీ శ్రుతివినయస్ఫూర్తి,కాత్మ మెచ్చితి దైన్య మడఁగుఁ గుంపుఁ
డని నార్యావర్త మనుదేశమున వల్ల,శీసోమవిఖ్యాత మైనపురము
పాలుచుఁ దత్పురరుద్రభూమిచేరువ నొక్క,కట పున్న దందు సంవత్సరములు

గీ, దేవపరిమాణమున నూఱుదీఁగఁ ద్రోయుఁ,డంత నామూర్తి యగునుద్భటాహ్వయుండు
గురువరేణ్యుండు గలుగుఁదద్గుణపయోధి,కతనమీయొట్టిదురవస్థఁ గడచుఁ బొందు.

ఉ. నా విని నన్ను వీడ్కొని పునఃపునరానతు లాచరింపుచున్
దెంగణంబు లేఁగ నతిదీనములై వటశాఖి నుండఁగాఁ
బో వెస నీవు భూస్థలికిఁ బోయి మదీరితవాక్యపద్ధతిన్
శ్రీవిభవాభిరాములుగఁ జేయుము తత్ఖచరాధినాథులన్. 193

సీ. కెంజాయజడలపైఁ గీలుకొల్పినచిన్ని, నెలవంక లేఁతవెన్నెలలు గాయఁ
గుండలీకృతమహాకుండలీశ్వరఫణా, మణికాంతి మోముఁదామర నెలర్ప
విపులవక్షఃపీఠి విధిశిరోన్వితమైన, వనమాలికావల్లి గునిసియాడఁ
గటిసీమఁ గట్టినకఱకుబెబ్బులితోలు, మెఱుఁగు లాశావీథి గిఱికొసంగ
గీ. వలుదశూలంబు డమరువు నలికనేత్ర, మాదియగుచిహ్నములు దాల్చి యలరు నన్నుఁ
బోలి యీలోకమున నుండి పొలుపు గానఁ, గరు నీదుకతంబున ఖచరులనఘ!.
మ. సకలాశాముఖముల్ సమగ్రరుచులన్ సంఛన్నముల్ చేసి మి
న్నక లీలాసమ మైనయిట్టిబలు మేనన్ ధాత్రి నీ వుండఁగా
దకలంకోదయ యుండితేని జను లత్యంతంబు భీతిల్లి సా
రెకు నిల్వఁగరు గాన మానుషవపుశ్శ్రీఁ జెంది పొ మ్మిమ్మలన్. 196
క. సంసారయోగివై పర,హింసకు లోనీక ననుఁ గేగి యీ జీవో
త్తంసుండ వగుచు దిక్కుల, మాంసలసత్కీర్తిఁ దెలుపుమా గురుముఖ్యా. 197
క. నావచనమార్గమునఁ జని, పావనమతి పూని భూతపరివృఢు లచ్చత
ద్దేవకు మాననీయులఁ, బ్రోవుము ప్రమథేశుఁ డేలుపురి పల్లకిలోన్. 198
మ. చతురాశావధికుంభికుంభవిలుఠచ్ఛాతప్రతాపాంకుశుం
డతఁ డంభోనిధివేష్టితాఖిలమహీయత్క్షోణిఁ బాలింపఁద
త్ప్రతిపీఠప్రముదాకపోలతలముల్ ప్రోక్షింపఁ గస్తూరికా
యుతనానావిధపత్త్రభంగములమారై ప్రస్ఫుటకేశచ్ఛటల్ 199
గీ. అట్టిప్రమథేశ్వరునికూర్మిపట్టియైన, ముంజభోజాహ్వయుఁడు రాజకుంజరుండు
నీకుఁ బ్రియశిష్యుఁడై కీర్తి నివ్వటిల్ల, సాధుసాలోక్యముక్తిఁ జెందంగఁ గలఁడు.
ఉ. గోపతి నెక్కి మంచుమలకూఁతురితో నిట యుక్కి మాని నే
నేపురిఁ గాఁపురంబు వసియింపుదు నా ముదిగొండపట్టణం
బో పురుషాగ్రగణ్య భవదుత్తమవంశజాలుం దపోధన
శ్రీపులు నైనధీరులకుఁ బ్రేమపదం బగు ధామ మయ్యెడిన్. 201
సీ. నిఖిలశైవారాధ్యనేతృత్వమహిమచేఁ, బరఁగుచు గురుసార్వభౌము లనఁగ
దుర్మతధ్వంసబంధురలోచుఁ బ్రతివాది, జనభయంకరయశస్సాంద్రు లనఁగ
పటుకులశంభుపూజాపరాయణవృత్తి, జరుపుచు గురురాయశంభు లనఁగఁ
గొలుచువారికి విష్టఫలదులై నిజశిష్య, బహుళదారిద్ర్యవిఘాతు లనఁగ
గీ. నన్ను సర్వంబునందుఁ గావంగఁజాలు ఘనత చేపట్టి వేదమార్గప్రతిష్ఠ
బదిలు లననుండుదురు భవద్వంశజాతు లాచార్యముఖ్యులు చారుచరిత. 202

సీ. ప్రతివాదివేదండపంచాననంబులు, నిజధర్మపాలననిపుణమతులు
కలలోననైన నవ్వులకైన భవి యగు, మాఘు నీక్షింపనిగాఢయశులు
షట్కాలముల నమ్మ శాస్త్రోక్తమార్గంబు,చే సమారాధించుశిష్టమూర్తు
లిది సుఖ మిది దుఃఖ మిది నాయ దిది వాని,దనివిభేదంబు సేయనిమహాత్ము
గీ. లారాధ్యులనదా లసు నింతయును మనసున, నజ్ఞతలఁచనినిత్యపుణ్యాభిరాము
లర్థి ముదిగొండపురవరారాధ్యు లగుచు, వెలయుఁగల రింక మీవారు విమలచరిత!
గీ. శివచరవరులను రక్షింపఁ గలుగుఁ గీర్తి,వలదు తడ వికఁ జేయ నోయలఘుమూర్తి
పావనము సేయుము పాదసంస్పర్శనమునఁ, గలుషయుత మైనవసుమతీతలము నెల్ల.

ఆశ్వాసాంతము.

శా. ధీవిస్ఫూర్తి సరోజ సంభవ భవానీ సం(ధీశ) స్తవోచ్చారణ
ప్రావీణ్యాక్షమభావ! భావభవదూరస్వాంతరాజీవ రా
జీవాంభోరుహసంభవామరముఖస్నిగ్ధస్ఫురద్భాగ్య రే
ఖాశశ్యంకితపాద! పాదనఖశోభాస్ఫోటితోడుప్రభా! 205
క విద్వజ్జనచింతామణి, విద్విట్కులహృదయభయదవిజయాంక! ప్రతి
పద్వ్యపధూపదత్రిజ,గద్వినుతసమస్తవస్తుగర్భితధామా. 206
మాలిని. త్రిపురమథనపాదాధిష్ఠితధ్యాన! వేదా
ర్థపరిచయపవిత్రోద్గరిజిహ్వాగ్ర! మిత్రో
డుపతినయన శౌర్యాటోపనిర్భిద్ర ధైర్యా
స్థిపరిచితనిజాంగా! ధీపరీతాంతరంగా! 207

గద్యము.

ఇతి శ్రీమదేకేశ్వరగురువరేణ్యచరణారవిందషట్చరణాయమానకలశాభరణ
రామనార్యసుపుత్త్ర సుకవిజనమిత్ర కుమారభారతి
బిరుదాభిరామ రామలింగయప్రణీతం బైన
శ్రీమదుద్భటారాధ్యచరిత్రం బనుమహా
ప్రబంధంబునందు ప్రథమా
శ్వాసము.

శ్రీ

శ్రీ

ఉద్భటారాధ్యచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీనగజాధిపచరణ,ధ్యానసుధానుభవలోల దర్పవిదూరా
భానుసమదీప్తిభాసుర, ధీనిత్యా అన్నమంత్రి దేచామాత్యా! 1

వ. ఆకర్ణింపుము. 2

చ. అని పలుకంగఁ దా వినతుఁడై తగ మాఱు వచించి వేడ్కఁ జెం
దినమది వాఁడు వేగఁ జనుదెంచె ధరిత్రి కదృశ్యమూర్తియై
మనమున శంకరుం డను మన్ననఁ జేరఁగఁ బిల్చె యాప్పుడా
డినఘనవాక్యవైఖరికి డింపనిహర్షము నూలుకొల్పుచున్. 3

సీ. నునుపార   బు,గముకమై యావటుభాగమున వ్రేల
రుద్రాక్షమయహేమరూఢికుండలకాంతి, నిద్దంపుఁజెక్కుల ముద్దుఁగుఱియ
జమిలించితాల్చిన జన్నిదంబుల......య్యాస్ఫూర్తిఁ బొత్తుదోడుకఁ
గటి ఘటియించిననిరు   పింజ,కడకొన్న మోఁకాళ్లు కప్పి దూల

గీ. నొసలిభసితంబు ముఖలక్ష్మి నుసలుసేయ,నసతుదయాదుఁ బంచాక్షరంబు గ్రాల
యోను బ్రహ్మవర్చసము గలిగి, యుద్భటుం డీశ్వరాకృతి నుర్వి నిల్చె. 4

క. హానవాజ్ఞఁజేసి ఋషిమధులు, వరవిభ్రాంతిక్రృతులు దాల్చి వర్ణక్రమముల్
పరితకుతిముఖులై వచ్చిరిధర కగ్గురునిపజ్జ శిష్యత్వమునన్. 5

సీ. పరమతంబులు వేరుపట్టినఁ దెరలించి, శైవాగమంబులు జాడపఱచి
ఇందుశేఖరుతత్త్వ మెఱుఁగక దైవతాంతరలగ్నులగువారి తెరువు లుడిపి
యొందు శంకరుతీర్థ మెసఁగు నచ్చటి కేఁగి, మతిమంతులకు మహామహిమ దెలిపి
శాంతుఁడై లోన విశ్వాసంబు గల్గిన,సచ్ఛిష్యులకు మంత్రిసరణి చూపి

గీ. స్నానదానాదివిధులఁ బ్రసూనబాణ,దమనునకుఁ దుష్టి గావించుధన్యమతులఁ
గలసి వర్తించి మఱిపెక్కుగతుల నవనిఁ,బ్రబలి విహరించు నుద్భటారాధ్యవరుఁడు.

క. పరుసము సోఁకిన లోహము, వెరవారఁగ హేమ మైనవిధమున నాస
ద్గురువరుని మహిమఁకతమున, బరశుభసంపన్ను లైరి వసుధాజనముల్. 7

గీ. భాస్కరుఁడు చీఁకటుల్ వదలించు గాఁగఁ, గిరణమాలిక చేఁ దోలఁకరణి మోవ
నన్మహాభాగుఁ డద్రిజాప్రాణనాథ,కథల దురితంబు లన్నియుఁ గనుపుగొట్టె. 8

మ. స్ఫురితజ్ఞాననిధాన మాగురుకులాంభోరాశిచంద్రుండు శం
కరుఁడై తాఁ దముఁ గొల్చువారికి నమోఘశ్రీవిశేషంబులం
దొరకం జేయుచు ధాత్రినుండు   దోడ్తోఁ గించిదూనంబుగా
హరశాపాబ్ధచయంబుఁ బ్రోచిరి కుబేరాప్తుల్ పిశాచాకృతిన్. 9

గీ. ఎన్నఁ డుద్భటుఁ డిలఁ బుట్టె నెన్నఁ డిట్టి, కలుషములు దగఁ ద్రోయుఁ గరుణ
దురెమ్మాచునప్పిశాచ,పతులపాటులు గడతేర్ప నతఁడు గలిగె. 10

ఉ. తత్సమయంబునన్ ధవళధామకిరీటపదాబ్జభక్తిసం
పత్సుఖవేది రాజకులమండనుఁ డాప్రమథేశ్వరుండు భూ
భృత్సుతవోలె భద్రములఁ జేర్చి ప్రభావతినామధేయమా
వస్సనృపాలపుత్త్రి తగువల్లభ గా విలసిల్లె వల్లకిన్. 11

గీ. పద్మినీవల్లభునకును బ్రభయుఁబోలెఁ, గువలయాధీశునకు... ...
... ...,నగుచుఁ బొల్చెఁ బ్రభావతీహరిణనేత్రి.

మ. అలిపోతంబులు చంద్రిలేఖ మరువిండ్లందంబు ముత్తెంపుఁజి
ప్పలు నూఁబువ్వను శ్రీలు శంఖము లతల్ భద్రేభరాట్కుంభముల్
జలదాద్యంబుతరంగముల్ నుడి తమవాస్సరంబు చక్రంబు రం
భలు తూణీరము లబ్జముల్ మరిఁ దలంపం గాంతకాంతాంగముల్. 13

గీ. అఖిలజగదేకమోహిని యగుచు, ... లోలనేత్రి
తఁకు నర్ధాంగలక్ష్మిగా ధర్మమార్గ మునఁ బ్రవర్తించు నమ్మహీభుజుఁడు ప్రీతి.

క. ప్రాలేయకిరణముఖి యగు, బాలామణిఁ గూడి ప్రమథపాలాభుఁడు భూ
పాలా... ... ... లమనన్కుఁ డయ్యె యౌవనవేళన్.

క. కలిమి సుకూపముఁ బ్రాయముఁ, గలిగియుఁ గలకంఠిపొందు గలిగియు లోనన్
గలుగంగనీఁడు దుర్మద,మలహాయ......నృపకులాగ్రణి యెందున్. 16

ఉ. పరమపవిత్రయై తగుప్రభావతితోడుత నిష్టభోగముల్
బొరయుచు నేలనల్గడలు పూని నిజాజ్ఞకు లోనుజేయుచున్
హరుఁ దరుణేందుమౌళి భువనాధిపుఁ భక్తి భజిలుచున్నరే
శ్వరునకుఁ గల్గదయ్యె సుతసంపద సంపదకెల్లఁ బోదియై. 17

వ. ... ... వల్లభుఁడు వక్షోపవనస్పర్శంబునఁ గోరకించిన నీప
భూరుహంబునుంబోలె హర్షోత్కవచసంబానం బులకితతనుఫలకుండయ్యెఁ బ్రి
భావతియుం బ్రిభాతలక్ష్మియుం బోలె వికసితముఖారవిందయయ్యె నిట్లు దంప
తులు సహాప్త....... సంతానులుకాఁ జెలంగి యన్యోన్యవాక్యామృతంబుల
నిత రేతరహృదయంబులు పొంగలింపుచుఁ గాశికావిభుం గాదప్రివేయమదిప్రికాము
దప్రికరాంగుళీకిసలయం విసఁయఃభాసితంగజటాధరు గరిశ్రాసనవిజితవిరో
ధిపురుం బురుపతిప్రియరూపు నారాధించుతలంపున జగదేకరమ్యంబగు విముక్త
క్షేత్రంబునకుం బోవ సమకట్టి రంత నొక్కనాఁడు. 26

మ. పరభూపాలుర దైన్యముం నిజబలప్రాచుర్యముం నిశ్చయిం
చి నసాహసాగ్రి ధాన్యముం ధనము లక్షీణంబులై యునికిన్
బరితోషంబు నహించి మాలనగరిన్ భవ్యాత్ములం రక్షణ
స్థితిం జేసి మహీమహేంద్రుఁడు దలంచెన్ గాశికిం బోవఁగన్. 27

ఆ. అమ్మహీధరుండు ప్రాణేశ్వరియుఁ దాను, హరిశిల్పమైన యరద మెక్కి
విశ్వనాథ పురికి విజయంబు చేసిరి, పుత్రకాంక్ష హృదయ మాత్రపడఁగ. 28

చ. శ్రివరపురాభిరామమ్మదురావమున్ విలసిల్లి లోచనో
త్సవకరమైన తేరు నలజాతవిలోచనతోడ నెక్కి భూ
భువనవిభుండు వొల్చె మణిపుష్పక మెక్కి వినోదలీలలన్
దవిలి శచీపురందరులు ధారుణిపై విహరించునైవడిన్. 29

సీ. కమనీయకల్లోలకలితకాంభోధి, కడంగి వేలాకాంతఁ గౌఁగిలించెఁ
బసమయంబును సౌభాగ్యంబుఁ దలమోప, మందగంధవహంబు మలసె దిశల
అతినిర్మలాకారుఁడై వివస్వంతుఁడు, చలవచించ దోలఁకుచాయ లీనె
గంధర్వభామినీగాంధర్వములఁ గూడి, సురపుష్పవృష్టియుఁ గురిసె మింట

గీ. వినుతవిలసనశకునులచేఁ దనర వహ్ని, యవని సంపూర్ణసౌభాగ్య మావహించెఁ
గాశికాభర్త గౌరీశుఁ గాలకంఠు, నమ్మహీపతి సేవింప నరుగువేళ. 30

గీ. ఇట్లు మందానిలాదిసమిద్ధభద్ర,సూచకంబుల వీక్షించుచుం బ్రిభావ
తికి నతిప్రీతిఁ దెలుపుచు ధీరవృత్తి, నానరాధీశుఁ డల్లన నరిగి మోప్రిల. 31

గీ. భూరికైవల్యలక్ష్మికిఁ బుట్టినిల్లు, పరమవిజ్ఞానసిద్ధికిఁ బట్టుఁగొమ్మ
యైనకాండిమ్యనాశ్రిమం బధికభక్తి, నరసె నప్పుడు రవి నిల్చెఁ జరమశిఖరి. 32

చ. మొదలఁ బురందరాశఁ దగ ముట్టితి రాగములోడఁ బద్మినిన్
బిదపఁ జెమత్కరించితివి వేడ్కఁగరంబులు సాఁచి యింక నన్

బోదువకు మంచు దూఱుచు నపూర్వదిశాంగన కాలఁ దాఁచినన్
దదమితియానకద్రవముఁ దాల్చెనునా నినుఁ డొప్పె రక్తిమన్. 33

చ. ఉదయమునొంది సానులకు నొద్దికఁ బద్మినిఁ దేర్చి తద్గృహం
బదవదనేసెఁ దత్కువలయప్రభఁ దూలిచె నట్టె వారుణిం
దుడిఁ గనె నంచుఁ బక్షిజనులు దూలఁగనాడిన నింద యోర్వకో
గొదగొని పశ్చిమాంబునిధిఁ గ్రుంకె సరోరుహమిత్రుఁ డత్తఱిన్. 34

సీ. పాటలంబులవన్నె తేట మంకెనలబింకము ......ద్రుమములసొబగు
పద్మరాగంబులపస పిరియంగుచ్ఛాయ, కుసుమమొప్పిదము కుంకుమము వెలువు
లత్తుకచెన్ను పల్లవసముల్లాసంబు, కాశ్మీరజాంగరాగంబుపూఁత
చక్రిఁదనంబు హంసములచంచుస్ఫూర్తి, పటుపలాశద్రుమప్రసవకాంతి

గీ. బింబఫలవిభవము చందిరంబుకివి, యాదిగాఁగల రక్తపదార్థసమితి
నడుమ కేళికి నొకచోట నలమికూర్చె, ననఁగఁ జెలువొందె నెఱసంజయపరదిశను.

సీ. అంతటఁ జరమసంధ్యావేళ జనపతి, యరదంబు డిగ్గి సంధ్యాహ్నికృత్య
ములు మనంబలరంగఁ గొలనులోపలఁ దీర్చి, పుణ్యంబులకు జన్మభూమి యైన
కౌండిన్యనాశ్రమకమ్మఁ గన్గొనుచుఁ బట్ట, బహువిశేషములకుఁ బరమహర్ష
మాత్మఁ జెంపెసలార నానిజాన్వయగురు, నుటజంబు డాయంగ నుచితవృత్తి

గీ. నిందుబింబాస్యతోఁ గూడ నేఁగి తనకు, రాకఁ దగువారిచే మౌనిలోకమౌళి
రత్నమున కెఱిఁగింప (నా)రంగఱునకును, సమ్ముఖంబిచ్చె నాతండుసంభ్రమమున.

చ. కులపతిపాదపద్మములకున్ సతియున్ బతియున్ బ్రణామముల్
దిలకితభక్తిఁ జేయుఁడు సుధీమణి యమ్మునిముఖ్యుఁ మనోంబుజం
బలఘుశిరప్రమోదసుమమై విలసిల్లఁగ వారిఁ జెక్కురీ
తులఁ దగ గారవించి సిరిఁ దోఁచినదీవన లిచ్చె మెచ్చుగన్. 37

వ. ఇట్లు కమనీయప్రాంతియగు ప్రభావతియును సదారాధితప్రమథేశ్వరుండగు ప్రమథేశ్వరుండును మౌనిమండలమాన్యుండగు కౌండిన్యు నుచితోపచారంబులం బ్రసన్నుం గావించి రమ్మహర్షియు రాజునకు నాతిథ్యం బొసంగి యర్ఘాసనంబునం గూర్చుండ నియమించి దక్షపాటితతలంబగు కరకమలంబున వినయైకసారంబగు తచ్ఛరీరంబు నిమురుచు నిట్లనియె. 38

సీ. హెచ్చువచ్చునె పురోహితముఖంబున నీకు, శాస్త్రోక్తకర్మలాచారసరణి
ఆరగింతురె వచ్చి యజ్ఞవేళలఁ గోరి, హవిరన్నకబళంబు లమరవరులు
శిరసావహింతురె పితులదండయంపోలెఁ, జనపమండలంబు భూపాలు రాజ్ఞ

పురుషాయుషంబు సంపూర్ణమై వర్తింప, నుండునే చెన్నుది నుర్విజనము
గీ. స్వాతితో డుతఁ దగివర్షంబు గలిగె, పాట పండును ముక్కారు పాపకోటి
భయము దూరించె రసవద్భరిత మగుచు, దుగ్ధసముదాయ మమరునే దురితదూర!.

ఉ. మానము గల్గి శౌర్యమహిమస్థితి రూఢికి నెక్కి తాల్మి లోఁ
బూని గుణానుకూల్యమునఁ బొంది నయమ్మునఁ బెంపుదాల్చి నీ
చే ననయంబుఁ బూజ్యగతిఁ (జెంది పరస్పరమై) మెంతయున్
మానినశూరు లిత్తురె సమగ్రజయోన్నతి నీకు భూవరా. 40

ఉ. కూడుక వత్తురే బుధులు? కోరిన వస్తుల కిచ్చి పంపుదే?
వేడుకమంత్రిలక్షణవివేక ... ...తోఁ
గూడఁగ నిత్తువే మనను కుత్సితమార్గులఁ ద్రోవ నాత్మలోఁ
జూడక కీర్తియందుదునె సూరిజనంబులచే మహాబలా!. 41

క. అని పెక్కుభంగు లమ్ముని, జనపతి సేమంబు నడుగ చందంబును నె
మ్మనమార నడుగ వినయంబు నయంబును గదురఁ బల్కె భూపతి యతనిన్.

ఉ. యోగ్యము లయ్యె నెవ్వనికి నోలిఁ జతుర్ముఖు లొట్టివేలుపుల్
భోగ్యధినాథకంకణములిఁ బొందుగఁ గొల్చి ప్రభావసిద్ధికిన్
యోగ్యుఁడవైన నీకరుణ యుండ నృపాలురలోన మిక్కిలిన్
భాగ్యము సేసినాఁడ మఱి బ్రాంతియె సేమము నాకు నెయ్యెడన్. 43

చ. సకలము భద్రమయ్యె గుణసాగర! నాకుఁ గొఱంత లేదు ని
న్నొకపరి వేఁడుకోర్కి నిట కొయ్యన వచ్చితిఁ బొద్దుపోయె నేఁ
టికి నిది యెంతయేని యుఁ గవింద్రప్రయత్నము విన్నవింతు మీ
కకుటిలబుద్ధి రేపకడ నంతయు విస్తరవాక్యపద్ధతిన్. 44

చ. అనవుడు నట్ల యౌ ననుచు నమ్మునిభర్త సభార్యుఁడై మహీ
శున కుచితంబుగాఁ బ్రియము సూపుచు భూపతియున్ మహర్షి చూ
పిన యుటజంబులోన ధృతిఁ బెంపు వహింపుచుఁ బల్లవాంకశ
య్యను సుఖనిద్రసేసె విమలైంధవరోచులు చెల్వుమాపఁగన్. 45

చ. పలుపలనైనచీఁకటి ప్రభాపరిహీణత దోఁచు తారలున్
గలఁగు నిటీవిటోత్కరముఁ గంపనమందుర్రిఁడు మూలి విచ్చుతో
కులవిలసిల్లుతామరలు గూళ్లను వెల్కనుపక్షులున్ రుచుల్
వెలిసినచెంద్రోవల్ గలిగి (వేసవ వాఁ బొడ)సూపె నావేళన్. 46

చ లేముఁ గనవారుఁ జేయుంటకు దాపురమై చను దెంచు వేఁడిద

య్యాముతుది నెత్తికోలం గన రక్కట భీతిలి రంగజాహవ
క్రిమము...యం(ము.....హతి) గాఢతరశ్రమసుష్ఠ కామినీ
రమణుల నవ్వె దీపనికరంబులు పొందుగ భామిపంబునన్. 47

క. పరుషకిరణకలితం దిన, కరరథగంధర్వవదనగళితం బగునె
త్తురుగోలె పాంథ్యరాగము, సురపదదిశయందుఁ గనుకుసూపెన్ గలయన్. 48

స్ర. అంతన్ గాన్పించె నిందాన్రియతనదిశ రథాంగార్తసంహర్త తీవ్ర
ధ్వాంతస్తంభేరపుప్రిదళనబలవిధాపకపార్శ్వతక్ష మాశా
కాంతాగ్రైవేయకాంచీకటకమణివిభాగర్వనిర్వాహకాంశుం
డంతర్జ్ఞానావిపశ్యాపరబతరసరోజాళిర్యోహరి లీలన్. 49

వ. ఆ సమయంబున. 50

చ. అవలసనారంబున నహస్పతిసన్నిభుఁ డాపవిత్రభాగతీ
రమణుఁడు నిత్యకృత్యములు రాగముతోడ నొనర్చి శంకరున్
గమలదళంబులన్ దొనలఁ గల్వల నర్చనచేసెఁ జంద్రికా
విమలముకీదివసప్పలీన నిదికపై శివభక్తవేద్యుఁడై. 51

ఉ. రాజనకంబు పన్ను మునిరాజశిఖామణి మేలుకాంచి గో
రాజుపురాము లనుకొ నోకపుణ్యవాహినీ
రాజితనీరజోణికఁ దనంబుగఁ గ్రుంకి కృతాహ్నికృత్యుఁడై
రాజకళాధరుం గనరరాజసుతాప్రభుఁ గొల్చె వేడుకన్. 52

సీ. పురహరనిర్మాల్యపుష్పాళి తనమౌళి, శుభపక్షసిద్ధిసూచకముగఁ
జేర యత్యాగదనంబు చేయుకశ్యప్యొఘోషు, సులభగాంభీర్యాబ్ధియుఁ బోల
జలబిందునకల్ దాల్చు ముక్తాయుక్త, కుముదక్రమములతో ముదిరిఁ దలప
మాసిరస్ఫటికాక్షమాలిక చేఁబట్టె, హారకప్రసారాగ్రగరిమ గాఁగ

గీ. బ్రహ్మవర్చసమాన(గఫలకమానసు, ప్రై)వకళతోడఁ గొలువంబు సవదరింప
(త్రయుచ్చాదఁ గూర్చున్నపిరరాగుఁ, బూణ్యగాండిన్యదర్శించె భూమివిభుఁడు.

గీ అంతఁ బ్రణుషోత్తుఁడు సం(భూమిశిరోవ, శం)సమునకును మ్రొక్కి తద్దర్శితాస
నమునఁ గూర్చుండి వినయావనతశిరుఁడు, దగుమహాయభక్త్యులాత్మయందలితయిల్ల.

చ ఇటులు పవిత్రుఁడైన ధరణీశ్వరుఁ బల్కె మునీంద్రుఁ డంత వి
స్ఫుటమధురాక్షరంబుగ ధరాధిపనన్నిటిరాత్రి నన్ను నే
మిటికిఁ దలంపుచేసితివి? మీవెట్టి కోరిక కోరి నాదువ
చ్చుటయని చెప్పుమెట్టి పది శోధనబద్ధిఫలింపఁ జేసెదన్. 55

క. అనుకూలకార్యసిద్ధికి, మనసిజహరుఁ డున్నవాఁడు మనుజేశ్వర! నీ
మనమునఁ గొంకక వచ్చితి,వని చెప్పుము నీ కొనర్తు ఫలసంసిద్ధిన్. 56

ఉ. నావిని యిట్లు పల్కు మునినాథునితోఁ బ్రహృష్టచిత్తుఁడై
భూవరచంద్రముండు మునిపుంగవ! రెండవవిశ్వభర్తవై
యీవు మదీయవాంఛితము లెల్ల ఘటింపఁగఁ జేయఁ బూనికం
బ్రావగఁబట్టి పల్కితివి భాగ్యముచేసితిఁ గంటి సౌఖ్యముల్. 57

చ. కలవు సమీరుమీఁగవసిగంధహయంబులు భద్రదంతులున్
గలవు రథంబులున్ గలవు కాంచనపూర్ణములైన గర్తముల్
గలవు విలాసినుల్ గలవు గణ్యసనిత్యయరాజవిభూషముల్
గలుగదు పుత్త్రలాభము యొకండ డని నాకుఁ బ్రియంబు మీఁగఁగన్. 58

క. నిక్కము పుత్త్రలాభ గతి” రాష్ట్రపతి యటంచు శుభోక్తులు దెలిపినవలు కా
న్కరింపు నాదుమునుపను గ, నన్నింగ యుండు నెపుడు నదరత్నాకర వనిధీ! 59

క. మానుషయత్నము గాదిది, పూనిక యొకటైనఁ బోదు ననినన్
మానవ! దైవకృత మిఁక, దీనిన్ సాధింపవచ్చు తెఱఁగు గట్టిదియో! 60

ఉ. అంతట నామునిప్రవరు నట్టులు వాఁచినయట్లు లెల్లనే
నంటిన లక్ష్మి పత్రితపనంబును నువ్వులనారుచున్ హృదా
నందము లేకయుండ దొకనాఁడు విచిత్రముగాఁగ నాకుఁ దోఁ
చెం దివినుండి పల్కె (కటి) సిద్ధము నీశ్వర! శ్రోత్రపేయమై. 61

క. ఏటికిఁ బుత్త్రులు లేమికి, మాటికిఁ జింతింప నీకు మనుజేశ్వర! నీ
వేటిసుగమిందుశేఖరు, వాటముగఁ గొల్వ బోయి వారాణసిలోన్. 62

ఉ. పొచ్చెము గాను నాపలుకు పొమ్మిఁకఁ గాశికిఁ బుణ్యరాశికి
వచ్చట విశ్వనాథు నగజాధవు నిక్కియఁ గొల్వ గొల్చినన్
ముచ్చటదీర నీకు వరముల్ దయసేయు నతండు శోభనం
బిచ్చికమే వృషధ్వజుని నర్చనచేసినభాగ్యశాలికిన్? 63

క. అని జయ లాడినమాటలు, విని మీ కటీఁగించి పిదప విశ్వపతిన్ శం
భుని గొల్తు ననుచు వచ్చితి, ననఘా! నా కిద్దె బుద్ధి? యానతియ్యవే. 64

ఉ. అన్వయదేశికుండవు మహాత్ముఁడ వాగమపారభూమిభృ
ద్ధన్యుఁడ వాత్మవేది వతిశాంతిపరుండవు నీవు నాతలం
పు న్వివరంబుగాఁ దెలిసి పొమ్మను కాశికినైన నీవవై
వ న్వర మిచ్చు విశ్వవిభు నాతనమే నిను మాటి కానఁగన్. 65

గీ. పుత్త్రిలాభంబుపైఁ గాంతు పొదలుకతన,నదియు నాఁగాక యనివింటినభ్రివాణి
పడుచుఁబని గాదు......డక గాదు, బయలుపందిరి వెట్టంగఁ బరగునయ్య! 66

క. గౌరీశువలనఁ గానీ, సారయుత(భవత్ప్రి)సాదచాతురిఁ గానీ
యేరీతినైన నా కీ,కోరిక సిద్ధింపఁజేయు గుణరత్ననిధీ. 67

క. అని యీచందంబున నం,(దనుకొఱకై కాం)క్ష చేయుధరణీపతి కో
రినకోర్కి ఫలితమగుతెలఁ,పున నిట్లని పలుకు మౌనిపుంగవుఁ డెలమిన్. 68

క. సంతానలాభమునకై, చింతాసంతాప మేల క్షితివర! గౌరీ
కాం(తామనోహరుఁడు వ,చిం)తారత్నంబు నీకుఁ జేకుఱియుండన్. 69

శా. అద్వైతాయసభారతీవిభవ మార్య(గ్రాహ్య మ్మా)ంబుగా
దా విశ్వాసముచేయు మిందున విరూపాక్షుం డుమాభర్త కా
శీవాసుండు... ... ...ష్వనిష్టార్థముల్
ప్రావీణ్యంబున దీన సంశయము దాల్పంబోల దుర్వీశ్వరా! 70

క. భవమునకు సత్ఫలంబుగ, భవు నగజాప్రాణనాథు భజియింపుటకై
యవిముక్తభక్తిసంపద, భువి నవిముక్తంబునకును బోవఁగవలదే? 71

ఉ. గుబ్బలఁబొనిమాఁతుచనుగుబ్బలకమ్మజవాదిగంధముల్
బొబ్బిలఁబూయఁజూఁడని...చూపులు మూఁడగువేల్పుఁబెద్దకుం
గిబ్బలరాచతేజి నుతికింపుచు ... ...
...బ్బినభక్తి మొక్కులిడఁ జొబ్బనమౌరఁగఁ గల్గు సౌఖ్యముల్. 72

సీ. గగనగంగోత్తుంగకల్లోలరేఖయు, మల్లికాదామంబు మౌళి నమర
నునుపారువెలిచాయపెనుబాము ముత్యాల,పేరుచక్షుఃపీఠి బిత్తరింప
(కాలకూటకఠోరకా)ంతిరింఛోళియు, మృగనాభిముద్రియు మెడఁ దలిర్ప
మెఱుఁగెక్కుమువ్వన్నె మెకముదుప్పటియును,మాంజిష్ఠమును గటి మలసియుండ
గీ. పలుదశూలంబు నుత్ఫుల్లవనరుహంబు, (హస్తములకు) విలాసంబు నాచరింప
నర్ధనారీశ్వరాకారుఁడైన విశ్వ,భర్త కాకాశికాపురి ప్రాణపదము. 73

శా. ఆగంగాజలసేక మావటుక నాథావాససంవీక్షణం
బాగంధేభముఖప్రసాద(విభవం బా)యన్నపూర్ణార్చనం
బాగంగాధరపాదపంకజయుగధ్యానావరాగంబు నా
హా! గీర్వాణులకైన ముచ్చటలు సేయంజాలవే భూవరా! 74

క. అవిముక్తంబులు దక్కిన,యవి ముక్తశరీరజంతుపుంజంబులు దా
రవిముక్తంబులు నీల్గిన,యవి ముక్తము లరసి చూడ నవనీనాథా! 75

సీ. ఒకర నానందకాననము దండనె యుండు, ప్రోదదండనె బన్ను భూతబలము
నమరాపగాజలం బాడఁ జూచిన ధన్యుఁ, డాడఁ జూచును లలాటాంబకమున
గజరాజముఖుఁ డుంచిఁ గన నెవ్వనిం గూడుఁ, గూడు వానికిఁ బాఁపశోరచేఁడు
చేరి విశ్వేశుఁ బూజించి మించిన పేరు, పేరురంబునఁ బున్క పేరుఁ దాల్చు
గీ. మేన మణికర్ణికామృత్స్న మెత్తుకునుఁడు, మేనసాయకమున నేయఁ డింటియాళ్లి
కాన శ్రీకాశికాపురిఁ గాదరీయ, సార్వభౌముండు నుతియింపఁ జాలఁ డధిప!
సీ. పేర్చు కెంజడముడి బింజించి నలుదెస, జాహ్నవీసలిలంబు జాలువార
అద్రిజాదత్తనఖాంకంబు నాఁ జాలి, గండమండలిఁ జంద్రకళ నటింప
భుజగేంద్రహారంబుఁ బునకపేరును పీకఁ, బృగులవక్షఃపీఠిఁ బెనఁగొనంగ
తోరంపుఁ గటిసీమ దుసికిలి పసిదిండి, గలువ మాటికిఁ జెళ జెళమనంగ
గీ. అన్నపూర్ణామహాదేవి యంతనింత, వెంటఁ జనుదేరఁ బ్రమథులు వెఱఁగుపడఁగ
విశ్వనాథుండు భవనంబు వెడలివచ్చి, కాశి నీల్గినవరుఁ జేరి కాచుఁ బ్రేమ. 77
మ. అదె గంగాజలరేఖ యల్లదె శశాంకార్ధంబు ఫాలాక్షు మ
ల్లదె కాకోదరహారవల్లి యదె పద్మాపత్యభస్మచ్ఛటా
సదలంకారవిశేష మల్లదె మహాశాతత్రిశూలాయుధం
బదె యంచున్ నరలందు (రచ్చట మృతుం డౌ) దేహిదేహంబునన్. 78
సీ. దర్వీకరంబైన దర్వీకరముఁ జుట్టు, మృగమైనఁ గెంగేల మృగముఁ బట్టు
శార్దూలపతియైన శార్దూలపతిఁ జీఱుఁ, గరియైనఁ గరితోలుఁ గట్టి మీఱు
... ...నె మోచు, నెద్దైన వెలిచాయయెద్దుఁ బూన్చు
బోయవాఁడైనను బోయవానిరాడు, నవియైన గావించు నవినవీడు
గీ. పునుకయైనను విధిఁ గొట్టుఁ బునుకదుల్ల, నెముకయైనను మెడఁ దాల్చు నెముకపేరు
(గాశికాపురిఁ బ్రవహిం)చు గగనగంగ, నీటఁ దోఁగినమాత్రనె నృపవరేణ్య! 79
మ. కకుబంతంబులవెంట గ్రాసమునకై కాలీచవో సారెసా
రెకుఁ గష్టాశఁ జరింపుచున్ ఫలముఁ దూలింపన్ వృథాయాసులై
... ... పరిగళద్విజ్ఞానులై తూలి కా
శికిఁ బోఁగాననివారిజన్మములు వీక్షింపన్ మృతిప్రాయముల్. 80
మ. సుతు లంచున్ సతు లంచు గాంచనము లంచున్ దేర లంచున్ బురో
హితు లంచున్ బో ... ...
సతతంబుల్ మది నమ్మి మూఢుఁడు దురాశాపాశబద్ధాత్ముఁడై
శితికంఠున్ భజియింప లేఁ డహహా! కాశీపుణ్యదేశంబునన్. 81

సీ. భవదరిపుఁబోదరింట బాలహంసముపోలె, జడముడి శశిరేఖ గడలుకొనఁగ
(నాకాశమండలి) నంగారకుఁడువోలె, నిటలపట్టిక నగ్నినేత్ర మమర
వలుదశంఖములోనఁ బొలుచుపీలమువోలెఁ, గంధరమున మచ్చ గానుపింప
అమృతాంబురాశి నీకాను మేఘముపోలె, నెమ్మేనఁ గరిచర్మ మెమ్మె మీఱ
గీ, వలనుమిగిలినభాగ్యదేవతయపోలె, శ్రీవిశాలాక్షి చెంగటఁ జెలువుమిగులఁ
గాశికాపురిఁ బట్టంబు గట్టుకొన్న, విశ్వపతిఁ గొల్వ సౌఖ్యంబు శాశ్వతంబు
క. ప్రాయము మేఘచ్ఛాయా, ప్రాయము విద్యున్నికాయభంగుర మరయన్
గాయము కాశికిఁ బోవుట, న్యాయము దేహులకు ధరణినాయక! వింటే!. 83
సీ. పంచేంద్రియస్ఫూర్తి పాఱబట్టినఁ గాని, చిత్తంబు నిల్కడ వత్తుకొనదు
చిత్తంబునిలుకడ హత్తియుండినఁ గాని, బుధసంగమమునకు బుద్ధి చొరదు
బుధసంగమంబునఁ బొద్దుఁ ద్రోచినఁ గాని, విధ్యుక్తమార్గంబు వినఁగఁబడదు
విధ్యుక్తమార్గప్రవేశనైపుణిఁ గాని, సత్త్వగుణంబు నిశ్చలము గాదు
గీ, సత్త్వగుణమునఁ గాని ధూర్జటిని దైవ, మనువిబోధంబు సమకూడ దందుఁ గాని
యొందుదెస ముక్తి గనుపట్ట దుగ్రుఁ దేలు, నగరికడ నీళ్లుమాత్రనె తగులు ముక్తి.
సీ. కన్నులారఁగఁ గాశిఁ గననివానిభవంబు, సలిలంబులేని కాసారమట్లు
కాశి చేరఁగ బ్రియంబు గలుగకుండినవాని, భావంబు దలపోయఁ బాడుకొంప
కలుష తీర్థము కాశికకుఁ దుల్యమనువాని, కెందుఁ బ్రాయశ్చిత్త మింతలేదు
కాశికాపురమున్నెఁ గడచియుండొకచోటి, కేఁగునెవ్వఁడు భాగ్యహీనుఁడతఁడు
గీ, యాగములు వేయు చేయంగనైనఫలము, కోటిగోదానముల నొనగూడుఫలము
పెక్కునగ్నిండ్లు నిలుపుటఁ బేర్చుఫలము, కాశినొకపూఁట వసియింపఁగలుగునధిప.
క. గోపతిగమనునిపురి గం, గాపగలోఁ గ్రుంకువెట్టినతిపుణ్యులకున్
దాపత్రయం బుడిగి యొక, తాపము బాలమున నెపుడుఁ దరలకయుండున్. 86
సీ. అభ్రగంగాప్రవాహంబు లెన్నియొ కాని, (తలధరియింపు) రందఱును నదులు
పదినూఱుపడగలపాము లెన్నియొ కాని, యందఱు నురగేంద్రహారయుతులు
డాలొందుచంద్రఖండంబు లెన్నియొ కాని, యందఱు ధరియింతు రమృతకరుని
(విషరాశి) బుట్టినవిషము లెన్నియొ కాని, యందఱు హాలాహలాంకగళులు
గీ, గంధగజదైత్యు లెందఱో కాని యంద, ఱతులకరిచర్మపటధారు లైనవారు
కర్మబంధంబు ... , క్రాలు కొనకుండ నిదిరింపఁ జాలుఘనులు. 87
సీ. ప్రతిదినంబును మదభ్రాంతుఁడై సింధువు, పానంబు సేయనీ జైసిమాలి
యోరంతప్రొద్దు నోరునుపక కొండెంబు, పలుకనీ లేనివి గ్రలవి కూర్చి)

... రహింసయే నిత్యకృత్యంబు, గానుండనీ క్రూరకర్మపరత
కాయికంబుగ సదాకాలంబు హోమంబు, లాగించనీ దొంగభాగుతోడ
గీ, కవయనీ యొంటింగియుం ... గానివావి, తోడుకనీ ... ...
గగనగంగాతరంగశీకరము సోఁకఁ, బావనుండగుఁ గాశిలోఁ బంచజనుఁడు. 88

క. ఇలఁగలతీర్థము లాడినఁ, గలుగదు హరమూపలబ్ధి గాశికలోనన్
నెల గంగ నాడ నౌదల, నెలఁ(బూఁపధరించు నరుఁడు నిక్కము) వింటే. 89

ఉ. పుట్టువు సర్వదుఃఖములపుట్టినయిల్లని పుట్టకుండ రా
గట్టివివేకికైన నది యెట్లనినన్ దమపూర్వకర్మముల్
తిట్టలు జన్మహేతువులు తీరదు వానిజయింపఁ గర్మపుం
... ... (త్రెంపఁగ వచ్చును గాశి కేఁగినన్. 90

ఉ. శోకముఁ గూటికై యొకనిఁ గొల్చి తదీరితవాక్యపద్ధతిన్
జేకొని యూడిగంపుఁబని సేయుచుఁ (బాయము సత్తుగా మతిం
గై ... ... కునుమీకృతశీ ...
... ... 91

[ఇచ్చట మూఁడునాల్గుపద్యములు లోపించినవి]

గీ. ... ...
... ... , దొంటిభవమునఁ బుణ్యంబుఁ దొడికినాడు. 95

సీ. ఆనందవనమున కరిగెద నని తలంచినఁ దీర్థములకెల్లఁ జనినయట్ల
వారాణసికిఁ బోయినచ్చెద నని పల్క, సకలాగమంబులు (చదివినట్ల)
(ఇదె కాశిపురికిఁ) జేరెదనంచు నొకపదం, బిడ భూమి వలగొనఁ దొడఁగి నట్ల
అవిముక్త మిదె యదె యని డాయఁ జనెనేని, చిరపాపములకడ చేరినట్ల
ఆ, ఆమహాస్మశానభూమి ... ... నేని తేటతెల్ల
గాఁగ ముక్తికాంతఁ గలయుంగఁ జూచుట, యనుచుఁ జాటిచెప్పు మునికులంబు.

ఉ. చాఁచఁడటే పదాంబుజము చక్కఁగఁ గాశికి నేఁగుత్రోవకున్
దోఁచఁడటే నిలింప ... ... పాపముల్
గ్రొచ్చఁడటే వివేకశిఖి కాఁక... ...చె మానవుండు తం
పీఁచము లెత్తకుండుదుర పేర్చినకిన్కఁ గృతాంతకింకరుల్. 97

ఉ. ఆడుదు రెండుతీర్థముల నాడినఁ బాపము ... ...
... ౧. జను ల్పదము లాడినకాలమునందె బుద్ధిఁబో
నాడక కాశి కేఁగి యమరాపగలోపలఁ జల్లఁగా జలం

బాడుట పుట్టువుల్ విరుగనాడుట ముక్తిని బెండ్లియాడుటల్. 98

స్రగ్ధర. ... ... స్థిత)మణికళికోద్దీర్ణసంపూర్ణకీర్ణాం
శువిశేషశ్రీవిలాసస్ఫురితపదసరోజుండు ఖండేందుజూటుం
డవధానం బొప్ప గంగాంబుప్రహృతకలుషపాపిష్ఠికిం గాశిలోనన్
జెవి నోంకారాక్షరంబున్ గురుకరణిఁ దగం జేర్చుఁ బ్రాణాంతవేళన్. 99

సీ. తడవుకాలము వోలెఁ దల్లిగర్భంబున, నణఁగియుండిననిగ్రహంబు వాయ
జననంబుఁ గాంచి యజ్ఞానంబు చేసైన, స్తన్యపానాది ...
ఒదిగి గాత్రస్పర్శమై యొకని సేవింపఁ బాత్రి, ప్రగ్లైనమనిసాకటంబు వాయ
ఘనవయోమదమునఁ గన్నుగానక త్రిమ్మరఁగ సంభవిల్లినరట్లు వాయు
గీ, ఆమయంబులచేనైన యాఁతఁ వాయ, కర్మపాశంబు చుట్టినకట్లు వాయ
చేరి కన్నుల కతిథిఁగాఁ జేయవలయు, ననములోఁ వనుతలపూవు నభ్రగంగ. 100

చ. జ్వరము పయోవగాహమున వదలు మానఁగనేర దందు రి
ద్ధరపయి వైద్యులెల్ల వసుధాతలనాయక! కాశిలోన నం
బరతటినీజలస్పర్శనఁ బాపమహాజ్వరమానుఁ గొత్రి శ్రీ
కరహరనైన్యపుంగవనికామపయోదయజృంభణంబునన్. 101

సీ. మెట్టనీ ధరచుట్టు మెట్టకుండినవాఁడ, మృడునిపట్టణవీథి మెట్టఁడేని
ఆడనీ తీర్థంబు లాడకుండినవాఁడ, యభ్రవాహినిఁ దీర్థమాడఁడేని
చూడనీ యఖిలంబుఁ జూడకుండినవాఁడఁ, గాశీస్థితులఁ జూడఁగలుగఁడేని
కొలువనీ వేల్పులఁ గొలువకుండినవాఁడ గోరాజవాహనుఁ గొలువఁడేని
గీ, చదువనీ వేదముల్ నాల్గు చదువకున్న, వాఁడ శివకథ చదువనివాఁడయేని
వేయుఁ జెప్పంగనేల పృథ్వీతలేంద్ర! కాశికేఁగినఁగాని మోక్షంబు లేదు. 102

ఉ. తేలుచుఁ బొన్నయాకుపయిఁ దేనియ వోలిన యాజవంజవ
శ్రీలఘుభోగసిద్ధిఁ బడి చిక్కినఁ జిక్కు మహాపదంబుధిం
గూలి నరుండు గాక యొనగూడినభక్తిని గాశి కేఁగినన్
గాలముఁ ద్రోచి కాలు(నికిఁగాదని)కాలను బొమ్మగట్టఁడే. 103

క. ధాత్రీశ! వినుము కాశీ,క్షేత్రంబునఁ జక్రమైన జీవం బటి త
న్మిత్రేందుచక్రరథము వి,చిత్రంబుగ నెక్కియుండుఁ జెన్నెసలారన్. 104

సీ. తక్కినయెడఁ దత్త్వ......నోజ్జ్వలం... ... మందబుద్ధిం బోలఁ
దొకచోట యోగియై యుండినవాఁ డిందు, భోగియై చరియించుపురుషుఁ బోలఁ
దన్యస్థలమున నధ్యయనతత్పరుఁడైన, వాఁ డిందుఁ జదువనివానిఁ బోలఁ

డెం ... ...నుప్రదారుఁ, డిందు లోభముఁ బూనుహీనుఁ బోలఁ

గీ, డఖిలతీర్థంబు లాడినయట్టి మేటి, బోలఁ డిందులయస్నానశీలు డైన
ననుచు సంశయమూరుడై యరసి చూచి, నడ... ... ...కి. 105

సీ. అమితప్రదక్షిణక్రమణంబు గమనంబు, మంత్రింబు లాడినమాట లరయ
నాహుతిగనులు నిత్యాన్నపానాదులు, యోగప్రకారంబు భోగమహిమ
అఖిలస్థుఁ డనియూహ నర ... ...(సకలతీర్థా)సక్తి జలకమాట
వస్తుపరాఙ్ముఖత్వము చాలియోగ్యమి, సచ్ఛాస్త్రములవినికి జాడ వినుట

గీ, జీవపరమాత్మసంపర్కసిద్ధినైన, చొక్కు నిద్రావిహారంబు సోమధరుని
మూర్తిసంవీక్షణము బంధమోక్షణంబు, కాశిఁ గాఁపురమున్నసామ్రాజ్యమునకైన.

మ. ధరణీవల్లభ! భక్తిశోధ నవిముక్తక్షేత్రము౦ జేరను
స్థిరపుణ్యాత్ములు ముక్తిఁ గైకొనుటయేచిత్రంబు మున్నొక్క భూ
సురపుత్రుండు (మదాలసుండు...)శూన్యుండు దురాత్ముండసం
చరణోదగ్రుఁడు గాంచె నందు మృతుఁడై శంభుస్వరూపోన్నతిన్. 107

మ. అనిశన్ నేత్రసరోజపత్రములలో నానందబాష్పంబులన్
దనుసీమన్ బులకాంకురచ్ఛటలు ... ...
ప్ప నరేంద్రుండు మునీంద్రుఁ బల్కె విను మోభవ్యాత్మ! నీవిట్లు చె
ప్పినయానందనపద్యశ్రేణి సకలన్ భేదించితిన్ బాపమున్. 108

గీ. పుత్త్రసంపత్తియైనఁ గాంక్ష సొరలు నాకుఁ, గలిగెఁ గా ...
గాఁజుఁబూస నిరీక్షింపఁ గడఁగువాని, కరయ నవపద్మరాగంబు దొరకు నాఁగ.

క. వినఁబడియెఁ గాశిమహిమయు, ననిమిషగంగాపయోభవాధిక్యము శం
భునికి(...నంబువి...)ములుఁ, గనుఁగొంటిన్ బ్రమకఁగంటిఁ గౌండిన్యమునీ!

వ. మీర లిప్పుడు చెప్పినమదాలసుండనువాఁడు దేవ్వం డెద్దేశంబువాఁ డేపురంబునం గాఁపురంబుండుఁ దద్దుశ్చరితుండెంబుత్రుండుఁగాఁ గాంచిన తండ్రియుఁ దల్లియుం నెవ్వ రేమినెపంబున వాఁడు కులాచారదూరుం డయ్యెఁ గడపట నెట్లు కాశిలోన మేను దొఱఁగి గంగాధరుకారుణ్యంబునఁ గృతార్థుండయ్యె నీయర్థంబుఁ జేటతెల్లంబు సేసి నన్నుఁ జరితార్థుఁ జేయవే యనుడుఁ దపోధనాగ్రణి యశోధనాగ్రణిం గూర్చి కూర్చినసెయ్యంబున ని ట్లనియె. 111

మ. ఇలనుం గుంతలపుష్పవామ మన శ్రీ నింపారి సొంపొందుకుం
తలదేశంబున రత్నగర్భపురికిన్ నాథుండు గంభీరని
శ్చలతేజోనిధి చంద్రకేతుఁ డరివీక్షాధూమకేతుండు త

మ్మలచుట్టంబగు వేల్పుపంగడమునన్ బుట్టెన్ మహీవల్లభా! 112

ఉ. ఆదిమశైల్లు మంచుమలయల్లుఁ బయోరుహనాభభల్లుఁ గా
కోదరరాజకుండలసముజ్జ్వలగల్లు భజి[illegible] మించునా
భూదయితావతంసమణిపాళిల మహీసురుఁ డొక్కఁ డొప్పు వి
ద్యాదివిషగ్గురుండు మహిమాఢ్యుఁడు ధీనిధినామధేయుఁడై. 113

సీ. చతురాగమంబులు సకలశాస్త్రంబులు, నామూలచూడ మూనట్లు తెలిసి
భక్తిసంపదయు నాసక్తియుఁ గల్గిన, శిష్యుల కవియెల్లఁ జెప్ప నేర్చి
యారయ జ్యోతిష్టోమ మాదిగాఁ గలసత్త్రంతువు లన్నియుఁ దగ నొనర్చి
వేదాంతవిద్యావివేకం ... ...తులసోమయాజులుగఁ జేసి

గీ. తగినవారికి దానంబు గా నొనర్చి, సత్ప్రతిగ్రహశక్తిపై వేడ్క గలిగి
బ్రాహ్మణాకృతిఁ జూపట్టు బ్రహ్మవోలె, నని ధీనిధి ధీనిధిన్నై తలిర్చె. 114

చ. (వ్రతములు చేసి) పెక్కు లుపవాసములున్ మఱి పెక్కు లుప్పిఁడుల్
ధృతి నొనరించి కూర్మిఁ బరదేసులఁ దల్లియుఁబోలెఁ బ్రోచి మా
నితగతి మింటివయ్యముల నేలకుఁ దెచ్చి కుమారుఁ గాంచెఁ ద
త్సతి .. ... గుఁ జామ పతివ్రత సంతసంబునన్. 115

ఆ. అవనినాథ! భూసురాగ్రణి తనపుత్త్రికుని మదాలసాఖ్యఁ గూర్చెఁ బ్రీతి
నతిముదాలసాత్ముఁ డగు నీతఁ డని మీఁదఁ, దలఁపు జనులకెల్లఁ దెలుపు రీతి.)

క. ... ...చ్చుబాలకు, నొకపూఁటనె పెంచుచుండె నుర్వీసురధీ
తకురంగనేత్ర శోభకీ, ర్తికిఁ దగుశుభకీర్తి మోహదీపిత యగుచున్. 117

వ. ఇట్లు దినదినప్రవర్ధమానుం డగు సూనునకు వి ... దజ్జనకుం డన్నప్రా
శనచౌలోపనయనాదికృత్యంబులు యథాశాస్త్రంబును యథాకాలంబును నగున
ట్లుగఁ బరికల్పితంబులు సేయించి వేదాదికంబులగు విద్యావిశేషంబులఁ బాండి
త్యంబు ... థుఁడగు ధరామరకుమారి సుకుమారాంగిఁ జంద్రవద
నం జంద్రకళ యనుదానిం బెండ్లియాడ్చి సంతసిల్లుచుఁ దామరతంపరలగు సంప
ద్విలాసంబునం బెంపువహించి కతిపయసంవత్స ... ... మ్మహీబృందారక
నందనుండు. 118

సీ. కన్నుగన్నువ మాత్తికంబు లుద్ధాళించు, జెంకుసింగిణి చేతఁ జెప్పకున్నఁ
ద్రొక్కనిచోటులు ద్రొక్కుచు మిన్నందు, జెక్కులుగల తేజి నెక్కకున్న
... ... దిక్కులు పుప్పొడిఁ గట్టించు, నలుగులు పొదిలోన నిలుపకున్న
మిసమిసమను గండమీను చెక్కుముతోడఁ, జిగురెల్లనీడలఁ దగులకున్న

గీ, మాననిమానినీజనమానహరణ, ... సౌభాగ్యశంబరారి
యనఁగఁ జూపట్టె భూమిదేవాత్మ[illegible]డు, నాలుగంచుల నవయౌవనంబునందు.

చ. చతురామ్నాయవిహారముల్ మఱచె శాస్త్రక్రీడ చాలించె మా
నితపౌరాణికవాక్యసంశ్రవణముల్ నిర్ధూతముం జేసె శ్రీ
నుతవాత్స్యాయనకూచిమారమతముల్ చూచెన్ గులాచారసం
గతికిన్ దూరముచేసె నెమ్మనము దుష్కర్ముండు పాఱుం డొగిన్. 120

సీ. నెఱనెంద్రుకలు దువ్వి నిలువుకొప్పు ఘటించి, కుసుమదామము మీఁదఁ గుస్తరించి
నుదుట గందపుఁజుక్క నూల్కొల్పి నీలాల, పోగంట్లు చెవిదోయిఁ బొందుపఱచి
తరలమై బంగారుతాయెత్తుగలముత్తె, ములపేరు పేరురంబున ధరించి
కటిఁ దాళిగోణాము కడచుంగుదరఁజీర, పట్టుదట్టి దిండుగట్టి నడుమ

గీ, కేల డాఁపలిచిటికెనవ్రేలియందు, నలఁతిపగడాలయుంగర మనువుకొలిపి
గారసంపెనికలికిసింగార మొదవ, నారజంబుగఁ జరియించు నతఁడు మఱియు.

ఉ. బోఁడికెమూఁపుపైఁ గరము పొందఁగఁజేసి కరంబు మ్రోయునం
బాడిగ లోలి మెట్టి కరపద్మము క్రొవ్విరిచెండు మాటికిన్
వేడుక బారమీటుచు నవీననఖాంకవిలాసలక్ష్మితోఁ
గూడినమేను వమ్మకొనఁ గ్రుమ్మరుచుండు నతండు వీథులన్. 122

శా. క్రాలుంగన్నులనిక్క. క్రొమ్మెఱుఁగుబింకంబుల్ దువాళింప నీ
లాలోలాలకకాంతి తుమ్మెదలచాయం జాయనం బూర్ణిమా
ప్రాలేయాంశునిఁ బోలుమోము.........వారులం
గేలింబట్టుమదేభగామినులతోఁ గ్రీడించువాఁ డిమ్ములన్. 123

గీ. జూదమన్నను మనెయందుఁ బాదుకొల్పుఁ, బరధనం బన్న నపహరింపంగఁ గోరు
నబ్జముఖి ... ందజేయు, బ్రహ్మవిద్యావిదూరుఁడై బ్రాహ్మణుండు. 124

గీ. గమియఁ జూచినతంగేటికరణి సకల, భూషణాంచితగాత్రియై పాలుపుమిగులు
చంద్రికళఁ గూడి సంసారచ......డతఁడు దుర్బుద్ధి యగుట. 125

సీ. మూసినముత్తెంబు లౌసరోజాక్షులఁ, గలికికటారికత్తెలుగఁ జేసి
కలలోనఁ బరపూరుషులపొం దెఱుంగని, సతులపాతివ్రత్యసరణిఁ జెఱచి
గరివోనివయసున ... ...రుకంబు గట్టిపెట్టి
తల్లి కూఁతురు మఱఁదలు నాక చిట్టంటు, వలల నందఱి కొక్కవావి చూపి

గీ, ఆర్యు లెఱిఁగిన గాదంచు రసికవిధిని, షేకములయందుఁ గలిగినబోధ మెడలి
లజ్జచ ... ..., పరమకాముకముఖ్యుఁడు ధరణిసురుఁడు.

సీ. కానక కన్నసంతానంబు గావున, నోఁ గాదనఁగ నోడు నంబ తనయు
వలదని వారింపఁ జాల మెక్కు నను శంకఁ, దా నెఱుంగనియట్ల దండ్రి యుండు
... ... యుఁగాన, నిల్లాలు పతిచేత కెదుర నెంచు
యొక్కఁడిపేు ...మితని దిద్దుద మంచుఁ, గోరి మిత్రులు బుద్ధిఁ గూర్ప రతని
గీ, బంధువు లెవ్వరి నిర్బంధపఱుప మనకు, నేమికారణ మని చెప్ప రింత యుక్తి
అన్నిరావుల ...(సంతకం)తకుఁ బరచర్య నవనిసురుఁడు. 127

ఉ. అల్లది మేలదయ్యె మఱి యల్లది కానుక యంపె నాకు నే
నొల్లను దానివిత్తమును నొక్కటి మాపటి విన్న వీటిలో
మెల్లన పోవఁ గంటి న ... న్నఁ దాఁ
బల్లదుఁడై చరించుఁ జెడుపాఱుఁడు మన్మథగోచరాత్ముఁడై. 128

సీ. పాటచ్చరించినపీటివిటులయక్కలు దీర్చుఁ, బోరించుఁ దమలోన వారసగల
పలుమాఱుఁ గోడిపుంజాలను బోరాడించు), గామశాస్త్రప్రసంగములు చేయు
నడిగించు మగవాండ్రి నృత్యంబు వెదచల్లి, కలవారిగృహములు గన్నవెట్టి
సాము సేయును బోటుబందంబు గమకోర్కి, కలికిబాగులు మీఱ నిలుపు ...
గీ, సంధ్యవార్చఁడు వేల్వఁడు చర్చసేయఁ, డాగమంబులఁ దీక్షంబులాడఁ డుచిత
తిథుల నుపవాస ముండఁడు తిప్పకాయ.చందములు దక్కు భూసురనందనుండు.

క. ఈచందంబునఁ బరిగ్గె, నీచాత్మం దిరుగు నతని నిఖిలజనంబుల్
ఛి ఛీ! యనఁ దొడఁగిరి యహహా! చెడనీ యశము కామియగు మూఢునకున్.

ఉ భవ్యుఁడు తగ్గురుండు నరపాలగృహంబున మాన్యుఁడై సుధీ
సేవ్యగతిం దలిర్చుటఁ బ్రసిద్ధుఁడు కావున "బ్రాహ్మణో నహం
తవ్య" యటన్న నీతియు నశింబయి చెల్లుట నద్దురాత్ముఁ బా
పవ్యవసాయుఁ జంపుటకుఁ బౌరులు లోఁగుదు రేమిసేసినన్. 131

సీ. తగవు గాదని చెప్పెఁ దల్లి సద్బుద్ధులు, హేతుదృష్టాంతంబు లేర్పరించి
ధర్మశాస్త్రములయంతర్మర్మములు దెల్పి, వలదని వారించెఁ బెలుచఁ దండ్రి
కులమును వాసియుఁ గలవాఁడ వేలన్న, యని చేరి బోధించి రనుఁగుసఖులు
"హరివారు నవ్వఁ బ్రిమ్మరి వేటి కయ్యెను, చాలింపు" మనిరి సజ్జనులు పెద్ద
గీ, లిట్లు తగువారు సన్మార్గ మెద్దియైన
వివరముగఁ, దెలపఱిచిన వినఁ డతండు
హెచ్చి మూఁడవపురుషార్థమే యిహంబుఁ
బరము నీఁజాలునది గాఁగఁ దలఁపఱిచి. 132

గీ. పిన్నవయసునఁ గడుఁ బెంచి పెరుఁగనిచ్చి, వంపలేరైరి నుతు వాలువర్గమైన
తల్లిదండ్రులు మొలకైనతఱిని కొట్టు, వంపఁబడఁగాక పెచ్చిన వంపనగునె.

ఉ. ఆరయఁ బాలవంటికుల మాఱడిఁ బోవఁగనిచ్చి వీటిలో
నారజమై చరించు వసుధామరనందనుఁ డిట్టివారు నె
వ్వారును జీరికిం గొనక ... ... జాల్కఁగా
నీ సవృత్తిఁ జూచి రతిసింహ్యఁడు వీఁడని యేవగింపుచున్. 134

క. కొడుకులనుఁ గలుగుచుచ్చిక, విడిచిరి తలిదండ్రు లాత్మ వినుగుచు నేలా
విడువక యట్లా దినంగా, దొ ... ... సఁగు నరేంద్రా! 135

వ. ఇవ్విధంబున మదాలసుం డగుమదాలసుండు దన్నుం గానునకైనం గొననివార
లగుటఁ జుట్టంబులఁ బుట్టినవారలఁ బరిత్యజించి దేశాంతరంబు వోవం జిం...136

ఉ. ఒక్కటఁ బిక్కటిల్లి యిరు లో యన నో యనునడ్కికోయిఁ బెం
పెక్కిన తెంపువం బురి మహేశ్వరధామముఁ జొచ్చి విస్ఫుర
ద్రుచికమనీయరత్నములతోటి యనర్ఘ విభూషణావలుల్
వె ... ... పోలిబెట్టె నెట్టనన్. 137

క. కాఁగాదు దేవధన మని, లోఁగక లాగించి యడవిలో తెరువునఁ గా
రేఁగులుఁ దంగేళ్లుగ నతఁ, డేఁగెం దనచొప్పు పౌరు లెఱుఁగకయుండన్. 138

చ. మునుకొని జన్మభూమి ... ... మలోఁ
గనియెను బ్రాహ్మణ్రబువుఁడు కాంచననిర్మితకేళిశైలముల్
దివకరచుంబికేతుమణిదీప్తవిశాలముఁ బూర్ణచంద్రిమో
వినిమయయోగ్యయావతఃవీనముఖాబ్జముఁ గన్య(కుబ్జముల్.) 139

ఉ. ... ... వస్తువుల్ పుట్టినయి ల్లగునమ్మహాపురం
బాయ నూషమార్గమున నల్లన చొచ్చి ధనాఢ్యు నొక్కచే
హారు వశంబుసేసికొని యాతనిచేతికి సొమ్ము దాఁపఁగాఁ
జేరికయిచ్చి సాత్త్వికులచిహ్నముతో 140

ఉ. మానితలీల సజ్జనునిమాడ్కి మహీసురుఁ డప్పురంబులో
మానవపంక్తితోఁ గలసి మచ్చికయై తలలోనివాల్కయై
ధీనిధి యాతఁడే యనఁగఁ దేకువఁ దేజము గాంచియుండెఁ బెం
పూనఁగఁ గొన్నివాసరము ... ... తటన్. 141

క. పాఱఁబడినపిదప మరునకు, లోఁబడియుం డిందు వారలో లాత్ములకుం
దాఁ బసిఁడిఁ బంపు విప్రుఁడు, తోఁ బుట్టినపుట్టుగుణము తొలఁగునె యధిపా!

వ. అక్కాలంబున. 143

చ. (అనుపమమైనయ)పుష్కరమునం దొకసానికి బిడ్డయై విమో
హనరుచిరాంగి రెండుబదియైనసమంబులముద్దులాడి క్రొ
న్ననవిలుకానిరాజ్యముఖనవ్యసమృద్ధికిఁ బట్టుఁగొమ్మయై
కనకలతావిధా ... ... చెన్నువహించె భూవరా. 144

మ. చదివెం గామకళారహస్యములు శిక్షం గాంచె వీణాదులన్
బదిలంబయ్యె సమస్తనాట్యకలనాపాండిత్యహేలన్ మదిన్
గదియించెన్ గరువంబు జాణతనమున్ గాంభీర్యమున్ సిగ్గునన్
బొదలెన్ బాలిక కేలికాజితమరుత్పూర్ణేందుబింబాస్యయై.

ఉ. పాలికులంబులోనఁ గలసానులకెల్ల నవావతంసమై 145
మానిని మాననీయగుణమండన కొండికప్రాయమొప్పఁగా
సానలఁ దేరవట్టిమరుశస్త్రముపోలె విటాలి జాలికిం
దే నెటెఁగెన్ విలాసరసదేవతయై తగ నాఁడునాఁటికిన్. 146

శా. ఆకాంతామణి యిట్లు కాముకకటాక్షానందనిర్వాహక
శ్రీకిం గూర్చినవిం(దు)వాఁబరగి రాజీవాక్షులం దాను లిం
గాకారంబున నొప్ప తన్నగరరథ్యావాను నాగేశ్వరా
ఖ్యాకున్ శంభు భజింప నేఁగె నొకనాఁ డత్యంతలీలాగతిన్. 147

సీ. కుసుమగర్భంబైన కొప్పునెత్తావుల,సొబగు దిక్కులఁ బర్వ చోడుముట్టఁ
జపలకటాక్షవీక్షణవిభ్రమంబులు, కొమ్మెఱుంగులతెక్కుఁ గుస్తరింప
మొలకచన్నులవ్రేఁగ మొలకలెత్తినకాంతి, వలిపపయ్యెదఁ బైఁడి వలువ సేయ
అడుగుఁదమ్ములతేటబెడఁగు మార్గమునకుఁ, గొత్తలత్తుకచాయ హత్తుకొలుప

గీ, కలికిపలుకులఁ దేనియ లొలుక నలస,గతులు రాయంచనడపులఁ బ్రతిఘటింప
ప్రాణసంయుక్తదర్పకబాణ మనఁగ, నాతి వేంచేసె శితికంఠునగరి కపుడు. 148

మ చరణాంభోరుహహంసకధ్వని నిరాశస్వాంతులం జొక్క జే
య రతిం బోలినమూర్తి విశ్వజనతాహ్లాదంబు హత్తింప న
త్తరుణీరత్నము ... ... డి యంతం దిక్కులం గెల్చి శం
బరవిద్వేషి సమంత్రశక్తికొనయొప్పున్ గ్రమ్మరం జేరెనాన్. 149

పృథ్వీ. కనత్కనకకుంభసంగతము చారుముక్తావళీ
పినద్ధమణితోరణా(... ...)తం
బనింద్రిమత్యనుపమానవాద్యంబు నా
మనోజహరుధామ మమ్మహిళ చేరె హేలాగతిన్. 150

క. మెలఁకువ మెఱుఁగులు చూపులఁ, గలువలు పలుకులను వజ్రికలికలు
... ... ను నెలకొన, నలికుంతల యంతఁ గాంచె నళికతలాక్షున్. 151

శా. జ్యోతీరూపము దివ్యలింగము ద్రయీచూడామణిన్ లోకవి
ఖ్యాతున్ బాలిక నీలకుంతల సరోజాస్యల్ వయస్యల్ ...
ప్రీతిన్ గన్నులు మోడ్చుచున్ విలసచ్ఛ్రీ యొప్ప నాదేవుపై
గీతంబుల్ సొబగొందఁ బాడ గవను గ్గీర్వాణ్ల్... తానంబులన్. 152

చ. కలమృదులస్వరంబుగల కంజదళాక్షులఁ గూడి పాడఁన
కృతికి యొ ... ... ధియు మెచ్చ నాత్మలో
శిలలు గరంగఁ దర్వులను జేసెఁ బల్లవలక్ష్మి భక్తిచం
క్షులఁ గలబొమ్మలం గరము దూఁకొనె జీవిత మద్భుతంబుగన్. 153

ఉ. ఆసమయంబునం ... ...సుదాలనుండు లీ
లాసఖులైనవారు కడలన్ బరిహాసకథాప్రసంగవి
న్యాసము చూప వచ్చి జలజాననపాట మనంబు రంజిలన్
జేసినఁ బోక నిల్చి గుడిచేరువఁ గేలికురంగశాబమై. 154

చ. నిలిచి (యొకింతసేపు రమణీమణిఁ గాంచి) ముదంబు విస్మయం
బలమి మనంబుతోఁ బెనఁగ నంగమునం బులకాంకురచ్ఛటల్
నెలకొనఁ దోన ఘర్మకణము నిండఁగ నవ్యము లైనచేష్టితం
బుల నడలించి చిత్రకృతమూర్తియె నాఁ గనుపట్టె నెట్టనన్. 155

శా (కామాంధుం డయి) విప్రసూనుఁడు మహోత్కంఠాతిరేకంబుతోఁ
రామారత్నము పాటవెంబడిని సంరంభంబుతోఁ జంద్రభ్రా
ధామం బప్పుడు చొచ్చి కాంచె నచటన్ దారుణ్యలక్ష్మీలతా
రామంబున్ నళినాక్షి ప్రేక్షణసుధారాశిన్ రసావల్లభా! 156

ఉ. తారలలోని చంద్రికళ తమ్ములలోని మరాళి మల్లికా
వారములోని గంధఫలి ఋతువము తెప్పఁ జేరులోవి.వి
స్ఫారమణీశ(లాక...)యాలలోపల మన్నకన్నియన్
గోరి నుతించె భూసురుఁడు గొబ్బునఁ జిత్తము తత్తఱింపఁగన్. 157

క. పానికుమారిక యగున,మ్మానినిఁ బ్రియమూని నిశితమన్మథశరముల్
మైనాటి నాటఁ జూచె మ,హానందరసాబ్ధి నోలలాడుచు నతఁడున్. 158

సీ. చీఁకటిగొనఁబోలు చికురవల్లరులలోఁ, గనుపట్టుచిమ్మచీఁకటులు వోదవ
జడను గాఁబోలు నుజ్జ్వలచారువదనేందు,మండలామృతపూరమగ్న మగుచు

ఇఱుకునఁ బడఁబోలు మెఱుఁగారుపాలిండ్ల,బోయినందు కరంబు మూరఁబాతి
అడుగుఁ జేరఁగఁబోలు నత్యంతగంభీర,నాభిసరస్సీమ నాడఁజొచ్చి
గీ, ఉరునితంబంబు వలగొన నరుగఁబోలు
మొక్కి జారంగఁబోలు నూరువులవెంటఁ
దిరుగఁగా నేరదయ్యె భూసురకుమారు
చూడ్కి యేలనాఁగ చెలువంబు చూచినపుడు. 159

మత్తకోకిలము. ఆంగనింతయు నింపుసొంపున వంతకాహితుఁ గొల్చి...
సంభ్రమంబునఁ గూడి తోడివిశాలనేత్రలు దాను ది
గ్గంతి యానము మించుయానము గల్గి యింటికి నేఁగ వి
భ్రాంతి నెంతయుఁ బట్టి ధీనిధిపట్టి యిట్లను భూవరా. 160

ఉ. ఎవ్వతెయొకొ యీజలరుహేక్షణ దీనికి నామమెద్దియో
యెవ్వనిపుత్రి(నై భవమో) యెవ్వనితామణిఁ గూడఁగల్గుటల్
బవ్వముకాని బాలఁ బడి పోవఁడె నారిజగర్భుఁడైనఁ బై
నివ్విధగుణింబునక్రియానిపెందురుచుల్ గరుణంబు చూపినన్. 161

చ. స్మరశరవిభ్రమంబు నవచంద్రికళావిభవంబుఁ బువ్వవ
ల్లరిఁ గలతేట బంగరుసలాకవిశేషము క్రొమ్మెఱుంగువి
స్ఫురణము నీమృగాక్షి యయి పొల్పెసలారెడుఁ గాక యున్న నీ
కరణి మదేభగామినులఁ గంటిమె యెచ్చట నైన వింటిమే. 162

క. అనుచున్ మోహాశాంబుధి,మునుఁగుచు వారుఁ డేయుబాణములఁ దూలుచు నొ
చ్చినవిప్రుఁ జూచి తత్సఖుఁ, డనియెన్ బరభావవేది యనువాఁ డంతన్. 163

ఉ సానిదిగాన యీ(వికచసారసలోచన పొంద దుర్లభం
బైనది గాదెంతపని యన్నియుఁ జక్కనసేయువాఁడ లోఁ
బూనుము ధైర్య మిట్టియెడఁ బ్రొద్దిక నేఁటికిఁ బోయి నింటికిన్
బో నయమేద వట్టవెతఁ బొందఁగ నేటికి విప్రనందనా! 164

చ. అని పరభావవేది వసుధామరనందను నొక్కరీతిచే
మనము మగిడ్చి చంద్రధరుమందిరమున్ వెడలించి యింటికిన్
జను మని యూఱడం బలికి చయ్యనఁ దాను యథేచ్ఛ నేఁగునం
త నవనిదేవుఁడు(... మ)దిం దలంపుచున్. 165

గీ. ఉచితకృత్యంబులన్నియు నుజ్జగించి, మృదులశీతలశయ్యపై మేను వైచి
ప్రబలమన్మథవిశిఖాగ్నిభర్జ్యమాన,మానసుండయి పలుకు నిమ్మాడ్కి నధిప! 166

ఉ. పాటలగంధి నీకులుకుపాట నదేటికి వింటి విన్న న
ప్పాట మదీయధైర్యగుణపాటవ మేల ఘటించె నింత ని

ప్పాటఁ బ్రసూనబాణశిఖిఁ బ్రాణము నిల్పఁగ నెట్లు నేర్తు హృ
త్పాటవ మేది తూలుటయ పాటిలుఁగాక యనేకభంగులన్. 167

గీ. జలజలోచన యానాఁడు చంద్రనిశిత, బహుళశరాఘాతములచేత బ్రదుకు గలిగె
నేని యర్థంబు లీరాని విచ్చి గాని, పొందు గొనుకొందునె ట్లరవిందనయన. 168

సీ. పతివెల్లకుండంగఁ గుదియించి కొనకొంగు, పట్టి క్రమ్మి ముద్దు వెట్టనైతి
ప్రేరి నిలువరించి యుచ్చకం బొనరించి, యించుక మాట లాడించ నైతి
చెలికత్తియలనైనఁ బిలిచి మీయొడయనాఁగ, తెలుఁ గెవ్వరో యని తెలియనైతి
మందయానముతోడ మఱలి యింటికిఁ బోవ, దిగద్రిగ వెంబడిఁ దగులనైతి

గీ. అకట యప్పుడు వాత్స్యహస్తగతని, ధాన మూరక పోనాడి మానసమున
వగచుచుండినఁ గార్యంబు వచ్చునేల, యసమశరుతూపులకు సగమైతిఁ గాక!

చ. మతిఁ బరభావవేది కడుమచ్చికవాఁడని నమ్మి మోసపో
యితి నతఁ డొప్పుఁడేని నను నేటికి నేఁటికి నింటి కేఁగు మీ
వెతవెత నానుమంచు నను వీడ్కొని తాఁ దనయంత నేఁగెఁ బె
ల్లితరులబుద్ధిలోనఁ జరియించువిమూఢున కేటిసౌఖ్యముల్. 170

క. తెచ్చినవిత్తము వృథగాఁ, బుచ్చక యమ్మచ్చకంటిపొం దిఁకఁ గందున్
వెచ్చపడ వారవనితలు, వచ్చుటయే యరుదె యెట్టివానికి నైనన్. 171

ఉ. అంచితలీల నొయ్యఁ గళ లంటి మనం బలరించి చేర్చుతోఁ
బంచశరాహవంబునకుఁ బైకొనఁజేయఁడుఁ జొక్కి కించిదా
కుంచితనేత్రకోణయయి గుబ్బచనుంగవ నాయురంబుఁ బొం
దించి సుఖించునొక్క సుదతీతిలకం బొకనాఁడు వేడుకన్. 172

ఉ. ఏనొకవేళ గాఢరతి నేర్తెఱిఁ లోపల డస్సి దూలినన్
మానితమాలపల్లవసమానగుణాధరసంభవామృతం
బానఁగ నిచ్చుచుం గలయ నప్పదియౌర మది నూలుకొల్పన
మ్మానవతీలలామఁ దగుమచ్చిక నెన్నఁడు గారవించెదన్. 173

సీ. క్రొత్తనీలపురంగు గొదవచేసి చెలఁగు, కమనీయకుటిలాలకములతోడ
సంపూర్ణశశిలేటచాయఁ జా యనుమాట, మొలపించునిద్దంపుమోముతోడ
హేమకుంభవిభూతియెమ్మె డించినరీతి, తోడికొనవచన్నుదోయితోడ
చిగురుటాకులమేలు చిన్నపుచ్చఁగఁజాలు, మోహనంబగు చిన్నిమోవితోడ

గీ. పులినతలవిభ్రమముపూనిక్కి గెలుచునిక్కి
డాలు దళుకొత్తుజఘనమండలముతోడ

వలనుమిగిలినభాగ్యదేవతయపోలె
మెలఁగుకలకంఠి యెన్నఁడు గలుగునొక్కొ! 174

సీ. వకుళపున్నాగచంపకపాటలావనీ,రుహవాటికలఁ గలవిహరణంబు
కలహంసకులపక్షచలితవీచీఘటా,కులసరోవరముల జలకమాట
అమృతనిష్యందనమోహనచంద్రికాధౌత,మానితహర్మ్యంబులోనియునికి
కమలరాగోపలఘటితనూతనకేళి,శైలకూటములపై వ్రాలుకడఁక
గీ. విరులు సొమ్ములు ఘనతర లంబరము లమిత
భక్ష్యభోజ్యాదు లొనరినపనుల నెల్ల
నింపు సమకొల్పు తనవల్పునిందువదనఁ
గలసి వర్తింపలేకున్న నిలువు సున్న. 175

ఉ. అనసమయంబునందుఁ గమలాప్తుఁడు లోచనగోచరాత్ముఁడై
వననిధినాథునిక్కునకు వ్రాలె సమస్తదిశాంతరంబులన్
గనకము పూసినట్లెక్రియఁ గానఁగవచ్చెఁ దదంశురక్తిమన్
వనరుహలక్ష్మి కైరవవనంబులకుం జనె తోడుతోడుతన్. 176

సీ. ఈషదాకుంచితాశేషపత్రసరోజ,జఠరనిష్యందపుష్పంధయంబు
నీడద్రుమోన్ముఖనిర్భరజవఖగ,స్పష్టకోలాహలాక్లిష్టదిశము
భావితారాగమప్రీతమల్లమల్లికా, ... వాదికంబు
చక్రవాకస్వాంతసాంద్రశోకానల,సంవర్ధనక్రియాసామిధేని
గీ. కాంతివిస్మేరముఖసరఃకైరవంబు, నీలిమావృతసకలావనీతలంబు
ప్రకటసంధ్యాసమాధిముద్రాబ్రాహ్మణంబుఁ, జాలఁ జూపట్టె పశ్చిమసంధ్యయపుడు.

సీ. కాలకాముకుఁడు దిక్కాంతలపైఁ జల్లు,వలుదకప్పురపుఁబల్కులో యనంగఁ
జనమసంధ్యానాట్యచలదీశపటుజటా,గళితగంగాఫేనకణము లనఁగ
నాకాశమండలం బనుమధూకంబునఁ, బుట్టిననవకంపుఁబూవు లనఁగ
... ... మణి కెఱిగింప,వచ్చు పెంచినవాసవంబు లనఁగ
గీ. భావివత్సరవల్లభప్రకటబహుళ,భరితసత్కీర్తిచంద్రికాంకురము లనఁగఁ
బరఁగి జగదేకకళ్యాణపదవిలాస,కరములై యొప్పెఁ దారకోత్కరము లపుడు. 178

సీ. ... లయందుఁ, జిగురుఁగై దువుజోదు (చే)రఁబడియె
నాఁకలుగట్టె యిమ్మల మృగంబులు లేతఁ,పచ్చికపట్టులఁ బవ్వళించె
వసుధమీఁదికి మిన్ను వ్రాలెనో యనఁ జెన్ను,దఱుకొత్తఁ జీఁకటి దట్టమయ్యె
దశదిశాంత ... ,నారిహేతిహరాతులయందు విడిసె

గీ. జారునకు మోదసంపత్తి చాలఁ గొడవె, చోరసంచారమునకెల్లఁ జోటుగలిగెఁ
జగము పాథోనిధానవిశ్చలతరంగ, సంగమంబున కినమూర్తి జాఱుటయును. 179

చ. కలువలపొందు తామరలగాసు నిశాసతిజీవగఱ్ఱ తా
రలగమికాఁడు వెన్నెలకరాటము చీఁకటివిచ్చుమొగ్గ చ
ల్వలగని చక్రవాకులరలంకు వియోగులపాలిజాలి వే
ల్పులకు వెల్లఁ దీర్పుటకు ... చంద్రుఁడు దోఁచెఁ దూర్పునన్. 180

చ. ప్రిసుదముతోడ నస్తమితభానునివేషముఁ దాల్చి రాగవి
భ్రమ మెసఁగూడఁ జంద్రుఁడు కరంబుల నంటినఁ జల్వఁ దాఁకియో
కమలిని మోముఁవంచె నది గన్గొని పక్కనఁ దాను నవ్వె నోఁ
గుముదిని దాన సిగ్గువడి గొబ్బన వెల్వెలనయ్యె నాతఁడున్. 181

గీ. ఉదయరాగవిభూతి పయోజసూతిఁ, బిదప నొదవినవెన్నెల మదనదహను
మేనఁ దలుకొత్తు కప్పున దానవారిఁ, బోలి చూపట్టె నంత నంభోజవైరి. 182

చ. హరిహరిసంబుజాక్షి నిటలాంచితచాదనబిందువో యనన్
గరము దలిర్చెఁ జందురుఁడు కప్పను జాడఁగనొప్పెఁ దస్సర
ర్పరిమళలాభలోభపరిపాకవశంవదచిత్తవృత్తియై
తిరముగ వ్రాలియున్న యెలదేఁటియుఁబోలె జగంబు మెచ్చఁగన్. 183

చ. వలపులరాచవారికిని పక్కఁడు చల్లనిమేనివాఁడు క
ల్వలచెలికాఁడు నైనయడువల్లభజారుఁడు ప్రేమ యామినీ
కులట ముసుంగుగాఁగ నొనఁగూర్చిన నల్లనిచీర మేనికిన్
దొలఁగఁగఁ దీసెనాఁ బరగి తూలెఁ దమంబు దిగంతరంబులన్. 184

మ. ప్రసురధ్వాంతమదేభపాకలము చక్రిస్వాంతశోకాగ్నిధా
య్య చకోరీకులజీవనోపథము తారానందకందంబు ప
ద్మచగక్రీభరపశ్యతోహరము కందర్ప ... ...
ప్రచరప్రక్రియఁ బర్వె వెన్నెల నిశాచంద్రాననాహాసమై. 185

సీ. సకలదిక్కాంత లామ్రేక వసంతము చల్లుకొనఁ గ్రిమ్ము చందనతోద మనఁగ
నాకాశసిద్ధదేహంబునఁ బూసిన, నూతనస్నిగ్ధవిభూతి యనఁగ
రాజు నిశారాజ్యరతి మంగళాభిషేకంబునఁ దొరుగు గంగాంబు వనఁగ
కాలధీవరుఁ డంధకారమీనంబుల, సంగ్రహింపఁగ వైచుజాల మనఁగ
గీ. కడఁక రేచామ మైనిండఁ గప్పుకొన్న, తెలుఁగుబాళంపువలిపంపుఁ జేలయనఁగఁ
దగి చకోరంబులకు నామెకలు ఘటించి, తెలఁది వెన్నెలగలయంగ దొలుకరించె.

వ. ఇట్లు సకలలోచనానందకరుండగు నిశాకరుండు మృగమదమకరపత్త్రాభిరామం బగు సుత్రామదిశాశశేశయగంధికపోలఫలకంబునుం బోలె నీలరేఖాకలితాంతరాలుండై నభోమండలంబు నలంకరించి కలువలకుం జలువయుఁ గైరవంబులకు విహారంబును జకోరంబులకు ఓకారంబును, నిందుకాంతంబులకు నిష్యందంబును, రిక్కలకుఁ జక్కఁదనంబును,... ... ...బంకజంబులకు శంకయుఁ, బాంథులకు నంధకారంబును, దమంబునకు భ్రమంబును, బాటచ్చరులకు వెచ్చయు, జక్రవాకంబులకు విక్రియయుం నెలకొల్పి యనన్యదుర్లభంబగు విభావిభవంబున వెలసియుండె నప్పు డవిప్రయోగవ్యథాదూయమానమానసుండై వేఁడివెన్నెలం బొక్కి యుక్కడఁగి యొక్కరమణీయస్థలంబునఁ గనకలతం దలంచి యంతర్గతంబునం జింతింపం దొడంగె. 187

ఉ. ఓయొలనాఁగ! నాకు నిలుపోపనితాపము నూలుకొల్పి నీ
వేయెడ నున్నదానవు? మదేకదవస్థ హరించి చక్కఁగాఁ
జేయుట నీదుపాలనె వసించుట యించు కెఱుంగనైతి వ
య్యో! యిగురాకుఁబోఁడులు దయోదయ మింతయు లేనివారలే? 188

ఉ. ఈపికరాజి యూళుకము లీశశికాంతులు నీసుధాప్రథు
శ్రీపరిపక్వచంద్రికలచెల్వము లీయలిపోతఝంకృతుల్
కోపవదంగజాతశరఘోరనిపాతముఁ గూడి నాకు హృ
త్తాపముఁ జేయుచుండె నిఁకఁ దాళఁగఁజాలను గావు మీయెడన్. 189

చ. జలరుహగంధి! నీవదనసన్నిధి పెన్నిధి, నీమనోహరా
త్యలసకటాక్షవీక్షణవిహారము హారము, నీసుధామిళ
త్కలమృదువాక్యవైఖరులగర్వము పర్వము, నీకపోల ని
స్తులకళచెల్మి కల్మి, యయితోఁచెదు నాకిఁక నెన్నిరీతులన్. 190

సీ. మదిరాక్షి! నీముద్దుమాట లాలించిన, పారఁబట్టనె పికస్ఫారరమణి
యొలనాఁగ! నీముఖం బింత చూచినమాత్ర, వెలవెలచేయనే విధువిభూతి
హరిమధ్య! నీవదనానిలంబులు గ్రోలి, కలఁచి తూలించనే కమ్మగాడ్పు
కొమ్మ! నీకమ్మనికెమ్మోవిఁ జుంబించి, చిదిమివైవనె మావిచిగురుటాకు
గీ, మత్తగజయాన! నీమేను హత్తియుండి, పెలుచ నాకులపఱుపనే యలరుఁదీవ
నీయుపేక్షణ నా కింత నిబిడతాప, మానవలసె వివేకంబు మానవలసె. 191

గీ. అనుచు ననమాఱుగాఱుగాహతులఁ జేసి, చిత్త మెరియంగ వెన్నెలచిచ్చు పెగలఁ
గ్రాఁగువిప్రున కజకల్పకల్ప మగుచుఁ, గడచె నారేయి యెంతటఁ బొడిచె నినుఁడు.

గీ. దినముఖోచితకృత్యముల్ దీర్చి యంత
వచ్చి పరభావవేది భావజశరాగ్ని
నవశుఁడై యున్నసఖుఁ జూచి యాత్మ నులికి
యతని మెల్లనఁ దెలిపి యాతాగ్ని పలికె. 193

క. వాలికలగు తెలిగన్నుల,బాలికకై యింత వంత బడలఁగ నేలా?
తూలి కడునైభవంబుల, కేలిక విడకఁ గమ్మ నిన్ను నింతిని గూర్తున్. 194

మ. పలుకంబారకుమీ సుధాంశురుచికిన్ భ్రాంతింబు గానీకుమీ
తలఁపు న్మందసమీరణంబునకుఁ బంత న్మూలకుం బోకుమీ
యలరుందావికి నింక నోర్వరణీదేవాపక్ష! నాసత్య మా
కలకంఠిన్ నినుఁ గూర్తు నేర్తు మరలం గాలింతుఁ గామోద్ధతిన్. 195

ఉ. అన విని బాష్పధారలు నిజాననచంద్రునియందు మంచురూ
పునఁ బొడగట్ట భూమిసురపుత్త్రికుఁ డున్నురుమంచు వెచ్చ నూ
ర్చి నిజసఖున్ మనోభిమతసిద్ధికరున్ ఘనసారశీతలున్
గని కడుదీనుఁడై పలికె గద్గదికావిలకంఠనాళుఁడై. 196

ఉ. కామునిబారిఁ దోలిచి ననుఁ గామినిఁ గూర్పక వోయి తక్కటా!
యేమనువాఁడ నిన్ను సఖ! యే మనువాఁడనె? విప్రయోగదుః
ఖామితతీవ్రవేదనల నందుమ దేతదవస్థ యొక్కరుం
డేమియెఱుంగు? విశ్వపతి యీశ్వరుఁ డాత్మవిదుండు దక్కఁగన్. 197

సీ. కర్ణసూచిక యయ్యెఁ గలకంఠపరకుహూ,కారమహోదారకలకలంబు
సంతాపకర మయ్యెఁ జంద్రదాననాకర్ణా,జ్జాలోలతాలవృంతానిలంబు
గ్రీష్మోద్గమం బయ్యెఁ గృతగర్వయామినీ,రమణసుధాపూర్ణవిమలకాంతి
విభ్రాంతిపద మయ్యె వికసితప్రసవాస,వామోదవారివిహారకలన

గీ, ఏమిసేయుదు? నాకింక నిందువదన,వదనపద్మావలోకనవ్యాప్తి లేమి
వామలోచనఁ గూర్చి నావంకఁ జేర్చి,యిట్టివెత మాన్పి ప్రీతిఁ జేపట్టు సఖుడ!

చ. అనవుడు నట్లకాక మన కన్నిటికిన్ శివుఁ డున్నవాఁడు నీ
పని ఫలియించు నింతవెతఁబట్టకు భూసుర యంచు మిత్రవీ
డ్కొని పరభావవేది యనుకూలములౌ శుభసూచకంబులన్
గని మది నుబ్బుచుం జనియె గ్రక్కునఁ దత్పురివేశ్యవాటికిన్. 199

వ. ఇట్లు చుండట. 200

మ. శతమన్యుప్రపదరాననోపమవిరాజత్తోరణం బంగనా
కృతగాంధర్వవిశేషగుంభితము లక్ష్మీపుండరీకాక్షప
(ద్మతజాశంకరవాఙ్మ)రాశరధరూపవ్యాప్తచిత్రింబు పో
షితపారావతముఖ్యకేళిఖగమున్ జేటీసమాకీర్ణమున్. 201

చ. కలసవద్విటవిటము విస్ఫుటమంగళసంగతంబు ని
ర్మలశశికాంతకుడ్యము చ(మత్కృతిమత్కృతిధూర్త చేటికా)
తిలకము నైనవారసుదతీగృహ మొక్కఁడు గాంచె నాత్మలోఁ
బలఁ గడు విస్మయంబు గనుపట్ట మదాలసుచుట్ట మయ్యెడన్. 202

క. ఆమందిరంబు కనకల,తామందిర మగుట నిలిచి తద్దయు...
......దున కభిముఖుఁ, డై మెల్లన నడవఁ దొడఁగె నతఁ డిం పలరన్. 203

గీ. ఏమి సేయుచున్నవా రింటివారు, వచ్చితిమి మేము చుట్టాల మిచ్చటికిని
ననుచుఁ దగహసితాననుం డగుచుఁ జొచ్చె,నంత నాతండు తద్గృహాభ్యంతరంబు.

సీ. పగలు రాతిరి సేయుఁ బగగంగ రాతిరి, పగలుసేయుఁగ గాఢ్పుఁ దగిలి పట్టి
నిష్ఫలక లాడిఁగట్టి నెఱసంచుగలిగిన, సావడి కొట్టంబు చంకఁ బెట్టి
మున్నీరు డగనీఁద మన్న మిన్నను నూన్చ,(ముంచును గొలువ ఘామంబు) దవియఁ
గన్నులంపఁగా లోనిగనుపాప వెడలింప, బిట్టు కేషాహి వాకట్టు గట్టి

గీ, తాతఁ దైలంబు పుట్టింపఁ జేతిలోన
సకలజగములు నొక్కట సవదరింపఁ
జాలి యేపార్గు విటులకు జాలి యొసఁగు
కనకలతమాత మాయాప్రకారభూత. 205

చ. పరగఁగ నెల్లవారు విటభల్లిక యాఁచుఁ దలంప పీటిలోఁ
జిరముగ నెన్నికం గనినచేడియ లంజియతల్లి యిల్లు మం
దిరమునుగూర్చి వచ్చినసుధీమణినందనమిత్రి గారసం
బరుదుగ నాసనాదుల ముదస్వైకుఁగా నొనరించె వెండియున్. 206

క. పాటలగంధులుఁ దగఁ బరి,పాటిం బాటీరచర్చ పై నెఱి నలఁదన్
జేటిక (కరచే నొసఁగిన,వీటిక) గొని యిచ్చి యతని వినుమని పల్కెన్. 207

ఉ. మన్నన నామఎండలగు మంజులవాణికిఁ బుట్టమై నచి
ట్టన్నమభట్టునందనుఁడ వల్లుఁడ వారయ వావి నాకు నీ
వెన్నఁడు మాగృహంబునకు నేటికి రావిది నీకు వింతయే
పిన్నవు గాన కూరుముల పెంపుఁ దలంపవు గాక భూసురా! 208

క. వానకునో వఱపునకో, పూనిక నీరాక వింతపాడవెఁ జాపై
నూనెనె యున్నాఁడకు నీ,మానసమునఁ గొంతకూర్మి మఱచిద యయ్యెన్. 209

చ. తరతర మెన్నిగామెన మగఁదండ్లకు సొమ్ములు పెట్టినోడి లో
భరతిని యిందు రావు హాసుపంపున గారిసము గల్గియుండు నె
వ్వరిమది వేఁరింపను భవజ్జనయిత్రికి నేల భీతి లోఁ
బొగయఁగ బెద్దవారికిఁ బ్రియంబొం దొనరింపుము నీవు మాపయిన్. 210

గీ. ఓడగట్టినదూలమై యుండవలయు, మీకు మాకును నెనరైనమిత్రభావ
మింటికిన్ వచ్చుచుం బోవు చుంట మేలు,నీకు మే మెంతవారము నీతి దెలుప.

క. చేయం జేయఁగఁ బొం దగు, పాయం బాయఁగ నెడలు బొంకవ మెందున్
మీయన్నగారికైనడి, మాయందులఁ బొందు నిలుపుము విప్రవరా! 2:2

క. నా విని మానసమున మో,దావేశము నివ్వటిల్ల ధ... ...మిత్రుం
డావెలఁదితోడ నిట్లను, ప్రాప్తిణ్యవిలాససారసఫణితులు చెలఁగన్. 213

క. ఇంటికి వచ్చినఁ బుట్టును, లింటికి రాకున్నఁ బరులె? యొనసినయెదలో
నంటినమచ్చిక గల్గినఁ, గంటం గనుఁగొంటకేమి? (కమలద)ళాక్షీ! 214

చ. అది యటులుండనిమ్ము కమలానన! నీప్రియపుత్త్రి జవ్వనం
బొడవి విలాససంపదల నుజ్జ్వలయై విలసిల్లురేఖ చూ
చెద నని వచ్చితిన్ బిదపఁ జెప్పెద నొక్కరహస్య మన్నియున్
(కొదువ కొఱఁత)లేక సమకూరెడు నీమదిఁ బర్వియుండినన్. 215

క. శాతోదరి నీకూఁతుం, జూతము రప్పింపు మనుఁడు సుదతియుఁ బుత్త్రిన్
దోతెచ్చి యంకసీమకుఁ, జేతోమోదమున నిల్పి చెన్నలరారన్.) 21

సీ. (కలికి)బంగరుబొమ్మ కందర్పబాణంబు, మొలక మెఱుంగు వెన్నెలలనిగ్గు
పగడంపుఁదీగె సంపంగిక్రొన్నన చిన్ని,హరిణాంకురేఖ కప్పురముపిరము
జాతిరత్నశలాక సాకారమధులక్ష్మి, (రతనాలజిగితేట) అతనురాణి.
పెంచినచిల్క జీవాంచితాలేఖ్యంబు, కస్తూరివిగరంబు కళలకరువు
గీ, ననఁగఁ గమనీయమహితమోహనవిలాస,భాసమానాంగి యగుకూఁతుఁ బట్టిచూపి
పలుకు బలుతియ్యమింపులు గులుకనట్లు,(వేడ్కమదివేళ్య)పరభావవేదితోడ.

గీ. నీకు నాతోడుసు మ్మవనీసురేంద్ర!, మెచ్చు మిగ్రంగఁదలంచిన మృదువియాన
నిజము చెప్పుము మత్పుత్త్రి నీలవేణి,సవతు పూఁబోఁడి గలద యిజ్జగమునందు.

ఉ. చక్కఁదనానఁగా వయసుచాలినవానినిగా ప్రదాతగా
తక్కనివానిఁగా విటులనమ్మ మెఱిఁగినవానిఁగా సిరిఁ

పెక్కువవానిఁగా సొఁగుఁ జేరను పెంపును గల్గువానిఁగా
నొక్కనిఁ జూడుమీ యరసి యుగ్మలికా స్తతికంబు విద్యఁగన్. 219

ఆ. ఎదిగి పసితనంబు (ప్రిదిలిన నా)మైన, తగవు గాదు నిల్పఁ దలిరుఁబోండ్ల
వట్లుగాన దీని కనుకూలుఁడగు నొక్క, విటశిఖామణిని వెదకు మీవు. 220

శా. నేపాళేంద్రుఁడు మాళవేశ్వరుఁ డవంతిస్వామియున్ మున్నుగా
భూపాలోత్తము (లెందఱేని ధన మింపుం బెం)పు దీపింపఁ దా
రీపద్మాననకిచ్చి పొందు గొనుకో నేమేమొ యంచున్నవా
రావృత్తిప్రపతుల్ లిచ్చునీవిదెస నా కాకాంక్ష లే దింతయున్. 221

క. మనసును మర్మంబు నెఱింగినవానికిఁ దగినవానికిని బొందుగ నీ
వనజాననఁ జేసెద నే, నని నాయున్నతి తలంతు నవనీదేవా! 222

వ. అనవుడు నది తనచెలికానిమనోరథంబునకు ఫలకాలం బని యమ్మహీదేవుం
డావేశ్యమాతకు ని ట్లనియె. 223

గీ. మంచిపని సేసితివి నీవు మహిపనుతుల, తోడిజట్టుగఁ జొక్క యో తోయజాక్షి!
మనము సంసారులము గాన మనకుఁ దగిన, వారితోడను బొందు భావ్యంబుచేయ.

మ. ఒకఁ డున్నాఁడు మదీయబాంధవుఁడు గణ్యుం డెల్లచోఁ బల్లవుల్
సకలానంగకళారహస్యవిదుఁ డీజాణండ యంచున్ దనున్
బ్రకటింపన్ భవదాత్మజాతకుఁ దగున్ భామా యతం డీను బు
చ్చుకొ సామ్యక్రమము గల్గఁ జేరు సమకూర్చున్ నీకు నైశ్వర్యముల్. 225

చ. అనవుడు నింతి యిట్లనియె నట్టిదయేని ధరామరేంద్ర! నీ
తనినరసజ్ఞుతో సరసిజాననఁ గూర్పుము మాకు వచ్చు న
గ్రవములనెల్ల నిచ్చి యుచితజ్ఞత నాపుడు నియ్యకోలుమైఁ
జనియె నతండు నెమ్మనము సంతసమొంద వసుస్వపాలికిన్. 226

క. చని తనపోయినయుంతిరుల, వినిపింపఁ బ్రమోదవార్ధిపీయూషములోనన్
మునిఁగి మదాలసుఁ డాలిం, గనమున సఖు గారవించి కడు నగ్గించెన్. 227

సీ. పాసఁగ నీగతి మదాలసుచేతఁ గూర్మి సం, భాషితుం డయి పరభావవేది
తదనుమతంబునఁ దపనీయరత్నవ, స్త్రము లాదిగాఁ బదార్థము లసంఖ్య
ములు సానిజననికిఁ దలఁపు కోరికకంటె, నినుమడిగా నిచ్చి కనకరత్న
సంబంధమునుబోలె సరసులు గొనియాడ, ఘటియించెఁ జెలికానిఁ గనకలతను
గీ. గుసుమవల్లరి నలకేఁటిఁ గూర్చుమలయు, పవనుకైవడి నంత నాబ్రాహ్మణుండు
మన్మథాద్వైతసుఖవార్ధిమజ్జనమునఁ, దోఁగి పరితాపమంతయుఁ దొలఁగఁ జేసె.

చ. ఉడుగని కామతంత్రముల నూని మనోజ్ఞము పల్లవింపఁగాఁ
గడఁగి వశావశేభపతి కైవశి మత్తమరాళికాతతిం
బుడికెడు రాజహంసపతిపోల్కి మదాలసుఁ డమ్మృగాక్షితో
నోడఁబడియుండె సంతతము నొందు తెఱంగుల నుజ్జగింపుచున్. 229

గీ. మాడ లన్నను మాడలు మణివిభూషణంబు లన్నను మణిభూషణంబు లెలమి
వలయు వస్తువులెల్లఁ గైవసము సేయు, సానితల్లికి నవ్విప్రసూనుఁ డిట్లు. 230

క. భజనచెడి దానిపొత్తున, భుజియించెను మనుజుఁ డావ్రేఁ బోల యంటె వెసన్
ద్యజియించెఁ దగినవడవడి, కుజనుండై ధరణిసురుఁడు కుత్సితబుద్ధిన్. 231

ఉ. పాటలభంగశోభితమధుపానవశుం డయి చొక్కి మిక్కిలిం
బాటున మేమి భూసురుఁడు పాటలగంధికిఁ జిక్కి శాటికల్
హాటకముల్ మణుల్ గలపదార్థము లన్నియు నప్పగించె వే
(యేటికి మోహవార్ధి నశమే) తరియింపఁగ నెట్టివారికిన్? 232

సీ. పతితునిపొందు పాపము చుట్టు నని రోసి, ప్రాణబంధువులెల్లఁ బాసిచనిరి
యెట్టివిద్యలయందుఁ బట్టి చూపఁగ లేమి, యనఁగునే దొరయును బుడుకఁ దగ
మింతి (బందుగులెల్ల నితఁ డపాత్రుం డంచుఁ), గైకొనరై రొక్కగవ్వకైన
సత్యంబుచాలనిచపలుండు వీఁ డంచు, వెచ్చంబు వెట్టంగ వెఱచె బస్సు

గీ. వలపు గలిగియు జనయిత్రి పలన వెఱచి, కనకలత దక్కి మాఱుమొగంబు వెట్టె
నీ తెఱంగునఁ జెడెఁగాని (యింతపుణ్య,కర్మసం)స్కార మతనికిఁ గలుగదయ్యె.

సీ. మును (ముచ్చిలించి తెచ్చినయర్థ మంతయు, నపరిమితము వెచ్చమైనకతన
మనము నిల్వక పోయి మగువపొత్తునఁ దిన్నఁ, గని తన్ను జనులు గైకొననికతన
(తనకష్టసుఖములఁ గను)చుట్ట మెవ్వఁడు, మానుగ నెచ్చోట లేనికతన
నున్నతభోగంబు లన్నాళ్లుఁ గన్గొ బిట్టొకసారె నవియెల్ల నుడుగుకతన

గీ. ప్రాణపదమైన యెలనాఁగఁ బాయుకతన
తొంటి తేజంబు నుఱవేచి (దుఃఖి యగుచుఁ)
బురములోపల వసియింప వెరవుమాలి
యరిగె నెందైన నాబ్రాహ్మణాధముండు. 234

క. ఈచందంబునఁ జని యా, నీచాత్మకుఁ డొక్కచోట నిలిచి మనములోఁ
జూచును విత్తార్జన మెట్లై చేరుటొ యేమిభంగి నగునో యనుచున్. 235

చ. వసమరి విత్తహీనుఁడగువాఁడును ప్రాణములేనివాఁడు ధా
త్రి సములుగాఁగ నెన్నుదురు ధీనిధు లట్లగు గాన నాకు వె

క్రూసముగ విత్తమేకరణిఁ గ్రాఁడిఁ బ్రాణమువోలె దాన నా
వసముగఁ జేయఁజాల్కుఁ బ్రియభామిని రూపమనోజకామినిన్. 236

గీ. కనక మార్జింతు నెన్నిమార్గముల నైనఁ, గనక మార్జించుకొని కొందుఁ గనకలతను
గనకలతఁ గూడ నీమూఁటి గలిగెనేని, వేయు నేటికి త్రిజగతీవిభుఁడఁ గానె.

శా. ఆవింధ్యాచలపార్శ్వపట్టణము లత్యంతంబు నానాధన
శ్రీవాసంబుల వాఁగ విందుము జనశ్రేణుల్ ప్రశంసింప నే
నే వేగం జని తద్ధరాస్థలము పృథ్వీపాలకాగారముల్
ప్రావీణ్యంబునఁ గన్నపెట్టి సకలార్థవ్రాతముల్ దెచ్చెదన్. 238

క. కడియమును గత్తియును నాచే,వడి యుండినయేని పద్మభవునిల్లైనన్
వడిఁ జొచ్చి కన్నమున వెస, నెడలింపనె మినుకకుండ వేదండంబున్. 239

క. అని కృతనిశ్చయుఁ డగుచున్, జనియెన్ గహనంబు త్రోవ సాహసవృత్తిన్
మనమునఁ గొంకక దక్షిణ,మునకై ధనకాంక్ష దన్ను మునుకొని తివియన్. 240

చ. నెనరగునింతితోఁ బెరసి నీడ మెఱుంగున నున్నవాఁడు గా
వున నడవంగఁ గాక తనువుం గలచెమ్మట్లు దూలఁ జిక్కి విం
ధ్యనగసమీపకాననమునందుఁ బథశ్రమ మోర్వ డింపఁ ద
త్కనకలతావిటుండు వెడగాడ్పు రవిప్రభఁ గూడి వీవఁగన్. 241

క. వడదాఁకి దప్పిగొని యా,చెడుపాటుఁడు పెదవు లెండఁ జెదరి పదంబుల్
వడవడ వడఁకఁగ వింధ్యపు,నడుతెరువునఁ బడియె నొక్కనగపతినీడన్. 242

శా. ఆవేళం ధరణీసురుం డొకఁడు విద్యాపాత్రుఁ డన్వాఁడు వి
ద్యావాణీవిభుఁ డొక్కభూమిపతిచేతన్ నిష్కముల్ రత్నముల్
దేవగ్రాహ్యములైన వస్త్రములు తృప్తిన్ దానరూపంబుగా
శేవం గైకొని వచ్చెఁ బాలుఁ దనపట్టం గూడి యాత్రోవనన్. 243

గీ. దైవయత్నంబుచే ధరాదేవుఁ డతఁడుఁ
దానుఁ దనయుండు నడదాఁకి తాపమొంది
యావ్మృదాలనువసియించునట్టిచెట్టు
నీడ కేతెంచె నొక్కింత నిలుచుకొఱకు. 244

క. ఆచెట్టునీడ నప్పుడు, చూచె మహీదేవవరుఁడు క్షోణీశయనున్
వాచావిహీనముఖు గళ,గోచరజీవున్ విబోధకుంఠితు నతనిన్. 245

ఉ. చూచి వీఁ డెవ్వఁడొక్కొ? అగమంబగు నీమార్గంబున కేమిపనంబున వచ్చిన
వాఁడొ? వీని కేమియైనదొక్కొ? తెలియందుముగాక యని చేరంజని యరసి

యీతని వడ(దాఁకినవాని)ఁగా వివేకంబున నిశ్చయించి కృపాళుండై విద్యా
పాలుండు. 246

చ. తనకరదీప్తిలోనిహిమధామసుధావిమలంబులైన తి
య్యనిసలిలంబు లొయ్యనఁ బ్రియంబునఁ బాణిసరోరుహంబునన్
... ...ల గోముఖమండలి మున్నుగాఁగ నా
తనికి నతండు గొంత పరితాపభరం బెడలించె నందునన్. 247

ఆ. ఇట్లు సేదదేఱి హీనస్వరంబున, నతని కనియె నమ్మదాలసాఖ్యుఁ
డనఘ! కొంత మానె నారాటము..., ...దగులు వాపు. 248

చ. అన విని సంభ్రమంబున దయాకరమూర్తి మహీసురుండు నుం
డనమది హెచ్చరింప ముసు దత్తనువుం దడవంగఁ గొన్ని ని
ల్చినసలిలంబులన్ రసనఁ జిల్కుచుఁ గుత్తుక డెక్కు (నంతనం
తన పరిచేసికొంచును యథాస్థితి నూనఁగఁ జేసెఁ బ్రాణమున్. 249

ఆ. అట్లు సేదదేఱి యల్లన చే గాలు, గదలనిచ్చి వదనకమల మెత్తి
కనులు విచ్చి చూచి గ్రక్కున లేచి కూ, ర్చుండి మాటలాడుచుండ నంత. 250

సీ. తెలిసి యం(తట ధరిత్రీదేవకులసాప,కుండు)విద్యాపాలుదండవినతి
చేతఁ బ్రీతునిఁ జేసి చేనోయి మొగుడించి, వినయావనమ్రుఁడై యనియె నతని
ననఘాత్మ! నీకతంబున నిప్పటికిఁ (బ్రాణ,మున నుండ గంటి నీమూర్తి చూచి
సకలాంగకంబులు చల్లనయ్యెను నాకు, (నిజవృత్త మెఱిఁగింతు) నీవు వినుము
గీ. జాతివిప్రుండ వాదంబుచేత నోడి, సిగ్గుపడి శాస్త్రపాఠంబు సేయఁ గోరి
పోవుచున్నాఁడ నెటకైనఁ బోయి పోయి, అగ్గిదాఁకితి నిచ్చోట నైతి నిట్లు.

ఉ. నామదిఁ దోఁచుచున్నయది నాయన! నీవు దలంప సర్వవి
ద్యామయమూర్తి వంచు ధృతి దప్పక నీపదపద్మయుగ్మమున్
బ్రేమ భజించి శాస్త్రములు పెక్కనతోఁ బఠియించి పోఁడనై
భూమిజనైకవంద్యగతిఁ బొల్చెద నిల్చెదఁ గీర్తిసంపదన్. 252

గీ. కాఁపురము నాకుఁ గడుఁబెద్ద కంచియందు
యిల్లు (శ్రీధాన్యకటకమై హెచ్చు మిత్రి)
అరయఁ దలవెందు)కలయఁద అచ్చికంబు
లేదు గ్రాసంబునందు నో వేదమూర్తి. 253

వ. అనిన విని యట్లుకాక నీవు మాకుం గుమారునిమాఱు నీ కెవ్విధంబున నుండవ
లయు నవ్విధంబున మాతోడం గలసి వర్తింపు మని ప్రహృష్టలోలుండై విద్యా

పొలుఁడు నాళీకబాంధవుం డస్తశైలశిఖరం బరుగుటయుఁ దడయక సంధ్యాదికృ
త్యంబు లవంధ్యప్రకారంబున నొనరించి యథోచితంబుగఁ దృణాస్తరణంబగు
ధరణీశయనంబునం బవ్వళించి నిద్రించుసమయంబున. 254

గీ. ఆకృతఘ్నుండు బ్రాహ్మణునందుఁ జాల,ధనము గలుగుట వీక్షించి తత్తఱించి
అది సమస్తంబు మ్రుచ్చిల నాత్మఁ దలఁచి,ప్రబలసంతమసార్ధరాత్రంబునందు.

మ. తనుఁ జాకుండఁగఁ బ్రోచినాఁ డనక వృద్ధబ్రాహ్మణుం బిన్నవాఁ
డని కొంకింతయు లేక తత్తనయునిన్ బ్రాణంబులం బిట్టు వా
పి నయం బింతయు లేక చేరి వెరజెం బేలైనతద్విత్తమున్
ధనకాంక్షాపరుఁడైన వానికి నిషేధం బేల చూపట్టెడిన్. 256

గీ. వెతకఁబోయినతీఁగ వేవేగఁ గాలఁ, జుట్టికొనినట్లు కోరినయట్టి యర్థ
మిట్లు దొరకిన సంతుష్టహృదయుఁ డగుచుఁ,గనకలత కిత్తు నని నిరాఘాటగతిని.

క. ఆవేళఁ గదలిచనఁగా, దైవగతిం దెరువు దప్పెఁ దనపురితోవన్
బోవిడిచి కాశినగరికి, నై వచ్చె నతండు గొన్నియహములు వోవన్. 258

సీ. ఏవీడు విలసిల్లు శ్రీవిశ్వనాథజూ,టపినద్ధముగ్ధేందువిపులకాంతిఁ
జెన్నొందు నేపురం బన్నపూర్ణాఘన,స్తనభారకాశ్మీరసౌరభముల
వెలయు నేనగరంబు విబుధకల్లోలినీ,కల్లోలవాల్లీసకములకలిమి
నేపట్టణం బొప్పు హేలామయుండు డుంఠి,విఘ్నేశదానాంబువిభవలబ్ధిఁ
గీ. బెరిమఁ జూపట్టు నేపుటభేదనంబు, హృద్యకైవల్యలక్ష్మికి నిక్క యగుచు
నట్టియవిముక్తమునకు దినావసాన,సమయమునఁ జేరె వాఁ డదృష్టంబుకతన. 259

ఉ. ఆదురితాత్ముఁ డిట్లు మదనాంతకుపట్టణ మల్లఁ జొచ్చి బె
ల్లీదయు వానయుం దమకు నేడ్తెఱఁ గూడి జనావరోధముం
బ్రోదిగఁ జేయఁగాఁ గడచి పోవ వశంబటె ప్రాలుమాలి స
త్రోవిదరమైనయొక్క ... ... చొచ్చి శ్రమాకులాత్ముఁడై. 260

క. నిద్దురకుఁ గన్ను మోడ్చెను, సుద్దవిడిం దెక్కియున్న యుగ్రోరగము
ద్యద్గరళానజ్వాలావళి, నద్దినకోఱలకు నతని నాప్తునిఁ జేసెన్. 261

మ. వవశాహోరవిషాగ్నిదగ్ధుఁ డయి తాపం బందుచున్నట్టిభూ
దివిజుం జేరి హరుండు విశ్వవిభుఁ డాదిస్వామి కన్యాధవుం
డవధానంబున దక్షిణశ్రవణ మొయ్యన్ దారకబ్రహ్మవి
ద్యావిశేషప్రతిభోపదిష్టముగఁ జేయం బూనుకాలంబునన్. 262

మ. అతఁడాత్మజుల్ (గురుకుక్షులు న్వికటదంష్ట్రా)స్ఫారిభీలవక్త్రాంతరుల్
శతదాభుల్ కరవాలహస్తులు ఖరచ్ఛాయోర్ధ్వకేశచ్ఛటుల్
భరితాహంకృతు లంతకానుచరు లాపాపాత్ముఁ బాలు స్మహో
ద్ధురవేగంబునఁ బట్టితేరఁ జని రెంతో వంతము ల్పల్కుచున్. 263

గీ. ఒకనిఁ బట్టఁగఁ బసుగు రిట్లొత్తిపోయి, యమ్మృదాలను కడ నున్నయంతకారి
దేరకొనిచూచి వచ్చినతెరువు పట్టి, రంతకునికింకరులు భయభ్రాంతు లగుచు.

చ. తమపని కాకపోవుటకతంబున నప్పుడు విక్లబాస్యులై
యముఁ గని తద్భటుల్ పడిఁ బ్రయత్నవిఘాతముఁ దెల్పి చెప్పుచున్
శమనుఁడి కాలుఁడుం గినిసి సైరిభరాజము నెక్కి బ్రాహ్మణా
ధముఁ గొనితేరఁగా నరిగె దట్టపుఁగింకరసేన గొల్వఁగన్. 265

మ. అలి(క్రాక్షుండుమహానుభా)వుఁడు త్రిలోకారాధ్యుఁ డిచ్చల తా
నలమస్త్రాత్ము ననుగ్రహించు నిది దా నాశ్చర్య మూహింప విం
తలు పుట్టెన్ మఱి తత్ప్రవర్తనకున్ దాఁ గూర్చునే యుగ్రుఁ డ
ట్టుల దీనం జెను నెల్లధర్మములు చోటుం దప్పి త్యక్తంబులై. 266

క. అని సందేహింపుచుఁ దాఁ, జని కాశికలోనఁ గాంచె శమనుం డసమా
క్షునిసరిగద్దియఁ గూర్చుం,డినభూసురపుత్త్రి నతులనిర్మలగాత్రిన్. 267

గీ. చూచి (భూసుర వీనులఁ)జూచుతోడవు
వేల్పునకు మ్రొక్కి యొకవంక వినయనమ్ర
దేహుఁడై నిల్చె నమ్మహాదేవునాజ్ఞ
శిరముపైఁ జేర్చి తలవంచి తరణిసుతుఁడు. 268

గీ. ఒదిగి యత్యంతదీనుఁడై యడఁగి మడఁగి, సిగ్గుపడియున్నజము నిరీక్షించి మున్నె
యుతనిరాకకుఁ గారణం బాత్మఁ గాంచి, యమ్మహాదేవుఁ డీక్రియ ననియె నగుచు.

ఉ. వచ్చితి వేల? దండధర! వచ్చియు మూసినముత్తెమట్లు మో
మిచ్చి యొకింతయుం బలుక వేమి? మనంబున శంకఁ దక్కి నా
కిచ్చను నావుడున్ హరునకున్ వెస నంజలి యాచరించుచున్
వెచ్చన యూర్చి యిట్లనియె వెల్లవశంబున నాకృతాంతుఁడున్. 270

ఉ. ఏమని విన్నవింతుఁ బరమేశ్వర! విశ్వజనాంతరాత్మవై
ధార్మికవృత్తి జంతువులఁ బట్టి వినోదముపోలెఁ ద్రిప్పుచున్
భూమగుణప్రభావమునఁ బొల్చినమేటివి నీవు మన్మన
స్తామరసంబు వందురువిధంబును గాన విదేమిచిత్రమో. 271

మ. విధురేఖావిలసత్కపర్ద! విను మావిప్రుండు దుష్టాత్ముఁడై
విధికిం బాసి నిషేధమున్ దవిలి వేవే లుగ్రపాపంబులన్
బుధులెల్లన్ హసియింపఁ జేసి పిదపన్ బొందెన్ భవత్ప్రాంత మీ
యధికారం బిఁక నాకు నేమిటికి ధర్మాధర్మముల్ లేనిచోన్. 272

సీ. మొదల బ్రాహ్మణకర్మములపట్టు వదలించి, జారుఁడై కులటలఁ జంకఁ బెట్టి
తల్లిదండ్రులమాట తలమీఱి వర్తించి, కైదువ ధరియించి జూదమాడి
చోరుఁడై శంకరుసొమ్ములు దొంగిలి, హత్తి వారాంగనపొత్తు దొడఁగి
గంజాయి భక్షించి కలు త్రావి నంజాఁడు, నమలి కృతఘ్నుఁడై నట్టడవిని
గీ, శాంతు వేదాంతవిద్యావిచారనిపుణు, నిరపరాధు మహీసురవరుని నతని
పుత్త్రికునిఁ జంపి తుది నిన్నుఁ బోలినాఁడు, వీఁడు నే నేమియనువాఁడ విశ్వనాథ!

ఉ. కూరలు గూళ్లుఁగాఁ గుడిచి కోరిక లేరిక లెత్తనీక శాం
తారములోఁ దపంబు లతిదారుణభంగి నొనర్చువారికిన్
జేర వశంబుగానినినుఁ జేరి శుభాకృతిఁ దాల్చియున్నవాఁ
డేరికి నంటరానిఖలుఁ డితఁడు చోద్యము ప్రోవు శంకరా!. 274

క. ఇఁక నేల ధర్మసంగతి, యిఁక నేల? పరోపకారహేలావిభవం
బిఁక నేల విధినిషేధము, లిఁక నేల వివేక మాత్మ నెఱుఁగుతలంపుల్. 275

క. వలసినలాగులు గ్రుమ్మరి, బలహీనుల వెఱవులేక పరిమార్చి తుదిన్
జలనంబు లేనినిన్నున్, గలయుట పనిగాదె తలఁపఁగా దేహులకున్. 276

ఉ, తొల్లియు శ్వేతుఁ గాచితివి తుచ్ఛుఁడు వీఁడని చూడ కాత్మ శో
భిల్లుదయారసంబు గల ప్రేమ దగం గని బ్రహ్మఘాతుకున్
గల్లరి ...నిన్నుఁ బొల్చుకొని కల్మషదూరుఁగఁ జేసి తద్రిజా
వల్లభ! యొల్ల నీవిషమవర్తనమైన నిజాధికారమున్. 277

ఉ. నావిని మోముపైఁ జిఱునవ్వుదలిర్పఁ గృతాంతుఁ బల్కె న
ద్దేవుఁ డభంగురామృతవిధేయములౌ పలుకుల్ చెలంగఁగా
నీ విఁక భానుపుత్త్ర! మది నిల్పకు మీతమకంబు నీమహీ
దేవుఁడు నేన తా నగుట తెల్లముగా వివరించి చెప్పెదన్. 278

శా. లోకుల్గాఁడనుచుండఁగా నవనిలో లోలాత్ములన్ విప్రులన్
బాకానాధగవాదులన్ గడపనీ పట్టందు ... ...
... ... పుత్త్ర! మానవుఁడు మల్లీలానివాసార్హమౌ
నీకాశీనగరంబునం దెగినచో హెచ్చున్ ననుం బోలుచున్. 279

సీ. పౌరుషంబు కొలంతపడుట మేననెకాని, కలుగదు వానివంగడమునందు
నెద్దుచందంబెల్ల నెక్కిరింతనెకాని, తగులదు వానివర్తనమునందు
రెండునాలుకలౌట పెండారమునఁగాని, హత్తదు వానివాక్యములయందు
... ... దుప్పడొంకనెకాని, పరగదు వానిప్రాభవమునందు
గీ. భంగపోవుట తలపూవుపైనె కాని, నాటుకొన దింత వానిమానసమునందు
నెవ్వఁడేఁ గాశికాపురి కేఁగుదెంచి, బొంది దిగఁద్రోయు భాగ్యంబుఁ బొందనేని.

గీ. ... శిస్థితుఁడు పుణ్యుం డటన్న, పాపకర్ముండు సుకృతంబుపాలఁ బోవు
కాశి కేఁగినఁ బాపంబు గడవ దన్న, పుణ్యమూర్తియు దురితంబుపొంతఁ బోవు.
గీ. తేఁటిమూ క్రొంటఁ బువ్వు తదీయరూప, మొందుగతి సిద్ధరసమున నూని యినుము
కాంచనం బైనకైవడిఁ గాశి నీల్గి, పాపకర్ముండు దనుఁ బోలు భానుతనయ. 282
క. ఈపుణ్యక్షేత్రంబున, నేపుణ్యుఁడు జడత వాయనిడి మల్లింగ
స్థాపనము చేయు నాతఁడు, ప్రాపించును బొందివారఁబట్టక ముక్తిన్. 283
మ. కడు నగ్రాహ్యములైన యొండుమతముల్ ఖండించి యీకాశి నే
ర్పడరన్ నన్నుఁ బ్రతిష్ఠసేయుపుఁడున్ బ్రాణంబులం బాయకే
జడలంగట్టు శశాంకపోతము శిరస్స్వర్వాహినీపోతమున్
మెడలం జుట్టు భుజంగహారముఁ బ్రభానిర్ధూతనీహారమున్. 284
గీ. ఇనజ! కైవల్యలక్ష్మికి మనికి యగుచు, వెలయు విందుల మన్మూర్తి నిలిపి సుమ్మ
వృత్రవధసంభవంబైన విషమకలుష, భరముఁ దిగఁద్రోచె దేవతాభర్త మున్ను.
క. వరపుణ్యజలజదివసే, శ్వరమగు నిట నన్ను నిలిపి చంద్రుఁడు మును త
ద్గురుకాంతాసంగమభవ, దురితం బెడలించి కీర్తిఁ దొడికెఁ గృతాంతా!. 285
గీ. ఒనర లింగప్రతిష్ఠ చేనొండె మేను, విడిచిపెట్టుటచేనొండెఁ దొడుకవచ్చు
నిమ్మహాక్షేత్రమున ముక్తి యెట్టిపాప, కర్మునకునైన నిక్కంబు కడమ లేదు. 287
ఉ. కావున సర్వకల్మషవికారనిబర్హణ మైనయిప్పురిన్
జీవము నుజ్జగించిన విశిష్టుఁడు గావున దుష్టుఁడయ్యు భూ
దేవుఁ డితండు నేన యయి తేజముఁ గాంచెను కాక తక్కినన్
దావకదండఘాతములు దప్పునె వీనికి భానునందనా? 288
ఉ. నీవు మదాజ్ఞ మౌళిఁ బయి నిల్పి యథాస్థితి నుండు మంచు న
ద్దైవతసార్వభౌముఁడు ముదంబున గాలుని వీడుకొల్పి భూ

దేవునిఁ గాంచి విశ్వేశు నుతింప నిరంతరభక్తరతుఁడై
శ్రీ వెలయంగ నుండె సురసిద్ధవరాసురపూజితాంఘ్రియై. 289

సీ. కావున శ్రీకాశికామహత్వముఁ గొని, యాడ నెంతటివాని కలవియగునె?
నీవు నాకాశవాణీమార్గమున విశ్వపతి నవిముక్తేశు భక్తవరదు
సేవింపు నీకోర్కి సిద్ధించుఁ దడయక, యంచు దీవించి పొమ్మనిన నృపతి
కౌండిన్యమునిపాదకమలంబులకు (నెల), నాఁగయుఁ దాను వినమ్రుఁ డగుచుఁ

గీ. గాంచనస్యందనం బెక్కి కతిపయాను
చరులు దనుఁ గొల్వ వేడ్క నక్షణమ గదలి
సరవిఁ బొడకట్టు ననుకూలశకునములకుఁ
గరము హర్షించి విశ్వేశుపురికి నరిగె. 290

సీ. ... నరదంబుఁ జేర్ప నొక్కపురంబు, నందు నుండఁగఁజేసి యాక్షణంబ
వరభాగ్యవతి ప్రభావతి ప్రేమఁ దనమేని, నీడకైవడి వెంటఁ గూడి నడువఁ
గై వల్యలక్ష్మికిఁ గంఠహారంబైన, విశ్వేశునగరంబు వెసఁ బ్రశస్త
మగు సన్మహూర్తంబునందుఁ బ్రవేశించి, జహ్నుకన్నియలోన జలకమాడి

గీ. యగ్నికృత్యంబు లొనరించి యతులహేమ, దానముల భూనిలింపులఁ దనిపి పూత
చిత్తుఁడై ధరణీకాంతుఁ డుత్తముండు, గుడి* గమనించె నతిభక్తి గొనలుసాఁగ.

శా. (స్వర్గంగాలహరీపరీత)హరమహాశ్చంచద్యశశ్చంద్రికా
వర్గాలంకృతదిగ్వధూవదన దీవత్తొండపీటీమహా
దుర్గాధీశ్వరగోపభూవరకృపాధూర్ణద్ఘసామ్రాజ్య స
న్మార్గాధీనమనస్క భూభరణహ ... ... గ్రణీ. 292

క. ఆశ్చర్యధుర్యధైర్య! విపశ్చిజ్జనకమలతరుణభాస్కరమూర్తీ!
నిశ్చలమానస! సత్యహరిశ్చంద్రవరేంద్ర! మతిసరీసృపవర్యా! 293

పంచచామరము. కలాకలాప! కృష్ణమాంబికాకుమార! ధీరతా
జలాచలాధినాథతుల్య! సత్ప్రతాపనిర్జితా
నలా! బలాహకప్రధానసవ్యరూపచాతురీ
వలా! హాలాయుధేందుసన్నిభాశాధిగ్యశోనిధీ!. 294

గద్యము.

ఇది శ్రీమదేలేశ్వరగురువరేణ్యచరణారవిందషట్చరణసకలకళాధరణ
రామనార్యపుత్త్ర సుకవిజనమిత్ర కుమారభారవి(తి?)
బిరుదాభిరామ రామలింగయనామధేయ ప్రణీతంబైన
శ్రీమదుద్భటారాధ్యచరిత్రం బనుమహా
ప్రబంధంబునందు ద్వితీయా
శ్వాసము.

శ్రీ

ఉద్భటారాధ్యచరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీస్తనపాళీశరధిప,దాస్తోకప్రదరదళితహరిహయారిపుళం
భుస్తుతిపఠనధురీణను,ధీస్తుత్యా! యన్నమంత్రిదేచామాత్యా! 1

వ. విన్నవింపుము. 2

గీ. ఇట్లు కృతకృత్యుఁడై యమ్మహీశ్వరుండు, వృషభకేతనరుద్ధదృగ్వీథి యగుచుఁ
బ్రబలువిశ్వేశ్వరునిమందిరంబు డాసి, యతులపులకాభిరాముఁడై యతివతోడ. 3

శా. స్నిగ్ధాష్టాపదకుంభదీప్తి రవి నాశ్లేషింప శుభ్రాంబుద
ప్రగ్ధావళ్యముఁ గేలిఁబెట్టుశిఖరప్రాంశుచ్ఛటాశోభలన్
దుగ్ధాంభోనిధి దీటుకొల్పఁగ సుధాంధోనాథకోదండస
మ్యగ్ధామాశ్రియతోరణద్యుతులు నేత్రానందముం జూపఁగన్. 4

సీ. ఉత్తాలతరపతాకోజ్జృంభణంబుల, జలజాప్తహరులమే నులుకఁజేయ
రత్నగవాక్షనిర్యత్ననిర్యన్నవా,గరుధూపము(లును) సత్కారముఁ బెనుప
నిర్దయాస్ఫాలితోన్నిద్రభేరీభూరి,భాంకారముల మిన్ను బధిరితముగ
సేవాసమాగతసిద్ధసీమంతినీ,తనుగోచి మెఱుఁగులు తళుకులొదవ

గీ. సకలశాస్త్రక్రియంబులు చర్చసేయు,నాగమజ్ఞులకలకలం బనువు మిగుల
యోగవిద్యావిలాసప్రయోగపరతఁ, దగుపరివ్రాట్టు లుచితవర్తనలు సూప. 5

శా. ఆకుంబచ్చల మ్రుచ్చిలించుమణికుడ్యస్ఫూర్తి దూర్వాదళ
శ్రీకిం జాలి కురంగశాబకమనఃప్రీతిం బ్రసాదింపఁగాఁ
బ్రాకట్యాంచితసంచరత్కరిముఖప్రత్యగ్రదానాంబుధా
రాకల్లోలితగంధముల్ దశదిశాప్రాంతంబు వాసింపఁగాన్. 6

మ. అతఁ డబ్జాక్షుఁ డతండు వా మతి సురాధ్యక్షుం డతం డంతకుం
డతఁ డంభోనిధిభర్త యాతఁ డతఁ డాయక్షేశ్వరుం డంబికా
శ్రితవామాంగ! మహేశ! విశ్వపతి! వీరిం జూడు మీ విష్ణుడిం
దఱిచిత్తేశ ప్రసాద టంచు పనివెంటన్ నంది భాషింపఁగాన్. 7

ఉ. ఎక్కడఁ జూచినం బ్రమథు లెక్కడఁ జూచిన యోగిమండలం
బెక్కడఁ జూచినన్ ఖచరు లెక్కడఁ జూచిన సిద్ధయూవతం
బెక్కడఁ జూచినన్ సుకృతు లెక్కడఁ జూచిన మూర్తితోడఁ బెం
పెక్కిన వేదము ల్గలిగి ఢొల్లసమృద్ధులఁ దేజరిల్లుచున్. 8

క. దీపించు విశ్వపతిగుడి, భూపాలుఁడు చేరి చొచ్చి పొలఁతియుఁ దానుం
జూపులు విలసిల్లఁగఁ దద్గోపతిగమునకు మ్రొక్కి గురుతరభక్తిన్. 9

వ. లేచి పులకితతనుఫలకుండై యలికతలంబున నంజలిపుటంబు ఘటియించి యిట్లనియె. 10

గీ. జయ మహాకాళ! విశ్వేశ! జయ మఘారి!
జయ మురాంతకసాయక! జయ మహేశ!
జయ విరూపాక్ష! ధూర్జటీ! జయ గణేశ!
జయ చతుర్వ్యూహ! జయ చంద్రశకలజూట!. 11

క. అలికాక్షుఁ బార్వతీధవుఁ, గలికాలవికారదూరు గణవరు మల్లీ
కలికావర్ణ ధనేశ్వరు,చెలికానిని నిన్నుఁ గొల్తు శివ! ఫణివలయా! 12

గీ. నీకు మ్రొక్కు లొనర్చెద నీలకంఠ! కంఠభాగకరీశ్వరదుంఠిజనక!
జనకముఖయోగిజనగేయ! సరళభావ! భావజాంతక! హర! యీశ! పంచవదన!

సీ. కామాహితుఁడ వయ్యుఁ గరుణతో నెట్లు భక్తులపాలిటికిఁ గామహుండ వైతి
వుగ్రలక్షణరేఖ నొందఁజాలియు సర్వమంగళాన్వితమూర్తి మనితి వెట్లు
భవరోగవైద్యవిభ్రమముఁ దాల్చియు నెట్లు,మాననితలయేఱుఁ బూనినాఁడ
వరసిచూడఁగ దిగంబరుఁడ వయ్యును నిరంతరవిభూతిస్ఫూర్తిఁ దనరి తెట్లు
గీ. తొడరి యింతంత యనరానిపాడవు నయ్యుఁ
గుదురుకొంటివి యేరీతిఁ గొమ్మచంట
నిట్టి నీసొంపు వర్ణింప నెవ్వఁ డోపు?
హరిణలాంఛనజూట! పశ్యల్లలాట! 14

చ. అని శివుఁ బ్రస్తుతించి వసుధాధిపచంద్రుఁడు సద్గురూపది
ష్టనియమపద్ధతిం దవిలి చామయుఁ దా నుచితస్థలంబు గై
కొని బుధపూజనాదుల నకుల్మితభక్తి నొనర్చి చేసె నం
దనఫలసిద్ధికై తపము తత్పరతన్ జగదద్భుతస్థితిన్. 15

మ. బహిరుద్భాసితశంభుమూర్తిని మనఃపద్మస్థితుం జేసి భూ
మహిళాభర్త జితేంద్రియత్వమును సౌమ్యస్ఫూర్తియుం బూని లో
నహితవ్రాతముదర్పముల్ సడలఁజేయన్ జాగి చేయుం దపం
బు హరిత్పాలురు మానులుం జనులు నద్భూతాద్భుతుల్గా మదిన్. 16

గీ. కొన్నినాళ్లు హవిష్యంబు గుడుచుఁ గొన్ని
నాళ్లు ఫలములు దినఁ గొన్నినాళ్లు త్రావు
వారములు గాడ్పు లొకకొన్నినాళ్లు గ్రోలు
నొల్లఁ డెవ్వియు మఱి యంతనుండి నృపుఁడు. 17

క. పతి యేక్రియ వర్తించును, సతియును వర్తించు నట్ల సన్మార్గమునన్
బతియట్ల మెలఁగవలదా, పతిదేవత లైనపుణ్యభామల కెల్లన్. 18

సీ. నిర్ఝరము మగుమింట నిర్గమించిననీరు, ధరణీపరాగంబుఁ బరిహరించుఁ
బరిమళంబును మందభావంబు గలిగిన, గంధవాహము శైత్యగతుల వీచుఁ
బుష్పాపచయవేళఁ బొడవులయ్యును గరాం,బురుహంబునకు వందుఁ దరులు వేగ
నన్యోన్యవైరంబు లడఁచి సత్త్వంబులు, వాత్సల్య మమరఁ బార్శ్వములఁ దిరుగు

గీ. నార్తవం బగు గుణమెల్ల నవతరించి, మేని కింపైనగతిఁ బర్వ భానురశ్మి
యతిమునీశ్వరుఁడగు నృపాలాగ్రగణ్యుఁ, డగులనిష్ఠఁ దపోలక్ష్మి నందుకొనుడు.

ఉ. వాడదు మేను నిట్టు లుపవాసములుండిన ధైర్య మింతయున్
వీడదు సారెకున్ బొడమువిఘ్నములం గని యింద్రియంబులన్
గూడదు నెమ్మనంబు సమకూరిననిష్ఠఁ గురంగపాణిపై
నూడనిభక్తి గల్గి తప మొప్పఁగఁ జేయు నృపాలమౌళికిన్. 20

క. పరిమితదినములలోపలఁ, జిరకాలతపఃఫలంబు క్షితిపతి గాంచెన్
హరకరుణాసంపన్నుల, కరుదారఁగ నందరానియట్టిది గలదే? 21

సీ. మండువేసవివాఁడు మార్తాండుఁ గనుఁగొంచు,నుండునగ్నులచుట్టు మెండుకొనఁగ
జలువానకాలంబు చలన మింతయు లేక, పద్మాసనస్థుఁడై బయట నిలుచు
దుస్తరంబైన శీతుగంద వరు గంత,దఘ్నినీరంబులఁ దవిలి యకలు(?)
హరుఁడు శీఘ్రమునఁ బ్రత్యక్షంబు గామిని, శంకింపఁ డాత్మ నిస్తంద్రుఁ డగుట

గీ. పూర్వభోగంబుఁ దలపోసి పొరయఁ డింత,చాపలము మానివరదృష్టసరణియంద
నడుచుఁ దక్కినకుచ్ఛంపునడక యందఁ, జీర్వరాసక్తుఁడగు ప్రమథేశ్వరుండు.

క. శివరతుకలిమి ధరణీ,ధవుఁ డుగ్రతపంబు సేయఁ దత్తేజముచే
రవిదీప్తి గుంటుపడెరయన్,బవనంబులవీఁక సడలెఁ బ్రభచెడె నగ్నుల్. 23

ఉ. చెంగనిభక్తిచేఁ గొడుకనీఁ జక ఘోరతపంబు సల్పురా
జుం గరుణింపఁగాఁ దలఁచె సోముఁడు విశ్వవిభుండు కాశికా
రంగమహానటుండు గుణరాజికిఁ బట్టిదకాద చూడఁగా
జంగమకల్పభూజము భుజంగమహారుఁడు కొల్చువారికిన్. 24

సీ. చిఱుతవెన్నెలగాయు చిన్నిచుక్కలరాజు, తలవాఁకకును నావసాలుపు నిలువ
మెడకప్పమించు గ్రిమ్మిన చేతిపై జింక, మార్వ్యాదళీశ్రీఁ దొంగలింపఁ
బొడవైన తెలిమేనిపూఁతదావలఁ దావు, దరలి ఫాలాక్షుంబు దమకపడఁగఁ
గటిసీమ దిండుగా గట్టినచేలముఁ, గాక యెక్కినగిబ్బ కడఁకుఁ దొక్కఁ
గీ. బాఁపసొమ్ములు నలుమోము పాలుకాడ
మూఁడుమోముల పెనుపోటుముట్టుఁ దాల్చి
పూనికయుఁ గగ్గి కనుపట్టె భూతభర్త
పరమకారుణ్యయుఁన మహీపాలుమ్రోల. 25

క. సురగరుడయక్షవిద్యా,ధరకిన్నరవరులు బలసి తహతహతోడన్
హరుఁ గొలిచివచ్చి రంభో,ధరరవములఁ దెగడునతివిధాధ్వను లమరన్. 26

ఉ. లోపలఁ దోఁచుచున్నయతిలోకుఁడు విశ్వవిభుండు ముందటన్
రూపముఁ దాల్చి నిల్చిన సరోరుహవైరికులాబ్ధిచంద్రుఁ డ
బ్బూపతి దండమాపమున భోరున మ్రొక్కి సముద్ధితాంగుఁడై
యాపురుషత్రయాత్మ మదనాంతకుఁ బ్రస్తుతిసేయు నీక్రియన్. 27

దండకము. శ్రీమన్మహాదేవ! దేవస్రవంతీపయోజాతసుస్నిగ్ధరుగ్గారిచంచజ్జటాబృంద! బృందారకేంద్రాదిసాంద్రోరుకోటీరకోటీతటీరత్ననిర్యత్ననిర్యన్మరీచిచ్ఛటాటోపకిమ్మీరితాంఘ్రిద్వయా! అద్వయుండైన నీయొప్పు హృత్పద్మవీధిన్ వితర్కించి దుస్తర్కబంధంబులం ద్రుంచి ప్రజ్ఞానముల్లాసముల్ గ్రాల విజ్ఞానసిద్ధిం బ్రసిద్ధాత్ములై యుండఁగా లేక యేకాలమున్ జీకులై త్రివ్వచున్ దుర్వివేకుల్ ఖిలాచారసంచారులై చేగలే రెన్నఁడున్ నిన్ను నున్నిదరీప్రాపరూపాతిగా! నాగకేయూర! మాయూరపింఛచ్ఛవిస్ఫూర్తిపాటచ్చరోచ్ఛాయనానాదిగంతౌఘుదంఘూలకీరంధ్రధూమంబులన్ గీలికీలాకరాళోజ్జ్వలల్లోలపారాలఘుజ్వాలలం బేర్చి కోలాహలోదగ్రమై క్రాలు హాలాహలంబున్ జగద్భీతితోఁ గూడఁ గొంకూడి వేక్రీడయుం బోలెఁ గేలన్వడిం బట్టి బిట్టార్తి చిత్తంబు మత్తిల్ల నుత్తుంగహర్షంబునన్ గ్రమ్మ భక్షించి లోకంబు రక్షించి యక్షీణతేజంబునం బొల్చుసద్రక్షకున్ నిన్ను నెన్నన్ దరంబా ధరంబాపరేణాంత యత్యం

తద్ధీశాలికిన్ శూలపాణీ! గణాధ్యక్ష! దక్షుండు మాత్సర్యదీక్షాత్ముఁడై క్రొవ్వి
వీక్షావక్షపాతైకమాత్రవధూకాంతకు న్నిన్నుఁ గన్నాని దప్పింప నుప్పొంగి
దర్పించి క్రీఁచుందనం బొందుచున్ మందభాగ్యోదయత్వంబునన్ బన్ని జన్నం
బు సేయంగ నంగీకృతోద్యోగియై యున్న మిన్నంది కందర్ప దుర్వారదోర్గర్వ
సర్వస్వసంహారవిద్యాసముద్యుక్తనేత్రంబుతోఁ జిత్రచిత్రోన్నతిం బొల్చి పె
ల్చన్ జగత్కంపవిశ్రేణియై తూలునుద్యజ్జటాశ్రేణితో నేణభృత్ఖండమల్లీపరి
మూనోల్లలద్దండభాగంబుతో భోగిపట్టాంచలోదంచదుద్దండమాణిక్యరేఖామ
యూఖావళీకీర్ణనిర్ణిద్రచక్షుఃశ్రవోహారపుంజంబుతోఁ గంజగర్భాండగర్భప్రభేద
క్రియాభీమభూమాదృశక్సామజోద్దామశుండాభచండోజ్జ్వలన్మండలాగ్రాదిదీప్తా
యుధస్తోమసమ్మోహితారాతిదృగ్వ్యగ్రబాహాసహస్రంబుతో దుస్సహంబై
మహోత్సాహమై సాహపాధిష్ఠితంబైన శ్రీవీరభద్రాకృతిం దాల్చి సన్మానముం
గన్నని న్నంతవాఁడైన నింతంతనంజాలునే కాలకంఠా! మృకండీరవోద్రేకవిద్రా
వణామర్త్యవిద్విట్ఛిరఃపద్మపూజావిరాజత్పదాంభోజ! యంభోజసంభూతమూ
ర్ధంబు భిక్షాటనపక్రియాపాత్రిగా గోత్రభృత్తూర్కరకంకాళముం దాళమై
యొప్పఁ జేయుట్టుగా దిట్ట యాశీవిషాధీశుఁ దంఘ్రిస్థలిన్ గండపెండేరరాజంబు
గాఁ దేజముల్ గ్రమ్మ శార్దూలపుందోలు పైఁ జాలఁగాఁ గ్రాల ఫాలాక్షివారం
బుతోఁ గంపు గీవన్ మహాహీముఖ్యంబుగా విశ్వచక్షుర్భయాపాదియా నాశక్ష
శానంబు ధామంబుగాఁ జేసి యొవ్వారికిం దేరిచూడంగరానట్టిదట్టంపురూపంబుఁ
బ్రాపించియున్ ముక్తదుస్సంగుఁడై భక్తియుక్తాంగుఁడై కొల్చుధీశాలికిన్
సౌమ్యావిస్ఫూర్తివర్తింతు వార్తార్తహారీ! పురారీ! విరూపాక్ష! వక్షోజచక్రంబు
లన్ జారునేత్రసితాబ్జంబులన్ వక్త్రపద్మంబునం గుంతలోత్తాలశైవాలజా
లంబులన్ బాహువల్లీమృణాళంబులన్ బంధురోష్ఠాచ్ఛబంధూకపుష్పచ్ఛ
టన్ మందహాసామృతస్యందడిండీరసారంబునన్ నిమ్ననాభీశుభావర్తగర్తంబు
నన్ రోమలోచ్చైర్వళిచ్ఛేదవీచీసముల్లాససౌభాగ్యయోగంబునన్ నిత్యలక్ష్మీని
వాసోన్నతం బన్నురత్నైకతాభ్యున్నతిం జాదకూర్మస్థితిన్ బేర్మి మత్తిల్లు నీ
హార శైలాత్మజాకాసరోజాకరంబున్ మహాకేళిహంసంబవై లో లీలం
సాగతుల్ గ్రాలఁ గ్రీడించుహాౄడం బ్రసూనేషుకోట్యర్బుదామందసౌంద
ర్యధుర్యు న్నినుం గొల్చుపుణ్యుల్ విపశ్చిద్వరేణ్యుల్ గదా చూడఁ జూడాం
శలస్యూతనీహారధామా! సుధాధామ! రామాకుచాభ్యంతరం బెట్లు నీ కున్కిపట్టై
యెన్నానే నీకుఁ గట్ట న్మదేభేంద్రచర్మంబె? శర్మప్రదా! నిర్మలాత్మా! భవా

నీమహత్త్వంబు నిర్ణీతముం జేయ గీర్వాణధుఁడుం జాలునే? నేత్రనిర్ణశితల్పాను
గా! భక్తకల్పా! సుధావిస్ఫూర్జల్ప! అద్యం బచింత్యం బనింద్యం బభేద్యం
బసాధ్యం బబాధ్యం బనూనం బహీనం బనంతంబునై యొప్పు మత్పుణ్యపాకం
బునం జేసి యాలోకసాధ్యంబుగాఁ దోఁచె వాచంయమిధ్యేయమూర్తీ!
కృపాధారకీర్తీ! నమస్తే నమస్తే నమస్తే. 28

చ. అని తనుఁ బ్రస్తుతించుమనుజాధిపు మెచ్చి యుమాకళత్రుఁ డి
ట్లనియె ధరాధినాథ వినుమా యనుమానము మాని నీవు కో
రినవర మెద్దియైన వివరించి రయంబున నిత్తు సత్తుగా
నను సలరించుభక్తులు గదం దగరే తమచింతితార్థముల్. 29

మ. అనినం బ్రాంజలియై నృపాలుఁడు దయాయత్తస్మరహాదేవుఁ బ
ల్కె నుమానాథ! గిరీశ! చంద్రధర! నాకున్ సద్వరం బిచ్చితే
ని విరాఘాటశరప్రతాపుని హిమానీశుభ్రకీర్తిప్రియుం
జనతారక్షణదక్షు నిమ్ము తనయున్ సత్యాకరున్ శ్రీకరున్. 30

క. అనియడుగు శివుఁడు నీమనమునఁ గలకోరిక ఫలించు భూవర! కో నీ
వనితకు నిమ్మని కల్పకజనితంబగుఫల మొకండు జనపతి కొసఁగెన్. 31

చ. ఒసఁగినఁ దత్ఫలంబు మనుజోత్తముఁ డాదరమొప్ప నఁది వె
క్కసముగుభక్తి మ్రొక్కిఁ గఱికంఠునకున్ సతితోడ నంత న
ద్వ్యసమవిలోచనుండును సురాసురయక్షసమన్వితంబుగా
విసవిస నక్షిపద్ధతికి విందగుచందము మానె నయ్యెడన్. 32

మ హరదత్తంబగు కల్పవృక్షఫల మార్యాత్మ్య! విశ్వంభరే
శ్వరుకాంతామణి ప్రాణవల్లభునిజాజ్ఞాసంగతిన్ నేమ మొ
ప్ప రుచిన్ లోఁగొనియెన్ సదాశివు మనఃపద్మంబునం జేర్చి శ్రీ
కరమై యొప్పుదినంబునన్ దనయాకాంక్షాయుక్తి మత్తిల్లుచున్. 33

వ. ఇట్లు సఫలమనోరథుండై యమ్మహారథుఁడు నిజనగరోన్ముఖుండై
యొక్కినాఁడు. 34

సీ. భక్తవత్సల! విశ్వభర్త! శంకర! నాదు,కోర్కి యీడేర్పుమీ కొంకులేక
అన్నపూర్ణాదేవి! యంబ! సైకతనితంబిని! నన్ను రక్షించుమీ ప్రియమున
డుంఠివిఘ్నేశ! యుత్కటనమ్రవృత్తి, నొందుమీ ననుఁ బ్రేమనోరిమ గలిగి
యఖిలలోకనమస్య! యాకాశగంగ! నిర్మలమూర్తి! యొసఁగుమీ మహిమ నాకు

గీ, రమ్యమతులార! యీపరివ్రాట్టులార!, యొరిమసంకల్పసిద్ధి చేయుండు మిమ్ముఁ
గొలిచి యున్నాఁడ్లు చల్లఁగా నిలిచినాఁడ, నరుగుచున్నాఁడ మీయాజ్ఞ నాత్మపురికి.

గీ. అనుచు నాబాలగోపాల మవనిభర్త, యరుగు కాశికలో నున్న యందఱికిని
బెద్దపిన్నతగంబునఁ బేరుగ్రుచ్చి, చెప్పి గమియించెఁ దా నేలుసీమఁగుఱిచి. 36

సీ. నలినాక్షితోఁ గాంచనస్యందనం బెక్కి, పెంపెక్కి భూజాభభేదనుండు
వారణరథహయవరభటాత్మక మైన,బలము పార్శ్వంబుల బలసి కొలువఁ
గౌండిన్యమునిలోకమండలాధిపునకుఁ, దనదువృత్తాంతంబుఁ దగినయట్లు
తేటతెల్లఁగఁ జెప్పి దీవించి యమ్మహా,మహుఁడు పొమ్మన సంభ్రమమునఁ గదలి
గీ, చని మనోహరరత్నకాంచనవిచిత్ర,బహుపతాకాభిరామంబుఁ బటువినోద
పూరితము నైన తనపురంబునకు వచ్చి, మరల వహియించె గహ్వరి గురుభుజమున.

ఉ సాగరసప్తకీవృతరసాసరసీరుహలోచనం గృపా
సాగరుఁ డానుధాంశుకులచంద్రుఁడు క్రిమ్మఱ నేలుచుండె నా
నాగజదంతకాంతముల సారెను నాత్మవిశుద్ధకీర్తి నా
నాగతులన్ విలాసవశనాట్యము చూపుచునుండ నంతటన్. 38

క. గిరిజావల్లభకరుణా,పరిణామసమగ్ర యగుచుఁ బలిదేవత భూ
వరురాణి గర్భవైభవ,పరిశీలిత యయ్యె సకలబంధులు నలరన్. 39

మ. పలుకం బారెఁ గపోలపాళికలు పైపైఁ దోఁచె జాడ్యంబు చ
న్నులఁ బొంకంబు ఘటిల్లె సోగలగుకన్నుల్ వెల్ల కాఁ జొచ్చె నె
గ్గులు విచ్చెన్ వళిభంగముల్ నరులపైఁ గోర్కుల్ తమింబాసె న
గ్గలమై చిట్టము లుట్టఁగాఁ దొడఁగె రాకాచంద్రబింబాస్యకున్. 40

మ. కలగాంచుం దమయత్రిశూలధరుఁడై కన్పట్టుబాలుండు పా
త్తుల నున్నాఁడని యాలకించు బయలం దోతెంచు గంధర్వగీ
తులు కైలాసవసుంధరాస్థలమునందున్ గొల్వ గూర్చుండఁగాఁ
దలఁచుం బాలిక చంద్రశేఖరకళాదర్పస్ఫురద్గర్భయై. 41

మ. సరి నంభోనిధివేష్టితాఖిలధరాచక్రాభిరక్షావిధా
చరణుం బుత్త్రికుఁ గానఁగాఁగలసరోజాతాస్యకుం దోఁచు ని
ర్భరతన్ జిత్తమునందు శత్రువనితాఫాలస్థలీకుంకుమో
త్కరముద్రాహరణప్రవీణఖరఖడ్గప్రాప్తిపైఁ గోరికల్. 42

చ. కులవధూసోమ్ములున్ వెలుకఁబారుముఖాబ్జముఁ గ్రమ్మనూర్పులున్
దొలఁకుల నిండుకుక్షియును దుమ్మరబోదలతోడితమ్మిమొ

గ్గల నగునీలమేచకయుగంబునఁ బొల్చుపయోధరంబు ల
త్యలసకటాక్షము ల్గలిగి యంగన చూ పలరించు భర్తకున్. 43

సీ. అమృతాంశుకులవనాయతవసంతాగమం, బరివీరజనగర్వహరణముద్ర
నిఖిలబంధుసరోజనీరజాప్తమరీచి, శాంభవతేజఃప్రచారవీధి
అహిరాజభారనిగ్రహముక్తికారణం, బాశాధిపతినిజాశావ్రతంబు
ప్రియసఖీవీక్షణోత్సవయనసంపల్లక్ష్మి, కల్పకేప్సితలతాపల్లవంబు

గీ. వనఁగఁ జూపట్టి పొదలె నొయ్యన దినంబు
దినమునకు వృద్ధిఁ బొందుచు గొనబు మిగిలి
సాధుసంస్కారసంగతిసంస్కృతంబు
వనితగర్భంబు సౌభాగ్యవర్ధకంబు. 44

ఉ. ఐదు శుభగ్రహంబు లరుణాంశుని గూడక యుచ్చగంబులై
పొ్రిది వహింప సొంపుగలపుణ్యదినంబున రాజురాణి శా
తోదరి గాంచెఁ బుత్త్రి నతులోజ్జ్వలదీధితిమిత్త్రు విశ్వర
క్షాదితిహారిమూర్తి ప్రథితకీర్తిసమాశ్రితభానుకైవడిన్. 45

వ. అంత. 46

సీ. వినుతపావనజలంబున మజ్జనము చేసి, కమనీయశుద్ధవస్త్రములు గట్టి
మౌహూర్తికులచేత మార్తాండముఖశుభగ్రహములయనవద్యగతులు దెలిసి
తరతమభావంబుఁ బరికించి పుడమివేల్పులకు సువర్ణంబు ధారవెట్టి
పంజరంబుల నున్నపక్షుల బందీల,హస్తుల విడిపించి యర్హాభంగి

గీ. వినుతదానంబు లొనరించి యమఁగుఁజెలుల, యట్ల నట్టింటఁ బగవారి నాదరించి
నగరదైవతముల నర్చనాసమృద్ధిఁ, దనిపె సుతజన్మదినమున ధరణివిభుఁడు. 47

ఉ. సంచితపుణ్యశాలి నృపచంద్రకళాభరణుండు దా విశే
షించియు శేషహారుననుఁ జిత్రమణీకృతతోరణంబులున్
గాంచనదీపపాళికలు గ్రామములున్ బహువస్త్రపేటికల్
చంచలనేత్రలున్ దనయుజన్మదినంబున నిచ్చె వేడుకన్ 48

సీ. ఘుమఘుమురుమ నంకురితమహా నూతన,మణి వహించువిదూరమహివిశమునఁ
జిలుతపారియము తోడి శీతాంశువునిసొంపు,దలకొత్తునపరదిక్తటి తెఱఁగునఁ
గొదమరాయంచ సమ్మదమున విహరించు,చెలువంబుఁ దలమోచుకొలనికరణి
నవకమై తలుకొత్తునవకుట్మలంబుచే, వఱలుమోహనకల్పవల్లివగిది

గీ. భానురోంకారమును గూడి ప్రజ్వరిల్లు,విపులపంచాక్షరీమంత్రవిద్యరీతి
భర్గకళ పూని దీపించుబాలుఁ బొడివి, కూర్మిఁ దవరారె నృపురాణి కువలయాక్షి.

చ. జగతి వరిష్ఠసూల్ దలగఁ జాలి భుజాభుజగాధినాథుపై
నిగుడుపఁ గల్గుపుణ్యగుణనిర్మలమూర్తి వరిష్ఠ మింతయున్
దగులును పాయుఁగా కనువిధంబున వీడె వస్త్రసంగముం
బగణితభాగ్యలక్ష్మివిహారికి భూపతిముగ్ధపట్టికిన్. 50

మ. పురుడుం బుణ్యముఁ దీర్చి శంకరపదాంభోజాతభృంగంబు భూ
వరచూడామణి వల్లకీపతి నభోవాణీవశస్వాంతుఁడై
సురధాత్రీసురులం భజించి పిదపన్ సూనున్ బ్రభాభాను వే
దరవం బొప్పఁగ గుంజభోజుఁ డని యంతం బెట్టెఁ బే రున్నతిన్. 51

శా. గీర్వాణాహతమర్దలధ్వనులు గ్రాలన్ సర్వదిగ్వీధి గం
ధర్వీగానము తానమానములతోఁ దా స్థితిం దోఁచె స
ప్తార్చ్యోత్యతము నిర్మలంబగుచుఁ గాయం బొచ్చెఁ బాథోధియం
తర్వైశ్వానరతాపమున్ వదలెఁ దన్నామోక్తికాలంబునన్. 52

సీ. ఆపాదమస్తకం బంగసంధులవెంట, దుసికిల నూనియ దోఁగ నంటి
ప్రత్యగ్రబింబికాపత్రచుంబితముగాఁ, బలుచగా నెమ్మేన నలుఁగువెట్టి
గాజాఁగొప్పెరలలోఁ గమ్మనీరున నూరు,తలములపైఁ జేర్చి జలకమార్చి
శివరక్ష యంచు మచ్చిక జలంబులు గొన్ని, చుసుకమాత్ర మొగఁబుమట్టుఁ ద్రిప్పి

గీ. యొయ్యనొయ్యనఁ దడియొత్తి యుగ్గుచూపి
తిరుగఁ దలయంటి చనుబాలఁ దావిగొలిపి
నేత్రముల నంజనము నించి నిద్రవోవఁ,
బాడుఁ బొతుల సవరించి బాలు ధాత్రి. 53

శా. నీలస్తంభవిజృంభితోజ్జ్వలహిమానీశుభ్రసౌధంబులో
నాలోలంబగుతొట్టిమంచమున నొయ్యంజేర్చి జోకొట్టి యా
యాళ్యల్ జొంపల యంచు నూఁపుదురు శుద్ధాంతాబ్జపత్రాక్షు లా
బాలుం బాలశశాంకశేఖరకృపాపారీణు గారామునన్. 54

చ. తగిఁవిభుండు గల్గె నని ధారుణి హర్షమునొందెఁ గల్పభూ
మొగడలవింతవంగడము ముంపతికిన్ మొనసాఁగె శేవికిన్
బెగడుపితౄణభావమునఁ జేర్చుట మానెఁ గృపావిలాసవ
ల్లిగమహాశాస్త్రశాపగుణనిశ్చితుఁడై నృపసూతి యొప్పటన్. 55

ఉ. ఉగ్గననిట్టువల్కు విమలోష్ఠపుటంబులు విచ్చి సారెకుం
బుగ్గనవ్వు రెప్పకప పొందఁగఁజేయక చూచు దిక్కులన్
దగ్గఱి జోలవాడెడుపడంతులపాటలు నాలకించు స
మ్యగ్గుణశాలి యైనమనుజాగ్రణిపుత్త్రుఁడు బాల్యసంపదన్. 56

మ. జడలై తూలెకుపుట్టువెండ్రుకలు రక్షామాలికాబంధముల్
మెడ శార్దూలనఖంబు ముద్రికలచే మేకొన్నహస్తాంగుళుల్
కడుఁ జూపట్టినమద్దికాయలును గల్గల్లుమఁ బాదంబులన్
నడుమం బల్కెడుగజ్జెలుం గలిగి కన్పట్టున్ గుమారుం డిలన్. 57

సీ. అలికపట్టికమీఁద నతులముక్తాఫల,శ్రీకరంబగు రావిరేక మెఱయఁ
బాలబుగ్గలకాంతి మేలంబులాడుచు, మద్దికాయలతళ్కు ముద్దుగురియ
మణిబంధములయందు మట్టసంబగుచేతఁ,గనుపట్టుహస్తకంకణము లమర
సిగ్గెఱుఁగని కటిసీమ నడ్డిగలు గ్రుచ్చినగట్టిసరుగు కాంచి జిగిదొలంక

గీ. తొక్కుఁబల్కుల నమృతంబు పిక్కటిల్ల,మురిపమంతయు లావణ్యగరిమ గాఁగ
నడ్గులకు మన్గులొత్తంగ నల్లనడుమఁ, బడుచువకంబు మీఱినపాయమునను.

సీ. ఇంతవైభవ మెచ్చి హిమశైలనందనా,ప్రమథనాథులు గన్నకొమరుసామి
కిమ్మహాసౌభాగ్య మెద్ది పులోమజా,హరిహయు లన్నజయంతమూర్తి
కీపాటిసిరి యెద్ది యిందిరామధుకైట,భారులు గన్నపుష్పాయుధునకు
నీలాగుగారవం బెద్ది కౌసల్యాద,శరథేశ్వరులు గన్నఖరవిరోధి

గీ. కిట్టిగోమున నుక్కుపట్టెట్టు దేవ
కియును వసుదేవుఁడును గన్నకేలిమనుజ
విగ్రహుండగు త్రైలోక్యవిభునకవఁగఁ
బెరుఁగుఁ బుత్త్రిందు జనమనఃప్రియ మెలర్ప. 59

గీ. అరఁటిపండన నడుగెత్తు ననఘమూర్తి, చెఱకుఁగోలకుఁ జేసాఁచుఁ జిన్నితండ్రి
యనుచు శుద్ధాంతకామినీజనులు చెలఁగి,నడపు దిద్దంగ నడుచు భూనాథసుతుఁడు.

గీ. నడుమధర్మంబు పుడమిపై నడుపవేని,తొలుకుఁబలుకువిరోధులబలము లొలుకఁ
బ్రోది నేనికకొమ్మునఁ బాడిపొమ్మ్ము,నకవివర్ధిల్లెఁ బ్రమథేశ్వరునిసుతుండు. 61

గీ. జలధరమునకు సురధనుర్విలసనంబు, కుంభిరాజంబునకు మదోజ్జృంభణంబు
చంద్రునకు శారదారంభసౌష్ఠవంబుఁ, బోలె జవ్వన మారాజపుత్త్రుఁ బొడిచె.

సీ. మాంసలాంసద్వయీమహిమ మక్కంటెసం,దెనమూఁపురమునకు ననుఁ గనంగ

దిగిభశుండాదండదీర్ఘహస్తంబులో, భూమిజాతస్తంభములో యనంగ
శాస్త్రదృష్టికృతార్థచారులోచనములో, సిరికిఁ బద్మంపుటోవరులో యనఁగ
సాలమానమున నుత్తాలోజ్జ్వలంబైన, రూపు పౌరుషగుణప్రౌఢి వనఁగ

గీ. క్షాత్త్రధర్మంబు దాన సాక్షాత్కరించి, యుజ్జ్వలాకారసంపద నొందె ననఁగ
సర్వజనతావిలోచనపర్వ మయ్యె, రాకుమారుండు యౌవనారంభవేళ. 63

సీ. లబ్ధవర్ణశ్రీవిలోలంకారరేఖలై, భాసిల్లు నాడినభాషణంబు
హరిణలాంఛనజూటచరణాంబుజములకు, రోలంబపాకమై వ్రాలు మనసు
హరిదంతకరిదంతపరిఘాతరములకు, బలువెండితోడవ్రాలై వెలయుఁగీర్తి
దర్పితాహితరాజదావానలమునకు, ఘనవర్షధారయౌ ఖడ్గధార

గీ. పరిచరయాచకలోచనోత్పలములకును, విమలచంద్రాతపంబగు వితరణంబు
గంధమీఱుచు నారాజగంధకరటి, భాగ్యసౌభాగ్యవైభవోద్భాసి యగుట. 64

చ. చదువక వేదశాస్త్రములు సమ్మద మొప్పఁగఁ జేసె సాధువం
గదియఁగ హెచ్చి వచ్చె నసికార్ముకచర్మముఖాస్త్రశాలలం
బొదవె నొకప్పుడుం దడవకుండినఁ గానకళావిలాసముం
గొదువ యొకింత లేక ఘనికుండలుపంబున రాజసూతికిన్. 65

సీ. ఎట్టిపల్కులనైన నింతశంకరకథా, సౌరభం బాండిన సమ్మతించు
నేచందమునకైనఁ గాచి చక్కనచేయుఁ, శితికంఠుధర్మంబు పతిలపడినఁ
బనుబిడ్డనికినైనఁబట్టి తత్త్వముఁ దెల్పి, హరుఁడె దైవంబని తెరపు ద్రొక్కి
శివభక్తుఁడు కోరె యీరాని దెట్టిదైన, ద్రోయ కిచ్చును దృణప్రాయముగను

గీ. వారినిధిఁ దోఁచు బుద్బుదప్రాయమట్లు, త్రిజగములు భర్గతేజోబ్ధిఁ దేల నెఱుఁగు?
గర్భశైవుండు కలిదోషగర్వహరణ, భూరిసత్కీర్తి శ్రీముంజభోజమూర్తి. 66

శా. మత్తారాతినృపాలకంధరలు దున్మింపం బుట్టి క్రొన్నెత్తురున్
హత్తన్ జిప్పిలుచెమ్మఁగ్రమ్ము నసిధారాధ్వంబులే మెట్టి యు
ద్వృత్తిన్ వచ్చును జిక్కువారక సమిద్వీథిం జయశ్రీతదా
యత్తత్వంబు వహించి చిత్రఘటనావ్యాపారపారీణయై. 67

సీ. తడవిండ్లవగ మాని తడవిడ్లవగ పూని, మందోదయుండయ్యె మగధభర్త
కదమంచు నడవంగఁ బదమంచు లవియంగ, గునుకభ్యసించు నాంధ్రవిభుండు
అలము తెత్తుటడించి యలములొప్పఁగఁబొంచి, వనవాటికటు చేఁగె వత్సరాజు
కలను సేయుచుంబు కలనులేక బలంబు, గెంటెదప్పి దిటదప్పె నిషధనాథుఁ

గీ. వహవా! ఫాలాక్షశూలధారాగ్రజాత,సుఖమహోఖడ్గవల్లరీసఖభుజాహి
సార్వభౌముండు ధైర్యసుపర్వశాద్రి, రాజకంఠీరవుఁడు ముంజభోజు కలిమి 68

శా. మెట్టం డెన్నఁడు నుగ్రధాటి రణకుంభిస్వగ్రభాగంబులన్
బట్టం డెన్నఁడుఁ గేలఁ జాపలతటిత్క్రూరబాణంబులో
ముట్టం డెన్నఁడు మండలాగ్రము జయాంభోరాశి భూభర్త దా
వెట్టిం గొట్టము సేయుచుండుదురు నిర్వీర్యాత్ములై శాత్రవుల్. 69

గీ. స్ఫటికశిలయందుఁ గలయంగఁ బ్రతిఫలించు
దాసనప్పుఁబూవుకెంజాయతళుకువోలెఁ
దండ్రిగుణసాగవిస్ఫూర్తి తనయునందు
నాఁడునాఁటికిఁ బర్వఁగానంగ వచ్చు. 70

చ. భసితముఁ జాముపేరుములుఁ బచ్చికరీశ్వరవృత్తి వేఁడిబ
ల్విసముఁ గరోటిపాత్రికయు వృద్ధగరంబగు నుక్షరాజమున్
వొసఁగివిలోచనంబు విడనూకి శుభోజ్జ్వలలక్షణాంగలన్
బస నటియించుశంకరునిభాతి మనోహరమూర్తి పొల్పగున్. 71

సీ. పరమపావనమనఃపంకేరుహమునకు, హాగాధ పరిమళవ్యాప్తి గాఁగఁ
గమనీయసత్కీర్తికల్పవల్లికి సర్వ,విభుఁడు పెన్నూఁకటి వేరు గాఁగ
మానితనిజభుజామందారశాఖకు, దానోదకము పూవుఁదేనె గాఁగఁ
బ్రణుతనానామహోత్కృష్టగుణరత్నముల కీశ,భక్తిపర్ణములు నిక్కపట్లు గాఁగ
గీ. మండలాగ్రనలమునకు మత్తవైరి, గేహినీబాష్పధారలాజ్యాహుతులుగ
వసుమతీశ్వరకోటీరవజ్రకళిక, రాజనందనుఁ డొప్పు హేరాళముగను. 72

శా. ఆరాజన్యకులావతంసము భుజాయత్తాసికాలాహిచేఁ
గ్రూరారాతులప్రాణవాయువు భరముల్ గ్రోలించుచో నెక్కుత
ద్వారీలోచనపద్మపత్త్రములలోనం బల్వపం బిట్టిచి
తారంభం బతఁడందెకాశ మతి యొండైనం (గవం) బోలునే. 73

గీ. జలజవదనలు మీనలోచనలు చక్రి,వాకపక్షోరుహలు సైనవసుమతీశ
కన్యకాసింధువ్రజలు పేర్మి గడలుకొనఁగఁ, జెట్టవట్టిరి లక్షణశ్రేష్ఠు నతని 74

చ. వినయమునన్ వివేకమున విక్రమసంపద సాధులక్షణం
బునఁ గొదయింతలేక ఫణిభూషణు సత్కృప గల్గి విశ్వభూ

జనసుతిపాత్రు నింపలర సాగరకాంచికి నాథుఁ జేసెఁ ద
జ్జనకుఁడు శైలదంతికిటిసర్పవిభుల్ ప్రమదంబు నొందఁగాన్. 75

క. పాలింపఁ గొంచెమయినన్, న్యాయము భుజశక్తి నరవరార్యుఁడు మిగులన్
గాయు దవానలకీలా,పాలింపబలప్రతాపబహుళాతపముల్. 76

గీ. ముదిమివటభూజమందున మూలబలము
పదిలముగ నూడ లాగ్యన గదిచురీతి
జరఠనృపుఁ బాసి తత్పుత్త్రుఁ దరుణుఁ బొడవ
మూకపాలిపయి యుండంగ మెట్టి కొలువ. 77

క. తల్లిగల బిడ్డలకైవడి, బల్లిదుఁడగు నతనిబాహుబలమున ధరలో
నెల్లజనులు మోదించిరి, చల్లనగు రామరాజ్యసౌఖ్యముఁ గనుచున్. 78

క. నరవరుఁ డేల "శతాయుః పురుష" యనెడువేదవాక్యమునఁ బ్రజ బ్రదుకున్
ధరఁ గొఁద్రవేయుఁ బండున్, దొరఁగున్ వర్షంబు సావితో నెయ్యెడలన్. 79

క. హృత్పద్మమేచక యాత్మ్యను, దత్పృథ్వీభద్రయాప్తి ధవళయశశ్శ్రీ
నుత్పాదించున్ బ్రధితరిపుత్సలగంధిస్మితంబు నగిరి నమ్రకియన్. 80

క. హరుఁడు జగంబుల నుండఁగ, హరునందు జగంబు లుండ నాత్మ నెఱిఁగి భా
సురవిజ్ఞానాంబుధి భూపురందరుఁడొ నూనఁగ మంజభోగుఁడు నలయున్. 81

క. మతనుగుణశాలి యగుటన, సుతునంబు ధరిత్రి నిలిపి సొబగొందుట న్యా
ద్గతిఁ గమఁగొని పరమార్థేశ్వరుఁ, డతిపయుఁ డాఁ గాశికకును నరిగెదు నెడలన్.

క. భవసంభవసౌఖ్యంబుల, చవు లొల్లక కుబుస మూడ్చు సర్పముపోలెన్
దవు లూడిచి పరమార్థేశుఁడు, సవినయనుతుఁ బల్కె సప్తచందముతోడన్. 83

చ. చదివితి నాల్గువేదములు శాస్త్రము లాఱుఁ దదన్యవిద్యలన్
సదభిమతోక్తదక్షిణల సన్నములన్నియు నాచరించితిన్
ముది నిను గూర్చి బంధుజనతోయజసూర్యునిఁ గంటిఁ బుత్త్రుఁగాఁ
గొదువ యొకింత లేక కనుఁగొంటి నిహంబునఁ గల్గుసౌఖ్యముల్. 84

గీ. చాలఁ దనిసితి నిందుల సౌఖ్యలబ్ధి
గరిమతోఁ గాలు కే లాడుకాలమునను
విశ్వపతి నీకుఁ గాశికాంతు భజించి
యుల్లమున నున్న యందు శాంతి యుండవలయు. 85

గీ. శైశవంబునఁ జదువును జవ్వనమున
భోగసక్తియు వార్ధకమున మునీంద్ర

వృత్తి నిలుచుటయును మీఁద విపులయోగ
కలన నై దొరచుటయును మనకులమునడక. 86

ఉ. కావున నేను గాశిఁ గలకంఠు భజించి సమస్తపావని
ద్రావణజాహ్నవీసలిలధారలఁ గ్రోఁగెదఁ బుట్టువుం దిగం
ద్రావుటకై మదుద్యమము దప్పదు నిక్కము మామకాజ్ఞ నీ
భూవలయంబు తొంటినృపపుంగవులట్లులఁ బ్రోవు నందనా!. 87

క. దొరకు నిరంతరపుణ్యము, పరోపకారమునఁ గరము పాపము వచ్చున్
బరపీడనంబుచే నని, పరువడి నయశాస్త్రవిదులు పలికిరి వత్సా!. 88

క. కావున పరోపకారమె, వివిధములఁ జేయుబుద్ధి విడువకు పాపై
కావాసము పరపీడన, మా పీడనము తప్పిసక్తి యార్యస్తుత్యా!. 89

మ. నయకావ్యున్ మతిగెవ్వతిన్ బ్రబలసేనాపోపసేనాని న
వ్యయగాంభీర్యపయోనిధాను శుచితావ్యాసక్తగాంగేయు స
త్యయమపోద్భవు ధైర్యహేమగిరి సంభాషామదగ్రున్యుం దయో
దయరామున్ సచివాగ్రణిన్ బెనుపు తత్కార్యసంసిద్ధికిన్. 90

గీ. గోపకుండావు నల్లనఁ గుస్తరించి, యొత్తు నొయ్యన దుగ్ధంబు లొడుచుకరణిఁ
బ్రజలచిత్తంబు గందనిపగిది నడచి, ధర్మవర్తనముఁ గాంచు ధనము లనఘ! 91

గీ. ఎంతయుపరాధ మంతయు నెగ్గుసేయు, విధిగిధం బెట్టులట్లనె వేల్పు లగ్ని
ఫలము చేకొను నందాఁకఁ బట్టినట్టి,పని విసర్జింపఁ గార్యసంభావ్యబుద్ధి 92

వ. అని ప్రమథేశ్వరుం డనేకప్రకారంబులఁ దనకుమారునికి నీతివిద్యాప్రకారం
బెఱింగించి తనయుద్యోగంబునకుఁ బరితపించునతని నుచితవచనంబుల నూఱడం
బలికి ధర్మపత్నితో నవిముక్తంబునకు నవిముక్తప్రయత్నంబునం జనియె నంత.

ఉ. తండ్రి విరక్తుఁడై మునిమతంబునఁ గాశికిఁ జన్నపిమ్మటన్
దండ్రియుఁ దల్లియుం గురుఁడు దాతయు దైవము నై మహీప్రజన్
దిండ్రవహింపఁ బ్రోచు నరదేవశిఖామణి వైరిమండలం
బాండ్రిను బిడ్డలన్ విడిచి యద్రిమహాగృహముల్ భజింపఁగాన్ 94

ఉ. అదిమశైవలక్షణసమాచరణాత్ముఁడు ముంజభోజభూ
మీఁదయితుండు వారిధులు మేరగ మర్త్యమలోక మేలుచున్
వాదులఁ బేదలన్ విభవసాంద్రులఁ జేయుచు నుండె నొక్కనాఁ
డాదివిపన్నదీమకుటు నాత్మఁ దలంచుచుఁ బుక్కి నీక్రియన్. 95

క. ఈకాంతలు నీతనయులు, నీకాంచనరాసు లెల్ల నెన్నఁడు ధ్రువముల్
గాకుండు టెఱిఁగి బుధులకుఁ, గాకోదరరాజహారుఁ గని మనవలదే?. 96

క. చదివియు వివేక మెఱుఁగక, మదమునఁ బాపకథలు చదువ మఱచినమూఢుల్
గుదియింపవె యమకింకర,పదభిదురకఠోరఘోరపాతములు తుదిన్. 97

క. శ్రీకంధరపదజలజా,లోకనవిముఖాత్ము లైనలోకులమొగ మా
లోకించినపాప్రజ్ఞుల కా,లోకింపఁగవలదె లోకలోచనమూర్తిన్. 98

క. అని తోఁపు మన్నయది నా,మనమున నల్లప్పు మమత మానదు సుతదా
రనికాయంబులమీఁదట, మును కొని మున్నెట్టికర్మములు సేసితినో. 99

క. ఈవిషయానుభవంబులు, పోవిడు మని తెలిపి చెప్పి పురహరుఁ గొలువన్
ద్రోవ కనుపించుపుణ్యుని, దేవుంగాఁ జూతునొక్కొ ధీమార్గమునన్ 100

క. సద్గురునాథకటాక్ష,సముద్గతకారుణ్యలాభమునఁ గాక తగన్
హృద్గోచర మెట్లగు దివి,షద్గంగాధరుపదాంబుజద్వయి నాకున్. 101

క. అహికంకణుపాదాంభో,రుహములు గనువాఁడ సద్గురునికృపకతనన్
పహాయింపఁగ నోపనిదు,స్సహసంసృతి యిదియు నొక్కసౌఖ్యముకొఱకే! 102

గీ. అరసి యెంతటి వారికి నంచరాని,నీలలోహితపదసుధానిధిఁ గనంగఁ
దత్త్వవిదుఁడైన దేశికోత్తమునసదయ,మగు కటాక్షాంచలంబు దివ్యాంజనంబు.

గీ. చేవ సంసారభవసుఖక్షితిజమునకు,దావ కలుషాంబునిధితారణంబునకును
ద్రోవ దుర్లభతరముక్తిదుర్గమునకు, శ్రీమదారాధ్యపాదరాజీవసేవ. 104

ఉ. కాయము శారదాంబుదవికాసముపోలెఁ దలంప నధ్రువం
బాయువు భిన్నకుంభగత మైనజలంబుగతిన్ నశించు నీ
ప్రాయము సత్తె నాఁ దగదు పంచమ(?)వాసరభోగ్య మింక నా
కాయజవైరిఁ జేరుటయె కర్జము నాకు గురూక్తిపద్ధతిన్. 105

క. ముక్కంటిమూర్తి యిదియని, నిక్కంబుగఁ దెలిపి చూపనేర్చుగురుఁడు నా
కొక్కఁడుఁ గలిగఁడె దైవము!, అక్కట నాప్రార్థనంబు నాలింపఁగదే! 106

గీ. అనువిచారంబుతోడ నన్యములు నెవ్వి,యును సమీక్షింప నొల్లక మనసులోనఁ
దగినదేశికు నరయుచు నద్ధరణినాథుఁ, డొక్కరే యిట్లు కలగాంచె నక్కజముగ.

గీ. అక్షమాలావిభూషితుం డరుణజటుఁడు
సాంద్రభసితాంగరాగుండు శైవుఁ డొకఁడు
తెరువుఁ జూపంగ నరిగి భూవరుఁడు గడచె
ఖండపరశునినగరంబు వెండికొండ. 108

వ. ఇట్లఖిలజగన్మండనంబగు నక్కొండలమీఁది నధిరోహణంబుచేసి తదీయంబులగు
బహువిశేషంబులకుఁ బ్రతోషంబుఁ బోషింపుచుఁ దొరిచి చని యథోచితపరి
చారంబున నందికేశ్వరానుగ్రహంబు వడసి జ్యోతిర్మయంబగు చేతోజదమను
దివ్యభవనంబున సొచ్చి సప్తకక్ష్యాంతరంబులు గడచి యగ్రభాగంబున. 109

క. ఖరకరహిమకరవైశ్వా,నరదీప్తుల ధిక్కరించి నానాదిశలన్
బొరిఁబొరిఁ బొదివెడియొకభీ,కరతేజము గాంచి ధరణికాంతుం డంతన్. 110

గీ. అధికతరసంభ్రమంబున నంగకములఁ, బులకజాలంబు చెమటయుఁ దెలకొనంగఁ
బొగడ దగ్గఱిలోఁగి యబ్భూమివరుఁడు,చిత్రరూపంబువోలె నిశ్చేష్టుఁ డయ్యెఁ

గీ. ఇట్లు నివ్వెఱఁగందియు నెట్టకేల,కు నరనాథుఁ డచలభక్తినముఁడు గాఁగ
నమ్మహోదారతేజంబు నక్షిమార్గ,మునకుఁ గోచరముగఁ జేసి యనుపదంబ.

సీ. చందనోజ్జ్వలశివాస్తనమండలముఁ బోలు,వెలిగుబ్బమూపురం బలమువాని
కొండికుబ్బచక్కి నుండి గుం నఖిలంబుఁ, దాఁకయై యున్నకందంబువానిఁ
జెనుబామురెడ్డిగంబున మించియాచలావృతక్షితివోలె నమరువాని
ధవళచర్మప్రసమ్యుల్లసితుఁడై చం. క్రాంతహిమాచలమూర్తి హెచ్చువాని

గీ, జడలఁ దుఱిమిన రేకొనియొడల డిగ్గ
నమృతసేకంబుచేతఁ గాగములు వడఁ
విధుశిరోమాలికలు చేయు వేడ్క
మునకు మోడించువేల్పుఁ గన్గొని నృపుఁడు. 113

ఉ. ఆమునిమానసాంబుజవిహారమరాళు నగేంద్రకన్యకా
స్వామిఁ ద్రియామమూర్తుఁ బురవైరియమూర్తి జగన్నివాసు నా
కాముకసంచరచ్ఛవలశాంద్రశరీరమహాస్వరూపు ఘా
లామృతధామమౌళిఁ గొనియాడె మహీరమణుండు మ్రొక్కుచున్. 114

క. తనుఁ బ్రస్తుతించుభూవిభుఁ, గని కరుణారసము దొలుక గౌరీవిభుఁ డ
ల్లనఁ జేరఁ బిలిచి యిట్లనె,యెు నిబిడదశనాంశువులు ముఖేందునిఁ బొదువన్.

క ఇటు రమ్మర్భక! నీమది, ఘుటియిక్లనదింత విడువు కలిగదు నీకున్
గుటిలభవబంధపాశత్రుటనసమర్థుండు సద్గురుఁడు వెలవసమీ! 116

క. నాచేతఁ బనుపువడిశై,వాచార్యవతంసుఁ డుద్భటాహ్వయుఁ డిపుడీ
భూచక్రంబున నున్నాఁ, డాచతురాత్మకుఁడు నీకు నగు గురుఁ డధిపా. 117

క. అనువృత్తాంతంబుం గలిగినవిగలఁ గని మేలుకాంచి క్షితిపతి చిత్తం
బున సానందాద్భుతములు, కనుపట్టఁగ నుండె నంతఁ గడచెను నిశయున్.

శా. ప్రాతర్వేళ సమస్తకృత్యములు నిర్వర్తించి ధాత్రీవిభుం
డాతారాధిపమౌళి రాత్రి కలయం దాయాయిఖండంబులం
బ్రీతిం బల్కినపల్కు లార్యులకుఁ జేపన్ జెప్పినన్ వారలున్
జేతోవీథుల విస్మయిల్లి నృపునాశీర్వాదముల్ మున్నుఁగాన్. 119

చ. పలుకులు రిల్లు వింటివె నృపాలశిఖామణి! నిశ్చలంబుగాఁ
దెలిసినవాఁడ వీవు భవదీయమనోరథముల్ ఫలించుటల్
తలఁప విచిత్రమే గిరిసుతాహృదయేశుఁడు భక్తులైనవా
రల కరచేతిలోనిమురఱ్ఱము గొంగుపసిండి యారయన్. 120

క. కలలోనఁ గంటిఁ జంద్రశ,కలభూషణు ననుట యొక్కకడిఁదియె నీకుం
గలశంభుభక్తి యేరికిఁ, గల దిప్పటికాలమున జగన్నుతచరితా! 121

వ. ఈవు కృతపుణ్యుండ వీవుతలంచినసంకల్పంబు నిర్వికల్పంబుగా ఫలియించు సంశయంబు వలవదని ధరాబృందారకులు భూపురందరుచేత సంభావితులై యథేచ్ఛంబుగా జని రంత ముంజభోజుండు దాఁగన్నసుస్వప్నంబునకు వచ్చెరువందుచు నిది నిక్కంబగునొకో యనుచు శంకరుండు నాపాలం గృపాలుం డగునొకో యనుచు ననేకప్రకారంబుల మనోరథపరంపరాపరతంత్రుండై యుండె నక్కాలంబున నొక్కనాఁడు ముక్కంటియానతిఁ దలమోచి. 122

సీ. పుట్టె నేగురుభర్త భువనాద్భుతము గాఁగ, నాగేంద్రహారుమానసమువలన
నుండె నేయాచార్యమండలేశ్వరుఁడు భూ,మండనంబగు ముదిగొండయందుఁ
గట్టె నేదేశికాగ్రణి చేతఁ గంకణం, బలఖేచరులదైన్య మపనయింపఁ
గాంచె నేయారాధ్యపంచాననుం డన్య,మతవిభేదక్రియాచతురబుద్ధి
గీ. గరిమ నెలకొల్పె నేయయ్యగారి ఱేఁడు
తరలకుంఠంగ ధర శైవధర్మవృత్తి
యట్టి శ్రీమదుద్భటస్వామి యరుగుదెంచె
రాజకుంజరుఁడగు ముంజభోజుఁ గూర్చి. 123

మ. భసితోద్ధూళితదేహకాంతులు శరత్ప్రాలేయభానుప్రభం
బస చేయన్ బహుశైవలక్షణములన్ భాసిల్లుట న్మూర్తిశాం
తిసముల్లాసము నాఁ దలిర్చి యట ధాత్రీనాథునాస్థానరం
గసమీపంబున నిల్చె నుద్భటుఁడు శ్రీకంఠాపరాకారుఁడై. 124

క. చట్టలుఁ డా నురక భువిం, బుట్టినక్రియఁ దేజరిల్లుపుణ్యుని గురురా
ట్పట్టాభిషిక్తుఁ గన్గొని,పుట్టువునకు ఫలము గాఁగ భూపతి గాంచెన్. 125

గీ. పాయకుండినవాఁడొ ప్రాగ్భవమునందు
వలపురారాతి తెలిసినఁ దెలిపినాఁడొ
అట్లు వచ్చిన గురుమూర్తి యతఁడ యుద్భ
టాఖ్యుఁ డగుఁ గాఁగఁ దలఁచె నయ్యవనివిభుఁడు. 126

మ. మన మానందరసామృతైకకలనన్ మత్తిల్లఁ గంఠీరవా
సనముం బూర్ణనగంబుడిగ్గురవిరాజం డిగ్గి పాపౌఘమ
ర్దనమున్ దద్గురుపార్శ్వభూమిపదద్వంద్వంబుఁ గోటీరర
త్నవికాయోల్లలదంశుమంజరులచేతన్ గప్పె రాజిమ్ములన్. 127

గీ. పరవశుఁడై యిట్టు మఱి పాహి పాహి పాహి
యనుచుఁ బులకాంచితాంగుఁడై పలుకునృపతి
శేవ నియమించి యాగురులింగమూర్తి
పెక్కై శివరతియంచు సంప్రీతి భూతి. 128

క. అహితాంతకుఁడగు ధరణీ,మహిళాకమణుండు శంభుమానసపుత్త్రిన్
విహితసపర్యారచనాప్రహృష్టుఁ గావించె వినయభానురుఁ డగుచున్. 129

సీ. శరదిందుచంద్రికాచారువరిష్ఠలబ్ధి, యఖిలదిక్కులు నిండి యామరువాని
నిత్యప్రసాదమానితదేహసంపత్తి, మించి చూపఱల బొంకించువాని
అతిశాంతనిజకటాక్షాంచలసామగ్రి, తలఁపులోపలిశుద్ధిఁ దెలుపువాని
అమృతధారార్ద్రవాక్యశ్రేణిఁ బశువుల, నైనఁ దజ్ఞులఁ జేయఁ బూనువాని
గీ, పాపపుంజంబు శిథిలింప నోపువానిఁ, బుణ్యములపుట్టినిల్లనఁ బొల్చువాని
సకలశైవాగమార్థలక్షణధురీణు, నలఘువిజ్ఞాను నుద్భటుఁ బలికె నృపుఁడు. 130

క. వింటి నటమున్న యాముక్కంటికృప నిన్నున్న జేఁతు కౌతుక మొదవన్
గంటి భవాంబుధి గుల్ఫము,బంటి సుమీ నాకు నింకఁ బరతత్త్వనిధీ! 131

శా. ఆదిబ్రహ్మకపాలభూషణుఁ ద్రిమూర్త్యాత్మున్ శివున్ వహ్నిచం
ద్రార్కక్ష్మానిలభూమరుత్పథపయోయజ్వస్వరూపున్ జిదా
మోదున్ శంభు భజించి యోగిజనతాముఖ్యుండవై యున్ననీ
పాదాబ్జంబులు గంటిఁ బాశములచేఁ బట్టూడి శైవాగ్రణీ! 132

క. అజతుల్యాపారమహత్త్వము, నిజముగఁ దెలియంగ నోపఁ జేర్పను గనమిన్
గుజగుజయగు నాచిత్తం,బు జనస్తుత! బుద్ధి చెప్పి ప్రోవవె నన్నున్. 133

క. అఖిలాత్మకేది యింద్రియ,సుఖమారుఁడ వాదిశైవచూడామణి వు
న్ముఖమంత్రిఫలుఁడ వాగమ,సఖబుద్ధివి దేవ! నీవు సామాన్యుఁడవే? 134

ఉ. ఏమితపంబు చేసి పరమేశ్వరు నేకరీతిఁ గొల్చినాఁడవో
యే మునుపంటిపుట్టువున నిట్టిగురూత్తము నిన్నుఁ గంటి మ
త్కామిత మబ్బెఁ బాపములు గ్రాఁచితి ముక్తికురంగలోచనా
కోమలదృగ్విలాసములు గొల్లలు వట్టుదు నింకమీఁదటన్. 135

క. శివలింగము ధరియింపని, యవివేకికి నిహముఁ బరము వంద దనుచు వే
దవిదులు చెప్పఁగ విని విని, తపులుదుఁ జింతాభరంబు తత్త్వార్థనిధీ! 136

వ. కావున లింగధారణప్రకారంబును గురుశిష్యవర్తనంబును శివార్చనావిధానం
బును సవిశేషంబుగాఁ జెప్పి నన్నుఁ గృతార్థుఁ జేయవే యనుచుఁ బునఃపునః
ప్రణామంబులు గావించునృపసార్వభౌమునకు గురుసార్వభౌముం డిట్లనియె.

క. క్షితివర! నీయత్నము మెచ్చితి మల్ల తలంపు వలయు శ్రీకంధరుపైఁ
గృతపుణ్యుఁడ వీవు మహామతిగణ్యుఁడ వీశుభక్తి మరగినకతనన్. 137

క. ఈయంగన లీయాత్మజు, లీయర్థము లీదళంబు లిన్నియు దృణ
ప్రాయములు సేసి మదిలో, నాయిందూత్తంను నిలిపి తద్భుత మధిపా! 139

ఉ. భూరిసువర్ణపుష్పములఁ బూజ యొనర్చినవాఁడ వీవు కా
మారి మురారిబాణుఁ ద్రిపురారి మఖారి గజారిఁ బాపసం
హారి ననేకజన్మముల నట్టివిధం బొనగూడకుండినన్
వారిజనూతికైనఁ గనవచ్చునె శంకరుభక్తి భూవరా!. 140

సీ. హరున కర్పింపనియన్నంబుఁ గుడుచుట, కుచ్చితోచ్చిష్టంబుఁ గుడిచినట్లు
భవుని కర్పింపనిపానీయ మానుట, మానక యాసవం బానినట్లు
శివున కర్పింపనిపువ్వుదావి గ్రోలుట, కుణపధూపం బోలిఁ గ్రోలినట్లు
శంభుభక్తుఁడు గానిజడబుద్ధి నంటుట, గెంటక చండాలు నంటినట్లు

గీ. పశుపతికిఁ గానిపుణ్యంబు వట్టుటయును, బాపములు సేయుయత్నంబు వట్టినట్టు
లనుచుఁ బ్రాజ్ఞులు విజ్ఞాన మతిశయిల్ల, నన్ని తెఱఁగులఁ బూజింతు రష్టమూర్తి.

క. ఉత్తమకులజుండై గుణవత్తముఁడై వేదశాస్త్రవరశబ్దార్థా
యత్తమతి విజముగల లోకోత్తముఁ గురుఁ జేరవలయు నుర్వీనాథా! 142

క. శ్రద్ధాభక్తిసమృద్ధిఁ బ్రసిద్ధుండై చెప్పినట్ల చేయుచు నెందున్
గుర్విద్ధుండుగాక శాంతియు, సిద్ధాంతమువేయువాఁడు శిష్యతకుఁ దగున్. 143

క. శివదీక్ష లేక మోక్షముఁ, దవులఁడు జనుఁ డెంతవాఁడుఁ దనయంతనె యు
ట్లవుఁగాన భక్తిగలిగిన, భవదూరుఁడు లింగదీక్ష భజియింపఁ దగున్. 144

సీ, ధరణీశ! విను లింగధారణంబునకును, వివరింతుఁ గాలంబు విశదఫణితిఁ
గడుయోగ్యములు శరత్కాలవైశాఖముల్, జ్యేష్ఠఫాల్గునమార్గశీర్షసంజ్ఞి
తంబులు నెలలు మధ్యమములు మాఘంబు, నాషాఢమాసంబు నగుఁ గనిష్ఠ
ములు చైత్రమును బుష్యమును భాద్రపదమును, శ్రావణంబును నవరంబు లయ్యె
గీ, నుత్తమంబగు సూర్యచంద్రోపరాగ
కాలముల నిందిరంబగుకాలమైన
ధవళపక్షంబు బహుళపక్షువశమైనఁ
బంచమియు గ్రాహ్యములు సుమ్ము భవునిఁ బూన. 145

గీ. చవితి నవమిని షష్ఠి సప్తమిని బున్నమను జతుర్దశి దీక్షకు నువు గాదు
కడమతిథు లుత్తమములు శంకరు భజింప, నింకనక్షత్రయోగ్యత నేర్పరింతు.

సీ. మంచిది రోహిణి మఖ లెన్నయది యుత్తమము పునర్వసువు పుష్య మగుహితంబు
మృగశీర్షమును గాత్రివ్యా మగు హస్తపద్మిత్ర, పఠితంబును మృనూరాధ యుత్త
రోత్తరాఫల్గును లుత్తరాషాఢయు, శాస్త్రోక్తములు సాధుసమ్మతములు
రేవతి ముఖ్యంబు భావింప నూలయు, న్వాణంబు హరదీక్ష కవనినాథ
గీ, తానులందునఁ జరమైనరాశి విడిచి, మానితంబగు నచలతంబైనయుదియు
గురుబుధోదయకాలంబు లురగహార,ధారణమునకుఁ దగఁ బాపదూరగతుల. 147

చ. ధరణిప! ఇట్లు దోషరహితంబగుకాలమునందు నంబికే
శ్వరు ధరియించుపుణ్యుఁడు రసాస్థలిఁ జేతఁడుబంటి డొల్చి పెం
పరయఁగఁ బూర్వభాంసువున నానుషి రాస్యముఁ బూడ్చి యందుపై
నిరవుగ నొక్కవేది రచియింపఁదగున్ నలుమూల లేర్పడన్. 148

క. ఆయరుఁగుమీఁద వ్రాఁకి,ల్లాయతమగ నాలు గమర నతిరమ్యముగాఁ
జేయందగు శృంగారా,ధేయంబగు మంటపంబు ధీరవిచారా! 149

క. విలసితగోమయజలముల, నలికినతన్మంటపమున నైదగువర్ణం
బుల బియ్యముచే స్థండిల, మొనరింపఁగవలయు సుజ్జ్వలాలంక్రియతోన్. 150

గీ. మహితపుష్పోపచారసామగ్రిచేత, నిగ్గుదేరెడి ముత్యాలముగ్గుచేత
ధూపదీపాక్షతాదిబహూపచార,రచనచే నొప్పునందు సంరంభ మెసఁగ. 151

ఆ. కనకకృతములొండెఁ గాక వెండివయొండెఁ, గాక రాగివొండెఁ గాక మృణ్మ
యంబులొండెఁ గల్గినవి పంచకలశంబు, లమరమూర్తి నిలుపనగు నరేంద్ర! 152

చ. అలఘునవాంశుకావృతములై తగుతత్కలశంబు లన్నిటిం
గొలఁకునఁ జెర్వునం గలయుకుత్సితతోయములందు వేళకుం
గలబావి మంత్రపూర్వకముగాఁ గొని నిండఁగఁ బోసి వానిలో
వల మణు లెవ్వియైన నిడి పై నవతంతుగవాక్షముద్రికల్. 153

క. సవరించి చూతపల్లవ,నవదూర్వాంకురకనత్కనకవారదళా
దివిశేషభద్రవస్తువు, లవిరళముగ నిలుపవలయు నందులలోనన్. 154

వ. ఇట్లు తీర్థాంబుపూరితంబుగాఁ దర్శమంచితకలశపంచకంబున „ఓ మాపస్సర్వ„ యనువేదమంత్రం బావహించి సకలమంత్రసారంబును మునిజనమనఃకమలకర్ణికాపుష్పంధయంబు నగుపంచాక్షరం బున్ముఖంబుగావించి యీశానతత్పురుషాఘోరవామదేవసద్యోజాతంబు లనంబరఁగువామదేవువదనంబులకు నలంకరణంబులైయైమను నాలుగు నెనిమిదియుఁ బదుమూఁడు నెనిమిదియు ననఁగలుగుసంఖ్యాంప్రఖ్యాతంబులై విశిష్టంబులగునయ్యష్టాత్రింశత్కళాసంస్మరణంబు సేయుచుఁ బూర్వోక్తంబగుతండులస్థండిలంబునం దుత్తరాభిముఖుండై గురూత్తముండు కృతహోముండును, స్వస్తికపరిశస్తుండును, విభూతిపట్టభాసురుండును నగుశిష్యునకు నంగన్యాసకరన్యాసంబు లాచరించి త్రివారంబు తత్కలశవారి నతనియుత్తమాంగంబు ప్రోక్షించి యుత్కణంబ. 155

సీ. ఆపంచకలశంబులందు నొక్కటి శివకుంభంబుగాఁ బూని కోరి తీర్థ
సలిలధారలు చల్లి తోలఁచి గంధాక్షతంబులచేతఁ బూజించి నలుచెఱఁగుల
నాల్గుకుండలు నించి నడిమికుంభంబున, క్షీరంబు పోసి ప్రాచీస్థితంబు
దక్షిణస్థితము నుత్తరసంస్థితంబును, బశ్చిమస్థితము నై పరగువాని
గీ. తోన పెరుఁగును నెయ్యిని తేనియయును,బంచదారయుఁ గ్రమమునఁ నాదుకొల్పి
హెచ్చి యష్టాంగధూపంబు లిచ్చి శంఖ,కాహళాదికములు మ్రోఁతగడలుకొనఁగ.

వ. స్వస్తికవిస్తృతంబగు కూర్మాసనంబు నిర్మించి ప్రాణప్రతిష్ఠాగరిష్ఠంబులగు మంత్రంబులు తంత్రపూర్వకముగా నుపన్యసించుచు శంఖముద్రాముద్రితకరాంబుజుండై తచ్ఛిష్యు నుద్దేశించి „అపరియా స్పిద్ధిర„ స్త్వనుచుఁ దక్షహస్తంబు హస్తంబునం గుస్తరింపుచు „నయమ్మే హస్తో భగవా„ ననువేదమంత్రంబుతోడ నీరంధ్రతేజోవిరాజితంబును అశేషపాశతుట్యాకర్త్రణిమూర్తియును, విజ్ఞానపరిజ్ఞానపరిదర్శనదీపాంకురంబును, గంధపుష్పాద్యుపచారపూజితంబును హృద్య

నైవేద్యప్రహృష్టంబగు జ్యోతిర్లింగంబును "నకదాచిద్విరోజయే" త్తనునుఁ
బుష్పాంజలిపూర్వకంబుగా వినయైకధురీణుండగు శతనికి సద్గురుండు ప్రాణలిం
గంబు చేయవలయు నివి లింగధారణప్రకారంబు. 157

క. అన విని హర్షాశ్రులు కనుఁగొనలం దళుకొత్త రాజు గురురాజునకున్
బునరభివాదనములు ధృతి, నొనరించి యిట్లనియె వినయమూతమాననుఁడై. 158

చ. తెలిసితి లింగధారణవిధిన్ గురువల్లభ! గుర్వనుజ్ఞకున్
దొలఁగక శిష్యుఁ డెల్లపుడు ధూర్జటిలింగము గట్టి తాల్పులన్
నెలకొనఁ జేయఁగావలయు నీమది నగ్గణించి యాదరం
బొలయఁగఁ జెప్పవే యనుడు నుద్భటుఁడున్ నృపుఁ బల్కె నీ క్రియన్. 159

ఆ. పొక్కిలందునైన భుజమధ్యమునవైనఁ, గేలుదమ్మినైన ఫాలినైనఁ
గంఠసీమనైనఁ గఱకంఠు ధరియింపఁ,దగు నృపాల! వాఁడిగువఁ దక్క. 160

క. నావుడుఁ దద్గురుమణితోఁ, భూవిభుఁ డిట్లనియె భోగిభూషణ యమృత
ప్లావిత యగునీవచనశ్రీ వీనులఁ బొరసెఁ గంటిఁ జిరసౌఖ్యంబుల్. 161

గీ. భక్తులకువారియెడఁ గల్పపాదపంబు, పాదపగనియున్నని నొక్కిత్తియదుంగ వెలయ
భసితరుద్రాక్షధారణప్రాప్తమైన, పుణ్యమెల్లను వివరించి ప్రోవు మనుడు.

క. సర్వాంగస్థలయందును, సర్వేశుని లింగమూర్తి సౌభాగ్యకళా
నిర్వాహకు ధరియించిన,సర్వజ్ఞుల కిందు నందు సౌఖ్యము దొరకున్. 163

సీ. హరకంఠముఖులు సంయములును మనువులు, నెలకొల్పి రీశాను గళమునందు
బ్రహ్మవిష్ణుసురేశపావకాదులు దాల్చి, రుత్తమాంగంబుల నూర్ధ్వరేతు
నక్షపాదశిలాదహరదత్తముఖ్యులు, వహియించిరి సుదుల్ల వామదేవు
శక్తులు వందికేశపరిభృత్యాత్మవే,ములు పూని యురముల నలికనయను

ఆ. కొమరుసామి భృంగి కుంజరాస్యుఁడు మొద,లైనభక్తవరులు హరు ధరించి
రధికభక్తియుక్తి నాత్మీయకరపద్మ,పుటములందు స్వామి భువననాథ! 164

ఉ. అన్నృపుతోడ నిట్లనియె నాగమతత్త్వవిదుండు దేశికుం
డెన్నఁడు చేర్చినాఁడవు మహీవర! శైవరహస్యముల్ గనన్
మున్నొకటివాఁడ వింతియ విమూఢుల కీసమయంబు దుర్లభం
బెన్న మహావివేకనిధి వీవు కృతార్థుఁడ వెన్నిరీతులన్. 165

గీ. కపిలయును గృష్ణవర్ణయుఁ గంబునిభయు
ధూమ్రయును జాతపల్లవతామ్రరుచియు

నైనగోవులు గడివెట్ట నందితెచ్చి
భూతి చేయంగవలయుఁ బరిభూతవహ్ని. 166

సీ. సంతతైశ్వర్యముల్ సమకూర్చుటనుఁ దానె, హేతువై యునికి విభూతి యనఁగఁ
గవిసి పాతకములఁ గదిసి మెసఁగఁ జాలి, పరిఖ్యాతి గలుగుట భస్మ మనఁగ
శరదిందుచంద్రికాసారకాంతులు మీఱి, భాసనంబొందుట భసిత మనఁగ
శాకినీడాకినీసర్పాదిభయము చేరఁగనీక రక్షింప రక్ష యనఁగ
గీ. నాపదలనెల్ల క్షరణంబు నందఁజేయుఁ, జాలుమహిమఁ బరికాశించి క్షార మనఁగ
బూది యాహ్వయపంచకంబునఁ దలిర్చు, ఫాలలోచనఫాలనేపథ్యకలన. 167

వ. వెండియుఁ గపిలకృష్ణధవళరక్తధూమ్రవర్ణంబులఁ దగుపూర్వోక్తధేనువులు నందయు సుభద్రయు సురభియు సుమనయు సుశీలయు ననంబరగు పేరిగర్భంబుల నావిర్భవించి పరిఖ్యాతయగుట విభూతి భూతనాథుండు సద్యోజాతంబున వహియింపుట విభూతి యనియును, వామదేవంబున ధరియింపుట భసితం బనియును, నఘోరంబున ధరియింపుట భస్మంబనియును, దత్పురుషంబున నవధరింపుట క్షారంబనియును నీశానంబున నెలకొలుపుట రక్షయనియును బేరిక్షణీయయై వర్తిల్లుచు హాక్షలక్ష్మీదరహసితసుధానిష్యందంబు నానందం బగు వినుము 168

సీ. కైశోనఁదగు సర్వకాలంబుల విభూతి, నైమిత్తికములఁ బూనఁగవలయు
భసితంబు రక్ష దాల్పఁగ యోగ్య మాయాయి, యగ్నిహోత్రంబులయందు భస్మ
మనువగుఁ బూయఁ బ్రాయశ్చిత్తముల మోక్ష,విధుల సంభావ్యమై వెలయుక్షార
మిది భూతినిర్ణయం బిఁక విను రుద్రాక్ష,మహిమ వర్ణింతు నిర్మలగుణాఢ్య!
గీ. అలికనయనుండు మున్ను సురారిపురము
లోగదృష్టికిరాఁ జూచుచుండ నతని
నయనముల రాలుబాష్పసంతతులు ధరణి
వ్రాలి రుద్రాక్షములుగాఁగఁ బరిబరె నధిప!. 169

సీ. శిఖ నొక్కటియు మూఁడు శిరమునముప్పది, యాఱు మస్తముచుట్టునందుఁ గంఠ
పీఠి ముప్పదిరెండుఁ బృథులవక్షోవీథి, నేఁబది పదునొండు నేను బాహు
శాఖల పద్ధ్వయసంఖ్యలఁ జేతుల, నొండొండు వాటాఱు నొండుచెవుల
నవతియుం బదియునునాల్గు రెండులు నుప, నీతసూత్రింబున విధిసముక్త
గీ. మార్గమున రుద్రమణులు ధీమంతులైన, వారలకుఁ దాల్పవలయు భూవలయనాథ
యెన్ని దాల్చినఁ దత్ఫలం బెన్నఁ దరమె?, ... 170

ఉ. తలఁచినఁ గన్న విన్నఁ గరతామసంబుల నంటివం దమా
ఫలకమునంగుఁ దాల్చిన నభంగురముక్తికురంగలోచనా
చలదలసప్రసాదితలసద్వలమానకటాక్షవీక్షణం
బులఁ బవిత్రుఁ జేయుఁ దుదిఁ బూరుషు రుద్రమణుల్ నృపాగ్రణీ! 171

క. అన విని చరితార్థుండై, జననాథుఁడు గురుకులాబ్ధిశశి నుద్భటు న
ర్చనలఁ దనియించి దీక్షకు, ననుకూలుం డగుచునుండె నక్కాలమునన్. 172

చ. కుసుమితకాశ మంబుధరగోచనదూరనభప్రకాశ ము
ల్లసితమరాళి సస్యఫలలాభవిజృంభితపామరాళి శ్రీ
కస్యమరసారసంబు హృతవిభ్రమసింధురసారసంబునై
యసదృశలీలఁ బొల్చె శరదాగమ మాగమనాప్రమార్గమై. 173

గీ. కలువపూఁగోల యలదేఁటికలికినారి, సెనయుపుండ్రేక్షుధనువుతో నెక్కుద్రోచి
దర్పకుం డేచి విరహిచిత్తములు గలఁచి, గారవెట్టుచునుండెఁ దత్కాలమునను.

గీ. తొల్లి కలఁగినకొలఁకులనెల్లఁ దేర్చి, తనరుకుంభజునున్నతి ధార్తరాష్ట్ర
వినుతమై యొప్పెఁ గుంభజవిలసనంబు, ధార్తరాష్ట్రులచేఁ బ్రస్తుతంబుగాదె.

చ. కలువఁకవమ్మదావి నొడికంబుగఁ గైకొని పద్మకాననం
బులకడ గుంపుగట్టి కనుమోడ్చినయంచలఱెక్కమొత్తముల్
జలితములయ్యెఁ గావునఁ బ్రచారముఁ జూపి పరిభ్రమించి రా
త్రుల శరదాగమంబున మరుచ్ఛిశువుల్ విసరశ్రిఁ దోఁగుచున్. 176

క. కురిసెన్ గరిమద మంచులు, మొరసెన్ రాజనము దొండముక్కుపడియె వే
విరిసెం జలదంబులు దివి, నెరసెన్ యామినులఁ జంద్రనిర్మలరోచుల్. 177

గీ. హెచ్చి వగరలమీఁద దండెత్తునృపుల
సైన్యహయములఖురరజశ్చయము దమకుఁ
బ్రాణవిభుఁడైన వారాశి నలుగఁ జేయఁ
గాంచి చిక్కనగలి నదుల్ కార్శ్యమొందె. 178

వ. మెఱుఁగులు దీటుకొల్పుచనుమిట్టలఁ గమ్మజవాదితావులన్
బిత్తిఁదికిఁ ద్రొక్కువాసనల బేడిసమీలహసించుకన్నులన్
వలులకృషీవలాత్మజలవారణఁ బాడుచు రిందువంశజాత్
చెలికును రాజనంబుఁ గలచేలకడన్ శరదాగమంబునన్. 179

గీ. సకలజనములకు లోచనోత్సవము సేయఁ, జాలుతత్కాలమున రాజచంద్రమూర్తి
ముంజభోజుండు శివలింగమును ధరింప, యత్నమొనరించె నుద్భటునసుమతమున.

శా. పాటింపందగు నానువిన్నపము హృత్పద్మంబులం జాహ్నవీ
జూటుం దాల్చెద శుద్ధపంచమి మహీశు ల్వేగ మీ ర్వచ్చి నా
కోటన్ సత్కృప సేయఁగావలయు నంచున్ విశ్వవిశ్వంభరన్
జాటంబంచె నతండు గాలరులచే శైవోత్తమశ్రేణికిన్. 181

ఉ. అన్నృపువిన్నపంబు హృదయంబుల మిక్కిలిఁ బూని ప్రాప్తపం
చాననసన్నిభుల్ శమదమాఢ్యులు దేశికపుంగవుల్ దృఢ
జ్ఞానులు నేలయీనినపరిచారములన్ జనుదెంచి రాత్మతే
జోనివహంబులై నొరిగి సూర్యమరీచులు విన్నవోవఁగాన్. 182

ఉ. మిక్కిలికన్న చేత నొకమేటిత్రిశూలము పాఁపసొమ్ములున్
జక్కనవింటిజోదుమయిసానమురాచినచందనంబు నే
మిక్కవగాఁగ నుండునొకయింతియుఁ గల్గినవేల్పు దామయై
యక్కమనీయమూర్తులు ప్రియంబున పల్లకి కేఁగి రయ్యెడన్. 183

క. ఈయందమ్ముల నచ్చిన, యాయయ్యలపదసరోరుహములు గడిగి భూ
నాయకుఁడు పూజచేసి ము,దాయత్తస్వాంతుఁ డగుచు నంచితభక్తిన్. 184

గీ. ఇట్లు భయభక్తు లమర విధీరితార్చ,నములఁ దము సంతసిలఁ జేయునలినవైరి
కులశిఖామణిమస్తకునికొడుకు సకల,దేశికులు దీవనలఁ బ్రస్తుతింతు రిట్లు. 185

సీ. సింధుబల్లహురీతి శ్రీపతిపండితు,మరియాద భూపదమాచిదేవు
నట్లు మహాకాళునకువున నల్లక,ల్కదబ్రహ్మశేవఁ గక్కయవిధమున
శూలదబ్రహ్మయ్యచొప్పున బిబ్బబా,చనలీల వీరనాచాఁకుపోల్క
కదిరెరెమ్మయగారికైవడిఁ దెలుఁగేశు,మహాణయ్యచందాన మాచిరాజు

గీ. కరణి మాళిగమారయ్యగతిఁ దెలుంగు
జొమ్మనార్యునివడువున సురియచౌడు
పగిది బసవేశ్వరునిమాడ్కి భక్తియుక్తి
శంభుఁ బూజించి బ్రతుకు రాజన్యచంద్ర! 186

గీ. అనుచు దీవించి భూపాలు నాదరించి
మహిమ నిల కేఁగి రగ్గురుమండలేశు
లమ్మహీభర్త తమ కిచ్చునమితవస్తు
సముదయమునకు మదిఁ బ్రహర్షంబు నిండ. 187

క. అంతట సాగరకాంచీ,కాంతుఁడు శ్రీకంఠుఁ బూనెఁ గల్యాణవిధా
కారింతమగుదినము చనుదే, నెంతయు హర్షించి పురి సమిద్ధవిభూతిన్. 188

వ. అలంకరించుటకు ఫణిహారులచేతం జాటించిన. 189

క. కట్టిరి మణితోరణములు, పెట్టిరి ముత్యాలముగ్గు పృథులధ్వజముల్
చుట్టిరి సౌధంబులఁ దత్పట్టణమునఁ బౌరులెల్లఁ దమతమయిండ్లన్. 190

క. ఆవేళ బహుళశృంగా,రావాసములై చెలంగె నద్భుతభూతిం
దేవాలయములు పద్దురు,దేవాలయములును భక్తిదేవాలయముల్. 191

సీ. అపుణ్యదివసంబునందుఁ బ్రభావతీ,వంభవుం డవితథారంభుఁ డగుచుఁ
గమనీయతీర్థోదకములఁ దానంబాడి, వెన్నెలసుఁగుల విన్నుఁబుచ్చు
రమణీయశుభ్రవస్త్రములు మెచ్చుగఁ గట్టి, భసితాక్షమాలికోద్భాసి యగుచు
వసమాత్మప్రతిపచ్చు నతులమూర్తుల శైవ,లాంఛనధరుల నల్లన భజించి

గీ. శంభులింగంబులకుఁ బ్రపూజలు ఘటించి
తనగురూత్తమునుచేఁ బ్రసాదంబు వడసి
యరిగె బహుతూర్యరవము లంబరము నిండ
భర్గనికటంబు దగుమంటపంబు గుఱిచి. 192

వ. అట్లు చనిచని యాఖండలకోదండదండంబునం దొరఁగుపరిభామండలంబు గండడంచునగణితతోరణంబులవలనను శాతమన్యవశిలాశకలకీలితంబులై యకాలతమోజాలంబు విశాలంబుగాఁ గలిగించు వలఘుపలభులవలనను, మధ్యందినమార్తాండమండలంబుం గొడగించి విజృంభించుశతకుంభకుంభంబులవలనను, నాశావకాశంబులు వాసించు కాలాగరుధూపమాలికలవలనను, నలుమిగిలి విశుద్ధకామధ్వజాంచలగండూషితసుధాంధస్సింధుపయోభరంబును, జగుద్వారభాసురంబును, జతురశ్రవిస్తృతవేదికంబును, సమస్తప్రశస్తతీర్థోదకపరిపూరితకలశపంచకంబును, గాంతాకరార్పితకర్పూరనీరాజనాదివిరాజితంబును, గమాగ్రపల్లవప్రముఖనిఖిలభద్రపదార్థసార్థప్రేక్షణీయంబును నగుదీక్షామంటపంబుఁ బ్రవేశించి యథాకాలంబును యథాశాస్త్రంబును నగునట్లు విభూతిపట్టహోమాదికృత్యంబులు గుర్వనుజ్ఞ నఖర్వభక్తి నొనరించి వినిద్రాస్యాంతుండై ధరణీకాంతుండు మహితమంత్రధారాపారంబుఁ గర్ణపుటీకుటుంబిగా నాకాంక్షించునవసరంబున. 193

క. సాక్షాదలికాక్షుం డగు,నక్షయపుణ్యాత్ముఁడైన యగ్గురునాథుం
డక్షుద్రమంత్రవిద్యా,దక్షతుఁ జేయం దలంచి రాజోత్తమునన్. 194

సీ. వామాంకవిన్యస్తవామేతరకరాంబుజయు నవరక్తోత్పలయుతవామ
హస్తయు...నగుతనప్రియకాంత, మెఱుఁగారుపాలిండ్లమీఁదిచాయఁ
డాకేలు తా మెడ(?)పైకొల్పి చొక్కుచుఁ, బరశువు మృగమును వరము నితర
శయముల ధరియించి సాంద్రరసర్వాకల్ప, భాసమానాంగుఁడై పరిఢవిల్లి
గీ. లలితమాత్కారణాంశులు తొలుకరించు, మేనఁ బుష్పాస్త్రవిలసనోన్మేష మమర
హరివరాసనాసీనుఁడైన, పార్వతీశుఁ బ్రాసాదపంచాక్షరీశుఁ గొలఁది. 195

చ. పరశువు ఖడ్గముల్ నిశితబాణము శూలము దక్షిణస్ఫుర
త్కరములపైఁ దనర్ప హితఖండనఖేటధనుష్కపాలముల్
బరువడి వామహస్తములపైఁ జెలఁగన్ నలువారుమేను భీ
కరవదనంబుఁ ద్ర్యక్షములు గాంచనవర్ణజటల్ తలిర్పఁగాన్. 196

చ. కరయుగళంబునన్ భుజయుగంబునఁ గర్ణయుగంబునం బదాం
బురుహయుగంబునం గటిని బొల్పుగళంబునఁ బార్శ్వసీమలన్
శిరమునఁ గుక్షి వాల్గువది జిహ్వఁ గరాబ్జములన్ వహించుశ్రీ
భరితు నఘోరమూర్తి మనుభిగ్గ నఘాంతకుఁ బ్రస్తుతింపుచున్. 197

వ. వెండియుఁ దక్కినశివమంత్రంబులం గలసారంబుఁ బరిగ్రహించి గురుండు
శిష్యునకు నుపదేశించిన. 198

చ. ఒకర నిశావసానసమయోదితభాస్కరునందు నుండి చ
య్యన దిగి దీప్తి ఫుల్లజలజాంతరముం దగఁ జొచ్చునట్లు పు
ణ్యవిధి యనంగ నొప్పు గురునాథుమొగంబున నుండి మంత్రవి
ద్య నృపుమొగంబుఁ జొచ్చె విమలాకృతి నగ్నికణావదాతమై. 199

క. గురుమంత్రవిద్యచే నృపు, కరస్థలాధీనకాలకంధరలింగో
దరముఁ బ్రవేశించె మనో, హరమగునొకదివ్యతేజ మద్భుతభంగన్. 200

వ. ఇట్లు కృతలింగధారణుండై ధరణీరమణుండు దజగవవాణాసనపూజావశా
యణుండై. 201

క. త్రిణయన! భక్తసులభ! స, ర్వనిలింపాత్మక! దయావివర్ధన! నాపై
నమరాగం బొదవఁగఁ జయ్యన నీలింగంబునందు హత్తుము వేడ్కన్. 202

క. అలధరణీధరశరవర, నిలయ! మహైశ్వర్యధుర్య! నిటలాక్ష! విని
ర్మలదేహ! పార్వతీప్రియ!, నెలకొను మీయాననమున నెయ్యముతోడన్. 203

క. గానప్రియ! విష్ణుకళ,త్రా! నిరుపమ! నిత్య! రాజరాజసఖ! హరా!
సూనాశుగహర! గౌరీశ, భానుశశాంకాగ్నినేత్ర! పాద్యము దీనిన్. 204

క. మధుమథనదృగర్పితపద, విధిశీర్షసరోజభేదవిధిచణహస్తా!
విధుకాంతవర్ణ! శివ! జగ,దధినాథ! పరిగ్రహింపు మర్ఘ్యము దీనిన్. 205

క. అణిమాదిగుణాన్విత! భవ!, ఫణివల్లభహార! దివిజభర్తృనమస్యా!
గణనాథ! నీలలోహిత!, ప్రణుతాచమనీయకంబుఁ బాటింపు దయన్. 206

క. తుహినగిరిసుహితృపాణి,గ్రహణప్రీతాత్మ! భూతగణవృతరాజ
త్సహితశతకోటితేజో,మహిత మదిం బొడము విహితమజ్జనలబ్ధిన్. 207

క. అజ్ఞానతిమిరభాస్కర!, విజ్ఞానవిలాసజనక! విశ్వేశ్వర! స
ర్వజ్ఞ! నిజభక్తవత్సల!, ప్రజ్ఞాధిక! కొమ్ము వస్త్రరాజము దీనిన్. 208

క. విపరీతవికృతఫణివర!, ఉపనిషదర్థస్వరూప! యోగిజనధ్యే
యపద! సువర్ణకృతం బగు,నుపవీతముఁ దాల్పు మిదె సముజ్జ్వలమూర్తీ!. 209

క. జన్మజరామృత్యురహిత!,చిన్మయ! లోకేశ! యీశ! శీతాంశుకళా
భృన్మకుట! గంధ మిదె ప్రే,మ న్నము మన్నించి కొనుము మఖవిధ్వంసీ!. 210

క. పవనశిఖితరణిశశిజల,పవనకృదాకాశభూమిసంభృతమూర్తీ
భవభూధరభిదుర! సదా,శివ! యీయక్షతలమీఁదఁ జిత్తం బిడవే. 211

క. పంచానన! రుచిధిక్కృత,పంచానన! విజిత! దేవపతిసంస్తుత్యా!
పంచాననావతర! హర!, పంచప్రేతేశ! పువ్వు లుంచెదఁ గొనుమీ!. 212

క. శ్రీకంఠ! దివ్యనై భవ!, ప్రాకట... మనూత్తరనివేశరతా!
లోకాధీశ్వర! సురసిం,ధ్వాకల్ప! ప్రధూప మిది ప్రియంబునఁ గొనవే!. 213

క. పాపహర! దేవదేవ! వి,రూపాక్ష! కృపాకటాక్ష! రుద్ర! మహేశా!
తాపత్రయ సంహారక!, దీపము లర్పింతు దయ మదిం గనుఁగొనుమీ!. 214

క. దండధరమథన! కుండలి,కుండల! దివిషన్మహీధ్రకోదండ! సుధీ
మండలనీరజవనమా,ర్తాండా! నైవేద్య మిది ముదంబునఁ గొనవే. 215

క. లంబోదరజనక! బుధా,లంబ! విరూపాక్ష! మోక్షలక్ష్మీప్రద! చ
ర్మాంబర! యాంబరకుంతల!, తాంబూలము మీకు నర్పితంబగు మాచేన్. 216

క. అక్షీణపుణ్య! పవనా,ధ్యక్ష! మహోక్షేంద్రవాహ! ధరణీరథ! ప
ద్మాక్షాశుగ! నేఁ జేయు ప్ర,దక్షిణములు చిత్తగింపు దయ నిగమహయా!. 217

క. శ్రీకంధర!మునివల్లభ!, మాకాంతవనీవసంత! మలహర! రమణీ
యాకార! నమోవాక్యము, చేకొను నే నీకొనర్తుఁ జిరతరభక్తిన్. 218

క. అని షోడశోపచారము,ల నిటలనేత్రుని భజించి లాలితపుణ్యాం
బునిధి యగుముంజభోజుఁడు, గనుఁగొనియెన్ దక్షిణంబు కల్యాణంబుల్.

క. జితపాశదేశికోత్తమ,కృతదీక్షుం డగుట నిట్లు కృతకృత్యుండై
క్షితివల్లభుండు రేఁడవ,శశికంఠుఁడు పోలె నఖిలసేవితుఁ డయ్యెన్. 220

గీ. ఉక్తదక్షిణ నారాధ్యు భక్తిఁ దలఁచి, సకలజంగమగురురాజశైవసముద
యముల నర్హసపర్యల నలరఁజేసి, నిత్యసౌభాగ్యమయమూర్తి నెగడె నృపుఁడు.

ఉ. మానితమూర్తి భూపతి యుమాపతి నీగతిఁ బ్రాణలింగముం
గా నొనరించి పుణ్యములకందువఁ గాంచి దయార్ద్రచిత్తుఁడై
మానుషలోకముం బెనుచు మంజులకీర్తులు మిన్నుముట్ట వి
ద్యానిధి యుద్భటుం గురుకులాగ్రణి రాజ్యధురీణుఁ జేయుచున్. 222

క. పలు దుడి విధాత యాదిగఁ, గలవిశ్వమునందుఁ గాలకంఠుఁడు గౌరీ
లలనామనోహరుని మదిఁ, దెలిసి యతం డేలు వసుమతీవలయంబున్. 223

సీ. భూరివివేకంబు పుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
బంధపాశకేలియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
పుణ్యంబుఁ దెలివియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ,గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
భూతదయాప్తియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
గీ, బుద్ధియును బుట్టినప్పుడె పుట్టె నెనరుఁ, గలసి కాకున్న నొరులకుఁ గలదె యిట్టు
లనుచు నఖిలంబుఁ దనుఁ గొనియాడుచుండ, బల్లహోదులరీతిఁ బ్రాభవముఁ దాల్చె.

శా. కామక్రోధములం ద్యజించి మమతన్ ఖండించి శైవాగమ
ప్రామాణ్యంబు పరిగ్రహించి ధరణీ భక్తాళిసంరక్షణన్
సామర్థ్యంబున రాగివర్తనమునన్ సంపూర్ణవిజ్ఞానసం
ధామాన్యస్థితి మించె భూపతి సమస్తంబున్ మదిన్ మెచ్చఁగాన్. 225

మ. అరిసంహారము శైవనిర్ణయకథావ్యాసక్తియున్ సద్గుణ
స్ఫురదత్యద్భుతధర్మసంగతియు నేపొద్దున్ వెలిన్ లోన ని
ర్భరతన్ బెంపువహింప రాజసమునన్ భాసిల్లునావల్లకీ
పుర మింపొందఁగ ముంజభోజుఁడు బుధాంభోజాతహంసాకృతిన్. 226

క. నలినీపత్రము వంటని, సలిలకణంబట్లు తగులు చాలించి ధరా
స్థలి నిట్లు ప్రోచుహిమకర, కులసంభవుఁ డైనరాజగురుఁ డీకరణిన్. 227

క. సుక్షేత్రంబునఁ బడమన, నిక్షేపం బైనవిత్తు పెటి నీయెడ నా
యక్షీణమంత్రవిద్య మ,హాక్షణకరలీలఁ బొదలె నవనీశ్వరుఁడున్. 228

వ. ఇట్టి శిష్యునిం జూచి గురుం డిట్లనియె. 229

చ. సమనుఖమోదియై వినయసంగతుఁడై శుచితాభిరాముఁడై
యమరిననీ తెఱంగు సుఖణాత్మ్యవశం బగు మాద్బ్రశేరితా
గ్రహమువు మీఁదనుం బ్రబలినట్టి తెఱంగున గూర్చ్చ శారికే
శమునకుఁ బోసినట్టి సలిలంబు విధంబున భూపురందరా. 230

సీ. సమవత్సపాతనిశ్చలభక్తియుక్తిధ, ర్మార్థకామంబుల నాదరించి
దుష్టనిగ్రహమును శిష్టరక్షణమును, నిత్యకృత్యములుగా నిర్వహించి
సక్రిక్చందనాదిపారవిదూరభోగంబు, లాలసి యొల్లమిగాఁగ నొందఁ జాలి
అపరిమత్తత్వంబు వందఁ బాహ్యాశ్యంత,రములల శాత్రవులగర్వం బడంచి
గీ. జలధివలయితవసుమతీస్థలము నొక్క, పురముఁ బ్రోచుతెఱంగునఁ బ్రోవ నేర్చి
యొప్పు నినుఁ బోల నేర్చునే యొక్కరుండు, భూరిరుచిరాజ! శ్రీముంజభోజరాజ!

క. నీవంటిశిష్యుకతమున, నావంటిగురుండు నిత్యవశ్యయశశ్శ్రీ
శ్రీవంటియఘపయోనిధి, నావంటినకరణిఁ గడుచు నరనాథమణీ! 232

క. శిష్యుఁడు పాపము చేసిన, దూష్యస్థితి గురునిఁ జెందుఁ దోరపువేఁకన్
శిష్యుఁడు పుణ్యము సేయ న,దూష్యస్థితి గురునిఁ జెందుఁ దోరపువేఁకన్. 233

వ. కావున శిష్యునిపుణ్యపాపంబులు గురునితలయవి యగు కాన యుత్తమశిష్యుండు గలుగుట గురునిభాగ్యంబ శిష్యుం డనుత్తముం డగుట గురునిదౌర్భాగ్యంబు యని వేదవిదులు చెప్పుదు రీవు సచ్ఛిష్యుండ వగుటంజేసి మా కదృష్టంబయ్యె నదియునుంగాక. 234

ఉ. ఏలరె? మున్ను భూపతుల లనేకులు రామయయాతిముఖ్యు లీ
నేలయ నీవు ప్రోచునది నేలయ యిట్టియశంబు నిట్టియు
త్తాలతరప్రభావమున దక్షత నొందిరె నీక్రియన్ మహీ
పాలలలామ! నీకయినభాగ్యము వర్ణనసేయ శక్యమే? 235

శా. నీవున్ జేరమభూనరాదులగతిన్ నేత్రత్రికయోద్భాసిలో
కావాసుం గరిచర్మవాసు భువనైకారాధ్యు నిమ్మేనితో

సేవావృత్తిఁ బ్రసన్నుఁ జేసి దిశలన్ శ్రీపూర్ణశక్తిత్రివ
ణ్యాకేశంబున నిల్పఁగాఁ గలవు తథ్యం బిందువంశాగ్రణీ. 236

చ. అనుటయుఁ గృతప్రణాముఁ డయి యగ్గురు నిట్లని పల్కె ముంజభో
జన్య పతి యి ట్లనం దగునె శైవగురూత్తమ! నీకృపారసం
బునఁ దగఁ జెట్టుఁగట్టఁ గనుపొందుట చిత్రమె మంగళంబు తె
ల్లను సుకృతాధిపుం గొలుచులాభము గల్గినఁ గీర్తి గల్గదే ?. 237

ఆ. వెలఁగి పుత్త్రనిర్విశేషంబుగా నన్నుఁ, బ్రోచునీప్రభావమునన కాదె
ఇట్టివైభవంబు నిట్టిసౌభాగ్యంబు, దొరకె నాకు నిఖిలగురువరేణ్య. 238

ఉ. వారక పేర్మి నాకి యుపవాసఫలం బెడలించునట్లు ని
స్సారము లైన యిజ్జగతిసౌఖ్యములన్ మది దూర్యమొంది వి
స్తారియశుంబు దూరమని శంక వహించియు మీయనుజ్ఞ కుం
దారక పూనినాఁడ వసుధాభరమున్ గురుచంద్రశేఖరా! 239

ఉ. సేవకలోకముం బొదలఁజేటయుఁ కై చరకల్పభూరుహా
శ్రీవహియించునీపదముఁ జేరినవాఁడఁ గృతార్థుఁ జేసి సం
భావనఁ బ్రోచు నన్ను భవబంధము పైఁ దగు లూడ్చి నావుడున్
భూవరుఁ గ్రమ్మఱం బలుకు భూనుతుఁ డుద్భటమూర్తి యాక్రియన్. 240

గీ, అన్న! విశ్వాసమొసరించు మస్మదీయ,వాక్యమున సంశయము మాని వసుధఁ బెద్ద
కాల మభిరక్షణము చేసి కడు భజింపఁ,గలవు కైలాసనాథు శ్రీకంఠు నభవు.

వ. అని యుద్భటారాధ్యుండు ప్రియశిష్యుండగుప్రభావతీశనయువైరాగ్యంబునకుఁ
బరిహారంబు గలిపి రాజయోగిలక్షణంబులం బ్రేక్షణీయుండ వగు మని నియమిం
పుడు నప్పుడమిఱేఁడును «గురో రాజ్ఞాం నలంఘయే,, త్తనున్యాయంబున నశేష
భుజాభుజగాధినాథుమై ధరావలాలోహ విశ్రమింపం జేసి ప్రజాపనసమర్థుం
డయ్యె నిట్లు. 242

సీ. ఇందుశేఖరముచే నేమూర్తి దీపించు, నామూర్తి దానరై యతిశయిల్లి
ఇభచర్మపటమున నేమూర్తి గొమరారు, నామూర్తి దానరై హరువు చూపి
యిల రథంబుగఁ బన్ని యేమూర్తి జయమొందు,నామూర్తి దానరై యమువుమిగిలి
యిక్షుధనుర్మూర్తి నేమూర్తి పైఁబూయు, నామూర్తి దానరై యయయు గల్గి
గీ, యాయన్నయుద్భటగురునాథునకు గ్రికలుప
కరటికంఠీరవస్వామిచరణయుగళి

తనకు నిహపరఫలసిద్ధిజనని గాఁగ
భూమిఁ బాలించు శ్రీముంజభోజమూర్తి. 243

క. పరహృదయకమలకర్ణిక, గురుచరణద్వయము నిలిపి కువలయరక్షా
చరణమునఁ బొదలుఁ బ్రమథే,శ్వరతనయుండు ముంజభోజనవిభుఁ డెలమిన్.

క. చరలింగమూర్తియగు నా,గురుదేవుని సింహపీఠిఁ గూర్చి విడి త
చ్చరణాంభోరుహములకును, బరిచర్య యొనర్చు నవనిపతి యనుదినమున్. 245

ఉ. అంత మనంబులోనఁ బ్రముదారఁ దలంచు మహాత్ముఁ డుద్భటుం
డంతకవైరి దప్పిలిచి యాత్మఁ గఠోరతరోక్తి శప్తులై
చింతఁ గలంగు ఖేచరులఁ జేర్పు మదాకృతి నంచుఁ దొల్లి యు
గ్యాంతదయార్ద్రచిత్తుఁడయి యాగతి నాడినమాట లీక్రియన్. 246

మ. నిలిచెం ధారుణి శైవధర్మము సముత్కర్షంబుతో దుర్మతం
బులు బౌద్ధాగమముఖ్యముల్ సడలె శ్రీపూర్ణాత్ముఁడై శంభుప
ద్జలజాతద్వయభృంగ మితఁ డన నోజన్ ముంజభోజక్షమా
లలనాధీశుఁడు నాదుశిష్యుఁ డయి యుల్లాసంబు నొందెం ధృతిన్ 247

క. మఱియుం దక్షిణపను లర,మఱ యొకయింతయును లేక మలహరునాజ్ఞన్
నెఱి ఫలియించె ధరాస్థలి, నుఱక వసింపంగ నాకు నుచితం బగునే? 248

మ. వలదా యింక లలాటనేత్రపటుతీవ్రక్రూరకీలానలా
ర్చులచేఁ బ్రేలుచు నానిమిత్తమున దూరూపంబులం బాయఁగాఁ
గల మంచుం గడుఁ గాంక్షలన్ బొదలుతద్గంధర్వులన్ బ్రోచి వా
రలు నోలిన్ సమయాబ్దముల్ గడపి రౌర్వంజాలి నీచత్వమున్. 249

చ. అని కృతనిశ్చయుం డగుచు సద్గురుకుంజరుఁ డొక్కనాఁడు పా
వనసలిలంబులం దడిసి వచ్చి విశుద్ధతిరస్థలంబునం
దనుపమభస్మరుద్రమణు లాదిగఁ గల్గిన శైవచిహ్నముల్
తన మెలరంగఁ దాల్చి పురమర్దనలింగముఁ బ్రాణలింగమున్. 250

శా. హస్తాబ్జంబున సంగ్రహించి పరభద్రాసీనుఁడై జాతవే
దస్తారాధిపభానుభానువులకున్ దానైక్యుఁడై యొప్పత
న్నిస్తంద్రోజ్జ్వలమూర్తిపై విషయముల్ నెక్కొల్పి యోగంబుచే
మస్తోద్భేదము చేసి జీవితముసంబంధంబుఁ ద్రోచెన్ వెసన్. 251

సీ. ఆమహాయోగిబ్రహ్మరంధ్రాంతరంబు, వెడలె శతకోటిరవిదీప్తివిలసనంబు
గలుగుతేజం బొకండు తత్కరతలేశ,లింగమును గూడి హరుఁ బొందె లీల నెగసి.

క. జితభవబంధనులగు తత్త్వతు లధికులు శాస్త్రప్రసరణిఁ దత్తనువుల్
చతురత శైవజ్ఞానాహుతిగా భావించి రంత యోగ్యప్రాజ్ఞుల్. 253

ఉ. అప్రమహనీయమూర్తితనువందలిధూమము సర్వదిక్కులన్
గ్రమ్ముచు మీఁద రాలు నమరద్రుమనిర్గతపుష్పవృష్టిగం
ధమ్ములతోవి గెల్చి పటధామవిహారుల నప్పికాచయం
దమ్ములఁ గప్పె నీలజలదప్రతిపత్తిమహాస్వహాయమై. 254

గీ. సిద్ధరసమున వేధించు చెనఁటిలోహ,దళము లమలసువర్ణత్వకలన వెలుఁగు
నట్లు ఖేచరు లుద్భటునంగధూమ,సంగమునఁ జేసి శంభువేషములఁ గనిరి. 255

సీ. చాలపరివాళరుక్పాటచ్చరంబులౌ,జడల సైంధవకళల్ చెదఁగుకొనఁగ
బంధురపరిణద్ధకంధరాంతరములఁ, బసిమి దేరెడిచేఁదువిసము లమర
ఘనకటాటాభవతుఃపీఠికలమీఁద, వెరకొన్న పెనుపాఁపసతులు చేరయు
శరదభ్రవిభ్రమాకారవిగ్రహంబులఁ, గంతుభస్మాంగరాగములు గ్రమ్మ

గీ. పజులు డాకాళ్లయందు నైపస్వతంత్ర
తాపసంక్షోభకరబిరుదప్రకీర్ణ
ముద్ర లింపొందఁ దద్రుద్రమూర్తిఁ దాల్చి
నిలిచె గంధర్వతతి వెండిరుచులు చెలఁగి. 256

గీ. అగురుం డిట్లు దేవరయందు నైన,రాత్రి గంధర్వపతి చిత్రరథుఁడు వచ్చి
తెలివిలోఁ దుత నెందైనఁ దిరుగ నటకి,తంబు చని వేమఁటి నటేంద్రంబు డాయ.

క. కాయలు రాల్చినమావిడి,సోయగమున నిట్లు మిత్రహాస్యం బగుచున్
దూయనితద్ధ్వజముఁ గని, హా యనుచున్ గుండె పగిలి యతివిహ్వలుఁడై. 258

మ. పిలుచుం జాట్టల బంటులన్ సుభటులన్ బేర్గ్రచ్చి యుందంద లోఁ
గలఁగుం దూలు విధాత నన్నుఁ గరుణం గావంగ రావే పురా
చలకోదండ! యటంచు మ్రొక్కుఁ బొరలున్ సర్వంసహన్ గన్నుఁగో
నల నశ్రుల్ జడిచూప బిట్టొరలు గంధర్వేశ్వరుం డెంతయున్. 259

ఉ. మోచితి నుగ్రశాపభరమున్ శతదివ్యసమంబు లన్నియున్
జూచితి నష్టభోగములు చూచినవారలు నవ్వ నుద్భట
శ్రీచరణాంగధూమములు చెందుట గానమి యీమనంతకున్
గాచి కృపాళి కిచ్చినవరీకారము దోఁచె మదీయసిద్ధికిన్. 260

క. తమతలఁచినయత్నంబులు, సమకూరుచునుండు నెపుడు సత్కర్ములకున్
దమతలఁచినయత్నంబులు, సమకూరవు దుష్టకర్మసంఘమ్ములకున్. 261

క. నమ్మితి శంకరువాక్యము, నెమ్మనమునఁ బడ్డపాటు నిష్ఫలమయి నా
కమ్మలికంబు ఘటించెఁ బ్రి,యమ్మగు నే నన్ను సేఁప నబ్జజ! నీకున్. 262

వ. అని యనేకప్రకారంబుల వితథమనోరథుండై చిత్రరథుం డాక్రందనంబు సేయ నయ్యర్ధరాత్రంబునందు గురువియోగవ్యథాదోదూయమానమానసుండై యామ్మలింపుచుఁ గ్రమ్ము వేదనల నపగతనిద్రుండగు ముంజభోజనరేంద్రుం డయ్యాక్రోశం బాకర్ణించి చంచలించి యిది యేమిపరిదేవనంబొక్కో? యిప్పితృవనభూమినుండి యుడుగక విడువనికోలంబై యతివేలంబగుచు సముద్రఘోషంబునుం బోలె భీషణంబగుచు వీతెంచుచున్నయది దీని నరయుదముగాక యని కాలభైరవంబగు కరాళకరవాలంబు కేలం గీలించి శైలశృంగంబు డిగ్గు సింగంపుఁగొదమయుం బోలె హర్మ్యంబు డిగ్గనుఱికి పిఱికిదనంబు వోఁడఁజిమ్మి తత్కృపాణప్రభాపటలంబులం దమస్సముదయంబు విరియింపుచు నొక్కరుండ యుత్కటదళుకొత్త నిర్ణిద్రవేగంబున రుద్రభూమి డాయం జని తద్రోదనంబునకు నాదికారణంబగు నిశాచరు నుదారప్రభావాతిశయంబునం జేసి కనుంగొని జాలి యతని నుద్దేశించి యిట్లనియె. 263

ఉ. ఎవ్వఁడ వీవు ధైర్యమతి యేడ్చెద విచ్చట నెద్ది కారణం
బెవ్వఁడు నిన్ను నిక్కృపత నింటనుచేసెను నేఁటిదాఁక నే
నెవ్వరి నిట్లు దుర్దశల కెక్కఁగఁ గన్గొనఁ జెప్పుమన్న వాఁ
డవ్విభుతోడ నిట్లనియె నల్లన గద్గదకంఠనాళుఁడై. 264

క. ఏమని చెప్పుదుఁ జెప్పిన, నేమి యొనర్పంగఁ జాలు దీవిధి భువన
స్వామి యగునట్టియీశ్వరు,చే నును నియమింపఁబడిరొఁ ధీరపుణ్యనిధీ. 265

క. ఏపుణ్యసాధ్వికడుపున, నేపురుషవతంస పుట్టువొందితి వహ్వా
త్తాపంబు వాపె నీపలు,కాపాదితనవసుధారసావిష్కృతియై. 266

చ. అనఘవిచార! నాదు తెఱఁ గంతయుఁ జెప్పెద నీదు పేరు పెం
పును వివరింపు నా కనుడు భూవరుఁ డిట్లను ముంజభోజుఁ డన్
జనపతి నేను విశ్వబుధసంఘనుతంబగు నిప్పురంబు నా
యునికి దగన్ మదీయగురుఁ డుద్భటుఁ డారయ భూతపుంగవా. 267

వ. ఏను గురువియోగంబునం జేసి గాసిల్లి వినుగుచు నిష్ఠ్ర(దదుఃఖంబున నిద్రలేక యేకతంబ యొక్కహర్మ్యస్థలంబున మేను వైచియుండునవసరంబున నీయాశ్రమ దవంబమంద బగుచు వినంబడిన దీని నరయుదముగాక యని సహాయంబుగా వచ్చితిఁ బొచ్చెంబుగాదు నీ తెఱంగెఱింగింపు మనుడు నయ్యంబరచరుండు హర్షాంబరంబులు మనంబునఁ బెనఁగొన ససంభ్రమంబుగాఁ బలికెంచి కృతవందనుండై భూపురందరున కిట్లనియె. 268

క. జనవర! మును వారువలనఁ, వినియుండుదు నీప్రశస్తి వినుటకు ఫలమై
కనుఁగవకుం దోఁచితి విఁకఁ, గనుఁగొంటెని శాపమోక్షకల్యాణంబున్. 269

సీ. వినవయ్య! భూప నావృత్తాంతమెల్ల గంధర్వనాథుఁడఁ జిత్రరథుఁ డనంగఁ
బరగినవాఁడ మున్వరమేశ్వరున కొక్కనెపమున ద్రోహినై కుపితుఁడైన
యద్దేవుకినుకఁ జయ్యనఁ బిశాచాకృతిఁ, జేరితి నాతోడివారు నేను
జేరి తత్కృపకల్మి శ్రీయుద్భటారాధ్య,గురుకరుణాధామంబు వొరయునాఁడె
గీ, శాపమోక్షంబు గాంచునిశ్చయము వడసి, యావటంబున నుండితి నిన్నివాళ్లు
కర్మమునఁ జేసి యుప్పుడు నర్గంబువాసు, ముక్తు లయితన నా కిట్లు మోసమయ్యె·

ఉ. ఆగురుసార్వభౌమునకుఁ బ్రాణముపాళినము వైననిన్ను హృ
ద్రాగముతోడఁ గంటి వసుధాధర! నెవ్వగలెల్లఁ బాసె నీ
వేగతినైన నాకయినయీదురవస్థఁ దొలంగఁజేయుము గు
ర్వాగమదర్శితంబయినయాత్మజపావనవైభవంబునన్. 271

మ. మదనధ్వంసిమనంబునం బొడమి సామర్థ్యంబుచే సాధుస
మ్మదలక్ష్మిం బొదలించి విశ్వజనతామాన్యస్థితిన్ మించి దు
ర్మదవాదిద్విపసింహమైన భవదారాధ్యుఁడు నాకైనతు
చ్ఛదశం దీర్ప నుపేక్షఁజేసె నకటా! సర్వజ్ఞుఁడైయుండియున్. 272

గీ. ఆది నుద్భటమూర్తి కామారిచేత, నేను నొందలైన ఖచరులనెల్ల శాప
ముక్తులుగఁ జేయుదని తల మోచి వచ్చి, నన్నుపేక్షించె నేఁ డిట్టు నరవరేణ్య

చ. ఎఱుఁగనివాఁడు గాఁడు నిఖిలేంగితవేది భవన్గురుండు తా
మఱచెనొకాక యేను పటుమందిరసీమఁ దొలంగి దిక్కులన్
గుఱిచి బుభుక్షకై చనుట కొంత దలంపక వేగిరించి యే
డ్తెఱ శివునందు నయ్యో జగతీవర! యేమనవచ్చు నాయెడన్, 274

చ, కలుషవిదూర! యేనొకటిఁ గంటి మనంబున మత్ప్రచారమున్
దెలియనివాఁడు గాఁడు భవదీయగురుండు మదీయదుర్దశా

కలనఁ దొలంగఁజేయఁగలకార్యము నీతల మోవ నుండి క్రూ
రులఁ బొదలింపుమపాంతె ననుఁ బ్రోవక యూరకయిమ్ము కిల్బిషేశ్వరా. 275

సీ. శరణాగతత్రాణసంరక్షణంబుచే, వచ్చుపుణ్యంబు కైవసము సేయ
దుఃఖాతురత్వంబు దొడికిన నోనాడఁ, దామాటఁజేయుదృఢప్రతిజ్ఞఁ
దగుటకు సకలభూతాళి ప్రభూతహర్షంబున నచ్చెరుపడుచునుండఁ
బ్రబ్బిన హేరబ్బగంబున మజ్జారె!, బళిబళి యనుగడుపొగడేగఁ
గీ. కిన్నరులు పన్నగులు సిద్ధఖేచరులును, బోల విద్యాధరులు గూడి పొగడుచుండ
లురుతరంబరయ్య దిక్కులు నొరసి మించి, చూచుజనులకు నానందశోభ చెంత.

వ. ఇట్లు మంధానమహీధరమధ్యమానసుధావయోధిధ్వానంబు విడంబింప నమ్మహీ
మహేంద్రుండు గంధర్వరక్షణార్థంబై ప్రాణబంధంబుతోడ సవంధ్యసంధాధురం
ధరత్వంబు సంబంధింపఁజేసి గురుచరణస్మరణపారీణుండై కరాళకరవాలంబుఁ
గేలఁ గీలించి శశాంకశేఖరుం గుతించి. 277

శా. ఓకందర్పవిరోధి! యోపురహరా! యోహస్తిచర్మాంబరా!
యోకాంతాశ్రితదేహ! యోశశిధరా! యోపద్మగర్భార్చితా!
యోబ్రహ్మాంతవహర! యోహరిహరా! యోమేరుబాణాసనా!
ఆకర్ణింపుము నాదువిన్నపము దేవా! వామదేవా! శివా! 278

సీ. కారణంబులు నీవ కార్యజాలము నీవ, భావజ్ఞుఁడవు నీవ భావ మీవ
జనకుండవును నీవ జన్యవస్తువు నీవ, ప్రాపకుండవు నీవ ప్రాప్య మీవ
ఆధారకుండు నీవ యాధేయమును నీవ, భోక్తవ్యమును నీవ భోక్త నీవ
రక్షకుండవు నీవ రక్షణీయము నీవ, హార్యంబు నీవ సంహర్త నీవ
గీ. పూజకుఁడ నీవ పూజ్యంపుఁబొడవు నీవ, వాచకుఁడ నీవ తలపోయ వాచ్య మీవ
జ్ఞానమును నీవ చూడంగ జ్ఞాని నీవ, నిటలలోచన! సకలంబు నీవ నీవ. 279

మ. పదవాంభోజము లోచనత్రితయభాస్వల్లీలతోఁ గూడఁ బ
ద్మదళాక్షీమణి యోర్తు మేనఁ దిరమై మత్తిల్లఁగా రూపసం
పద సొంపొందియు రూపదూరపరతన్ భాసిల్లుచున్నట్టి ని
న్నిదమిత్థంబని ప్రస్తుతింప వశమే? యీశాన! యోస్వాత్మకా. 280

సీ. నీయంద పొడమాచు నీయంద పొదలుచు, నీయంద విలయంబు నిఖిలజగము
సకలచరాచరాసక్తుండ వగు దీవు, రత్నంబులోనిసూత్రమునుబోలె

రజ్జువందు సర్పభ్రాంతి పొడకట్టుకైవడిఁ బ్రకృతి నీపై వసించు
సవపద్య మచ్యుత మాద్య మాద్యంతవిరహితమై వెలుఁగొందుమహిమ నీవ

గీ. విష్ణుఁ డన రుద్రుఁ డనఁగ వాగ్విభుఁ డనంగఁ
దగిననామాంతరంబులు దాల్చి నీవు
భ్రమము సమకూర్తు వెలుఁగని ప్రాకృతులకు
నీమహత్త్వంబు చిత్రంబు నీలకంఠ!. 281

చ. పనివడి మున్ను ఖేచరులపాటులు మాన్పఁ దలంచి కేవలోఁ
గనుఁగొనినాఁడ పుట్టుటు జగన్నుతమూర్తి యతండు పూనుని
ప్పుని గొడ యయ్యోసేని పురభంజన యేమియనంగవచ్చు నీ
యనుపమసత్త్వభావ మకటా! వికటాచరణంబు చూపదే? 282

మ. అనుచున్ ఖేచరరక్షణార్థ మతిధైర్యస్ఫూర్తి చేపట్టి ప
ట్టిన తెంపున్ విడకున్న రాజానకుఁ గంతేకాలుఁ డిష్టంబు నీ
వనుకూలస్థితితోడ రాఁ దోడఁగెఁ దారాగంబుపైనుండి గొ
బ్బున నక్షాధిపవల్లనైకవిచలన్ద్వోభీంద్రవాహాళియై. 283

మ. నవరత్నద్యుతిపుంజపింజరితనానాదిగ్వితానంబు సి
ద్ధవధూగానవిశేషగుంభితమునఁ బ్రోద్యత్కింకిణీకాహళం
బు విచిత్రాంచుక కేతనంబు ననుచున్ బొల్పొందుసుస్వ
మవిమానంబున వచ్చె నుద్భటుఁడు కామద్వేషి పా[illegible]బునన్. 284

మ. హరువెంటం జనుదెంచి రత్తతి విమానారూఢ[illegible]సిద్ధ
న్నరగంధర్వసుపర్వచారణమహానాగాధినా[illegible] మహో
హరచామీకరభూషణప్రతతితో నాల్[illegible]హారాళితో
సురుకాశ్మీరరసాంగహారములతో నుద్దామహర్షంబుతోన్. 285

వ. వెండియు నక్షాండంబువం దక్షినయక్షరక్షఃకులవరేణ్యులు నానావరవస్ఫార
శరణ్యులగు కుంభనికుంభకుంభోదరనందికేశ్వరభృంగిరిటిప్రభృతిపారిషదపుంగవు
లును బిందావిఘ్న్యాదిమాతృకలును నింద్రాదిదిక్పాలకులును వామదేవాదితత్త్వజ్ఞు
లును గరుడాద్యండజమండలేశ్వరులును బ్రహ్మాదిప్రధానదైవతంబులును సద్దేవ
తాసార్వభౌమపిటుండ [illegible] నమందానందకందళితహృదయారవిందులై చను దేర
నరభసకరాస్ఫాలిత[illegible]ఝర్ఝరీగర్ఘరభాంకారంబులును రంభాదిత్రిదశపురంధ్రీ
మంథరకళ్యాణగాన[illegible]ఆలాపంబును నమరతరుపరిగళితసుమనస్సముదయ

సంభూతసాంద్రమధురసాస్వాదమదాంధపుష్పంధయఝుంకారంబులును దుంబురు నారదప్రముఖముఖనిర్గతనిరర్గళజయజయశబ్దస్తోత్రవంబులును దిక్కూలం బిక్కటిల్ల మహోత్సవంబునం బ్రత్యక్షంబైన యవ్వృషవాహునకుం బ్రదక్షిణప్రణామంబు లక్షీణభక్తి నొనర్చి ధరాధ్యక్షుండు కరకమల పుటఘటనాపాటవంబు నిటలంబు నలంకరింప నంకురితపులకాంకురుండై యుదారస్వరంబున నిట్లనియె. 28౭

రగడ. శ్రీకంధర! గంధేభముఖజనక, శీతాంశుకళాశోభిజటాభర
శాకోదరవల్లభహారలతా,కలిత! సుధీజనపద్మదివాకర!
నిటలచటులశిఖినేత్రమహోల్కా,నిర్ధూతాంతక! నమదాఖండల
పటుకరుణారసభరితకటాక్షని,పాతకృతార్థీకృతబుధమండల!
శ్రీమత్కైలాసమహీధరవర,శిఖరస్థలవిహరణపారాయణ!
చామీకరభూమీధరబాణా,సన! శిలీముఖనారాయణ!
త్రిపురపురంధ్రీజనఫాలాంచల,తిలకమృగమదహరణశరచ్ఛట!
శటద్వీపరాడ్ద్వీపికులాధిప,కర్కశచర్మపటీవృతకటితట!
వృ[illegible]వపాళ మహామునిసేవా,హేవాకసమంచితపదనీరజ
కృతీ! [illegible]హుంకృతిదక్షాధ్వరదళ,గీర్వాణశ్రీఘటపాటనపటు
భుజగీకృత[illegible]తివహాసీ,మంతిసరణి,సురుచిరసీమాధ్వన్యాలసద్గుణ!
చటులహిమాచలజామాతృత్వవ,శంవదబుద్ధిసమార్జితనుతగుణ
మిసమిసమనుబలువిసముసెకలుసను, మెసవఁగైకొనఁ గుత్తుక ధరియించితి
నొసల నెసఁగుశిఖివిసమున మసరుమ,నోభవు మెత్తనిమే నీఱయించితి
బలువగు పరశుప్రపరుషముఖంబునఁ, బరశుమహాసురవరు విదళించితి
జలధరపటలము చెలువము గిరిఁగొను,సామజపతిదర్పం బెడలించితి
పొర మెఱుంగక కవిసినమృగశ్యాపు, పాల నలుగురుఁ గపాలము సించితి
వారిమగంటిమి నెమరుజలంధరు,వాలుఁగొనల కడిమి యుడుగక తుంచితి
వారినిధులు పరి సేకార్ణవమై, వోడియచూపిన పటమైతివి భళి
దారువిపినమునిచపలాక్షులచి,త్తములు గలంచుట కాపటమైతివి
హరివాణీరమణులు నిన్నరయ న,హంకారము చూపిన మిన్నందితి
అరుణజటామండలమధ్యమున సు,రాపగ నెలకొన్నఁ గదుఁ జెన్నొందితి
బహుకాలము తపమొనరించిన భవ,పతి చాలికార[illegible]ము సుపక్కృతి చేసితి
మిహిపదమగు సొబగున గినిపినక్రతు,మృగమును [illegible]దెగగొని పడనేసితి

యాఱు మొగంబులఁ గనుపట్టినవిజయాధిపునిఁ గుమారకుఁగాఁ గాంచితి
వాఱుదళంబులమంత్రికుసుమమున, నళిరాజముక్రియ లలిఁ గ్రీడించితి
వోడనం బెన్నకుఁగాఁ దక్కాంతిప,రాగధరమున నోహో యనిపలికితి
కడుఁబ్రియమున బాణాసురుమోసలఁ, గాచుటకును నిరవధికృప చిలికితి

బలువిలు గొని విబ్బగముగ మోఁదిన,బలుమర్దనవందనుఁ జేపట్టితి
దశదళమనుమానుష్యులకుల మెఱుఁగులు, దట్టపఱుచుశూలము చేపట్టితి
నవముక్తాఫలవర్ణంబున గగనము మోచిన నందెన బల్లించితి
అవితథమై సర్వధురావంబగు,నయ్యాశ్వరశబ్దముఁ జెల్లించితి
సకలచరాచరసృష్టిస్థితిలయ,సంధాతను నీపాలిదయై తగు
నకలంక మమేయ మనుత్తమమగు,నాపరతత్త్వవిభూతియు నీడగు
నిను జింతఁతని గురుతింపఁగ వా,సరజభవముఖ్యులు నేర రనఁగ
ఘనభవపాశనిబద్ధులు మాదృగ్జను లర్హింతురె నీమహిమఁ గనఁగ
భక్తజనావనపరతంత్రిత చే,పట్టుము నన్ను గుణత్రయభాస్వర! 287
భక్తిముక్తిఫలదాయక శంకర!,భూతేశ్వర!యైశ్వర్యవికస్వర!.

క ఈచందంబునఁ బొగడుమ,హీచక్రాధీశుమీఁద నీశ్వరుఁడు క[illegible]. 288
గోచరకటాక్షపాత,ప్రామర్త్యం బొదవఁ బలుకు బలుమృ[illegible] శ్రీ

క. మెచ్చితి నిను ముమ్మాటికి, నిచ్చెద వర మెద్దియైన నీ [illegible]ప్రాంజలి యనుచున్.
మచ్చరిత యనుఁడు భూవరుఁ, డచ్చంద్రకిరీటుఁ బ[illegible]

చ. కరుణ యొకింత చిత్తమునఁ గల్గినమేటివి నీవు [illegible]
శ్వర! తరుణేందుశేఖర! దివస్పతిముఖ్యనిలింప[illegible]
ర్జరతరుపుష్పనిర్గత పరాగవిరాజితపాదపద[illegible] 290
చరవిభు నీతనిన్ మనుపు శాపమువా[illegible]నుగ్రహింపవే.

క. నీయందు నుద్భవించిన,యాయుద్భట[illegible]సపూన్కి యీడేర్పుటకై
శ్రీయుతుఁ జేయుమి తనిని వా,[illegible]మ్మగఁ దరుణహరిణలాంఛనమకుటా! 291

మ అనుచున్ వేదశిఖావతంస[illegible]యాద్యదీంద్రజాజానిప
ద్యవజాతద్వితయంబుపై [illegible]ఁడు గంధర్వేశ్వరుం బెట్టి భో
రున దండాకృతి దోఁప[illegible]శంభుఁడును గారుణ్యంబుతో శమ్ము రె 292
వ్మని తక్షేచరుమాళి[illegible] వరదానాసక్తముగా హస్తమున్.

ఉ. ఆనిఖిలాధినాథుశుభహస్తము మస్తము మోచినంతఁ దే
జోనిధియై మణీమయశుద్ధసువర్ణకిరీటహారియై
మానితహారగుచ్ఛరుచిమండలమండితుఁడై వియచ్చరుం
డానవవేద్యకీర్తిఁ బ్రమథాకృతిఁ దాల్చె విచిత్రసంపదన్. 293

గీ. రాజగురుభక్తికిని భక్తరాజపాల, శంకరుఁడు గోరికంది పశుపదాత్ముఁ
డగుటకును సర్వభూతంబు లౌర యనుచుఁ, నద్భుతావేశ మొందంగ నభినుతించె.

సీ. అంతట నిఖిలజ్ఞుఁ డగువిరూపాక్షుఁ డత్యనుపమభక్తిసమగ్రుఁ డైన
క్షితిపతిగురుభక్తికిని జిత్తశుద్ధికి, మాన్యతపాలనస్ఫురణ కార్త
రక్షణశక్తికిఁ బ్రమదిగస్వాంతుఁడై, పలుకు నవ్విభు మహీపాలచంద్ర
వినుము నీయనవద్యవృత్తంబునకు మోద,మందితిఁ బటుశక్తి నుర్వి నింకఁ

గీ. కొన్నిసమములు పాలించి కూర్మి వెంచి
దిశల నిర్మలసత్కీర్తిఁ దెలివి నించి
నాదుసాలోక్యలక్ష్మి పొందంగఁగలవు
పొమ్ము మది సంశయము మాని పురమునకును. 295

వ. అనునపపరంబున హస్తోత్కర్షంబున నద్భుతప్రాభవుండగునుద్భటుం డనుకంపాసంపదభిరామస్వాంతుండై కృతవందనుండగు నమ్మహీకాంతు నహీనాశీర్వాదంబుల నాదరించె తక్కినసురకిన్నరగరుడోరగాదులు నాదరంబున నతనిం బ్రశంసించిరి చిత్రరథుండును గంధర్వులతోడ నగ్గింపుచుఁ గుంభనికుంభప్రభృతులగుపరివారములం గూడి నర్తించె నంతకాంతకుండు నంతర్ధానంబు సేసె నిట్లు చరితార్థుఁడగుముంజభోజుండు నిజనగరంబుఁ బ్రవేశించె నంత. 296

ఉ. నీతియుఁ బెంపు సొంపు నతినిర్మలకీర్తియుఁ దేజమున్ మహా
ఖ్యాతియు వృద్ధిఁబొందఁ జతురంబుధివేష్టితభూస్థలంబు నే
కాతపవారణంబుగఁ బ్రియంబున నేలుచునుండె వైభవో
పేతుఁడు ముంజభోజుఁడు మహేంద్రుఁడు నాకమున్ బ్రోచుకైవడిన్. 297

వ. అనవుడు నమ్మహర్షులు హర్షంబున నారోమహర్ష[illegible]నిరి. 298

ఉ. అంచితపుణ్య! లక్ష్మికి నవై తగునద్భుతమూర్తి నిత్యని
ర్వంచితభద్రకీర్తి నఘవారణ! వింటిమి ముక్తికామినీ
చంచలదృగ్విలాసములసౌఖ్యము గంటిమి తార్క్ష్యకేముషీ
కాంచనగర్భ! నీవలన గాఢతరాద్భుతమంబుఁ దోఁచుచున్. 299

వ. ము న్నద్భుతారాధ్యులకు సంతానంబు గలదని తన్నిర్యాణకాలంబునం గొంతవివ
రించితి నమ్మహాంశంబు వర్ధిల్లుతెఱం గెఱింగించి మమ్ముఁ గృతార్థులం జేయవే
యనుడు నతం డమ్మహర్షుల కిట్లనియె. 300

మ. వినుఁడీ మామకదేశికోత్తముఁడు సద్విద్యావిమర్శాత్మకుం
డనఘుం డాఢ్యుఁడు సర్వశాస్త్రవిదుఁ డవ్యాసుండు సానందముం
దనరన్ నన్నుఁ గృతార్థుఁ జేయఁగను నిత్యం బీశ్వరధ్యానపూ
జనముం దత్సుతభక్తబాంధవకథాసద్గోష్ఠి బంధించినన్. 301

మ. పరమానందరసాబ్ధిఁ దేలి కరుణాపారీణ సాక్షిప్రమా
హరుభక్తావనసత్కథాశ్రేణి మాజ్ఞాపించి విశ్వాంబుధిన్
దరణంబొందఁగఁ జేయవే యనిన సాధన్యుండు నేతత్కథన్
వరమంద్రైనఁ బల్కె ము న్నటుల నే వర్ణింతు మీ కిప్పుడున్. 302

శా. ఆగంధర్వులశాపకారణముచే నార్యాకళత్రింతుఁ ద
త్త్యాగంబున్ వరమిచ్చి వారికిని సాత్మాబ్జోద్భవుం గూర్చి
రాగంబందునఁ బల్కె నద్భుత త్రిలోకారాధ్య! నీ[illegible]దు
ద్వేగం బొప్పఁగ మర్త్యదేశికగుణావిష్టుండ వా[illegible]వ్వగున్. 303

ఉ. భూనుతమైనకాశి యనుపుణ్యమహానగరం[illegible]మునన్
జేసను విశ్వనాథుఁ డన నిల్చితి వ[illegible]పాబ్జకర్ణికన్
మానుషరూపివై విబుధమానవకో[illegible] విస్తృతాత్ములై
నీనిజదివ్యదీప్తిఁ గని నివ్వెరగ[illegible]చు నుందు రందఱున్. 304

వ. అట్లుగావున. 305

శా. మాయాంశంబున నుద్భవించి చతురామ్నాయాగమార్గాంతర
స్థాయిప్రస్ఫుటవీరశైవవిధిసిద్ధాంతంబు వర్ధిష్ణులన్
న్యాయం బొప్పఁగఁ జేసి మానవహృదానందంబుగా శిష్యులు
ప్రాపుం బొందఁ గటాక్షదీక్షలను సంరక్షించు భద్రాత్మకా! 306

శా. నీవంశం బభివృద్ధిఁ బొందు జగతి న్నిరేజసంతానస
ద్భావం బొప్ప ననేకు లార్యు లతులప్రఖ్యాతకీర్తు ల్మహా
శైవస్థాపితవేదశాస్త్రవిదులై శాసింతు రారాధ్యతన్
దీవిన్ లోకములందు నాదుకృప రెట్టింపంగ వా రంవలున్. 307

క. కావున మదాజ్ఞఁ గైకొని, భావింప నయోనిజనవపద్ధతి దెలుపన్
గావింపుము గంధర్వులఁ, బ్రోవఁగ శైవాగ్నిధూమమును నైక్యమునన్. 308

గీ. అనిన నాఁగాశయని శివునాజ్ఞ...కుపాహోయుగ్యఁడమ్రకమ్ము నన్నియెడల
వనిత నట్లని వర మాయ నంత విశ్వనాథుఁ ఘర్మజలంబున నవతరించె. 309

ఉ. అంతట వేదవేదు లగువార్యు లురస్థ్సితలింగపేటికా
భ్రష్టాంతరహేమసూత్రిపుటనం...ఖితబహిర్మ్య తేజమున్
కంఠుశతాంగసౌష్ఠవము గర్భగృహస్థితదివ్యరూపమున్
ంతగఁ జూచి చూచి మది విస్మయమొందుచుఁ జికిరూపులై. 310
హిమశైలపుట్టిదో మన,కామికమ్ముం గూర్చఁ దలఁచి కాశీపతి దాఁ
పౌవ ప్రత్యక్షుండై, పామరులను బ్రోవఁ గుణనిధానముఁ దాల్చెన్. 311

వ. అనునవస...ానము తోడ విశ్వపతి నాత్మబింబునం జేర్చినం
బాసంవదభిర...టిల్లె ... ... కు నాధ్యానంబు...తోఁచ ని
దంబుల నాదరించెను నుద్భటు నమాఖ్యారాధ్యశబ్దంబు చూ
ప్రశంసించిరి చిత్రిరిథుఁ... గోత్తమముచే విఖ్యాతిఁ జెందెన్ భువిన్. 312
...ఘుము లెల్లడ. గూడి పాపముల్
తులగుపవిత్రథుఁలం గూ...ముప... నుపదేశ మొంది ప
...పావన...
చరితార్థుఁడగుమంజథ ...గుకన్యకాదిభ
సఁగి వర్ధిలుఁ ...
ఉ. నీతియుఁ బెంపు ... గమూర్తి దీవనన్. 313
...ఁ, డను పమమృదును...
...ఫణితి నాడిన మోదం
ఖ్యాతియు వృద్ధిఁ యొన్నటుఁ, గని తచ్చరణ... వాలి కాంతు నుతించిర్.
కాతపవారణ రాజమంత్రిసచివవ్యాపారముఖ్యు... ప్రభుల్
పేతుఁడు గోటిమస్తధసమ్రశావ్యాంగునిన్ ... ద్యుటున్

వ. అనస

సేవిం చీశ్వరమంత్రదీక్షల శుభశ్రీ లొంది గ్రామాలయ
ప్రావీణ్యంబున దానముల్ ఒసఁగ నారాధ్యప్రభుఁ డర్థిలెన్. 315

ఉత్తమశైవదీక్షల గురూత్తముఁ డుద్భటుఁ డీద్విజాళియం
దుత్తము లిష్టలింగు లని సూక్తులు చెప్పియు లింగధారణల్
కుత్తుకలందుఁ గొందఱకుఁ గూర్పఁగ రాజులు మంత్రివర్గముల్
చిత్తములం జిగుర్పఁగను శిష్యులునై గురుపూజ చేయఁగాన్. 316

గురుచరలింగపూజ లొనగూర్పఁగ నుద్భటు కంతఁ గంతుసం
హరుఁడు ప్రసన్నరూపమున నన్నియుఁ దానయి నిత్యనీమముల్
జరుపఁగ వచ్చి తత్క్రియను బాంగముగా నొనరింపఁ జేసి యీ
కరణి నదృశ్యుఁడై మెలఁగఁగా మహిమాన్వితుఁ డయ్యె నుర్వరన్. 317

తద్బుధులలో సుబుద్ధి యన్ ధరణీసురుఁడు
సుగుణమణిగుణసౌభాగ్య సుందరి యను
పేరుగలిగినకూఁతురఁ బెండ్లి చేసి
నుద్భటారాధ్యునకు నీశ్వరుండు దెలుప. 318

అట్లు గావున. 319

శ్రీకంఠావరమూర్తి దుర్మతలతాశ్రేణీలవిత్రింబు ను
శ్లోకున్ సంతత తత్త్వవర్ణనపరున్ శుద్ధాత్ము నాచార్యచూ
డాకల్పంబు వినమ్రకల్పకము వేదాంతార్థనేతృత్వల
క్ష్మీకంజాతను సాంద్రభక్తిఁ గొలుతున్ శ్రీయుద్భటారాధ్యులన్. 320

జనియించెన్ హరుమానసంబునఁ బిశాచత్వంబు మాన్పించి ది
వ్యనికాయంబుల శంభుమూర్తిఁ గనఁ జేయంజాలెఁ గైలాసశై
లనివాసంబునఁ గట్టెఁ బట్టము బుధశ్లాఘాహ్వాత స్మీఁదటన్
జననప్రాభవపుణ్యముక్తి కతని శక్యంబె వర్ణింపఁగాన్. 321

పరశమాకరలబ్ధవర్ణపుంగవులచేఁ, బోలెన్ విజ్ఞానవిస్ఫూర్తిఁ గాంచి
దృఢసత్ప్రభావప తీర్థోదకములచేఁ, బోలెఁ బావనవృత్తిఁ బొందఁజాలి
శారదారంభవిస్మేరేందురుచులచేఁ, బోలె నాహ్లాదంబు చాలఁ దాల్చి
చారుప్రభాసాంద్రజాతిరత్నములచేఁ, బోలె నలంక్రియాశ్రీల మెఱసి
పరలు నిఖిలజగంబు లెవ్వాని విమల, భద్రగుణములచే నట్టిభాగ్యశాలి
వివిధసేవకసంకల్పదివిజసురభి, యుద్భటస్వామి యద్భుతోద్యోగి వెలయు. 322

సీ. అధ్వనీనులు చతురామ్నాయవీథికిఁ, గాందిశీకులు పరనిందగుఱిచి
ధారవాహులు పుణ్యపరిపాకకలనచే, మారదర్పులు తత్త్వసారదృష్టి
కర్మఠు లఖిలసత్కర్మకల్పన నూర్చి, దానశౌండులు పెట్టఁ దగినయెడల
జాగరూకులు శంభుసంపూజనాకేళి, నైష్ఠికు లనవద్యనిష్ఠకలిమి
గీ. సకలదేశికరాజన్యమకుటఘటిత,రత్నకోరకమై బుధారాధ్యుఁడైన
యుద్భటారాధ్యవంశపయోధిఁ బుట్టి,నట్టిగురుచంద్రు లఖిలధర్మాగ్రవిదులు. 323

వ. ఇట్లఖిలజగజ్జేగీయమానంబగు నమ్మహాభాగువంశం బతిశయసౌభాగ్యభాగ్యజన
కంబై క్రమక్రమంబునఁ బహుమానత్వయానసంవత్సరంబు లతిక్రమించి వివేకం
బునకు నాకరంబును, విభవంబునకుఁ బ్రభవంబును, ధర్మంబునకుఁ గూర్మియు,
భద్రంబులకు మొదలియు, బుణ్యంబునకు శరణ్యంబునై పినాకశరాసనశాసనం
బున నాంగీరసబార్హస్పత్యభారద్వాజగోత్రంబునకుఁ బాత్రంబయ్యె నందు
కల్లోలినీపల్లవికునందు హల్లకోల్లాసకరుండగు వేల్పుపాలుపున విశాలాక్షీవల్ల
భుండు...మల్లికార్జునగురుం డుదయించు నతండు. 324

మ. ప్రణమద్భూపకిరీటకోటిఘటితప్రాఘిష్ఠరత్నచ్ఛటా
ఘృణికిమ్మీరితపాదపద్ముఁడు బుధక్షేమంకరుం డింద్రవా
రణసంతాంచలరంగరంగదురుసారస్ఫారసత్కీర్తి ని
...మతత్త్వపారగుఁడు శ్రీరమ్యుండు సౌమ్యుం డిలన్. 325

క. ఆమల్లికార్జునగురుస్వామికిఁ బోలయగురుఁడు జనియించి దిశా
పాసుజక ప్రతట,చామ లకాయమానసాంద్రయశుండై. 326

సీ. శాంకరీదేవికి షణ్ముఖుండునుబోలె, నాపోలనార్యునర్ధాంగలక్ష్మి
యైనశాంకరికి స్వయంభువుగారు జనించు భద్రాంబికానేత యగుచు
... ... శ్రీభవానీభర్గయో మహాప్రాభవమున
గల్గువారలకు శంకరదేశికస్వామి, యావిర్భవించు నాయలఘుమతికి
గీ. గౌరమాప్రాణనాథుండు కంబయాఖ్యుఁడు, సోమనాథయ్య యాయనసూనుఁ డొప్పు
లింగనారాధ్యుఁ డారాధ్యలేఖవిభుఁడు, మల్లికావల్లభుఁడు కీర్తివల్లభుండు. 327

శా. మానాథప్రవణాగ్రణుం డాత్మవిదుఁ డామ్నాయార్థసారైకపా
వనజిహ్వాంచలుఁ డంచితస్మృతికథావ్యాసుండు చార్వాకజై
ననదీవల్లభకుంభసంభవుఁడు జన్మంబొందు మస్మయ్యలిం
గనకుం మల్లమకుం గుమారుఁడయి గంగాంబామనోభర్తయై. 328

చ. పర్వతరాజధైర్యుఁ డనుపర్వతపర్వతవైరి సత్ప్రభా
పార్వణశర్వరీశ్వరుఁ డపారకృపావరతంత్రబుద్ధి సౌ
పర్వణధేనురత్నతరుభంగదదానగుణాఢ్యుఁ డుర్వరా
పార్వతిమైన పార్వతికి భర్త దగు(న్)మలికార్జునుం డిలన్. 329

క. ఆగమనిద్యాత్మిక యాగ,నాగమకు న్నాథుఁ డగుచు నానావిధస
ద్భోగమహేంద్రుఁడు పుట్టు ను,రాగమహాధైర్యుఁ డార్యుఁడై పతి దానన్.

క. ఆజంపతులకుఁ గలిగెడు,భూజనమందారశాఖి పురహరపూజా
భాజిష్ణుఁడు పుణ్యఫల,శ్రీజన్మస్థలము చంద్రశేఖరుఁ డెలమిన్. 331

మ. గంగామౌళిపదాబ్జభృంగము మరుత్కాంతేశు శావరులో
త్తుంగస్నిగ్ధపయోధరద్యుతతటీనోర్మాలవాటీమచ
ర్యాంగీకారసమ్యక్కీర్తినిధి శైవారాధ్యముఖ్యుండు వే
దాంగాఢ్యుఁడు చంద్రశేఖరుఁడు భవ్యప్రాభవుం డుర్వరన్. 332

సీ. కువలయోల్లాసంబుఁ గూర్పుట శశియయ్యు,దోషాకరత్వంబు దొడుకఁ డెచట
విపులవాగ్వృత్తి దర్వీకరేశ్వరుఁ డయ్యు, జిహ్మసంచారంబు సేయఁ డెచట
కమలావివర్ధనోత్కంఠ సూర్యుం డయ్యు, రాజదూరస్థితిఁ గాంచఁ డెచట
దివ్యభోగస్ఫూర్తి దేవతాభుఁ డయ్యు, గోత్రవిభేదంబు (గూర్పఁ డెచట)

గీ, ... సురశాఖి యయ్యుఁ, గొయ్యదనమున వర్తింపఁగోరఁ డెచట
నఖిలమంత్రరహస్యసిద్ధాంతవేది, చంద్రశేఖరగురురాజచక్రవర్తి. 333

శా. సాక్షాత్త్రీజనగీతకీర్తి పరమైశ్వర్యాద్యవిద్వన్నికా
యాధ్యక్షోన్నతి చంద్రశేఖర ... ...
...ధ్యాస్ఫోటితజాహ్నవీసుతు)లఁ గాంచున్ బుత్రులన్ మన్మనా
రాధ్యారాధ్యసమాఖ్యులన్ దినమణిప్రాలేయరశ్మిత్రిలన్. 334

క. ఇది యుద్భటదేశికమణి,సవఖిసుతాచారభావిసంతతిచందం
బొదవించు నీ ... , ... ఖిలమంగళసిద్ధుల్. 335

క. సారమతుల్లటుజనులు, వారిశివస్తోత్రమునకు వర్ణింప రతూ
పారము బు (వోలె)నూతులు, నైరవహితురాకఁ బొంగఁగా నేర్చునొకో!. 336

వ. కావున మహా......మాహేశ్వరాచారపారీణులు గావున నపరత్రిపురాంతకుని యుద్భటారాధ్యుల చరితంబు వినుటకుఁ గాంక్ష చేసితిరి ఏను నా నేర్చుచందంబున నుపన్యసించితి నిందునను గుణంబు పరిగ్రహించి ... ... తని సూతుండు శౌనకాదులకు మేదురామోదంబు సంపాదితంబుచేసి వారిచేత సంభావితుండై యదృచ్ఛాగమనుండై జనియె ననిన. 337

క. ఈకథఁ జదివిన వ్రాసిన, లోకులు భవబంధములకు లో ...
... ... నమహా, లోకంబున నుండఁగలరు లోకులు మెచ్చన్.

మ. అనహంకారనిరంకుశప్రతిభదివ్యశ్రీసద్వృత్తుల
స్తనకుంభద్వయగంధసారనవముద్రాకల్పనానల్పశో
భనకీర్తిప్రియ విప్రవర్యజనపరాభా ... ...
... నాపిత్వవశ శంభుపదసేవాసావధానాత్మకా! 339

క. నటదనమనేత్రిజూటీ, తటకోటినిశటులనినదధారాగజియో
ద్భటభేరీభాంకార, స్ఫుటఘుటనా యాచకాఘశోకత్రుటనా! 340

మా. ...శాలసుధీమణిజాలసంస్తుతసాంద్రకృపా
హార్ద్రవతాపజితాంబుజబాంధవ, హారహిమోరసుధా...
హారమరాళమహారమణీయమ, హాస్ఫుటకీర్తిగృహాకులని
స్తార ... ... , రకనవ్యసుధానిధీ. 341

గద్యము.

ఇది శ్రీమదేలేశ్వరగురువరేణ్యచరణారవిందషట్చరణసకలకళాభరణ
రామనార్యసుపుత్త్రి సుకవిజనమిత్రి కుమారభారతీ
బిరుదాభిరామ రామలింగనామధేయ ప్రణీతంబైన
శ్రీమదుద్భటారాధ్యచరిత్రం బనుమహా
ప్రబంధంబునందు సర్వంబును
దృతీయాశ్వాసము
సంపూర్ణము.